# ఈనాడు
# చిత్తూరు

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు





జిల్లాలో మంగళవారం నుంచి 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాకాల మండలం గాదంకిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అమరనాథరెడ్డి పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.

11లో



## వేరుసెనగ రైతుకు..
# దిక్కేది?

- ఏపీ ఆయిల్ ఫెడ్ జిల్లా కార్యాలయం మూసివేత
- ఇక దళారులు ఆడిందే ఆట
- వేరుసెనగ పంట విస్తారంగా ఉన్నా ఏకపక్ష నిర్ణయం




తిరుపతిలోని ఏపీ ఆయిల్ ఫెడ్ కార్యాలయం

ఈనాడు, తిరుపతి

రాయలసీమ రైతులకు జీవనాధారం వేరుసెనగ పంట. జిల్లాలోనూ పశ్చిమ ప్రాంతంలో వర్షాధారంగా, తూర్పు ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టుల కింద అధికంగా పండించే పంట ఇదే. ఏటా రెండు సీజన్లలో సగటున 2.50 లక్షల హెక్టార్లలో వేరుసెనగ పంటను వేస్తారు. వీరికి ఏటా విత్తనాల సరఫరా నుంచి, పంట కొనే వరకు ఏపీ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య (ఏపీ ఆయిల్ ఫెడ్) అన్నీ రకాలుగా సహాయ పడుతుంది. ఏటా ఆయిల్ ఫెడ్ 3 లక్షల క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తోంది. ఇక పంట యాజమాన్య పద్ధతులతో పాటు, మద్దతు ధరను నిర్ణయించడంలో ఆయిల్ ఫెడ్ కీలకంగా వ్యవహరిస్తోంది. ఇంత ప్రాధాన్యమున్న సంస్థ కార్యాలయాన్ని జిల్లాలో మూసివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిసెంబరు 27న ఇచ్చిన ఉత్తర్వుల్లో జిల్లా కార్యాలయాన్ని పూర్తిగా తొలగిస్తున్నట్లు, ఇక్కడి సిబ్బందిని నెల్లూరు జిల్లా

... మిగతా 7లో



మృతి చెందిన ఆటో డ్రైవర్ సుబ్రమణ్యం, ప్రయాణికుడు అలెక్స్

# రెప్పపాటులో..!

- జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం
- లారీ, ఆటో ఢీకొని ముగ్గురి మృతి
- ఐదుగురికి తీవ్రగాయాలు

*పలమనేరు-మదనపల్లె మార్గం మరోసారి నెత్తురోడింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో.. చిన్నపాటి ఆత్రుత ఘోర ప్రమాదానికి కారణమైంది. ముందువెళ్తున్న వాహనాన్ని అధిగమించే క్రమంలో ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ముగ్గురు ప్రాణాలు గాల్లో కలిశాయి. మంగళవారం మధ్యాహ్నం గంగవరం మండలంలో జరిగిన ఈ ప్రమాదంపై పోలీసుల కథనం మేరకు..*

**గంగవరం, న్యూస్‌టుడే:** గంగవరం మండలం చినమనాయనిపల్లె గ్రామానికి చెందిన ఆటో కల్లుపల్లె నుంచి పలమనేరుకు మధ్యాహ్నం 8 మంది ప్రయాణికులతో బయలుదేరింది. మార్గమధ్యలో కల్లుపల్లె గ్రామ సమీపంలోని పెద్దచెరువు వద్ద వెళుతుండగా పలమనేరు నుంచి మదనపల్లె వైపు వస్తున్న లారీ ఢీకొంది. ఈ సంఘటనలో ఆటో ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. ఆటో నడుపుతున్న చినమనాయనిపల్లె గ్రామానికి చెందిన సుబ్రమణ్యం(38), డ్రైవర్ పక్కన కూర్చున్న పలమనేరు పట్టణం పాతపేట జెండామఠానికి చెందిన అలెక్స్(40) ఆటోలోనే చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం

... మిగతా 7లో





## పులిచెర్ల ఆర్‌డబ్ల్యూఎస్
# ఏఈపై వేటు

**చిత్తూరు (జిల్లాపరిషత్)/ కల్లూరు, న్యూస్‌టుడే:** మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ పులిచెర్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్వరూపారాణిని విధుల నుంచి తాత్కాలికంగా తొలగిస్తూ జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పాలనాధికారి పులిచెర్ల మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాల ఆరోపణలపై జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ మదనపల్లె ఈఈ ఓంకార్‌లను విచారణ అధికారులుగా నియమించారు. దీంతో వారు విచారణ జరిపి గత ఏడాది డిసెంబరు 2న నివేదిక అందజేశారు. కల్లూరులో 51 మరుగుదొడ్లను పరిశీలించి, లబ్ధిదారులను అధికారులు విచారించారు. అందులో 45 మరుగుదొడ్లు నిర్మించకుండానే రూ.6.75 లక్షల నగదు బిల్లులు తీసుకున్నారు. బ్యాంకు ఖాతాలు, రేషన్‌కార్డు సంఖ్యలోని waprac jac ఆంగ్ల పదాలను మాత్రం మార్చివేసి, లబ్ధిదారుల పేర్లతో

... మిగతా 7లో

# శేషాచలంలో.. వీరప్పన్ అనుచరులు



**వీరి నేతృత్వంలో అడవిలోకి స్మగ్లర్లు ■ తమిళనాడు నుంచే దొంగలు అధికం ■ ఫిన్స్ సాఫ్ట్‌వేర్‌తో నిందితుల గుర్తింపు**

**ఈనాడు, తిరుపతి**

ఒకప్పుడు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను గడగడలాడించిన చందనం స్మగ్లర్ వీరప్పన్ అనుచరుల ఆకృత్యాలు ఇప్పుడు రాష్ట్రానికి విస్తరించాయి. శేషాచలం కొండల్లో అరుదుగా లభించే ఎర్రచందనం అక్రమ రవాణాలో వీరప్పన్ అనుచరులు పోలీసులకు తారసపడుతున్నారు. కొన్ని కేసుల్లో లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులకు మూలాల్లోకి వెళ్లేకొద్దీ... స్మగ్లర్లలో కొందరు గతంలో వీరప్పన్ అనుచరులుగా పని చేసిన వారుగా తెలుస్తోంది. ఇప్పటికే ఎర్రచందనం అక్రమ రవాణాలో తమిళనాడు స్మగ్లర్ల పాత్ర అధికంగా ఉంటోంది. పట్టుబడుతున్న స్మగ్లర్లలో 95 శాతం తమిళనాడుకు చెందిన వారే.. వీరిలో 40 ఏళ్ల పైబడిన స్మగ్లర్లు కొందరు గతంలో వీరప్పన్‌కు సహకరించి.. చందనం చెట్లు నరికిన కేసుల్లో ఇరుక్కున్న వారు ఉన్నారు.

తమిళనాడులోని 11 జిల్లాల నుంచి స్మగ్లింగ్ కార్యకలాపాల్లో పాలు పంచుకున్నవారు తాజాగా శేషాచలం అడవుల్లో తిష్ఠ వేశారు. జువ్వాదిమలై తెగకు చెందిన వారు ఎక్కువగా స్మగ్లింగ్‌కు అలవాటు పడ్డారు. చాలా సులభంగా అడవిలోకి వెళ్లి వీరు చెట్లు నరికి... కేజీల లెక్కన అమ్ముకుంటున్నారు. వీరిలో కొందరు చందనం స్మగ్లర్లుగా గతంలో తమిళనాడు పోలీసుల రికార్డుల్లో ఉన్న వారు కనిపిస్తున్నారు. రెండుసార్లు కంటే ఎక్కువసార్లు రాష్ట్ర పోలీసులకు పట్టుబడిన వారు 5 వేల మంది వరకు ఉన్నట్లు లెక్కల్లో తెలుస్తోంది.

### ఇలా వెళ్లి అలా వచ్చేసి...

ఎర్రచందనం రక్షణ ప్రత్యేకదళంతో పాటు పోలీసులు స్మగ్లర్లను పట్టుకుంటే వారిపై పెద్ద కేసులు పెట్టేందుకు వీలు పడటం లేదు. కేవలం అటవీ రక్షణ చట్టం ప్రకారమే కేసులను పెట్టి జైలుకు



పంపుతున్నారు. పీడీ యాక్టులు అమలు చేస్తున్నారు. దీంతో స్మగ్లర్లను పట్టుకున్నా... వారు రోజుల్లోనే బయటకు వస్తున్నారు. స్మగ్లర్లు పోలీసులకు దొరికితే... వారిని అడవిలోకి పంపే మేస్త్రీలు వెంటనే లాయర్లతో మాట్లాడి బయటకు తెస్తున్నారు. దీంతో మరో మార్గం ద్వారా బయటకు వచ్చిన వెంటనే స్మగ్లర్లు మళ్లీ అడవీబాటే పడుతున్నారు. పటిష్ఠమైన కేసులు పెట్టాలని పోలీసులు అనుకున్నా... అందుకు చట్టంలో అంత కఠినమైన శిక్షలు లేవు. జువ్వాదిమలై తెగకు చెందిన వారు చెట్లు నరకడాన్నే ప్రధానవృత్తిగా చేసుకోవడంతో... వారు పోలీసు హెచ్చరికలను ఖాతరు చేయడం లేదు. తమిళనాడు, కర్ణాటకలోని మధుమలై అడవుల్లో, పశ్చిమ కనుమల్లో గతంలో చందనం చెట్లు ఎక్కువగా ఉండేవి. వీటిని ఇష్టానుసారం నరికి... స్మగ్లింగ్ చేసి చాలామంది అమ్ముకున్నారు. వీరిలో సిద్ధహస్తుడిగా పేరున్న వీరప్పన్‌కు ప్రధాన అనుచరులుగా పనిచేస్తూ... చందనం స్మగ్లింగులో ఆరితేరిన వారు సైతం ఇప్పుడు ఎర్రచందనం నరికివేతకు శేషాచలం అడవుల్లోకి వస్తున్నారు. జువ్వాదిమలై అడవులు.. శేషాచలాన్ని పోలి ఉంటాయి. దీంతో వారికి ఈ కొండలను ఎక్కడం, ఆనుపానులు తెలుసుకోవడం సులువుగా మారింది. వీరప్పన్ అనుచరులు గతంలో తాము చందనం తరలించడానికి ఎలాంటి పన్నాగాలు అమలు చేశారో... ఎర్రచందనం విషయంలోనూ అవే అమలు చేస్తున్నారు.

### ఫిన్ ద్వారా కొత్త వ్యూహం

ఇటీవల తిరుపతిలోని ప్రత్యేక టాస్క్‌ఫోర్సు అధికారులు వేలిముద్రల ద్వారా నిందితులను గుర్తించే ఫిన్స్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. స్మగ్లింగ్ కార్యకలాపాల్లో పాల్గొన్న నిందితుల వేలిముద్రలు ఇందులో నమోదుచేస్తారు. మళ్లీమళ్లీ వారు అదే కార్యకలాపాల్లో పాల్గొంటే వెంటనే సాఫ్ట్‌వేర్ గుర్తిస్తుంది. ఎన్నిసార్లు ఆ నిందితుడు స్మగ్లింగు చేస్తూ పట్టుబడ్డాడో తెలుతుంది. దీన్నిబట్టి స్మగ్లర్లు చట్టాలను పూర్తిగా అతిక్రమిస్తున్నారన్న వాదనను కోర్టులో గట్టిగా విన్పించడానికి అవకాశం ఏర్పడింది. నిందితులు బయటకు వస్తే... మళ్లీ స్మగ్లింగులోకి వెళ్తారని చెప్పడానికి వీలుంటుంది. ప్రతి స్మగ్లర్ ఆర్థిక, సామాజిక పరిస్థితులు రికార్డుల్లోకి ఎక్కుతున్నాయి. వీటిని పరిశీలించినప్పుడు వీరప్పన్ అనుచరుల పేర్లూ తాజా కేసుల్లోనూ కన్పిస్తున్నాయి. రాష్ట్రంలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పోలీసులు, ప్రత్యేకదళం, అటవీశాఖలు మాత్రమే పనిచేస్తున్నాయి. అయితే నేర ప్రవృత్తిలో ఆరితేరి, తమకు అడ్డు వచ్చేవారిపై తెగబడే వీరప్పన్ అనుచరులు తారసపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ప్రత్యేకదళం సిబ్బందిపై తరచూ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో.. వీరప్పన్ అనుచరుల పాత్రపై టాస్క్‌ఫోర్స ఆరా తీస్తోంది. స్మగ్లర్లు దాడులు చేస్తే గట్టిగా ప్రతిఘటించాలని పోలీసులు ఆలోచిస్తున్నారు.

### చాలామంది ఉంటున్నారు

స్మగ్లర్లలో చాలామంది వీరప్పన్ అనుచరులు కనిపిస్తున్నారు. అక్కడ మొత్తం చందనం చెట్లు నరికి అమ్ముకున్నారు. ఇప్పుడు వీరంతా మన రాష్ట్రంపై పడుతున్నారు. వీరిని మేం గుర్తిస్తున్నాం. గతంలో వారి అక్రమ రవాణా అనుభవంతో ఇప్పుడు మన అడవుల్లో వారు జల్లెడ పడుతున్నారు. వెంటనే వీరిని కట్టడి చేయాలి.

**- మాగంటి కాంతారావు, ప్రత్యేకదళం ఐజీ**

**తమిళనాడు రాష్ట్రం నుంచి జిల్లాల వారీగా పట్టుబడిన నిందితులు**

| జిల్లా | తిరువన్నామల | వేలూరు | సేలం | ధర్మపురి | విల్లుపురం | కృష్ణగిరి | చెన్నై | తిరువల్లూరు | శివగంగ | నమకల్ | కాంచీపురం | తిరిచ్చి | పాండిచ్చేరి | కడలూర్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| నిందితులు | 2631 | 2385 | 1943 | 568 | 952 | 416 | 328 | 378 | 79 | 46 | 503 | 246 | 66 | 17 |

## మద్యం బార్లు కేటాయింపు

**చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే:** చిత్తూరులోని ఎక్సైజ్ డీసీ కార్యాలయంలో మంగళవారం డీసీ నాగలక్ష్మీ లక్కీడిప్ ద్వారా ఇద్దరికి బార్‌లను కేటాయించారు. పుత్తూరు, పుంగనూరులలో రెండు బార్లకు ఏడు దరఖాస్తులు అందగా.. వాటికి మంగళవారం లక్కీడిప్ నిర్వహించారు. అందులో పుత్తూరుకు చెందిన మోహన్ గెజిట్ నెంబరు 40, పుంగనూరుకు చెందిన విశ్వనాథరెడ్డి గెజిట్ నెంబరు 15లను అదృష్టం వరించింది. వారిద్దరికి అధికారులు ప్రొవిజనల్ లైసెన్సులను అందించారు. త్వరలోనే లైసెన్సులను అందించనున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఈఎస్ నాగమద్ధయ్య, ఏఈఎస్ శ్రీనివాసులు, సీఐలు సహదేవ, నాగరాజులు పాల్గొన్నారు.

## అయిదుగురు తహసీల్దార్లకు స్థానచలనం

**చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే:** జిల్లాలో అయిదుగురు తహసీల్దార్లకు స్థానచలనం కలిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా సచివాలయంలో డి విభాగంలో పర్యవేక్షకులుగా నియమితులై సెలవులో ఉన్న బి. కులశేఖర్‌ను పూతలపట్టు తహసీల్దారుగా నియమించారు. నిమ్మనపల్లె తహసీల్దారు ఎం.లోకేశ్వరిని ఆర్‌సీ పురం మండలానికి బదిలీ చేశారు. జిల్లా సచివాలయంలో జి విభాగంలో ఉన్న జీసీ వెంకటేశ్వర్లును పుత్తూరు తహసీల్దారుగా బదిలీ చేశారు. పోస్టింగ్స్ కోసం ఎదురుచూస్తున్న జీబీ నాగయ్యను వరదయ్యపాళెంకు బదిలీ చేశారు. వదరయ్యపాళెం తహసీల్దారు వి.శ్రీనివాసులను నాగలాపురంకు బదిలీ చేశారు. కాగా నిమ్మనపల్లె డిటీ లలితకు ఇన్‌ఛార్జి తహసీల్దారు బాధ్యతలు అప్పగించారు.

## రైలుకింద పడి యువకుడి మృతి

**తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే:** తిరుపతి రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తూ ఓ యువకుడి పట్టుతప్పి రైలుకింద పడి మృతిచెందిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. రైల్వే సీఐ ఆశీర్వాదం తెలిపిన వివరాలమేరకు.. తూర్పు గోదావరి జిల్లా గన్నవరం నరేంద్రపురానికి చెందిన సాయి(30) సోమవారం రాత్రి రైలు ఎక్కేందుకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. రైలెక్కుతూ ప్రమాదవశాత్తు జారి రైలు పట్టాలపై పడడంతో అతనిపై నుంచి రైలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని ఆచూకీని గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించి.. ప్రమాదంపై కేసు నమోదు చేశారు.



మృతుడు సాయి

## మండలాలకు జన్మభూమి ప్రచార సామగ్రి

**చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే:** జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను మంగళవారం ఉదయం జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న పరిశీలించారు. జిల్లా క్యాంపు కార్యాలయంలో సిద్ధం చేసిన గోడపత్రికలు, ప్రచార పత్రాలు, ముఖ్యమంత్రి సందేశాలను సమాచార శాఖ ఉప సంచాలకులు పి.తిమ్మప్ప జిల్లా పాలనాధికారికి చూపించారు. జన్మభూమి కార్యక్రమాల కోసం 5వేల గోడపత్రికలు, 10వేల ముఖ్యమంత్రి ప్రసంగ పత్రాలు, జన్మభూమి పాటలు, ఆడియో సందేశాలను 1వ తేదీ సాయంత్రానికే మండలాలు, పురపాలక సంఘాలకు చేరవేసినట్లు వివరించారు.



గోడపత్రికలను పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న

## సైకిల్‌పై సాహస యాత్ర

తిరుపతి నగరానికి చెందిన డిగ్రీ విద్యార్థి సైకిల్‌పై జమ్ముకు సాహసయాత్ర చేపట్టాడు. ఆర్సీ రోడ్డు యలమరెడ్డి క్వార్టర్స్‌లో ఉంటున్న యశ్వంత్ కుమార్ శ్రీవిద్యానికేతన్ డిగ్రీ కళాశాలలో బీకాం మూడో సంవత్సరం చదువుతున్నాడు. 'ఫెడరల్ ఫర్ న్యూ ఏకో ఫ్రెండ్లీ ఇండియా' సూక్తితో జమ్ముకు మూడువేల కిలో మీటర్లు సైకిల్‌పై బయలుదేరాడు. యాత్రను సీవీఎస్ఓ రవికృష్ణ మంగళవారం ప్రారంభించారు. అబ్దుల్ కలాం అభిమాని అయిన ఈ విద్యార్థి గతంలో అబ్దుల్‌కలాం మ్యూజియం ప్రారంభోత్సవానికి తిరుపతి నుంచి రామేశ్వరానికి సైకిల్ యాత్ర చేశాడు.

**- ఈనాడు, తిరుపతి**



సైకిల్ యాత్రకు బయలుదేరిన యశ్వంత్‌కుమార్‌ను అభినందిస్తున్న సీవీఎస్‌వో రవికృష్ణ

## నిబద్ధతతో విధులు నిర్వహించండి: జేసీ

### డిప్యూటీ సర్వేయర్లకు నియామక పత్రాలు

**చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే:** విధులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని నిబద్ధతతో పనిచేయాలని జిల్లా సంయుక్త పాలనాధికారి పీఎస్ గిరీష నూతనంగా నియమితులైన డిప్యూటీ సర్వేయర్లకు సూచించారు. ఎపీపీఎస్సీ ద్వారా ఎంపికైన నూతన డిప్యూటీ సర్వేయర్లతో మంగళవారం రాత్రి జిల్లా సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. జిల్లాలో విస్తృతంగా ప్రభుత్వ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ పనులు పెద్దఎత్తున చేపడుతున్నామని.. ఇందులో పాల్గొని విధులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆరు నెలల పాటు ఇచ్చే శిక్షణలో పూర్తిస్థాయి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. శిక్షణకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేయాలని సర్వే ఏడీ జలీల్‌ను ఆదేశించారు. డిప్యూటీ సర్వేయర్లుగా ఎంపికైన 18 మందిలో 16 మందికి జేసీ నియామక పత్రాలను అందించారు. మంగళవారం ఉదయం నుంచి జిల్లా సర్వే కార్యాలయంలో ఏడీ జలీల్ ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు ఎంపికైన అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను పరిశీలించారు.



సమ్మెటివ్-I పరీక్ష ఓఎంఆర్ షీట్లను మూల్యాంకనం చేయడానికి తరలిస్తున్న సిబ్బంది

## మూల్యాంకనానికి సమ్మెటివ్ ఓఎంఆర్ షీట్లు

**చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే:** సమ్మెటివ్-1 పరీక్షకు సంబంధించి ఎనిమిది, తొమ్మిదో తరగతి ఓఎంఆర్ షీట్లను మూల్యాంకనానికి జిల్లా విద్యాశాఖ తరలించింది. మంగళవారం చిత్తూరులోని స్ట్రాంగ్ రూం నుంచి మూల్యాంకనానికి హైదరాబాదుకు ప్రత్యేక వాహనంలో తరలించారు. విద్యాశాఖ పరీక్షల సహాయ కమిషనర్ నిరంజన్‌కుమార్ ఆధ్వర్యంలో వాటిని అధికారులు, సిబ్బంది బాక్సుల్లో భద్రపరచి సీల్‌వేసి పంపించారు.

## ముగిసిన డీఈడీ పరీక్షలు

**చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే:** డీఈడీ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో భాగంగా చివరిరోజు మంగళవారం 2,786మంది విద్యార్థులకు గాను 2,708 మంది హాజరయ్యారు. మిగతా 78మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామని డీఈవో పాండురంగస్వామి తెలిపారు. ఛాత్రోపాధ్యాయులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.



## గంపగుత్తగా అప్పగింత
## టెండర్ నిబంధనలకు తూట్లు
## రూ.1.76 కోట్లతో అభివృద్ధి పనులు

# ఔరా..! ఇవేం పనులు

**ఉన్న సమయాన్ని వృథా చేయడం.. ఆఖరున.. సమయం తక్కువగా ఉందని టెండర్లు నిర్వహించక.. పనులన్నీ అయిన వాళ్లకు అప్పచెబుతున్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలోనూ.. ఇదే జరుగుతోంది. సాధారణ, బీపీఎస్ నిధుల నుంచి రూ.1.76 కోట్లు వ్యయంతో ప్రస్తుతం చేపడుతున్న సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణాల పనుల తీరు అలాగే తయారైంది. దాదాపు 24 వార్డుల్లో 64 పనులను నామినేషన్ పద్ధతిపై ఎలాంటి టెండర్లు లేకుండా.. ముగ్గురు గుత్తేదారులకు పంచడం పట్ల విమర్శలు గుప్పుమంటున్నాయి.**

**- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పనుల కోసం గత ఏడాది నవంబరు 30న పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈ పనుల్లో భాగంగా సాధారణ, బీపీఎస్ నిధుల నుంచి రూ.1.76 కోట్లు నిధులతో పట్టణ పరిధిలోని అధికార పార్టీ సభ్యులు గెలుపొందిన వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. వీటికి టెండర్లు నిర్వహించాలంటే సమయం తక్కువగా ఉందని.. ఆలస్యమైతే ప్రజా అవసరాలు తీర్చేందుకు వీలుండదన్న భావనతో.. ప్రజాప్రతినిధుల సిఫార్సులతో.. అధికారులు పనులు ప్రారంభించేశారు.

### నిబంధనలకు తూట్లు..

నామినేషన్ పద్ధతిన రూ.1.76 కోట్లు వ్యయంతో చేపడుతున్న పనుల పంపిణీ విషయానికి వస్తే.. సాధారణంగా టెండర్లు నిర్వహించడం.. అందులో ఏ గుత్తేదారుడు తక్కువకు కోట్ చేస్తాడో.. అతనికి పనులు అప్పగించడం తెలిసిందే. ఇక్కడ సమయం తక్కువ కావడంతో.. ఎలాంటి టెండర్లు లేకుండా పనులన్నీ ఇష్టానుసారం పంపిణీ చేయడం గమనార్హం.


- ప్రస్తుతం ఇక్కడ జరిగే 64 పనుల్లో.. 38 పనులను స్థానికంగా ఉన్న బి.వెంకటరమణ అనే గుత్తేదారునికి ముట్టచెప్పడం చర్చనీయాంశమైంది. ఏ ప్రాతిపదికన అన్ని పనులు ఒకే గుత్తేదారునికి ఇచ్చారన్నది ప్రశ్నార్థకమే.
- మిగిలిన 26 పనుల్లో సగం ఎస్.మహబూబ్ బాషాకు, మిగిలిన సగం పీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించారు. మొత్తం పనులు చేపట్టేందుకు ముగ్గురు గుత్తేదారులు ముందుకొస్తే.. వీలైతే సమానంగా పంచాలి. అయితే ఇక్కడ పొంతనలేని విధంగా పంపిణీ చేయడం అనుమానాలకు తావిస్తోంది.
- నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించాలంటే.. అందుకు కొన్ని నియమ, నిబంధనలున్నాయి. పురపాలక సంఘ పరిధిలో గుర్తింపు పొందిన గుత్తేదారులతో సంప్రదింపులు జరపాలి. పనుల వివరాలు.. నాణ్యతా క్రమాలు వాళ్లకు తెలిజేయాలి. వాళ్లు ఎంత మేరకు తక్కువగా చేస్తారో తెలుసుకుని పనులు అప్పగించాలి. ఇలాంటివి ఏమీ జరగకపోవడం గమనార్హం.
- ఆయా వార్డుల్లోని కౌన్సిలర్లు, వార్డు కమిటీ అధ్యక్షులుగా ఉన్న వాళ్లకు పనులతో సంబంధం లేదు. ఆయా వార్డుల్లో ఏఏ పనులు చేపట్టాలన్నది మాత్రమే వాళ్లు సూచించాల్సింది. పనుల నిర్వహణ అధికారులదే. ఇక్కడ పలు వార్డుల్లో పనుల వెనుక కౌన్సిలర్లు బినామీలుగా ఉండటంతో నాణ్యతపై అధికారులు నోరుమెదపని పరిస్థితి.
- పనుల నిర్వహణలో గుత్తేదారులు ఆయా అధికార నేతలకు ముడుపులు చెల్లించారని ప్రతిపక్ష సభ్యులు బహిరంగంగా విమర్శించారు. దీనిపై పురపాలక సంఘ కమిషనర్‌కు ఆక్షేపణ పత్రాన్ని కూడా ఇచ్చారు. ప్రస్తుతం అధికార పార్టీ కౌన్సిలర్లే ఈ పనుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.
- పలు వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు, భాజపా నుంచి గెలుపొందిన సభ్యులున్నప్పటికి ఆయా వార్డు పార్టీ కమిటీ సభ్యులకు ఈ పనులను అప్పగించడం పట్ల పలువురు సభ్యుల్లోనూ అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### నాణ్యత ప్రశ్నార్థకమే..!


టెండర్ల నిబంధనల ప్రకారం జరిగి పనులు అప్పగిస్తేనే నాణ్యత అంతంతమాత్రం. ప్రస్తుతం పట్టణ పరిధిలో జరుగుతున్న సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణాల విషయానికి వస్తే నాణ్యత ప్రమాణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ఆయా వార్డులో జరిగే అభివృద్ధి పనుల నాణ్యత అన్నది ఇంజినీరింగ్ విభాగంతో పాటు ఆయా వార్డు సభ్యుడు పర్యవేక్షణలో జరగాల్సి ఉంటుంది. ఇక్కడ పనులన్నీ చాలా వరకు కౌన్సిలర్లే తమకు ఇష్టం వచ్చిన గుత్తేదారునికి పంచిపెట్టడం వల్ల నాణ్యత విషయమై అడిగే అవకాశం లేకుండా పోయింది. ఇక ప్రతిపక్షం విషయానికి వస్తే సమావేశం సందర్భంగా ఈ విషయమై ఆక్షేపణ పత్రాన్ని అందజేసింది తప్ప.. మళ్లీ ఈ విషయమై శ్రద్ధ చూపకపోవడం గమనార్హం.



3వ వార్డులో నామినేషన్ పద్ధతిలో సిమెంటు రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు (పాత చిత్రం)



పనులు అప్పగించేందుకు కౌన్సిల్ అంగీకరించిన సమావేశపు అజెండా



అధిక పనులను గుత్తేదారుడు వెంకటరమణకి అప్పగిస్తూ ఆమోదం కోసం రాసిన అజెండా పత్రం

### నాణ్యత విషయంలో రాజీపడం

టెండర్ల ప్రకారం అయితే.. పనులు అప్పగింత అంశం తమ పరిధిలోనికి వస్తుంది. ఇది నామినేషన్ పద్ధతిలో అప్పగింత కావడంతో మాకు సంబంధించింది కాదు. అత్యధిక కౌన్సిల్ సభ్యులు తీర్మానించడంతో పనులు చేపట్టాం. ఇక పనుల నాణ్యత విషయంలో రాజీ పడే అవకాశం లేదు. నిర్దేశించిన ప్రకారం పురపాలక సంఘ ఉన్నతాధికారితో పాటు తాము ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాం. పూర్తి స్థాయిలో నాణ్యత ఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతుంది.

**- రవీంద్రారెడ్డి, డీఈఈ, పురపాలక సంఘం**

## రేపు విద్యుత్తు వినియోగదారులకు అవగాహన సదస్సు

**తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే:** జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ రైతు సేవా సమితి అధ్యక్షుడు రాజేంద్రరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ 2018-19 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారులకు విద్యుత్తు ఛార్జీలు నిర్ణయించే నిమిత్తం ఈ నెల 8వ తేదీన వినియోగదారుల నుంచి అభిప్రాయులు సేకరించనున్నట్లు తెలిపారు. విద్యుత్తు ఛార్జీలు, సరఫరా సమస్యలపై కమిషన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు వినియోగదారులకు ఇది ఒక మంచి అవకాశమని చెప్పారు. దీనిపై ఈ నెల 4వ తేదీన చిత్తూరు హైరోడ్డులోని పాత మండీల సముదాయంలో మధ్యాహ్నం 3 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు జిల్లాలోని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకుని విద్యుత్తు సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో మాగంటి గోపాల్‌రెడ్డి, కేశవులుశెట్టి, నాదమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళా వర్సిటీలో ఐబూట్ క్యాంప్

**మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బుధవారం ఐబూట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ఇన్నోవేషన్ సొసైటీ డైరెక్టర్ ఆచార్య జె.కాత్యాయిని తెలిపారు. వర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఉదయం 9గంటలకు క్యాంప్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ సహకారంతో జరుగుతున్న కార్యక్రమంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నూతన ఆలోచనలను పంచుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.

# అధికారంలోకి రాగానే మీ కష్టాలు తీరుస్తా : జగన్

**వాల్మీకిపురం, న్యూస్‌టుడే :** తాము అధికారంలోకి రాగానే మీ కష్టాలను తీరుస్తానని వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర మంగళవారం వాల్మీకిపురానికి చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తూనే మధ్యమధ్యలో ప్రజలకు వద్దకు వెళ్లి తనకు అధికారం ఇవ్వాలంటూ నవరత్నాల గురించి వివరించారు. వాల్మీకిపురంలో అడుగు పెట్టగానే పెద్దఎత్తున మంగళ వాయిద్యాలు, డప్పులు, బళ్లారి డ్రమ్స్, జానపద నృత్యాలతో వైకాపా శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. వాల్మీకిపురం గాంధీసర్కిల్‌లో ఆయన వైకాపా జెండాను ఆవిష్కరించే సమయంలో తోపులాట జరిగింది. అయినా ఆయన జనం మధ్య నుంచే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ప్రజలు జై జగన్ అంటూ నినదించారు. మదనపల్లె నియోజకవర్గంలోని పూలవాండ్లపల్లె నుంచి స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు సాయికృష్ణారెడ్డిలతో కలిసి పాదయాత్ర దాదాపు 14 కిలోమీటర్ల మేర సాగింది. ఈ పాద యాత్రలో వైకాపా శ్రేణులు, కార్యకర్తలు అలుపుసలుపూ లేకుండా ఉరకలేసే ఉత్సాహంతో ముందుకు కదిలారు. రహదారులన్నీ జనంతో నిండిపోయాయి. ప్రతి పల్లె వద్ద ఆయన ఆగుతూ అక్కడున్న మహిళలను, వృద్ధులను, రైతులను ఆప్యాయంగా పలకరించారు. తమ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే రాజన్న పాలనను ఆవిష్కృతం చేస్తామని అన్నారు. నవరత్నాలను అమలు చేసి ప్రజల ముఖాల్లో వెలుగులు నింపుతామని అన్నారు. రైతుల కష్టాలను తీరుస్తామని, పేదలకు పెద్ద చదువులను దగ్గర చేస్తామని చెబుతూ ప్రజలకు వందనాలు చేస్తూ ముందుకు సాగారు. పాదయాత్ర సాయంత్రం చింతపర్తికి చేరుకుంది. రాత్రి ఇక్కడే బస చేసి బుధవారం మధ్యాహ్నం కలికిరిలో జరిగే బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఎంపీపీ అరుణమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీవల్లి, వైకాపా నాయకులు హరీష్‌రెడ్డి, చింతల ఆనందరెడ్డి, శివానందరెడ్డి, కేశవరెడ్డి, గాంధీపేట రఘు, కాలనీ శంకర, రాము, కాదరి, చికెన్ మస్తాన్, వరదారెడ్డి నారదరెడ్డి, జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనం మధ్య నుంచే పార్టీజెండాను ఆవిష్కరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

## 8న ముగ్గుల పోటీలు

**తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే:** తిరుపతి నగరపాలిక సంస్థ ఆధ్వర్యంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 8న ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు నగరపాలిక కమిషనర్ హరికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొనేవారు జనవరి 6వ తేదీలోపు బైరాగిపట్టెడలోని ఎంజీఎం పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈనెల 8న తిరుపతి ఇందిరా మైదానంలో ఉదయం 6 గంటలకు పోటీలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలకు అవసరమైన రంగులను నగరపాలిక సంస్థ అందజేస్తుందని, విజేతలకు ఈనెల 11న బహుమతుల ప్రదానం ఉంటుందని చెప్పారు.

# తిరుపతి



సప్తగిరీశున్ని దర్శించుకుని వస్తున్న పాలిమారు మఠాధిపతి విద్యాదీశ తీర్థస్వామి. చిత్రంలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

## శ్రీవారి సేవలో పాలిమారు మఠాధిపతి

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని కర్ణాటక రాష్ట్రం పాలిమారు మఠాధిపతి విద్యాదీశతీర్థ స్వామి మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో ఆలయ మర్యాదల ప్రకారం మఠాధిపతికి తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారిని దర్శించుకోగా స్వామివారి తీర్థప్రసాదాలను ఈవో అందచేశారు. కార్యక్రమంలో శ్రీవారి ఆలయ బొక్కసం బాధ్యులు గురురాజారావు ఉన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు

## వైభవంగా చండీహోమం

**తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే:** తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా చండీహోమం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో హోమం ప్రారంభమైంది. ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఆర్‌సీ మునికృష్ణ, ఈవో సుబ్రహ్మణ్యం, పాలకమండలి సభ్యుల చేతుల మీదుగా పూర్ణాహుతి నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అర్చకులు అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం తహసీల్దార్‌గా లోకేశ్వరి



**రామచంద్రాపురం, న్యూస్‌టుడే:** రామచంద్రాపురం మండలం తహసీల్దార్‌గా లోకేశ్వరి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అంజద్ హుసేన్ డిసెంబరు 31న పదవీవిరమణ పొందారు. నిమ్మనపల్లి మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న లోకేశ్వరి రామచంద్రాపురం మండల తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు.

## అమ్మవారి సేవలో ఈనాడు

**తిరుచానూరు;** ఉదయం:4.00-4.30: సుప్రభాతం;4.30-5.00: ధనుర్మాసం గంట;5.00-6.00: ధనుర్మాస దర్శనం;6.00-6.30: సహస్రనామార్చన;6.30-7.00: నిత్యార్చన;7.00-8.00: మొదటి గంట, నైవేద్యం;10.30-12.00: కల్యాణోత్సవం;10.00-6.00: సర్వదర్శనం;6.00-7.00: రాత్రి గంట, నైవేద్యం;6.00-7.00: ఊంజల్ సేవ;7.00-8.45: సర్వదర్శనం;9.00: ఏకాంత సేవ. **-న్యూస్‌టుడే, తిరుచానూరు**

# ఆర్టీసీ డ్రైవర్లకు సౌకర్యాలు

**న్యూస్‌టుడే, తిరుపతి(ఆర్టీసీ)**

**తి**రుపతి ఆర్టీసీ బస్టాండ్‌కు దూర ప్రాంతాల నుంచి వచ్చే డ్రైవర్లు, కండక్టర్లను వణికిస్తున్న చలి నుంచి రక్షణకు అధికారులు వసతులు కల్పించారు. వేడి నీళ్లకోసం విశ్రాంతి గదులలో గీజర్లు అమర్చారు. సుమారు 200 నుంచి 600 కిలోమీటర్ల దూరం నుంచి తిరుపతికి వచ్చే వన్‌మ్యాన్ సర్వీసుల డ్రైవర్లు, సహాయకులకు శీతాకాలంలో ఆర్టీసీ ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి, తెల్లవారు జామున తిరుపతికి చేరుకునే వీరి కోసం అధికారులు తీసుకున్న జాగ్రతలతో డ్రైవర్లు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లోని డ్రైవర్ల విశ్రాంతి గదుల నిర్మాణం ఏడాదికాలంగా నత్తనడకన పనులు జరుగుతున్న విషయాన్ని గత ఆరు నెలల క్రితం 'ఈనాడు' మినీలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు తక్షణం పనులు ప్రారంభించారు. విజయవాడ ప్రధాన కేంద్రంలో బస్ భవన్ నుంచి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడంతో నిర్మాణ పనులు శరవేగంగా పూర్తిచేశారు. విశ్రాంతి గదులలోకివేడి, చలి దూరకుండా అద్దాల కిటికీలు, తలుపులు ఏర్పాట్లు చేశారు. ఆధునిక ఫ్యాన్లతో గాలిశుద్ధి చేసే విధంగా ఏర్పాట్లు చేశారు.



డ్రైవర్ల విశ్రాంతి గది

### రూ.30 వేలలో గీజర్లు

ఆర్టీసీ బస్టాండ్‌లోని డ్రైవర్ల విశ్రాంతి గదుల స్నానపు గదుల వద్ద రూ.30వేలతో ఏర్పాటు చేసిన గీజర్లు 24గంటల పాటు వేడినీళ్లను అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాలైన నరసరావుపేట, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు తదితర ప్రాంతాల నుంచి వచ్చే డ్రైవర్లకు సమయానికి సరైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా డ్రైవర్లు ఎటువంటి ప్రమాదాలు చేయకుండా క్షేమంగా గమ్యం చేర్చగలరు. డ్రైవర్లకోసం ప్రత్యేక వంటగది, డైనింగ్‌హాలు, ఆర్‌వో ప్లాంట్ వసతి కల్పించారు.






డ్రైవర్ల విశ్రాంతి గదిలో ఏర్పాటు చేసిన గీజరు, విశ్రాంతి గదులకు ఏర్పాటు చేసిన అద్దాల తలుపులు

# సంక్రాంతి నాటికి గృహ ప్రవేశాలు

**కమిషనర్ హరికిరణ్**

**తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే:** తిరుపతి నగరపాలిక పరిధిలో 2009 సంవత్సరం నుంచి పక్కా గృహాల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు సంక్రాంతి లోపు గృహాలను అప్పగించనున్నట్లు నగరపాలిక కమిషనర్ హరికిరణ్ స్పష్టం చేశారు. నగరపాలిక కార్యాలయ ఆవరణలోని లలిత కళా ప్రాంగణంలో ఆయన దామినేడు నూతన గృహ సముదాయం, ఒకటో విడత జన్మభూమి దరఖాస్తుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దామినేడు వద్ద 61 విభాగాల్లో 1664 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వివరించారు. వీటి కోసం 2009లో దరఖాస్తు చేసిన లబ్ధిదారులు.. కేటాయించిన రూ.40 వేలను ఈనెల 8లోపు చెల్లించాలని.. సొమ్ము చెల్లించిన వారికి ఈనెల 10న లబ్ధిదారుల సమక్షంలో లాటరీ తీసి ఇళ్లను కేటాయించనున్నట్లు తెలిపారు. సొంత ఇళ్లు లేని, ఇతర ప్రభుత్వ పథకాలలో గృహవం పొందని వారు అర్హులని, లబ్ధిదారుడు, వారి కుటుంబసభ్యుల పేరు మీద ఇల్లు, పన్ను రశీదు కలిగి ఉండరాదని ఆయన వెల్లడించారు. తిరుపతి నగరపాలిక సంస్థ పరిధిలో తెల్ల రేషన్‌కార్డు ఉండాలని, ఆధార్ చిరునామా ఎక్కడిదైనా అనుమతించే వెసులుబాటు ఉందన్నారు. దాదాపు వెయ్యి మంది వివరాలు తెలియకపోవడంతో జన్మభూమి మొదటి విడత దరఖాస్తుదారులకు దామినేడు వద్ద గృహాలను కేటాయించాలని భావిస్తున్నామని, అందుకే వారితో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అర్హతలు కలిగి ఉన్న లబ్ధిదారులు నగరపాలిక అధికారులను సంప్రదిస్తే గృహాలను కేటాయించనున్నట్లు వివరించారు. లబ్ధిదారుల అనుమానాలను నగరపాలిక ఉప కమిషనర్ బి.బాలాస్వామి నివృత్తి చేశారు. కార్యక్రమంలో నగరపాలిక రెవెన్యూ అధికారి సేతుమాధవ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారులతో సమావేశమైన నగరపాలిక కమిషనర్ హరికిరణ్

## రెండు ముక్కలు.. నగరవాసికి చిక్కులు!




నగరంలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం, ఎస్వీ జూనియర్ కళాశాల ఆర్చి కూడలిలో మ్యాన్‌హోల్‌కు ఏర్పాటు చేసిన పైకప్పు రెండు ముక్కలుగా పగిలి కుంగి ప్రమాదకరంగా తయారైంది. దెబ్బతిన్న మ్యాన్‌హోల్ పైకప్పు కారణంగా రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులు, వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు నూతన పైకప్పు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## దళిత, గిరిజనులను పూజారులుగా నియమించాలి

**తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే:** తితిదే దేవాలయాల్లో దళిత, గిరిజనులను పూజారులుగా నియమించాలని గిరిజన ప్రజా సమాఖ్య నాయకుడు వడిత్యా శంకర్ నాయక్ తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌ను కోరారు. మంగళవారం తితిదే పరిపాలనా భవనంలోని ఈవో కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ తితిదే దేవాలయాల్లో సంస్కృతి, వేద విద్య అభ్యసిస్తున్న దళిత, గిరిజనులకు పూజారులుగా, అర్చకులుగా, ప్రచారకర్తలుగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేరళ ప్రభుత్వం అక్కడి హిందూ దేవాలయాల్లో దళిత, గిరిజనులను పూజారులుగా, అర్చకులుగా నియమించిందని గుర్తు చేశారు.



ఈవోకు వినతిపత్రం అందజేస్తున్న జీపీఎస్ నాయకులు

**మంచి మాట**

☛ ఇసుమంత ఆచరణ, ఇరవై వేల టన్నుల వ్యర్థమైన మాటలతో సమానం.

- స్వామి వివేకానంద



# తిరుపతి



# రూ.68 కోట్లతో విలీన గ్రామాల అభివృద్ధి

## జన్మభూమి- మాఊరులో ఎమ్మెల్యే సుగుణమ్మ





అక్కారంపల్లెలో 'జన్మభూమి- మాఊరు'లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుగుణమ్మ, మహిళలు ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ స్టాల్

**జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే:** ప్రజల సంక్షేమం కోసం.. వారి ఆకాంక్షలు నెరవేర్చడం కోసం, రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం జవాబు దారీ పాలన సాగిస్తోందని తిరుపతి శాసన సభ్యురాలు ఎం.సుగుణమ్మ అన్నారు. తిరుపతి నగర పరిధి ఒకటోవార్డులోని అక్కారంపల్లెలో మంగళవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం దారం తెగిన గాలిపటంలా మారిన రాష్ట్ర పరిస్థితులను చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును జనం ఎన్నుకున్నట్లు చెప్పారు. ప్రజల ఆశలను వమ్ముచేయకుండా సీఎం రాష్ట్రాన్ని పాలిస్తున్నారని తెలిపారు. ఒకవైపు రాష్ట్రాభివృద్ధి, మరోవైపు ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారని తెలిపారు. తిరుపతి నగరాన్ని స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన ప్రణాళికలు అమలు దశకు చేరుకున్నాయన్నారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. తిరుపతిని ఆనుకుని ఉన్న రాజీవ్‌నగర్, తిమ్మినాయుడుపాలెం, ఎమ్మార్‌పల్లె పంచాయతీలను 2013లో నగరంలోకి విలీనం చేయడం జరిగిందన్నారు. ఈగ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.68 కోట్లు మంజూరు చేయనుందని, తద్వారా ఆయా గ్రామాల్లో యూడీసీ, అమృత్ పథకం అమలు, సీసీరోడ్లు, కాలువల నిర్మాణం పనులు పూర్తిచేస్తామని చెప్పారు. నగర కమిషనర్ హరికిరణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముందే జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పెద్దపండుగను తీసుకు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు ఏప్రభుత్వమూ చేయని విధంగా కుటుంబ వికాసం.. సమాజ వికాసం అనే నినాదంతో పాలన సాగిస్తోందన్నారు. జన్మభూమి కార్యక్రమంలో కొత్త పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు ప్రజలకు అందజేసి, ఆనందంగా ఉండేలా ప్రభుత్వం చేస్తోందన్నారు. ప్రతి కుటుంబం ధీమాతో ఉండేలా చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రమాదంలో ఏకుటుంబంలోనైనా ఎవ్వరైనా గాయపడినా, చనిపోయినా తక్షణం రూ.2 లక్షలు, రూ.5లక్షలు సొమ్మును అందజేస్తూ ఆకుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. ఇప్పటి వరకు ఏప్రభుత్వమూ ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టలేదని చెప్పారు. తిరుపతి లాంటి ఆధ్యాత్మిక నగరంతోపాటు, రాష్ట్రంలో 24 గంటల నిరంతర విద్యుత్తు అమలులో ఉందన్నారు. తిమ్మినాయడుపాలెం విలీనమైన నాటి నుంచి ఇప్పటి వరకు అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. యూడీసీ, గంగనీరు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.28 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అభివృద్ధి కోసం ఇప్పుడు ఎవ్వరూ ధర్నాలు చేయవలసిన అవసరంలేదన్నారు. నగరంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించడంలో భాగంగా ఇప్పటికే ఆగిపోయి ఉన్న 7500 ఇళ్లను రూ.100 కోట్ల హడ్కో రుణం ద్వారా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అదనంగా మరో 15000 ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని, తిరుపతి రూరల్ కొత్తపల్లె సమీపంలో భూసేకరణ జరుగుతోందన్నారు. కార్యక్రమంలో తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు కాయం వెంకటరత్నం, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధారాణి, నాయకులు దంపూరి భాస్కర్, ఆర్.సి. మునికృష్ణ, మస్తాన్‌నాయుడు, శ్రీనివాసులు, డాక్టర్ ఆశాలత, నీలంబాలాజీ, సూరా సుధాకర్‌రెడ్డి, గుణశేఖర్‌నాయుడు, మోహన్‌రావు, కుమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు నియంత్రిక.. నిర్లక్ష్యం చాలిక!

నగరంలోని భవానీనగర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద కపిలతీర్థం రోడ్డు పక్కన ఒకేచోట నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్‌శాఖ ఏర్పాటు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. రక్షణ చర్యలు మరిచారు. వాటి చుట్టూ కంచెగానీ, రక్షణ గోడగానీ నిర్మించ లేదు. నిత్యం ఇటు వైపు నుంచే విద్యార్థులు, భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. తక్షణమే విద్యుత్‌శాఖ అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

నేటి 'చిత్రం'

ఈనాడు, తిరుపతి



# తొలిరోజు జన్మభూమిలో దరఖాస్తుల వెల్లువ

## 436 పెన్షన్లు, 186 రేషన్‌కార్డులు, 41 గృహాల పంపిణీ

**తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని తొలి రోజైన మంగళవారం నగరపాలిక యంత్రాంగం ప్రణాళికా బద్ధంగా నిర్వహించింది. నగరంలోని 1, 11, 21, 31, 41 వార్డుల్లో జన్మభూమిని తొలిరోజు విజయవంతంగా పూర్తి చేశారు. పాత తిమ్మినాయుడుపాలెం పంచాయతీ కార్యాలయం, పీకే లేఆవుట్, ఎస్వీనగర్‌లోని కిరణ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, నగరపాలిక కమిషనర్ బంగ్లా వద్ద ఉన్న గాంధీ భవన్‌ట్రస్టు ప్రాంగణం, వరదరాజనగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో జన్మభూమి సభలు నిర్వహించారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో తొలి రోజైన మంగళవారం 186 మందికి రేషన్‌కార్డులు, 436 మందికి పెన్షన్లు, 41 మందికి పక్కా గృహాల కేటాయింపు పత్రాలు, 8 మందికి చంద్రన్న బీమా పరిహారం పంపిణీ చేశారు.

### కిటకిటలాడిన జన్మభూమి- మాఊరు ప్రాంగణాలు

తిరుపతి నగరపాలికలో మంగళవారం ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమాల సభలు ప్రజలతో కిటకిటలాడాయి. జన్మభూమి కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్న లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. సభల వద్దనే ఉచిత వైద్య సేవలు, నిరుద్యోగ యువతీయువకుల శిక్షణ కార్యక్రమాలకు పేర్ల నమోదు కేంద్రాలు, అర్జీల స్వీకరణ కేంద్రాలు, మెప్మా స్టాళ్లు ఏర్పాటు చేశారు. అన్ని శాఖలు ఒక్క చోటుకు రావడంతో ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. రేషన్‌కార్డులు, ఇళ్లు, పింఛన్ల కోసం అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. సాయంత్రం వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరించి విభాగాల వారీగా క్రోడీకరించి నగరపాలిక కార్యాలయానికి తరలించారు. ప్రతి అర్జీని నమోదు చేయాలని నగరపాలిక కమిషనర్ హరికిరణ్ ఆదేశించారు. నగరపాలిక అదనపు కమిషన్ శ్రీదేవి, ఉపకమిషనర్ బాలాస్వామిల పర్యవేక్షణలో ప్రత్యేకాధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, తెదేపా రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న నగరపాలిక కమిషనర్ హరికిరణ్, ఎమ్మెల్యే సుగుణమ్మ

### నేడు జన్మభూమి సభలు జరగనున్న ప్రాంతాలు

తిరుపతి నగరంలో బుధవారం 2, 12, 22, 32, 42 వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించనున్నారు. రెండో వార్డులోని తిమ్మినాయుడు పాలెం పరిధిలోని కృష్ణారెడ్డినగర్‌లో, కెన్నడినగర్‌లోని నగరపాలిక ప్రాథమిక పాఠశాల, తుమ్మలగుంట మునిరెడ్డినగర్, ఆర్.ఎస్. మాడవీధిలోని నగరపాలిక ఉన్నత పాఠశాల, సప్తగిరినగర్‌లోని శివశక్తి కళ్యాణ మండపంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# శ్రీకోదండ రామాలయంలో పౌర్ణమి వేడుకలు

**తిరుపతి(వాణిజ్యం), న్యూస్‌టుడే:** తిరుపతి శ్రీకోదండ రామాలయంలో మంగళవారం పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక సేవలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం తోమాల, సహస్రనామార్చన జరిపించారు. అష్టోత్తర శత కలశాభిషేకం ఆలయ ప్రధాన అర్చకులు ఏఆర్ ఆనందకుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం బంగారు తిరుచ్చిలో ఉత్సవర్లను సర్వాంగ సుందరంగా అలంకరించి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తూ శ్రీరామచంద్ర పుష్కరిణికి తీసుకువెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహించారు.




**ప్రతాప్** - ఒక్కక్షణం
**జయశ్యామ్**- 2 కంట్రీస్
**విఖ్యాత్** - ఆక్సిజన్
**బిగ్‌సినిమా**- ప్రాజెక్టు జెడ్
**వేల్‌రామ్స్**- హలో
**జగత్**- ఎమ్‌సీఏ
**శ్రీనివాస** - ఒక్కక్షణం
**కృష్ణతేజ**- ప్రాజెక్టు జెడ్
**సంధ్య** - ఎమ్‌సీఏ
**సీవీఎస్**-సప్తగిరి ఎల్ఎల్‌బీ
**మినీప్రతాప్**- టైగర్ జిందాహై
**శ్రీనివాసతేజ**- జ్యూమాంజి
**పీజీఆర్**- హలో
**తేజ** - సీత రామునికోసం
**ఐ.ఎస్.మహల్**- నెక్ట్స్ నువ్వే
**పళణి**- వేళక్కారన్, సక్కా పోదు పోదు రాజా
**సీఎస్ సినిమాస్(దేవేంద్ర)**- జ్యూమాంజి

# చెత్త నుంచి సంపద కేంద్రాలతో బహుళ ప్రయోజనాలు



**కిర్లంపూడి, న్యూస్‌టుడే:** గ్రామాల్లో చెత్తనుంచి సంపద కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని తూర్పుగోదావరి జిల్లా బూరుగుపూడి సంసద్ ఆదర్శగ్రామ సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. చిత్తూరు జిల్లాలోని వి.కోట, తొట్టెంబేడు, పాకాల, అరగొండ, కార్వేటినగరం, కురబాలకోట మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, హరిత రాయబారులు, ఫీల్డ్ ఇన్‌స్ట్రక్టర్లకు బూరుగుపూడిలో శిక్షణ ఇచ్చారు. చెత్తనుంచి సంపద కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, పోషకాహార వనాల నిర్వహణ, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలపై సర్పంచి సూర్యచంద్ర వారికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తనుంచి సంపద కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా రిసోర్సుపర్సన్ శివరాజు, సోము ప్రకాశరావు, పాటంశెట్టి గోవిందయ్య, ఎఫ్‌టీసీలు గణేశ్, బాలాజీ పాల్గొన్నారు.

**బూరుగుపూడిలో చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన సర్పంచులు, హరిత రాయబారులకు శిక్షణ ఇస్తున్న సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర**

## తిరుపతి ప్రత్యేక కోర్టులో జరిమానాలు

**తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే:** తిరుపతి ప్రత్యేక కోర్టులో పలువురు నిందితులకు రూ. 87,250 జరిమానా విధిస్తూ తిరుపతి మూడో అదనపు మున్సిఫ్ న్యాయమూర్తి శాయికుమారి శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు... తిరుపతి నగరంలో నూతన సంవత్సరం సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడిపిన 24మంది వాహన చోదకులపై తిరుపతి ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదుచేశారు. ట్రాఫిక్ సిఐ పార్థసారథి పర్యవేక్షణలో డిసెంబరు 31న రాత్రి నగర ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 24మంది వాహన చోదకులు నిబంధనలు ఉల్లంఘిస్తూ పట్టుబడ్డారు. వారిని మంగళవారం తిరుపతి ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ సమయంలో నిందితులు నేరం అంగీకరించారు. న్యాయమూర్తి సదరు నిందితులకు జరిమానా విధించారు.

# EENADU CLASSIFIEDS

## BUSINESS SERVICES

### WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

### BUSINESS OFFER

**శ్రీ అన్నయ్** క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

## BUILDING & CONSTRUCTION

### WATER PROOFING

WATER PROOFING స్లాబ్ లీకేజ్, బాత్‌రూమ్ లీకేజ్, గోడల లీకేజ్, క్రాక్‌లు వచ్చిన గోడల నుంచి నీరు కారిన, స్లాబ్ పగుళ్లు వచ్చిన జర్మని కెమికల్స్‌తో Perfect గా చేయబడును. ✆ 90008 49068, 94940 70510.

## HEALTH CARE

### WEIGHT LOSS CENTERS

**5 వారాలలో** డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

## PEOPLE CARE

### OLD AGE HOME

**అమరావతి ఓల్డేజ్** హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.



## REAL ESTATE

**తిరుపతిలో ప్లాట్లు,** అపార్ట్‌మెంట్స్, ల్యాండ్స్, కమర్షియల్ బిట్స్ అమ్మదలచిన/ డెవలప్‌మెంట్ కొరకు ఇవ్వదలచిన డైరెక్ట్ ఓనర్స్. సంప్ర॥ 90006 37999.

### FLAT FOR SALE

**తిరుపతి, కె.టి.రోడ్డు,** లక్ష్మీ అపార్ట్‌మెంట్స్‌నందు అన్ని వసతులు గల 2 BHK ఫ్లాటు కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్రదించండి ✆ 95151 25854, 98856 34077.

### PLOT FOR SALE

**తిరుచానూరు** శ్రీ పద్మావతి అమ్మవారి గుడికి **3KM** సమీపంలో కొత్తూరు-గంగనగుంట వద్ద లక్ష్మీనారాయణ టెంపుల్ సిటి నందు Tuda ప్లాట్లు కలవు. ✆ 98490 99268.

**MK GARDENS:** ఏర్పేడు IIT, IISER, IT HUB లకు అతి చేరువలో హైవే మెయిన్ రోడ్డు వెంచర్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్‌కు ప్లాట్లు కలవు. RKN Homes & Developers. ✆ 88015 01376, 90006 37999.

**శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థలకు** దగ్గరగా మాలారా గార్డెన్స్ TUDA అప్రూవల్ వెంచర్‌నందు Plots సేల్స్‌కు కలవు. Sq.ft. Rs.750/- only. Jan 3 నుండి 15వ తేదీలోపు Plot Book చేసుకున్నవారికి 1/2 Kg. వెండి ఫ్రీ. ✆ 98855 48822, 95055 78443.

### LEASE / RENT

**తిరుపతి గ్రూప్‌థియేటర్** (ప్రతాప్ థియేటర్) ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్ 2400 Sq.ft. మరియు 2, 3 ఫ్లోర్స్ ఒక్కోటి 2500 Sq.ft. లిఫ్ట్ మరియు పార్కింగ్, నీటివసతి కలదు. కమర్షియల్, ఆఫీస్, బ్యాంక్స్, హోటల్, హాస్టల్స్‌కి లీజ్, రెంట్ పద్ధతి & బాడుగకు ఇవ్వబడును. ✆ 97048 23366, 98481 75025.

### TO-LET

3 BEDROOM Flat 1350 Sq.ft. for rent at Pasuparthy Enclave, Opp. RTO Office, Mangalam, Tirupati. Con: 91779 56449.

## JOBS

Wanted Doctors MBBS, DCH & Skin specialist. Ramachandra Hospital, Rajampet. ✆ 9666100254, 9866862008.

WANTED MATHEMATICS Teacher for PCR E.M. High School, P.K.Layout, Tirupati. ✆ 98498 78202.

**తిరుపతి Make** My Trip లో టీమ్ లీడర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (టు వీలర్ ఉండాలి) Qul: Inter to PG. ✆ 90301 44447, 0877- 6641979.

**తిరుపతిలోని ప్రముఖ** ISO సర్టిఫైడ్ వివాహ సంస్థ నందు పనిచేయుటకు లేడీ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. ✆ 0877-2245461, 98666 98833.

**హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో** 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

**సబ్ కాంట్రాక్టర్స్** కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపనీకి రోడ్ అప్రోచెస్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కల్గిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

**బెంగుళూరు &** మీ జిల్లాలో పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్, రూరల్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, లేడీ టెలికాలర్స్, హెల్పర్స్, ITI & డిప్లొమా ఆల్ ట్రేడ్స్ M/F కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. జీతం: 12-18,000. ✆ 91647 79321, 91646 58147.

**హోటల్‌లో తిరుపతినందు** పనిచేయుటకు ఆడపనివారు & పురుషులు హెల్పర్స్, అసిస్టెంట్స్ అర్జంటుగా కావలెను. ✆ 97049 06250, 91820 23979.

VAGMI FINANCE, చిత్తూరునందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు 2 వీలర్ కలిగిన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 88951.

**తిరుపతిలో లారీ** నడుపుటకు డ్రైవర్లకు జీతము నెలకు 20,000/- , క్లీనర్లకు 6,000/-, సూపర్‌వైజర్లకు 6,000/-. సంప్రదించండి. ✆ 94917 77169.

**శ్రీరామ్ గ్రూప్** సంస్థలో ఉత్సాహవంతులైన బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఏదైనా డిగ్రి. వ: 30 సం॥లోపు. 2 వీలర్ తప్పనిసరి. ఆకర్షణీయమైన జీతం. పెట్రోలు, ఇన్సెంటివ్స్ కలవు. ఇంటర్వ్యూ 6-1-18. శ్రీరామ్ చిట్స్ జోనల్ ఆఫీసు, కెనరా బ్యాంక్ 3rd ఫ్లోర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి. సంప్రదించండి ✆ 98498 24011.

WANTED TEACHERS for Pre Primary, Biology, Telugu. Cont: Vignan Public School, Korlagunta, Tirupati. ✆ 95504 63222.

**సూర్య హాస్పిటల్‌నందు** పనిచేయుటకు నర్సులు GNM/ ANM, PRO లు, ఫార్మసిస్టులు, ఆయమ్మలు మరియు Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 95021 94848, 92477 99341.

WANTED MARKETING EXECUTIVES in Tirupati. Two Wheeler Must. ✆ 89199 77511, 81256 96884.

### గమనిక

**క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**



# వ్యవసాయ కళాశాలలో క్రీడా పోటీల విజయోత్సవం

## రాష్ట్రస్థాయి బహుమతులు దక్కించుకున్న విద్యార్థులకు అభినందన



**అభినందన సభలో ప్రసంగిస్తున్న వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ రాజరాజేశ్వరి**

**తిరుపతి(పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే:** తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో మంగళవారం క్రీడా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర వ్యవసాయ కళాశాలల వార్షిక క్రీడా, సాంస్కృతిక పోటీల్లో అత్యధికంగా బహుమతులు, వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కించుకున్న నేపథ్యంలో కళాశాలలో మంగళవారం విజేతల అభినందన సభను ఏర్పాటు చేశారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.రాజరాజేశ్వరి అధ్యక్షతన వ్యవసాయ కళాశాల మైదానంలో సభ ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ కళాశాల చరిత్రలో ఇంత సంఖ్యలో బహుమతులు సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యుడు ఎస్.ఆర్.కోటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యుల పోస్టుల భర్తీలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ సత్యగోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల క్రీడావసరాలను దృష్టిలో ఉంచుకుని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రాజరాజేశ్వరి ఎంతో సహాయ సహకారాలు అందించారని, ఆ కారణంగా రాష్ట్ర స్థాయిలో అత్యధిక బహుమతులు సాధించగలిగామని అభిప్రాయపడ్డారు. క్రీడల ప్రాధాన్యతను, అవశ్యకతను, ప్రయోజనాలను అధ్యాపకులు డాక్టర్ పద్మోదయ, డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ హేమలత వివరించారు. విద్యార్థులు తమ అనుభవాలను అధికారులతో పంచుకున్నారు. సమావేశానికి సీనియర్ ఆచార్యులు డాక్టర్ భాస్కర పద్మోదయ, అధ్యాపకులు డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ హేమలత, వ్యాయామ విభాగపు అచార్యులు డాక్టర్ రవిప్రకాష్‌రెడ్డి, విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ పీవీ సత్యగోపాల్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు. బాస్కెట్‌బాల్, క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్‌లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను, టెన్నికాయిట్, వాలీబాల్, బాలికల అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సాంస్కృతిక, వక్తృత్వ పోటీల్లో విజేతను ప్రత్యేకంగా అభినందించారు. అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కించుకున్న ఉమాదేవిని, క్రికెట్ జట్టు కెప్టెన్ రషీద్, వైష్ణవి, కుసుమ ఇతర విద్యార్థినీ, విద్యార్థులను ప్రతిభను కొనియాడారు.



**విజేతలైన విద్యార్థులతో కళాశాల అధికారులు**

# పోలవరం సాధనకు పాదయాత్ర

- 10న సామూహిక సత్యాగ్రహం
- కాంగ్రెస్ నేత తులసిరెడ్డి



**ప్రాజెక్టు వల్ల ప్రయోజనాలను వివరిస్తున్న తులసిరెడ్డి**

**తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే:** పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్రానికి వరప్రసాదం అని, 2018 చివరి నాటికి పూర్తి చేయాలని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రలో భాజపా, రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వాలు అధికారంలోకి రావటంతో పోలవరం ప్రాజెక్టు నత్తనడకన సాగుతున్నట్లు ఆరోపించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయి రాష్ట్ర ప్రజలు ఫలాలు అనుభవించేవారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నుంచి వ్యవసాయం అంటే దండగా అనే లక్ష్యంతో ఉన్నారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన.. అనుమతులు తెప్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు కాసుల కోసం, ఇంజినీర్ల మధ్య కమిషన్ల కోసం కేంద్ర నుంచి ప్రాజెక్టు బాధ్యత తీసుకున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విభజన చట్టంలోని రాష్ట్ర ఖజానాపై భారం మోపకుండా.. మొత్తం ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించాలని, బహుళార్థసాధక ప్రాజెక్టులో నాణ్యత లోపించకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు సంబంధించి డిమాండ్ల సాధనకు తమ నాయకుడు రఘువీరారెడ్డి నాయకత్వంలో ఈ నెల 7, 8 తేదీల్లో మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. 7వ తేదీన తూర్పు గోదావరి జిల్లా దవళేశ్వరం నుంచి పాదయాత్ర ప్రారంభమై 42కిలోమీటర్లు సాగి, 9వ తేదీ పోలవరం చేరుకుంటుందని చెప్పారు. 10వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామూహిక సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను మ్యాప్ ద్వారా వివరించారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు ప్రమీలమ్మ, రాంభూపాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, గోపి, సావిత్రమ్మ, సంధూజ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెయ్యి పట్టుకుని నడుస్తున్న రొంపిచెర్ల ఎస్సై నాగార్జునరెడ్డి

## జగన్‌తో కలిసి ఎస్సై పాదయాత్ర

**వాల్మీకిపురం, న్యూస్‌టుడే :** వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో జరిగిన ఓ సంఘటన చర్చనీయాంశమైంది. మంగళవారం చిత్తూరు జిల్లా మదనపల్లె నియోజకవర్గంలోని పూలవాండ్లపల్లె నుంచి వాల్మీకిపురం మధ్య సాగిన పాదయాత్రలో విధులు నిర్వహించే నిమిత్తం వచ్చిన రొంపిచెర్ల ఎస్సై నాగార్జునరెడ్డి కొంతసేపు జగన్ చేయి పట్టుకుని నడవడాన్ని చూసి పార్టీ నాయకులు సైతం అవాక్కయ్యారు. అనంతపురం జిల్లాకు చెందిన నాగార్జునరెడ్డి కడప జిల్లాలో వివాహం చేసుకున్నారు. గతంలో ఈయన చౌడేపల్లె ఎస్సైగా పనిచేశారు. వారం రోజుల కిందటే చిత్తూరు నుంచి వచ్చి రొంపిచెర్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగి ఒక పార్టీ అధినేత వెంట సన్నిహితంగా నడవటమేమిటని పలువురు గుసగుసలాడారు.

# పులిచెర్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈపై వేటు

**(మొదటి పేజీ తరువాయి)** బిల్లులు స్వాహా చేశారు. డిసెంబరు 4న 'ఈనాడు' దినపత్రికలో 'మరుగుదుడ్లా మెక్కేశారు' అనే శీర్షికన వార్త ప్రచురితమైన విషయం విధితమే. ఇదిలా ఉండగా.. ఏఈ డిజిటల్ కీని పులిచెర్ల పంచాయతీ కార్యదర్శి సుభహాన్‌కి ఆరు నెలలు పాటు ఇచ్చినట్లు అంగీకరించారని విచారణ అధికారులు నివేదించారు. దీంతో ఆమెకు గత నెల 15న ఏఈకి విచారణ అధికారులు సంజాయిషీ నోటీసును జారీ చేశారు. ఏఈ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో పాటు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు పాలనాధికారి ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇప్పటికే పులిచెర్ల పంచాయతీ కార్యదర్శి శివ సస్పెండ్ కాగా ప్రస్తుతం ఏఈపై వేటు పడింది.

**(మొదటి పేజీ తరువాయి)** సర్వేపల్లిలోని ఆయిల్ ప్యాకింగ్ స్టేషన్‌కు వెళ్లాలని ఆదేశాలు ఇచ్చింది.

### దళారుల ఇష్టారాజ్యం

ఏపీ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ధరకు అనుగుణంగానే రైతులు తమ పంటను అమ్ముకుంటారు. వీరు నిర్ణయించే మద్దతు ధరకు ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన వెంటనే ఆ సమాచారాన్ని రైతులకు చేరవేస్తారు. దీంతో పాటు 11 కొనుగోలు కేంద్రాలను తెరుస్తారు. ఈ కేంద్రాల్లో మద్దతు ధర పక్కాగా అమలు చేస్తారు. ప్రస్తుత సీజన్‌లో క్వింటాలుకు రూ. 4,440లుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తే.. ఆ మేరకు అమలు చేశారు. 2016లో పంట సరిగారాని సందర్భంలోనే అధికారులు రూ. 4,225ల మద్దతు ధర ఇచ్చేలా ప్రకటనలు చేయడం రైతులను నష్టాల నుంచి బయటపడేసింది. దీంతో కొనుగోలు కేంద్రాలకు రాకుండా.. బయట వ్యాపారులకు అమ్ముకునే రైతులు సైతం ఫెడ్ నిర్ణయించిన ధరకు అనుగుణంగా మధ్యవర్తుల వద్ద డబ్బును తీసుకునేవారు. ప్రస్తుతం జిల్లాలోని కార్యాలయాన్ని ఎత్తివేయడంతో దళారులు ఆడిందే ఆటగా సాగే అవకాశం ఉంది. వారు చెప్పిన ధర మేరకు మాత్రమే పంటను రైతులు అమ్ముకోవల్సిన పరిస్థితి వస్తుంది. ఇప్పటికే పశ్చిమ ప్రాంతంలో వేరుసెనగ ఏ గ్రేడుకు సైతం వ్యాపారులు తక్కువ ధరనే ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మంచి రకాన్ని సైతం బీ గ్రేడు, సీ గ్రేడులుగా విభజించి రైతులకు సరైన ధరను ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పుడు ఏకంగా కార్యాలయాన్ని ఎత్తేయడంతో ప్రయివేటు వ్యాపారులకు అడ్డు అదుపూ లేకుండా పోయే ఆస్కారముంది.

### ఉద్యోగులకు డిప్యూటేషన్

జిల్లాలోని 11 కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తామని చెబుతున్న ప్రభుత్వం.. ఆయా కార్యాలయాల్లో డిప్యూటేషన్‌పై అధికారుల్ని వేయాలని నిర్ణయించింది.

# వేరుసెనగ రైతుకు.. దిక్కేది?

సీజన్‌లో కొనుగోలు కేంద్రాలకు అధికారులు వచ్చి తూతూమంత్రంగా పని చేసి వెళ్లిపోతారు. దీనివల్ల రైతులకు వచ్చే ప్రయోజనం ఏమీ ఉండదు. ఇప్పటివరకు రైతులు తమకు ఏ సమస్య వచ్చినా.. ఎలాంటి సూచనలు కావాలన్నా ఏపీ ఆయిల్ ఫెడ్‌ను సంప్రదించేవారు. ఇప్పుడు కార్యాలయం మూతపడటంతో రైతులు ఇకపై వ్యాపారులు, దళారుల కనుసన్నల్లోకే వెళ్లిపోయే అవకాశం ఉంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. ఎలాంటి ప్రయోజనం లేకుండా హైదరాబాద్‌లో నడుస్తున్న కార్యాలయాన్ని నడుపుతున్న అధికారులు... జిల్లాలో విస్తారంగా సాగయ్యే వేరుసెనగ పంటకు అవసరం అయిన ఏపీ ఆయిల్ ఫెడ్ కార్యాలయాన్ని మూసేయడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు కీలక వ్యవసాయ అధికారుల్ని సర్వేపల్లిలో వారికి సంబంధం లేని ప్యాకింగ్ సెక్షన్‌లో రిపోర్టు చేయమనడం గమనార్హం.

**కారణం ఏమిటో....?:** పీలేరులో శ్రీకృష్ణదేవరాయ నూనెగింజల సహకార యూనియన్ పరిశ్రమ 2003లో మూతపడింది. దీనికి అనేక కారణాలు ఉన్నా... ఏపీ ఆయిల్ ఫెడ్ కార్యాలయం మాత్రం తిరుపతి కేంద్రంగా ఉండేది. దీంతోపాటు మదనపల్లిలో 12 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాము ఉంది. ఇక పీలేరులోని పరిశ్రమలోనూ కార్యాలయాన్ని నడుపుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. మదనపల్లి గోదాము పరిధిలోనూ కార్యాలయాన్ని ఉంచవచ్చు. ఇవన్నీ కాదని ఉన్న సిబ్బందిని సర్వేపల్లి పంపించడం ఎందుకో అధికారులకే తెలియడం లేదు. సంవత్సరం చివర్లో వచ్చిన ఉత్తర్వులు ఏపీ ఆయిల్ ఫెడ్ అధికారుల్నే తికమకలోకి నెట్టేశాయి. చిత్తూరులో అధికంగా రైతులు పండించే వేరుసెనగ పంటకు అనుసంధానంగా 30 ఏళ్లుగా ఉన్న.. ఈ సంస్థను పూర్తిగా మూసేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో అధికారులకు అర్థం కావడం లేదు.



# రెప్పపాటులో..!



ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలిన మున్నాబీ



ప్రమాదానికి కారణమైన లారీ, సంఘటనలో స్థలంలో ఆటో

**(మొదటి పేజీ తరువాయి)** ఇవ్వటంతో డీఎస్పీ కె. చౌడేశ్వరి తమ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గంగవరం మండలం సామరాజుపల్లెకు చెందిన మున్నాబీ(45) మృతి చెందారు. ఆటోలో ప్రయాణించిన సామరాజుపల్లె వాసులు షర్మిల, ఫర్హానా, షబీనా, కల్లుపల్లెకు చెందిన గజేంద్ర, మేనక తీవ్రగాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. వీరిని మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి, వేలూరు ఆసుపత్రులకు తరలించారు. లారీ తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరరాయ్యడు. గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుటుంబాలు ఛిన్నాభిన్నం!

### మొన్న కొడుకు.. నేడు భార్య

అనారోగ్యంతో కుమారున్ని, రోడ్డు ప్రమాదంలో కట్టుకున్న భార్యను పోగొట్టుకున్న ఆ భర్త కన్నీరుమున్నీరై విలపించాడు. సామరాజుపల్లెకు చెందిన బాబుసాహెబ్‌కు ముగ్గురు పిల్లలు సంతానం. ఒక అబ్బాయి అనారోగ్యంతో రెండు నెలల క్రితమే మృతి చెందాడు. ఈ విషాదం నుంచి తేరుకోకముందే.. తన భార్య మున్నాబీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో బాబుసాహెబ్ నిర్ఘాంతపోయాడు. రెండు నెలల వ్యవధిలో భార్య, కొడుకును కోల్పోయి తీవ్రంగా రోదించాడు.

### భార్యాపిల్లలకు దిక్కేది?

పలమనేరుకు చెందిన అలెక్స్‌కు ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఇతను రోజూ పెయింటింగ్ పనికెళుతుంటాడు. పని దొరకని సమయంలో కల్లుపల్లె వద్ద గుత్తకు తీసుకుని భూమిలో సేద్యం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఏడాది క్రితమే ఇద్దరు కుమార్తెలకు వివాహం చేశాడు. ఈ తరుణంలో కల్లుపల్లెలో పొలం పనులు చూసుకుని ఇంటికి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబ పోషకుడిని కోల్పోవడంతో.. భార్య, కూతుళ్లు తీవ్ర విషాదంలో మునిగారు.

### ఉమ్మడి కుటుంబంలో విషాదం

ఆటో నడుపుకుంటూ ఒంటిచేత్తో ఉమ్మడి కుటుంబాన్ని పోషిస్తున్నాడు ఆటో డ్రైవర్ సుబ్రహ్మణ్యం. ఆయన మరణం ఆ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. చినమనాయనిపల్లె గ్రామంలో వీరి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. 14 మంది ఒకే ఇంట్లో ఉమ్మడిగా ఉంటున్నారు. ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారు. అక్క, అక్క పిల్లలు కూడా వీరింట్లోనే నివాసం ఉంటున్నారు. ఈ ఇంటికి సుబ్రహ్మణ్యమే సంరక్షకుడు. ఆటో తోలుతూ సంసారాన్ని నెట్టుకొస్తున్నారు. గతంలో ఆటో డ్రైవర్ వృత్తి మానుకొని కొన్నాళ్లు బెంగళూరులో ఓ ప్రైయివేటు కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. అక్కడి ఖర్చులు భరించలేక, చాలిచాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకురాలేక తిరిగి స్వగ్రామానికి వచ్చాడు. ఇటీవలే ఆటో నడపడం మొదలుపెట్టాడు. ఇంతలోనే ప్రాణాలు కోల్పోవడం ఆ ఉమ్మడి కుటుంబాన్ని కుదిపేసింది.






తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు షర్మిల, ఫర్హాన, గజేంద్ర, మేనక వరుసగా..







● యువత సమష్టి నిర్ణయాలతో గ్రామాభివృద్ధి ● ఆదర్శంగా నిలుస్తున్న మిట్టూరు యువకులు

జిల్లాలో మారుమూల మండలం.. ప్రకృతి అందాలకు నెలవు.. తియ్యని చెరకు సాగుకు పెట్టిందిపేరు.. ఈ మండలానికి సమీపంలోని చిన్నపల్లెటూరు మిట్టూరు.. ఈ గ్రామ యువకుల మనస్సు అంతే తియ్యనైనది.. అందుకే తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నడుం కట్టారు.. పచ్చని పల్లెవడిలో ప్రకృతి అందాలకు నెలవుగా తీర్చిదిద్దుతున్నారు.. ఆ గ్రామాన్ని మనమూ ఒక్కసారి తిలకిద్దాం..

- న్యూస్‌టుడే, విజయపురం(నింద్ర)


మొక్కల పెంపకం పనుల్లో నిమగ్నమైన యువకులు, గ్రామస్థులు

# తరువులు కలిపిన.. తనువులు

విజయపురం మండల పరిధిలోని మిట్టూరు గ్రామం. ఆ గ్రామంలో 79 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఈ గ్రామంలోని సుమారు 25 మంది యువకులు చెన్నై, తిరుపతి, బెంగళూరు, హైదరాబాదు నగరాల్లో, మలేషియా, కెనడా, సింగపూర్ దేశాల్లో స్థిరపడ్డారు. మరికొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ స్థిరపడ్డారు. ఎప్పుడో ఒకసారి శుభకార్యాలకు, జాతర్లకు లాంటి ముఖ్యమైన కార్యక్రమాలకు మాత్రమే స్వగ్రామానికి వస్తుంటారు. తమ గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు మనసులు కలిశాయి.. అనుకున్నదే తడవుగా నగదును సమకూర్చుకుని గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టారు.


బస్‌షెల్టరును ఆధునికీకరించిన యువత

## ఆకట్టుకునే విధంగా అభివృద్ధి

గ్రామానికి చేరుకోగానే బస్ షెల్టర్ అందంగా దర్శనమిస్తోంది. కళాకారులతో రంగులు వేయించారు. నీటి పొదుపు, భూ కాలుష్యం కారణంగా ఉండాలనే చిత్రం, స్వచ్ఛభారత్, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలనే చిత్రాలు ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాయి. ఒక మోడల్ బస్ షెల్టర్‌గా తీర్చిదిద్దుతున్నారు. ప్రయాణికులు కూర్చునేందుకు మంచి వాతావరణాన్ని కల్పించారు.


మొక్కల పెంపకం, స్వచ్ఛభారత్ లోగోలు

## వీధుల్లో ఎల్ఈడీ వెలుగులు

గ్రామంలోని వీధి స్తంభాలకు ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. దీంతో పంచాయతీకి విద్యుత్తు ఖర్చులు తగ్గాయి. ప్రతి నెలా గ్రామాభివృద్ధి పనులకు తాము సంపాదించే వేతనాల్లో కొంత కేటాయిస్తున్నారు.



## రోడ్డు కిరువైపులా మొక్కలు

మిట్టూరు ప్రధాన రహదారి నుంచి గ్రామం వరకు రోడ్డుకు ఇరు పక్కలా మొక్కల పెంపకాన్ని చేపట్టారు. వీటికి రక్షణ కంచెలు ఏర్పాటు చేశారు. గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్థుల సహకారంతో రోడ్డు వెంబడిఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ మొక్కల పెంపకంపై అవగాహన కల్పించి ఇంటి వద్ద మొక్కలను పెంచేందుకు ఉచితంగాను పంపిణీ చేస్తున్నారు.

## ఆదర్శంగా ఉండాలన్నదే లక్ష్యం



జిల్లాలోనే మారుమూల మండలమైన విజయపురం మండలంలో చిన్న గ్రామం మిట్టూరు. మా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనేది లక్ష్యం. అందుకు యువకులమంతా కృషి చేస్తున్నాం. చదవాలనే వర్గాలను చేపట్టిన పనులు చేపడుతున్నాం. పూర్వీకుల వరకు కృషి చేస్తున్నాం.

- ప్రశాంత్, మిట్టూరు

## మార్పునకు నాంది




యువకులు నగరాల్లో స్థిరపడుతున్నారు. స్వగ్రామంపై మమకారంతో యువతలో కల్పించేందుకు పట్టుదలతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. గ్రామస్థులు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తున్నారు. మా యువత చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు గర్వంగా ఉంది.

- భాస్కర్‌నాయుడు, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు, విజయపురం, మిట్టూరు

# ఖర్చు తక్కువ.. ఫలితం ఎక్కువ

● ఔత్సాహికుల కొత్త ఆవిష్కరణలు
● ఇన్నోవేషన్ సొసైటీలో ముందడుగు




'మేకిన్ ఇండియా... కేంద్ర ప్రభుత్వ నినాదం. యువత ముందుకు వచ్చి కొత్త ఆవిష్కరణలతో పరిశ్రమలు ఇక్కడే ఏర్పాటు చేసి దేశ పురోభివృద్ధికి తోడ్పడాలని ప్రధాని నరేంద్ర మోదీ చెబుతూ వస్తున్నారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా 'మేకిన్ ఇండియా....మేడిన్ ఆంధ్రప్రదేశ్' నినాదంతో ఆవిష్కర్తలు రాష్ట్రాన్ని ఎంచుకునే విధంగా ప్రయత్నిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ సొసైటీలో అనేకమంది కొత్త ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. సామాన్య ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఒకరు కొత్త పరికరాన్ని తయారు చేయగా...సామాన్య ప్రజలు చేస్తున్న వైద్యం ఖర్చును తగ్గించేందుకు మరికొందరు కొత్త పరికరాలను సృష్టించారు. వాహనాల కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు మైలేజీని పెంచేందుకు ఇంకొకరు ఆవిష్కరణలు చేశారు. ఇవి ప్రజలకు అందుబాటులోకి వస్తే వారి జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. ఈనాడు, తిరుపతి

## ద్విచక్ర వాహనాలకు అల్యూమినియం బోర్



ప్రస్తుతం ద్విచక్ర వాహనాలకు వినియోగించే స్టీల్ బోర్ స్థానంలో అల్యూమినియంతో తయారు చేసేవి వినియోగించడం వల్ల మైలేజీ పెరుగుతుందని గుర్తించాం. ప్రస్తుతం దేశంలో ఇటువంటి పరిజ్ఞానాన్ని ఎవరూ వినియోగించలేదు. ఇక్కడి తిరుపతిలోని మా పరిశ్రమలోనే హోండా యాక్టివా, ఎన్‌ఫీల్డ్, ఆటోరిక్షాలకు వీటిని బిగించి పరిశీలించగా సత్ఫలితాలు వచ్చాయి. హోండా యాక్టివా ప్రస్తుతం సుమారు 45 నుంచి 50 కి.మీ. మైలేజీ ఇస్తోంది. అల్యూమినియం బోర్‌తో 65 నుంచి 72 కి.మీ.ల మైలేజీ వస్తుంది. టీవీఎస్ కంపెనీకి నమూనాలు పంపించాం. సాంకేతిక ధ్రువీకరణ లభించింది. మైలేజీకి సంబంధించి ఇంకా అంచనాల్లోనే ఉంది. మరోవైపు నాటక్ కంపెనీతో అనుసంధానమయ్యాం. వీరికి ఇంజిన్ సెట్‌ను ఇవ్వనున్నాం. ఇప్పటి వరకు తిరుపతి, చెన్నై, మైసూర్‌ల లోని వివిధ ప్రాంతాల్లో అల్యూమినియం బోర్‌తో వాహనాలను విజయవంతంగా పరీక్షించాం.

- మధుప్రతాప్

## గర్భకోశ క్యాన్సర్ ఇట్టే గుర్తించవచ్చు



మహిళల్లో గర్భకోశ క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సరైన పరీక్ష కేంద్రాలు లేని కారణంగా ముందుగా తెలుసుకోలేకపోతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే మహిళలకు సైతం సులభంగా పరీక్షలు నిర్వహించి గర్భకోశ క్యాన్సర్ ఉందా లేదా అనేది ప్రాథమికంగా గుర్తించడానికి ఓ పరికరాన్ని కనిపెట్టాం. తొలి దశలోనే అవసరమైన చికిత్సను అందించేందుకు దీని వలన ఆస్కారం ఉంటుంది. మా పరికరానికి ఒక మొబైల్ యాప్ కూడా అనుసంధానమై ఉంటుంది. దీని వల్ల నివేదికలను నిపుణులు పరిశీలించి సూచనలు ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే టాటా మెమోరియల్ కేంద్రంతో కలిసి పని చేస్తున్నాం. కేంద్ర బయోటెక్నాలజీ శాఖ మాకు నిధులు సమకూరుస్తోంది. ఈ పరికరాన్ని మరో రెండు, మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నాం. ఈ పరికరం ప్రస్తుతం పరీక్షల కోసం కొనుగోలు చేసే యంత్రంతో పోలిస్తే పదో

## గ్రామీణ ప్రజలకు స్వచ్ఛ నీరు

ప్రజలు ఇప్పుడు తాగునీటి కోసం పెద్దఎత్తున నగదు ఖర్చు చేయాల్సి వస్తోంది. బయటి నుంచి నీరు కొనుగోలు చేసినా అవి కూడా అంతంతమాత్రంగానే స్వచ్ఛంగా ఉంటున్నాయి. ఆర్వో ప్లాంట్లలో నీటిని శుభ్రం చేసే సమయంలో వృథా కూడా ఎక్కువగా ఉంటుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరును తక్కువ ధరకు అందించేందుకు ఒక కొత్త పరికరాన్ని రూపొందించాం. ఇతర ఫిల్టర్ల మాదిరిగానే ఉన్నప్పటికీ మేము తయారు చేసిన పరికరం పూర్తి విభిన్నంగా ఉంటుంది. రెండు క్యాన్లను విభజించి పైదాంట్లో బ్యాక్టీరియా వైరస్ కంటే చిన్న రంధ్రాలు ఉన్న ఇటుకలు ఏర్పాటు చేశాం. దీని వల్ల మురుగు మొత్తం పైనే పేరుకు పోతుంది. కేవలం స్వచ్ఛ నీరు మాత్రమే కిందకు చేరుతుంది. ఆ తర్వాత ఒకసారి శుభ్రం చేసుకుని మళ్లీ వెంటనే వినియోగించుకునేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే దేశంలోని 18 రాష్ట్రాల్లో 2 లక్షల వరకు వీటిని విక్రయించాం. మేం వీటిని కేవలం స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాల ద్వారానే వినియోగంలోకి తెస్తున్నాం. భవిష్యత్తులో సామాన్య ప్రజలకు వీటిని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు యోచిస్తున్నాం. ఇతర నీటి శుద్ధి యంత్రాలతో పోలిస్తే నాణ్యత ప్రమాణాల్లోనూ బాగుంటుంది. ఇప్పటికే చెన్నైలో పరిశ్రమను ఏర్పాటు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తే ఇక్కడ కూడా స్థాపించి ప్రజలకు స్వచ్ఛనీరు అందే విధంగా చూస్తాం.



చంద్రశేఖర్ రూపొందించిన నీటి శుద్ధి పరికరం



- చంద్రశేఖర్

## సులభంగా ప్రాణవాయువు



రోగులకు ప్రస్తుతం ప్రాణవాయువు (ఆక్సిజన్) అందించడానికి క్రయోజనిక్ ఆక్సిజన్ ప్లాంటు, ఆక్సిజన్ సిలిండర్లు వినియోగిస్తున్నారు. ఇవి ఖరీదుతో కూడుకున్నవే కాక నిర్వహణ కూడా భారంగా ఉంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా మేము పోర్టబుల్ యంత్రాన్ని కనిపెట్టాం. దీనిని సులభంగా ఎక్కడికైనా తరలించవచ్చు. భద్రత పరంగా కూడా ఎటువంటి ఇబ్బంది ఉండదు. దీని ద్వారా వాతావరణంలో ఉన్న వాయువును తీసుకుని 35 శాతం మేరకు రోగులకు అందించవచ్చు. ఒకసారి విద్యుత్తు సరఫరాను అందించి ప్రారంభిస్తే వాతావరణంలో 20.8 శాతం ప్రాణవాయువు ఉంటే దానిని మరో 20 శాతం వరకు పెంచుతుంది. దేశంలో ఎక్కడా ఇటువంటి యంత్రాన్ని వినియోగించడం లేదు. ఇది సులువుగా ఉండటం వల్ల రోగులకు మెరుగైన ప్రాణవాయువును అందించి అవసరమైన చికిత్సను అందించవచ్చు.

- డా. రాజేంద్ర ఖరూర్

## హృద్రోగులకు ప్రాణరక్ష



దేశంలో గుండెపోటుకు సకాలంలో వైద్యం అందక ఎందరో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఏటా 6.5 లక్షల నుంచి 7 లక్షల మంది హృద్రోగంతో చనిపోతున్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఇక్కడ 4 శాతం ఎక్కువ మృతులు ఉన్నారు. గుండెపోటు వచ్చిన వెంటనే సరైన వైద్యం అందని కారణంగానే ఎక్కువ మంది చనిపోతున్నారు. ఆసుపత్రులకు తీసుకువచ్చిన వెంటనే హృద్రోగులకు షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సక్రమంగా ఉండని కారణంగా ఇది ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. దీనిని దృష్టిలో పెట్టుకొని షాక్ ట్రీట్‌మెంట్ చికిత్స అందించేందుకు కొత్త పరికరాన్ని రూపొందించాం. ఇది విద్యుత్తు ఉన్నా లేకున్నా కూడా పని చేస్తుంది. విద్యుత్తు లేనప్పుడు కేవలం 6 నుంచి 12 సెకన్లలో షాక్‌ట్రీట్‌మెంట్‌కు అవసరమైన విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఎక్కడికైనా సులభంగా తరలించవచ్చు. ప్రస్తుతం వివిధ కార్పొరేట్ ఆసుపత్రులు వినియోగిస్తున్న యంత్రాలతో పోలిస్తే నాలుగో వంతు తక్కువ ధరకు అందుబాటులో ఉంటుంది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు దీటుగా పని చేస్తుంది. ఈ పరికరానికి పేటెంట్ హక్కు కూడా పొందాం. మాకు కేంద్ర బయోటెక్నాలజీ విభాగం సహకారం అందిస్తోంది.

- ఆశిష్

# అరకొర చదువులు.. ఆర్థికపాఠాలే బతుకుదెరువు

● మహిళా సాధికారతకు, చైతన్యానికి ప్రతీకగా నిలుస్తున్న మహిళలు
● ఎస్ఆర్పీలుగా దేశవ్యాప్తంగా సేవలు

పేదరికంలో జన్మించారు.. ఆర్థిక స్థితిగతులతో పాఠశాలకు వెళ్లలేకపోయారు.. చదువును మధ్యలో నిలిపేశారు.. కుటుంబంలో భాగస్వాములయ్యారు.. పిల్లలకు తల్లులయ్యారు.. అప్పుడే మొదలైయ్యాయి ఆర్థిక ఇబ్బందులు.. పట్టుదలతో ఈ ఇబ్బందుల్లోంచి ఆర్థిక పాఠాలు బోధించే స్థాయికి ఎదిగారు రూపలత, లతాకుమారి.

- న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు

## ఆర్థిక పాఠాల్లో అదుర్స్

రూపలత స్వగ్రామం గంగాధరనెల్లూరు మండలం వెంకటాపురం. చిన్నకారు రైతు కుటుంబంలో జన్మించిన పెద్దకుమార్తె. చదువును అర్ధంతరంగా నిలిపేసి చిన్న వయస్సులోనే సంసార జీవితంలోకి అడుగు పెట్టింది. ఇద్దరు పిల్లలకు తల్లి అయింది. విధి వక్రించి అనారోగ్యంతో భర్త మృతి చెందాడు. ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నించి చిన్నారులను చూసి విరమించుకుంది. అప్పుడే ప్రారంభమైంది జీవనపోరాటం. డ్వాక్రా సంఘంలో చేరి పొదుపును ప్రారంభించింది. రుణాన్ని తీసుకుని పాడి ఆవులను కొనుగోలు చేసింది. ఎస్ఆర్పీగా ప్రత్యేక శిక్షణ పొందింది. మాతృభాషలో మాట్లాడాలంటేనే తడబడిన రూపలత హిందీలో అనర్గళంగా మాట్లాడడాన్ని నేర్చుకుంది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోని మహిళలకు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, ప్రయోజనాలు, పొదుపు, రుణాలు పొందడంపై శిక్షణ నిస్తుంది. ఏడాదిలో నాలుగుసార్లు 45రోజుల పాటు శిక్షణనిచ్చేందుకు వెళుతుంది. ఆ సమయంలో రూ. 45,900వంతున గౌరవవేతనాన్ని పొందుతుంది. ఇద్దరు పిల్లలను చక్కగా చదివిస్తోంది.


రాజస్థాన్‌లో స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై శిక్షణ ఇస్తున్న రూపలత

### మనస్సుకు సంతృప్తి



ఒకప్పుడు ఆత్మహత్య చేసుకుందామనుకున్న నేను డ్వాక్రా సంఘంలో చేరి ఆర్థికంగా నిలదొక్కుకున్నాను. పది మంది మహిళలకు శిక్షణ నిస్తున్నాను. నాశిక్షణవల్ల ఎందరో పేద మహిళలు ధైర్యంగా జీవిస్తూ, ఆర్థికాభివృద్ధి చెందడం నాకు తృప్తిగా ఉంది.

- రూపలత, వెంకటాపురం, గంగాధరనెల్లూరు మండలం

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల గ్రామం. అక్కడ గ్రామీణ మహిళలకు పొదుపు, సంఘాల ఏర్పాటువల్ల కలిగే ప్రయోజనాలను వివరించింది. సుమారు 170సంఘాలను ఏర్పాటు చేసింది లతాకుమారి. ఈమెది గంగాధరనెల్లూరు మండలం కొట్రకోన. వ్యవసాయకూలీ దంపతుల ఎనిమిది మంది సంతానంలో పెద్దమ్మాయి. ఆర్థిక ఇబ్బందులతో పదో తరగతిలోనే విద్యను మాన్పించి వివాహం చేశారు. అయితే భర్త నిరాదరణ కారణంగా పుట్టింటికి వచ్చిసింది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబానికి భారం కాకూడదని డ్వాక్రా సంఘంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి ఎస్ఆర్పీగా ఎన్నికైంది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో పని చేస్తుంది. పని చేస్తూనే డిగ్రీ పూర్తి చేసింది. బాలికావిద్య ప్రాముఖ్యత, బాల్యవివాహాలు, వరకట్న నిర్మూలన ఆవశ్యకత గురించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంత మహిళలకు వివరించి చైతన్య వంతులను చేస్తుంది. వచ్చిన ఆదాయంతో తల్లిదండ్రులను పోషిస్తోంది. తోబుట్టువుల, పిల్లల విద్యాభ్యాసానికి వినియోగిస్తుంది. కుటుంబ సభ్యులకు చేతి వృత్తుల్లో శిక్షనిచ్చి ప్రోత్సహిస్తోంది


ఉత్తరప్రదేశ్‌లోని మహిళలతో లతాకుమారి

### లింగవివక్షను రూపుమాపడానికి కృషి



సమాజంలో మహిళలు వారికాళ్లపై వారునిలబడి ఆర్థికాభివృద్ధి చెందడంతోనే లింగవివక్ష తొలగుతుంది. మనరాష్ట్రంలో కంటే ఉత్తరప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో లింగవివక్షత ఎక్కువగా ఉంది. అక్కడ మహిళలతో కలసిపోయి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ఎలా ఆర్థికాభివృద్ధి చెందాలనే దానిపై శిక్షణ నిస్తున్నాను.

- లతాకుమారి, కొట్రకోన, గంగాధరనెల్లూరు మండలం

## మొక్కై వంగి.. మానై ఎదిగి..



తిరుపతి- మంగళం మార్గంలోని సుబ్బారెడ్డి నగర్‌లో నివాసం ఉన్న తితిదే ఉద్యోగి జయప్రకాష్ ఇంటి పెరట్లో వినాయకచవితి రోజు జొన్న విత్తనాలు చల్లారు. ఓ విత్తనం మొలిచి నాలుగు అడుగులు మొక్క పెరిగిన తర్వాత కింద పడి పోయింది. పడినచోట నుంచి ఆరు పిలకలు పుట్టి మొక్కలుగా మారడంతో పాటు పది అడుగుల ఎత్తు పెరిగి ప్రతి దానికి జొన్న కంకులు ఏర్పడ్డాయి.స్థానికులు మొక్కలను ఆసక్తికరంగా చూస్తున్నారు. ఈనాడు, తిరుపతి

## గేట్లు.. ఆకట్టుకునేట్లు




శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పలు ప్రధాన ద్వారాల ఆధునికీకరణ పనులను వర్సిటీ ఇంజినీరింగ్ విభాగం చేపట్టింది. ఇందులో భాగంగా మొదటి, ఆరో గేట్లతో పాటు వీసీ అధికార నివాసానికి సంబంధించిన ప్రధాన ద్వారాలను ఆధునికీకరిస్తున్నారు. మరో రెండు వారాల్లో పనులు పూర్తవుతాయని ఇంజినీరింగ్ విభాగం డైరెక్టర్ ఆచార్య జీఎన్ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

- న్యూస్‌టుడే, తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం)

## జాతి వైరం విడిచి.. అమ్మతనం గెలిచి!

సాధారణంగా వీధి కుక్కలు కోళ్లు, మేకలు, గొర్రెలపై దాడి చేసి తినేస్తుంటాయి. కానీ చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం మాంబేడు పంచాయతీ ఎగువగెరిగదొనలో ఓ వింత ఆవిష్కృతమైంది. మహిళా రైతు రాజమ్మకు చెందిన గొర్రె ఇటీవల పిల్లకు జన్మనిచ్చింది. తల్లి గొర్రె మేతకు వెళ్లడంతో గొర్రెపిల్ల ఆ ఇంటి వైపు వచ్చిన వీధికుక్క వద్ద పాలు తాగుతోంది. ఈ దృశ్యం 'న్యూస్‌టుడే' కెమెరాకు చిక్కింది. పాల కోసం ఎగబడ్డ గొర్రెపిల్లకు దాని తల్లిలా తన పాలు ఇచ్చి అమ్మతనం గొప్పతనాన్ని ఆ శునకం చాటింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ కొన్నిరోజులుగా గొర్రెపిల్లకు అప్పుడప్పుడూ ఈ వీధి కుక్క పాలు ఇస్తోందని చెప్పారు.



- న్యూస్‌టుడే, వెదురుకుప్పం



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

# తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

- ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.
- తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.
- దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ములో కలిసిపోయి ఉంటాయి.
- కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.
- అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.
- సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.
- ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.
- ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.
- దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

## హాయ్! బుజ్జీ!!

### నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

### ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

## చిటపట చినుకులు!

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.

కథ



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.


'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.

'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.


- గుడిపూడి రాధికారాణి

### నీడేది? మొదటి బొమ్మ నీడను పట్టుకోండి




### సబ్జెక్ట్ ల్యాబ్ - గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?




జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

### కలర్‌టీవీని కనిపెట్టిందెవరు? స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా









ర్యాలీ నిర్వహిస్తున్న జూడోలు.. ఓపీ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రైవేటు ఆసుపత్రి వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తున్న వైద్యులు.. రుయా ఆసుపత్రి గేటు వద్ద జీవో ప్రతులు దహనం చేస్తు న్న జూడాలు, ఐఎంఏ నాయకులు

# ఎన్ఎంసీ బిల్లుతో వైద్యవ్యవస్థకు ముప్పు

## ఏపీ జీడీఏ, ఏపీ జూడా, ఐఎంఏ నాయకులు ✦ బిల్లుకు వ్యతిరేకంగా మెడికోల ధర్నా

**తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) బిల్లు మొత్తం వైద్యవ్యవస్థకే ముప్పుగా మారనుందని వైద్యులు ఆక్షేపించారు. ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం, జూనియర్ డాక్టర్ల సంఘం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో వైద్యులు ధర్నా నిర్వహించారు. బిల్లుకు వ్యతిరేకగా రుయా ఆసుపత్రి నుంచి స్విమ్స్ మీదుగా ఎస్వీ వైద్యకళాశాల వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఎన్ఎంసీ బిల్లు పెట్టుబడిదారి వ్యాపారులకు అనుకూలంగా ఉందని ఆరోపించారు. నూతన బిల్లు అమలులోకి వస్తే వైద్యవిద్య ఉన్నతస్థాయి వర్గాలకే పరిమితం కావడంతోపాటు వైద్యవ్యవస్థ ప్రమాణాలు దెబ్బతిని వ్యవస్థకే ముప్పుగా పరిణమించే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫాతిమా కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూస్తూనే ఉన్నామని భవిష్యత్తులో వైద్యవిద్య కార్పొరేట్ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీహరిరావు, ఐఎంఏ తిరుపతి అధ్యక్షుడు డాక్టర్ ఐ.వి.రామచంద్రరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఎంసీ బిల్లులో నామమాత్రంగా వైద్యుల ప్రాతినిధ్యం ఉంటుందని వివిధ విభాగాల నుంచి సభ్యులు ఉండడం వైద్యవిద్యతో సంబంధం లేని వారుకూడా అందులో ప్రవేశించి ప్రమాణాలను దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. బిల్లు అమలులోకి వస్తే హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధవైద్యులు కూడా అల్లోపతి వైద్యం అందించే అవకాశం ఉందని తెలిపారు. ఇది రోగులకు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీ జూనియర్ డాక్టర్ల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ విష్ణుభరద్వాజ్ మాట్లాడుతూ.. కొత్తగా వచ్చిన ఎన్ఎంసీ బిల్లులో ప్రైవేటు కళాశాలల్లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లను ఇష్టారీతిన పెంచుకునే అవకాశం ఉందని దీంతో ప్రతిభగల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.

బిల్లు అమలులోకి వస్తే ప్రైవేటు వైద్యకళాశాలలో 40శాతం సీట్లు మాత్రమే ప్రభుత్వ పరిధిలో ఉంటాయని మిగిలిన సీట్లను మేనేజ్‌మెంట్ తమ ఇష్టారీతిన ఫీజు పెంచుకునే వీలు కలుగుతుందన్నారు. నూతన బిల్లు వల్ల ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు తప్ప సాధారణ ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని వెంటనే ప్రభుత్వం నూతన బిల్లులో వైద్యుల సిఫారసులను ఆమోదించి బిల్లులో సవరణ చేయాలని లేదా బిల్లును రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలభారత స్థాయిలో వైద్యులు ఉద్యమిస్తారని హెచ్చరించారు.

### ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆగిన వైద్యసేవలు

కేంద్ర ప్రభుత్వ ఎన్ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఓపీ వైద్య సేవలను వైద్యులు నిలిపివేశారు. ఐఎంఏ జాతీయ బంద్ పిలుపులో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీహరిరావు పిలుపుతో నగరంలో ప్రైవేటు ఆసుపత్రుల వద్ద ఓపీ సేవలను నిలిపివేస్తున్నట్లు బోర్డులను ఏర్పాటు చేశారు. వైద్యుల ధర్నాలో ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ మునీశ్వర్‌రెడ్డి, డాక్టర్ హరికృష్ణ, ఐఎంఏ నాయకులు ఏ.ఆర్.రెడ్డి, యుగంధర్, హరినాథ్‌రెడ్డి, కృష్ణప్రశాంతి, జూడాల సంఘం నాయకులు భానుప్రకాష్, వెంకటేష్, లావణ్య, వైద్యవిద్యార్థులు, వైద్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు గణిత ఉపాధ్యాయుల సదస్సు

**చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే:** గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా గురువారం గణిత ఉపాధ్యాయులకు సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పాండురంగస్వామి తెలిపారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పాఠశాలలో సదస్సు నిర్వహిస్తామన్నారు. సదస్సులో గణితం - మానవ జీవితం అనే అంశంపై శ్రీ వేంకటేశ్వర మ్యూజియం డైరెక్టర్ రంగనాయకులు ఉపన్యాసం ఉంటుందన్నారు. 'వేదం గణితం'పై వేదిక విశ్వవిద్యాలయం డాక్టర్ సులోచన సదస్సులో ప్రసంగిస్తారని చెప్పారు. అలాగే గణిత అష్టావధానం అరుణ శివప్రసాద్, అబాకస్ పరిచయం, గణిత ప్రదర్శన ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## హుండీ ఆదాయం రూ.3.04 కోట్లు

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి హుండీ ఆదాయం మంగళవారం అధిక మొత్తంలో వచ్చింది. శ్రీవారికి భక్తులు సోమవారం సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.3.04 కోట్లు మేర ఆదాయం లభించింది. యాత్రికుల రద్దీ అధికంగా ఉండడంతో స్వామివారి హుండీ ఆదాయం మొత్తం కూడా ఆ మేరకు ఎక్కువగా వచ్చింది.

# ఇది నారావారి అభివృద్ధి నామ సంవత్సరం

**● జన్మభూమి గ్రామసభలో మంత్రి అమరనాథరెడ్డి**

**గాదంకి(పాకాల), న్యూస్‌టుడే:** 'రాష్ట్ర విభజన కష్టాల్లో నలుగుతూ రూ.16వేల కోట్ల లోటులో ఉన్నాం. అయినా సమర్థమైన, ముందు చూపుగల నాయకుడుంటే అభివృద్ధి సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చాటి చెప్పారు. ఇది నారావారి అభివృద్ధి నామ సంవత్సరం' అని రాష్ట్ర మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పాకాల మండలం గాదంకిలో మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రజలు ముందుకొచ్చి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక గాదంకి పంచాయతీ పరిధిలో ఇప్పటి వరకు రూ.6 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. చదువుకుని ఉద్యోగాల్లేని యువతకు త్వరలోనే నిరుద్యోగ భృతి అందివ్వనున్నామన్నారు. అప్పుల్లో ఉన్న రైతుల కోసం రూ.24 వేల కోట్లతో రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. ఈనెల 11న అన్ని మండల కేంద్రాల్లో మెగా మేళా నిర్వహించి 23వేల మందికి కార్పొరేషన్ రుణాలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మగౌరవం పేరుతో ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మాణ పనులను మరో మూడు నెలల్లో 100శాతం పూర్తి చేస్తున్నట్లు ప్రకటించారు.

### అందరికీ ఆరోగ్యం.. ఆనందం.. ఆదాయం

అంతకు ముందు జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ గీర్వాణి జన్మభూమి సభలో మాట్లాడుతూ... ప్రతి కుటుంబానికి ఆరోగ్యం-ఆనందం-ఆదాయం సమకూరేలా నెలకు కనీసం రూ.10వేల ఆదాయం కల్పనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూరేలా ప్రభుత్వ నిధుల కేటాయింపుతో పాటు దాతల సహకారం తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్రద్వారా అభివృద్ధిని మరింత పారదర్శకంగా మారుస్తున్నట్లు చెప్పారు. జన్మభూమి సభల్లో జిల్లావ్యాప్తంగా 37 వేల పింఛన్లు, 13 వేల రేషన్‌కార్డులు అందిస్తున్నట్లు వివరించారు. సభ ప్రారంభానికి ముందు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మంత్రి, జెడ్పీఛైర్‌పర్సన్ చేతుల మీదుగా గోపూజ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు తమ వంతుగా టీవీలు అందిస్తున్నట్లు మండలానికి చెందిన పలువురు నాయకులు సభలో ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా అధ్యక్షుడు పులివర్తినాని, తుడా అధ్యక్షుడు నరసింహయాదవ్, వలపల దశరథనాయుడు, జేసీలు గిరీషా, చంద్రమౌళి, తిరుపతి సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, శిక్షణ కలెక్టర్ కీర్తి, ఎంపీపీ చాముండేశ్వరి, జెడ్పీటీసీ సభ్యుడు సురేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు గురుమూర్తి, సర్పంచి శాంతి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి అమరనాథరెడ్డి



నగరపాలకసంస్థ కార్యాలయం కూడలిలో నిరుద్యోగుల మానవహారం

## ఫార్మా-డి పట్టభద్రుల వినూత్న నిరసన

### రాస్తారోకో, భిక్షాటన

**తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే:** డాక్టర్ ఆఫ్ ఫార్మశీ(ఫార్మా-డి) కోర్సులను పూర్తిచేసిన పట్టభద్రులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిరుద్యోగులు రాస్తారోకో చేపట్టారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఫార్మా-డి నిరుద్యోగులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిరుద్యోగులు తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వినూత్న రీతిలో భిక్షాటన చేపట్టి నగరంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చేయూతను అందించాలని ఫ్లెక్సీలను చేతబట్టారు. అనంతరం లీలామహల్ కూడలి వద్ద కొంత సేపు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఫార్మా-డి పట్టభద్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ.. 2008లో మొదటిసారిగా ప్రారంభమైన ఫార్మా-డి కోర్సులో 300 మంది పట్టభద్రులు 2014లో బయటకు వచ్చారని తెలిపారు. ఇప్పటి వరకు వారికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని తెలిపారు. ప్రభుత్వం కోర్సును కొనసాగిస్తూ విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులు తీసుకుంటూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చొరవ తీసుకుని తమకు చేయూతను అందించి ఆదుకోవాలని విన్నవించారు.

# హెచ్‌పీఎఫ్ఎస్ ద్వారానే మద్యం విక్రయాలు

**● నిబంధనల అమలు.. బిల్లులు ఇవ్వకుంటే చర్యలు**
**● ఎక్సైజ్ కమిషనరు లక్ష్మీనరసింహం ఆదేశం**

**చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే:** మద్యం దుకాణాలు.. బార్‌లలో మద్యం విక్రయాలన్నీ హోలోగ్రాఫిక్ పాత్ ఫైండ్ సిస్టమ్(హెచ్‌పీఎఫ్ఎస్) ద్వారానే జరగాలి. ఆ నిబంధనలను అతిక్రమించే మద్యం వ్యాపారులకు సరఫరా నిలిపివేయమని ఎక్సైజ్ రాష్ట్ర కమిషనరు లక్ష్మీనరసింహం ఆదేశించారు. మంగళవారం అన్ని జిల్లాల ఎక్సైజ్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల కిందట హెచ్‌పీఎఫ్ఎస్ ప్రాజెక్టు ద్వారా బార్‌కోడింగ్ స్కానర్, కంప్యూటర్లు అందుబాటులోకి వచ్చినా.. నేటికీ చాలా మంది పాటించడం లేదన్నారు. అక్రమ మద్యం, కల్తీ మద్యం నివారణతో పాటు.. అధిక ధరల విక్రయాలను అరికట్టడానికి బార్‌కోడింగ్ సిస్టమ్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. నేటికీ కొంత మంది వ్యాపారులు కంప్యూటర్లు. . స్కానర్లు పనిచేయడం లేదనే సాకులతో మద్యం విక్రయాలు జరుపుతున్నారని గుర్తు చేశారు. అక్కడి అధికారులకు తెలిసినా నిబంధనల అతిక్రమణ సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నుంచి మద్యం విక్రయాలు నిబంధనల ప్రకారమే జరపాలని హెచ్చరించారు. మద్యం వ్యాపారాలపై అధికారులు నిఘా ఉంచి.. నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌పీఎఫ్ఎస్ ద్వారా విక్రయాలు చేయని వ్యాపారులు, మద్యం కొనుగోలుదారులకు కంప్యూటర్ బిల్లులు ఇవ్వని వ్యాపారులకు మద్యం సరఫరా ఆపేస్తామని చెప్పారు. 75 శాతం కన్నా తక్కువ విక్రయాలు చేస్తున్న వారికి కూడా సరఫరాలను ఆపేయాలని సూచించారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, ప్రత్యేక టాస్క్‌ఫోర్సు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి.. నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి.శ్రీలత, కావలి; 2. పి.శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్.శ్రావణి, నెల్లూరు; 4. డి.లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి.పద్మావతి, తిరుపతి; 6. వై.జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి.సుధారాణి, గూడూరు; 8. ఎ.పద్మ, కావలి; 9. డి.అభినయ, ఒంగోలు; 10. కె.రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

# ప్రింటర్లు వచ్చేశాయ్

## ఆర్సీ కార్డుల పంపిణీకి చర్యలు

**తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే:** పాలనాపరమైన ఇబ్బందుల కారణంగా గతేడాది ఏప్రిల్ నుంచి రిజిస్ట్రేషన్ కార్డు(ఆర్సీ)ల జారీ ప్రక్రియ పూర్తిగా స్తంభించింది. రెండు నెలల క్రితం రెండు విడతలుగా రాష్ట్ర రవాణాశాఖ ఆర్సీ కార్డులు పంపిణీ చేసింది. పంపిణీతో సమస్య తీరుతుందనుకున్న ఉన్నతాధికారులకు అసలు తలనొప్పి మొదలైంది. ఒక్కసారిగా కార్డుల ముద్రణ చేపట్టడం సాధ్యంకాని పరిస్థితి. వందల సంఖ్యలో కార్డుల ముద్రణకు ఉన్న ప్రింటర్లు సరిపోతాయి. జిల్లా వ్యాప్తంగా 60 వేలకు పైగా ఆర్సీకార్డుల ముద్రణ జరగాల్సి ఉంది. ఇది అక్టోబర్ నెల వరకు ఉన్న పెండింగ్ లెక్క. నవంబర్, డిసెంబర్ నెలలో మరో ఇరవైవేల వాహనాలు రిజిస్ట్రేషన్ జరిగి ఉంటాయని ఆర్టీఏ అధికారులు చెబుతున్నారు. ఒక్క తిరుపతిలో రెండు నెలల కాలంలో 4 వేల కార్డులు ముద్రించగలిగారు. ఈ నేపథ్యంలో అదనపు ప్రింటర్లు కావాలని జిల్లా అధికారులు రాష్ట్ర రవాణాశాఖ ఉన్నతాధికారులకు విన్నవించారు. నివేదించిన నెలల తరువాత ఎట్టకేలకు ఉన్నతాధికారులు స్పందించి.. జిల్లాకు రెండు ప్రింటర్లను అందజేశారు. ఆర్సీ కార్డుల ముద్రణ ఇప్పటికిప్పుడు ప్రారంభించినా దాదాపు రెండు నెలల సమయం పట్టనుంది. అయితే ముద్రణకు సరిపడా కార్డులు జారీ కాలేదు. ఈ నెలాఖరులో స్టేషనరీ విడుదల కానున్నట్లు సమాచారం. కార్డుల జారీతోనే రెండునెలల్లో ముద్రణ పూర్తవుతుంది. లేకపోతే మరో నెల పట్టనుంది.


ఆర్సీ కార్డులు ముద్రించేందుకు జిల్లాకు సరఫరా అయిన ముద్రణ యంత్రం

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

**మధ్యాహ్నం**

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

## ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ చాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పళం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్రె, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

**SVBC** — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

**భక్తి TV** — **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

**జీ తెలుగు** — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

**మా** — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

**GEMINI** — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

**HBO** — **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.



# రాగి పంటలో సస్యరక్షణ

ఈ సీజన్‌లో రైతులు సాగు చేసిన రాగి పంటను పురుగులు, తెగుళ్లు ఆశించి నష్టపరుస్తున్నాయి. నివారణకు ఊటుకూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.వీరయ్య, వి.శిల్పకళ సూచనలు.

**గులాబి రంగు పురుగు:** ఇది సజ్జ, కొర్ర పంటలను కూడా ఆశిస్తుంది. బాగా ఎదిగిన లార్వాలు లేత గులాబిరంగులో ఉంటాయి. లార్వాలు కాండాన్ని తొలిచి సొరంగాలు చేసి లోపలి భాగాలను తినడంతో మొవ్వు ఎండిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే అవి తెల్ల కంకులుగా మారుతాయి. లార్వా పురుగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు పాకి నష్టపరుస్తాయి. దీని నివారణకు, పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి ఏరివేయాలి. అవసరాన్ని బట్టి ఒకటి, రెండు శాతం మొక్కల్లో పురుగు ఆశించినప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లీటరు నీటికి చొప్పునకలిపి పిచికారి చేయాలి.


అగ్గి తెగులు

**అగ్గి తెగులు:** ఈ తెగులు నారు మడిలోను, తరువాత నాటిన పంటను ఆశిస్తుంది. ఎదిగిన మొక్కల ఆకులు కణుపులు, వెన్నులపైన దారపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు ఉంటాయి. కణుపులపై తెగులు ఆశిస్తే కణుపులు విరగుతాయి. వెన్నుపై ఆశిస్తే గింజలు తాలుగా మారుతాయి. దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. ముందు జాగ్రత్త చర్యగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఈ తెగులును తట్టుకునే రత్నగిరి, శ్రీచైతన్య, భారతి రకాలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలపై అక్కడక్కడా మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 1 గ్రాము కార్బెండజిమ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసుకు మించి వాడరాదు. నారు నాటే ముందు బ్లైటాక్స్ లేదా మాంకోజెబ్ 3 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటడం ద్వారా పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లి విత్తే పద్ధతిలో .3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

# వ్యాధి సోకిన జీవాలకు చికిత్స

జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.



- ★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.
- ★ వ్యాధి సోకినప్పుడు యాంటి బయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.
- ★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.
- ★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.
- ★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.
- ★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రం చేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.
- ★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్దిగా బెల్లం కలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.
- ★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. ఈ మందుల వాడకం ప్రారంభిస్తే 3-5 రోజులపాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో మందులు మార్చకూడదు.
- ★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.



విభూదీశునికి.. ఎంతో ప్రియమైన.. భస్మంతో అభిషేకిస్తున్న అర్చకస్వాములు



ఉత్సవర్లకు విశేష అలంకరణలు



అభిషేకాలను తిలకించేందుకు వచ్చిన జనంతో కిక్కిరిసిన ఆలయం

# ఆగమోక్తం.. ఆ'రుద్ర' వైభవం

## నటరాజస్వామికి విశేష అభిషేకాలు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ఆదిమధ్యాంత రహితుడైన ఆదిదేవుని జన్మనక్షత్రం ఆరుద్రను పురస్కరించుకుని మంగళవారం ముక్కంటి ఆలయంలో విశేష పూజలను నిర్వహించారు. ఆలయంలోని నటరాజు మందిరంలో కొలువుదీరిన శ్రీశివకామసుందరి సమేత నటరాజస్వామి, మాణిక్యవాసగర్ ఉత్సవమూర్తులకు విశేష పూజలు జరిపారు. యాగకలశాన్ని ఏర్పాటు చేసి సంకల్ప పూజలు చేపట్టారు. మేళతాళాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఉత్సవమూర్తులకు గోక్షీరం, పంచామృతం, నారికేళజలం, చందనం, విభూదీలతో అభిషేకాలు జరిపారు. చివరగా యాగకలశంలోని పవిత్రజలంతో ఉత్సవమూర్తులను అభిషేకించారు. పట్టువస్త్రాలు, విశేష పుష్పమాలికలు, నిమ్మకాయలతో తయారు చేసిన మాలలతో ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం ధూప, దీప, నివేదనాది కైంకర్యాలు ఘనంగా సమర్పించారు. అనంతరం ఉత్సవమూర్తులను పట్టణ వీధుల్లో ఊరేగించారు.

### పిండిలింగ దర్శనం..

ఆరుద్ర సందర్భంగా.. ముక్కంటి ఆలయంలో నిర్వహించే వేడుకలను సందర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున స్వామి, అమ్మవార్ల ధృవమూర్తులకు నిర్వహించాల్సిన ప్రథమ, ద్వితీయ కాల అభిషేకాలు పూర్తి చేశారు. అనంతరం బియ్యపు పిండి, నెయ్యి మిశ్రమంతో తయారు చేసిన పిండి లింగాన్ని స్వామి వారి పానవట్టంపై ఉంచారు. ఈ పిండిలింగంతో పాటు శ్రీకాళహస్తీశ్వరుని నిజరూప దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఆలయ ఈవో భ్రమరాంబ, ఏఈవో శ్రీనివాసులరెడ్డి, తనిఖీ అధికారులు నాగభూషణం, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# రాని బిల్లు.. నిరీక్షణతో చెల్లు!



- ☛ పేరుకుపోతున్న కాన్వాయ్ బకాయిలు
- ☛ చెల్లింపునకు మొగ్గుచూపని జిల్లా యంత్రాంగం
- ☛ వాహన యజమానుల ఆందోళన

**వాహనాన్ని అద్దెకు ఏర్పాటు చేసుకుని వినియోగించుకున్న తరువాత వెంటనే నగదు చెల్లించాలి. అలా చేయడం ద్వారా వాహనంపై ఆధారపడి జీవించే యజమానులకు ఉపయుక్తంగా ఉంటుంది. అలా కాకుండా 2014లో వాహనాల్ని అద్దెకు వినియోగించుకుని నేటికీ నగదు చెల్లించకుండా ఉంటే ఆ యజమాని పరిస్థితి ఏమిటి? వారి కుటుంబ పోషణ ఎలా జరగాలి.. అన్న ప్రశ్నలకు సమాధానం లేదు. అద్దె చెల్లించాల్సింది జిల్లా పాలనాధికారి. ఆయన్ని ప్రశ్నించే సాహసం ఎవరూ చేయలేకపోతున్నారు. ఫలితంగా మూడేళ్ల నుంచి కాన్వాయ్ వాహనాల అద్దె రూ.88 లక్షలకు చేరుకుంది.**

**- న్యూస్‌టుడే, తిరుపతి(రెవెన్యూ)**

ఆధ్యాత్మిక నగరం తిరుపతికి శ్రీవారి దర్శనార్థం దేశ నలుమూలల నుంచి సామాన్యులతో పాటు ప్రముఖులు వస్తుంటారు. వారికి మర్యాదలు చేయడం వంటి బాధ్యతలు జిల్లా ప్రథమ పౌరుడిగా పాలనాధికారి పర్యవేక్షిస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వ పెద్దలకు వాహనాల కేటాయింపు మొదలు భోజన, వసతి వంటి ఏర్పాటు చేయాల్సి వస్తుంది. ఇందుకు అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి వెచ్చించాలి. ఏడాదిలో ప్రముఖుల రాక సందర్భంగా రూ.లక్షల్లో ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తున్నారు. భోజన, వసతి విషయంలో అప్పటికప్పుడే నగదు చెల్లించే అధికారులు వాహనాల అద్దె చెల్లింపు విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. 2014వ సంవత్సరం నుంచి నేటి వరకు ప్రముఖులకు కేటాయించిన కాన్వాయ్ వాహనాల అద్దెలు రూ. 88 లక్షలు చెల్లించాల్సి ఉంది.

### ఏళ్లుగా జాప్యం

శ్రీవారి దర్శనార్థం జిల్లాకు విచ్చేసిన ప్రముఖులకు కేటాయించిన వాహనాలకు అద్దె చెల్లించడంలో ఏళ్లుగా జాప్యం చేస్తున్నారు. ప్రొటోకాల్ అధికారి జిల్లా కలెక్టర్ అయినా వాహనాల కేటాయింపు బాధ్యతలను ఆర్టీఏ అధికారులకు అప్పగించారు. అద్దెలు చెల్లించకపోయినా వాహనదారులు ఆర్టీఏ అధికారుల మాటకు కట్టుబడి ఉంటారన్నది జిల్లా అధికారి ఆలోచన. అందుకే ప్రముఖులకు కేటాయించే వాహనాలను పరీక్షించడం, సామర్థ్యాన్ని నిర్ధారించడం వంటి విధులకు పరిమితమైన ఆర్టీఏ అధికారులకు వాహనాల కేటాయింపు బాధ్యతలను కూడా నిర్దేశించారు. పలుమార్లు వాహన యజమానులు ఆర్టీఏ అధికారులను అద్దె విషయంపై ప్రశ్నించారు. వారికి సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో సెలవులో వెళ్లిన పరిస్థితులు ఉన్నాయి.

### సబ్‌కలెక్టర్‌కు బిల్లుల పరిశీలన బాధ్యత

ప్రముఖులకు కేటాయించిన కాన్వాయ్ వాహనాల అద్దె చెల్లింపునకు జిల్లా పాలనాధికారి స్పందించారు. తిరుపతి సబ్‌కలెక్టర్‌కు బిల్లుల పరిశీలన బాధ్యతను అప్పగించారు. ఆయన పరిశీలన పూర్తయిన నేపథ్యంలో రూ.88 లక్షల్లో రూ.31 లక్షల కాన్వాయ్ బిల్లుల జారీకి జిల్లా పాలనాధికారికి నివేదించనున్నట్లు సబ్‌కలెక్టర్ ఆర్టీఏ అధికారులకు తెలిపారు. మరో రూ.24 లక్షలు జిల్లాలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు బస్సులను వినియోగించారు. వాటికి సంబంధించి బిల్లులను పరిశీలించి నిధులు విడుదల చేయనున్నారు. రూ.33 లక్షల నిధులు 2016, 17 సంవత్సరాల్లో కాన్వాయ్‌కు కేటాయించినవి కావడంతో తరువాత చూస్తామని పక్కనపెట్టినట్లు సమాచారం.

# పరిశుభ్రతకు పీట.. ప్రగతిబాట!

**❖ రైతుబజారు, మినీ మార్కెట్‌కు స్వచ్ఛ ర్యాంకులు ❖ ఆదర్శంగా నిలుస్తున్న అన్నదాతలు**

**తిరుపతి పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు నగరపాలక సంస్థ పెద్దపీట వేస్తోంది. నగరంలోని ప్రతి వీధి.. ప్రతి పాఠశాల.. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు రైతుబజారు, మార్కెట్, మినీ మార్కెట్‌లకు స్వచ్ఛభారత్ విధివిధానాలు వివరించారు. అందరూ ఆచరించారు. అధికారులు వారి కృషికి ర్యాంకుల రూపంలో గుర్తించి ఇటీవల అవార్డులను నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అవార్డుల్లో రాయలచెరువు రోడ్డులోని రైతుబజారుకు రెండోస్థానం.. తిరుపతి పట్నూలు వీధిలోని మినీ మార్కెట్‌కు మూడోస్థానం దక్కింది.**

**- న్యూస్‌టుడే, తిరుపతి(తాతయ్యగుంట)**

తిరుపతి సమీప ప్రాంతాల రైతులు పండించిన ఉత్పత్తులను రాయలచెరువు రోడ్డులోని రైతుబజారుకు ప్రతిరోజూ తీసుకు వస్తుంటారు. ఇక్కడ నియమించిన ప్రభుత్వ ఎస్టేట్ అధికారి రైతులు తెచ్చిన ఉత్పత్తులు పరిశీలించి అమ్ముకునేలా ఆదేశాలు ఇస్తారు. ఈ నేపథ్యంలో రైతులు తెచ్చిన కూరగాయల నుంచి వచ్చే చెత్తను ఎక్కడంటే అక్కడ పడేయకుండా నగరపాలక ఆధ్వర్యంలో చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. కూరగాయల వ్యర్థాలు వృథా కాకుండా బయోకెమికల్ వేస్ట్ మిషన్‌ను అందుబాటులో ఉంచారు. ప్రతిరోజూ వెయ్యి మందికి పైగా వినియోగదారులు వచ్చే రైతుబజారులో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ఉదయం.. సాయంత్రం వేళల్లో పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ఈ చర్యలతో నగరపాలక సంస్థ ప్రకటించిన ర్యాంకుల్లో రైతుబజారుకు రెండో స్థానం దక్కింది. అవార్డును గతవారం తిరుపతి నగరపాలక కమిషనర్ హరికిరణ్ చేతులమీదుగా రైతుబజారు ఎస్టేట్ అధికారి అక్తర్‌షరీఫ్ అందుకున్నారు. ఇదే మార్కెట్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంకు రెండో అవార్డు వచ్చింది. రైతులను మమేకం చేసి పరిశుభ్రతను నెలకొల్పడంలో ఆయన కృషిని గుర్తించిన అధికారులు అవార్డుతో సత్కరించారు.



రైతుబజారులో పరిశుభ్రత

మంది ఇక్కడ వ్యాపారాలు సాగిస్తుంటారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే చెత్తను వ్యాపారులే స్వచ్ఛందంగా ట్రేలలో భద్రపరిచి ఆ తరువాత నగరపాలక సంస్థకి అందిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వారే బాధ్యతగా వ్యవహరిస్తారని అంటున్నారు.. సంఘం నాయకులు. నగరపాలిక అధికారుల చొరవతో ప్రతిరోజూ ఉదయం.. సాయంత్రం కార్మికులు వచ్చి పరిశుభ్రంగా ఉంచుతున్నారని, అధికారుల సూచనలు పాటిస్తూ మార్కెట్‌ను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. పట్నూలు వీధిలో మార్కెట్ ఉందని తెలియని నేపథ్యంలో నగరపాలక అందించిన ర్యాంకుల్లో మూడోస్థానం కైవసం చేసుకోవడంతో అందరి దృష్టి మార్కెట్‌పై పడింది. అవార్డును ఇటీవల మినీ మార్కెట్ సంఘం కార్యదర్శి జి.చిన్నబ్బ కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నారు.

### మినీ మార్కెట్‌కు మూడో అవార్డు

తిరుపతి రామచంద్ర పుష్కరిణి పక్కనే ఉన్న పట్నూలు వీధి(పరసాల వీధి)లోని మినీ మార్కెట్‌కు స్వచ్ఛ ర్యాంకులో మూడోస్థానం దక్కింది. 1992లో ప్రారంభమైన ఈ మార్కెట్ 53 దుకాణాలతో దినదినాభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఉన్న దుకాణదారులు కూరగాయల వ్యాపారస్థుల సంఘం పేరుతో సంఘం ఏర్పాటు చేసుకుని మార్కెట్‌లోని సమస్యలు పరిష్కరించుకుంటున్నారు. ప్రతి రోజూ సుమారు 300 నుంచి 500



ఏర్పాటు చేసిన చెత్తకుండీ



పరిశుభ్రంగా పట్నూలు వీధిలోని మినీ మార్కెట్

# BANK EXAMS

## GENERAL AWARENESS

**1.** PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ........
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

**2.** Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for .......
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

**3.** On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

**4.** The Non-Executive Chairman of Bank of India is .......
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

**5.** Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

**6.** On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

**7.** By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed .......
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

**8.** HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is .......
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

**9.** Shashi Arora stepped down as the CEO and Managing Director of ....... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

**10.** CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in .......

★ Bank of Maduhra Limited merged with ....... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

# Present CEO of NCDEX is ...?

1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

**11.** Cabinet Committee of Economic Affairs (CCEA) headed by .......
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

**12.** SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for .......
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

**13.** World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for .......
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

**14.** Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

**15.** RBI imposed a penalty of Rs. 5 crore on ....... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

**16.** HDFC Realty and HDFC Developers acquired by ....... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

**17.** Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for .......
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

**18.** Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?



Writer:
Veeraswamy. A
Subject Expert

1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

**19.** In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for .......
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

**20.** National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth ....... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

**21.** NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

**22.** USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

**23.** The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till .......
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

**24.** Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

**25.** National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in .......
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

**26.** Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

**27.** Present CEO of NCDEX is .......
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

**28.** Punch line of NCDEX is .......
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

**29.** Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

**30.** World Bank and ....... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

**31.** Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by .......
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

**32.** Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

**33.** In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

**34.** Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

**35.** In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

**36.** State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

**37.** RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of ....... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

## Answers

| | | | |
|---|---|---|---|
| 1-1 | 11-3 | 21-4 | 31-1 |
| 2-1 | 12-4 | 22-1 | 32-3 |
| 3-5 | 13-3 | 23-5 | 33-4 |
| 4-5 | 14-3 | 24-3 | 34-3 |
| 5-3 | 15-3 | 25-4 | 35-4 |
| 6-5 | 16-3 | 26-3 | 36-4 |
| 7-2 | 17-1 | 27-1 | 37-3 |
| 8-3 | 18-2 | 28-1 | |
| 9-4 | 19-4 | 29-2 | |
| 10-3 | 20-4 | 30-3 | |

# ఏపీ టెట్
## ENGLISH METHODOLOGY

### METHODS OF TEACHING ENGLISH
### APPROACHES, METHODS AND TECHNIQUES

*'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'*
*- DAVID NUNAN (2003)*

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

*Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.*

ప్రతిభ

# Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

### DIRECT METHOD

*'A language could best be taught By using it actively in the class room' -Franke*

**METHOD**
1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

**APPROACH**
1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

**TECHNIQUE**
1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

### METHODS OF TEACHING ENGLISH
### GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

**Characteristic features:**
★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

**Advantages:**
★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

**Limitations:**
✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

**Characteristic features:**
★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

**Advantages:**
★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

**Limitations:**
✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

### Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

**Characteristic Features:**
★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

**Advantages:**
★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

**Limitations:**
✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

### Dr. West's New Method

*'Learning to read a language is by far The shortest road to speak and write it.'*
*- Dr.West*

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

**Characteristic features:**
★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

**Advantages:**
★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

**Limitations:**
✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

### TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

**Characteristic features:**
★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

**Advantages:**
★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

**Limitations:**
✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

### MODEL QUESTIONS

**1.** Oral fluency is the hall mark of ..........
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

**2.** 'Imperative drills in the class room'- is the chief tenet of ..........
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

**3.** The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ..........
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

**4.** To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ..........
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

**5.** A reaction to GT method is ..........
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

**6.** 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ..........
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

**7.** The restricted use of M.T by the teacher is the principle of ..........
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

**8.** Use of bilingual lists to teach vocabulary prevails in ..........
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

**Answers**

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2



చేయి జారిందా.. ప్రాణం గోవిందా..



కదిలే రైలెక్కుతున్న యువకుడు



ఎందుకీ తొందర..



కదిలే ప్రయాణం..

# కళ్లెదుటే ప్రాణాపాయం!

రైళ్ల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే తిరుపతి రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కుతూ ప్రమాదానికి గురైన వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతోంది. ప్రయాణికులు తక్కువ సమయంలోనే పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలను చూసి రైలు కదిలే సమయానికి స్టేషన్‌కి చేరుకొని హడావిడిగా రైలు ఎక్కుతూ ప్రమాదానికి గురవుతున్నారు. ప్లాట్‌ఫాం పైకి వచ్చే రైలు జనరల్ బోగీలకు వేలాడుతూ సీటు కోసం ప్రాణాలు పణంగా పెట్టుకుంటున్నారు. సీటు కోసం ప్రమాదకరంగా వెళుతున్న దృశ్యాలు ఇలా..

ఈనాడు, తిరుపతి.

అడుగు తడబడితే ప్రమాదమే మరి

# వృత్తి నైపుణ్యతపై న్యాయవాదులకు సదస్సు





నూతన సంవత్సర కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి దుర్గారావు, చిత్రంలో సురేంద్రకుమార్, నల్లారి ద్వారకనాథరెడ్డి తదితరులు ■ హాజరైన న్యాయమూర్తులు, న్యాయవాదులు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దుర్గారావు

**చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే:** న్యాయమూర్తుల తరహాలోనే న్యాయవాదులకు వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా త్వరలో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి దుర్గారావు పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేంద్రకుమార్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం స్థానిక బార్ భవనంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కేక్‌ను కోసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ చిత్తూరు బార్ అసోసియేషన్ కార్యవర్గం బార్ అభివృద్ధి, పలు కార్యక్రమాల నిర్వహణ, న్యాయవాదుల అభ్యున్నతికి సమన్వయంతో కృషి చేయడం అభినందనీయమన్నారు. తాత్కాలికంగా కోర్టు సముదాయం మార్పుకు స్థలం ఎంపిక కాగానే నూతన కోర్టుల సముదాయ పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. వృత్తి నైపుణ్యం, న్యాయశాస్త్రంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా కేసులను వాదించడం తదితర అంశాలపై సమగ్ర నివేదికలను అందజేస్తే న్యాయవాదుల సదస్సు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేంద్రకుమార్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో అందరు మంచి ఫలితాలు సాధించాలని, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. న్యాయ వ్యవస్థ ప్రతిష్టను పెంచేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర న్యాయవాదుల క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు నల్లారి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ.. యువ న్యాయవాదులు బాగా పుస్తకాలు చదివి గొప్ప వ్యక్తులుగా రాణించాలన్నారు. జిల్లా న్యాయవాదుల నేతలు రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సీనియర్ న్యాయవాదుల సలహాలు, సూచనలు పాటిస్తూ మంచి గుర్తింపు పొందాలని చెప్పారు. ఈ సందర్భంగా చిత్తూరు బార్‌కు కుర్చీలు, మైక్‌సెట్‌ను బహూకరించిన ప్రభుత్వ న్యాయవాది చంద్రశేఖర్, న్యాయవాది సత్యమూర్తిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీరామచంద్రమూర్తి, న్యాయమూర్తులు కపర్తి, మురళీకృష్ణ, భరద్వాజ్, నాగేశ్వరనాయక్, శైలజ, వాణిశ్రీ, నిరుప భాంజ్‌దేవ్, జిల్లా న్యాయసేవాసదన్ కార్యదర్శి నాగశైలజ, ఏపీపీ రామకృష్ణ, బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయని..


# బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోండి

## ఎస్‌ఎల్‌బీసీని కోరిన జిల్లా కలెక్టరు పీఎస్ ప్రద్యుమ్న



**చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రాయితీ రుణాలను కొన్ని బ్యాంకులు మంజూరు చేయడం లేదని.. అందుకు కారణమైన అధికారులపై ఆయా బ్యాంకుల కంట్రోలర్ల ద్వారా చర్యలు తీసుకోనేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ఎస్‌ఎల్‌బీసీ (రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ) కన్వీనర్ నరసింహారావు, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కేవీవీ సత్యనారాయణను కోరారు. మంగళవారం రాత్రి జిల్లా సచివాలయంలో వీడియో సమావేశం ద్వారా ఎస్‌ఎల్‌బీసీ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ కార్పొరేషన్ల ద్వారా 23,500 రాయితీ రుణాలను మంజూరు చేసి బ్యాంకులకు పంపామన్నారు. ఈ రుణాల మంజూరులో బ్యాంకర్లు తీవ్ర జాప్యం చేస్తున్నారని, లబ్ధిదారులను తిప్పించుకోవడం, వెనక్కు పంపడం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 12,500 రుణాలను మాత్రమే బ్యాంకర్లు మంజూరు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఈ రాయితీ రుణాల మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందించాల్సి ఉందన్నారు. ఎస్‌ఎల్‌బీసీ మార్గదర్శకాల ప్రకారం ఈనెల 10వ తేదీలోపు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ఇంకా మంజూరు చేయని 10,833 రుణాలను త్వరగా మంజూరు చేసేలా బ్యాంకర్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. రుణాల మంజూరుపై బ్యాంకుల కంట్రోలర్లు ప్రతిరోజు సమీక్షించి రోజువారి నివేదికలను తనకు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. రుణాల మంజూరులో నిర్లక్ష్యం వహించే బ్యాంకు మేనేజర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎల్‌డీఎం రామ్మోహన్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కనకనరసారెడ్డి, పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.








# చంద్రగిరి

## చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

**ఐతేపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే:** పేదవారికి పండుగల ఆనందం కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చంద్రన్న కానుకల పేరిట నిత్యావసరాలు ఉచితంగా అందిస్తున్నారని తుడా డైరెక్టర్ బాలకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన ఐతేపల్లి పంచాయతీలోని చౌకదుకాణంలో లబ్ధిదారులకు చందన్న సంక్రాతి కానుకలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి ఏసీ శేఖర్ పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ఈనాడు

తిరుచానూరు; ఉదయం:4.00-4.30: సుప్రభాతం;4.30-5.00: ధనుర్మాసం గంట;5.00-6.00: ధనుర్మాస దర్శనం;6.00-6.30: సహస్రనామార్చన;6.30-7.00: నిత్యార్చన;7.00-8.00: మొదటి గంట, నైవేద్యం;10.30-12.00: కల్యాణోత్సవం;10.00-6.00: సర్వదర్శనం;6.00-7.00: రాత్రి గంట, నైవేద్యం;6.00-7.00: ఊంజల్ సేవ;7.00-8.45: సర్వదర్శనం;9.00: ఏకాంత సేవ. **-న్యూస్‌టుడే, తిరుచానూరు**



తిరుచానూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రవికుమార్‌నాయుడు



చంద్రగిరి: కార్యక్రమంలో మాట్లాడుతున్న తుడా ఛైర్మన్ నరసింహయాదవ్



రావిళ్లవారిపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ బింధుమాధవి



ఎర్రావారిపాళెం: గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు కుమార్

# ప్రజాసంక్షేమాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**పనపాకం (చంద్రగిరి), న్యూస్‌టుడే:** ప్రజాసంక్షేమాభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందని తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం మంగళవారం పనపాకం, కల్రోడ్డుపల్లి, కాశిపెంట్ల పంచాయతీ గ్రామాల్లో సర్పంచులు పి.మునిలక్ష్మి, బాలకృష్ణమనాయుడు, గాలి సతీష్‌నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన బియ్యంకార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఆయా పంచాయతీల్లో ప్రజలు అధికారులతో మాట్లాడుతూ పూతలపట్టు-నాయుడుపేట జాతీయమార్గం విస్తరణ వల్ల తమ గృహాలు కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శంకరనారాయణ, తహసీల్దారు పాకాల వెంకట్రాయులు, ఎంపీడీవో డాక్టర్ వెంకటనారాయణ, పనపాకం ఎంపీటీసీ సభ్యుడు చెంగల్రాయులు తదితరులు పాల్గొన్నారు.

### తిరుచానూరులో...

**తిరుచానూరు, న్యూస్‌టుడే:** తిరుపతి గ్రామీణ మండలం ప్రజలు జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రవికుమార్‌నాయుడు పిలుపు నిచ్చారు. మంగళవారం పాతూరు, బ్రాహ్మణపట్టు, పానకం, వేమూరు పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు జరిగింది. జడ్పీటీసీ సభ్యురాలు సుభాషిణి మాట్లాడుతూ ప్రజలు అందరూ జన్మభూమిలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో తిరుపతి గ్రామీణ మండల తహసీల్దార్ రాజగోపాల్, సర్పంచులు శివలింగారెడ్డి, మునెమ్మ, మంగమ్మ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**రావిళ్లవారిపల్లి (రామచంద్రాపురం), న్యూస్‌టుడే:** ప్రజా సమస్యల పరిష్కారానికి 'జన్మభూమి-మనఊరు' ఒక వేదికగా తోడ్పడుతుందని ఎంపీపీ బింధుమాధవి అన్నారు. మంగళవారం రావిళ్లవారిపల్లి, కమ్మపల్లి, సొరకాయలపాళ్యం పంచాయతీల్లో 'జన్మభూమి-మనఊరు' నిర్వహించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని మండల ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి చదువుతూ ప్రజాప్రతినిధులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. మాజీ ఎంపీపీ కేశవులునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నప్పటికీ మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాల అమలుకు ప్రాముఖ్యం ఇస్తున్నారని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా నదుల అనుసంధానం, పోలవరం నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. సొరకాయలపాళ్యం జన్మభూమి - మన ఊరు కార్యక్రమంలో తుడా ఛైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ మండలాన్ని తుడా నిధులతో అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ క్రమంలోనే రాయలచెరువు నీటి సంఘం అధ్యక్షుడు చేకూరి ఆనందమనాయుడు రాయలచెరువును తుడా పరిధిలోకి తీసుకుని పర్యాటకంతో పాటు ట్యాంక్‌బండ్‌లా అభివృద్ధి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పాలపర్తి గౌరి, ఎంపీటీసీ సభ్యురాలు రాధిక, ఎంపీడీవో వెంకటేశులు, తహసీల్దార్ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రావారిపాళెంలో...

**ఎర్రావారిపాళెం, న్యూస్‌టుడే:** బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని స్థానిక జడ్పీటీసీ సభ్యుడు కుమార్ అన్నారు. మంగళవారం నెరబైలులో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అన్ని కుటుంబాలకు ప్రభుత్వం అందించే పథకాలు చేరువ కావాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కృష్ణారెడ్డి, ఎంఈవో బాలసుబ్రహ్మణ్యం, ఎంపీడీవో మురళీకృష్ణ, తహసీల్దారు శిరీష, సర్పంచి మనోహర్, ఎంపీటీసీ సభ్యురాలు మునిరాణి తదితరులు పాల్గొన్నారు.

### నేంద్రగుంటలో...

**నేంద్రగుంట(పాకాల), న్యూస్‌టుడే:** జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గాదంకి, నేంద్రగుంట, శంఖంపల్లి, ఆదెనపల్లి పంచాయతీల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. సభల వివరాలను ఎంపీడీవో కృష్ణకిశోర్ తెలియజేశారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై 110 అర్జీలను స్వీకరించారు. 15 మందికి రేషన్‌కార్డులను అందించారు. 20 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలు, నలుగురికి చంద్రన్నబీమా, 17 మందికి ఎన్టీఆర్ ఆరోగ్యసేవ పత్రాలు ఇచ్చారు. వైద్యశిబిరాల్లో 21 మందికి చికిత్స, 52 మందికి మందులు అందించారు. గాదంకిలో రాష్ట్ర మంత్రి అమరనాథరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి చేతుల మీదుగా సీసీ రోడ్డు ప్రారంభించగా, పంట సంజీవనికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గురుమూర్తి, సర్పంచులు ఫాతిమాబీ, శాంతి, సుబ్రహ్మణ్యంనాయుడు, గోవిందయ్య, ఆధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

**భాకరాపేట, న్యూస్‌టుడే:** మంగళవారం ఉదయం 9 గంటలకు దేవరకొండలోని శ్రీరాములవారి ఆలయంలో మొదటగా జన్మభూమి-మా ఊరు ప్రారంభమైంది. ప్రతిజ్ఞ అనంతరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు వివరించారు. దేవరకొండలో ప్రజలు పలు సమస్యలపై ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఇంఛార్జి ఎంపీడీవో వెంకటరత్నం మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఇవ్వాలని కోరారు. ఇప్పటికే అనేక సార్లు ఇచ్చినా అవి చిత్తుకాగితాలుగా మారుతున్నాయని వారు వాపోయారు. అనంతరం దేవరకొండ పంచాయతీలో 14 మంది వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. చిట్టేచర్లలో మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక పంచాయతీ భవనంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. 74 మంది తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శోభారాణి, తహసీల్దార్ ఎం.ఆర్.భాగ్యలక్ష్మి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల మండల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



భాకరాపేట: కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

### నేడు పలు గ్రామాల్లో....

**తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే:** తిరుపతి గ్రామీణ మండలంలోని పలు పంచాయతీల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి గ్రామీణ మండలం ఎంపీడీవో వి.రవికుమార్‌నాయుడు పేర్కొన్నారు. మండలంలోని కొత్తూరులోని మండల పరిషత్తు పాఠశాల ఆవరణంలో ఉదయం 8 గంటలకు, పాడిపేటలోని మండల పరిషత్తు పాఠశాల ఆవరణంలో 11గంటలకు, ముండ్లపూడిలోని భజనగుడి వద్ద మధ్యాహ్నం 2గంటలకు గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలను జన్మభూమి-మాఊరులో రాతపూర్వకంగా సమర్పించాలని కోరారు.

## రామచంద్రాపురం తహసీల్దార్‌గా లోకేశ్వరి



లోకేశ్వరి

**రామచంద్రాపురం, న్యూస్‌టుడే:** రామచంద్రాపురం మండలం తహసీల్దార్‌గా లోకేశ్వరి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అంజద్ హుసేన్ డిసెంబరు 31న పదవీవిరమణ పొందారు. నిమ్మనపల్లి మండలంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న లోకేశ్వరి రామచంద్రాపురం మండల తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు.

## నేడు విద్యుత్తు కార్మికుల ఆందోళన

**చంద్రగిరి, న్యూస్‌టుడే:** ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్ కేంద్రాల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని కార్మికుల కన్వీనరు ఎం.సుధాకర్ వివరించారు. విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికుల న్యాయపరమైన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేస్తామన్నారు. బుధవారం 11 గంటలకు తిరుపతిలోని శ్రీహరి ఆర్టీసీ బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తామన్నారు. తర్వాత నల్లబ్యాడ్జీలు ధరించి తిరుచానూరు మార్గంలోని ఏపీఎస్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన విరామం సమయంలో సమ్మె నోటీసులను అధికారులకు అందిస్తామన్నారు.

## విద్యతోపాటు.. క్రీడల్లో రాణించాలి

**కొటాల(చంద్రగిరి), న్యూస్‌టుడే:** విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపించాలని కొటాల సర్పంచి సింగుసుధ అన్నారు. కొటాల గ్రామంలోని జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల చంద్రగిరిలో జరిగిన క్రీడా పోటీలో సత్తాచాటి మండల విజేతగా నిలిచారు. బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో మక్కువ చూపుతున్న విద్యార్థులకు కొటాల గ్రామానికి చెందిన సోషియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ(షిర్డ్స్) సంస్థ నిర్వాహకులు ఉచితంగా క్రీడాదుస్తులు, పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి హేమశేఖర్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు అల్లాభక్షు, ఉపాధ్యాయులు రామచంద్రనాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాల్‌బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ చూపుతున్న కొటాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నాయకులు



చెక్కును బాధిత కుటుంబానికి అందిస్తున్న మాజీమంత్రి గల్లాఅరుణకుమారి

## ఆర్థికసాయం పంపిణీ

**పాకాల, న్యూస్‌టుడే:** పాకాల కమ్మవీధిలోని సర్తాజ్‌భాను అనే మహిళకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి రూ.26,920 ఆర్థిక సాయం మంజూరైంది. కడుపులో గడ్డను తొలగించేందుకు ప్రయివేటు ఆసుపత్రిలో చేరాల్సిరావడంతో బాధితురాలి ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని చంద్రగిరి నియోజకవర్గ బాధ్యురాలు గల్లాఅరుణకుమారి సిఫారసుతో ఈ మొత్తం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును బాధితురాలి బావ షఫీఉల్లాఖాన్‌కు అందించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు లింగయ్యానాయుడు, చిన్న, మురళిచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందన పరిరక్షణ అందరి బాధ్యత

**కొటాల(చంద్రగిరి), న్యూస్‌టుడే:** ఎర్రచందనం వృక్షాలను సంరక్షించుకోవాల్సిన అవసరం, బాధ్యత మనందరిపైనా ఉందని డీఆర్వో దుర్గారాంప్రసాద్ అన్నారు. చంద్రగిరి మండలం కొటాల గ్రామంలో మంగళవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఎర్రచందనం నీకువందనం' అనే లఘు చలనచిత్రాన్ని ప్రదర్శించారు. స్మగ్లర్ల ప్రలోభాలకు లొంగి ఎర్రచందనం అక్రమరవాణా ఊబిలోకి దిగరాదన్నారు. ఎర్రచందనం అక్రమరవాణాపై టోల్‌ఫ్రీ వరుస సంఖ్య 180042500425కు సంమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక కార్యదళం అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, పాపారావు, అటవీశాఖ అధికారులు రవి, హరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి




టి.శ్రీనివాసులు

**రావిళ్లవారిపల్లి(రామచంద్రాపురం), న్యూస్‌టుడే:** ఎస్టీయూ జిల్లా కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలోని టి.శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘ ఎన్నికల అధికారి నుంచి నియామక పత్రం అందినట్లు శ్రీనివాసులు వివరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీపీఎస్ రద్దు, ప్రత్యేక టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే విడుదల చేయించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు.

చంద్రగిరి

**మంచిమాట**



జీవన మరణాలు, సుఖదుఃఖాల్లో భగవంతుడి కృప సమానంగా ప్రసరిస్తూంది. ఆయన ప్రపంచమంతా నిండి ఉన్నాడు. మనో నేత్రాన్ని తెరచి, ఆయన్ని గ్రహించండి.

– స్వామి వివేకానంద



# సంక్షేమ వసతిగృహాల సందర్శన

**పాకాల, న్యూస్‌టుడే:** జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తొలిరోజున ప్రాధాన్యాంశం సంక్షేమ దినాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న పాకాలలోని సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతిగృహం, బీసీ కళాశాల విద్యార్థుల వసతి గృహాలను సందర్శించారు. విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు, గదులు, మరుగుదొడ్ల పరిశీలించారు. పరిశుభ్రత ఆరోగ్యం గురించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల కోరిక మేరకు వాటర్‌ప్లాంటు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వసతి గృహాల్లోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు పెంచాలని కలెక్టర్ సూచించారు. కళాశాల విద్యార్థుల సంక్షేమ గృహంలో మరుగుదొడ్లకు విరిగిన తలుపులను చూసి వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల సందర్శన సందర్భంగా అక్కడ తన మనుమరాలితో కలిసి చెత్త ఊడుస్తున్న వృద్ధురాలి కష్టాలను చూసి జిల్లా పాలనాధికారి స్పందించారు. ఆమెను స్వయంగా వెళ్లి పలకరించడంతో తన గోడును ఆయనకు వివరించారు. ఆమెకు ప్రభుత్వ ఇల్లు, పింఛను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మనవరాలిని తిరుపతి ఎస్వీ రెసిడెన్షియల్ బాలికల వసతిగృహంలో చేర్పించాలని సాంఘిక సంక్షేమ శాఖ జేడీ విజయకుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గిరిషా పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టల్‌ను పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి

## ప్రజాసంక్షేమమే లక్ష్యం

**కోటబైలు(చిన్నగొట్టిగల్లు), న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని సర్పంచి శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చంద్రన్న కానుకలు అందిస్తున్నారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**తిరుచానూరు, న్యూస్‌టుడే:** తిరుపతి గ్రామీణ మండలం వేదాంతపురం కూడలి సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తిరుచానూరు ఎస్సై రామాంజనేయులు కథనం మేరకు వివరాలు... లోకమాతపురం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యంరెడ్డి తన కుమార్తె సునీతారెడ్డితో కలిసి ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనులపై తిరుపతికి బయలుదేరారు. వేదాంతపురం కూడలి సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న షేర్ ఆటో వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో సుబ్రహ్మణ్యంరెడ్డి, సునీతారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు చికిత్స నిమిత్తం స్విమ్స్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో గాయపడిన సుబ్రహ్మణ్యంరెడ్డి



నేండ్రగుంట ఆలయంలో మంత్రి, జెడ్పీ ఛైర్‌పర్సన్‌లకు ఆశీస్సులు అందిస్తున్న పురోహితులు

## స్వామివారి సేవలో మంత్రి

**నేండ్రగుంట(పాకాల), న్యూస్‌టుడే:** జన్మభూమి సభలకు హాజరవుతున్న సందర్భంగా రాష్ట్రమంత్రి అమరనాథరెడ్డి, జెడ్పీఛైర్‌పర్సన్ గీర్వాణి నేండ్రగుంటలోని శ్రీ కళ్యాణవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం తరఫున పురోహితులు ఆశీర్వాదాలను, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నేతలను శేషవస్త్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా అధ్యక్షుడు పులివర్తినాని తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

**మొగరాల(పాకాల), న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, వృద్ధులు, పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి, వారిని ఆరోగ్యవంతులుగా ఉంచడమే స్వాస్థ్యవిద్యావాహిని(ఎస్‌వీవీ) లక్ష్యమని కార్యక్రమ జిల్లా నోడల్ అధికారిణి డాక్టర్ విజయకుమారి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మొగరాల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారిని అందులోంచి బయటపడేయటానికి అనువైన మార్గాలపై ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో చంద్రన్న సంచార చికిత్స శిబిరాన్ని ఆమె సందర్శించారు. కార్యక్రమంలో దామలచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి కృష్ణచైతన్య, ఏపీఎంవో వరప్రసాద్, ఎంపీహెచ్ఈవో శ్రీధర్, సీహెచ్‌వో వరలక్ష్మి, పర్యవేక్షకురాలు మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రదొంగలదాడి..

### కానిస్టేబుల్‌కు గాయాలు

**చంద్రగిరి, న్యూస్‌టుడే:** శేషాచలంలో కూంబింగ్ నిర్వహిస్తున్న ప్రత్యేకకార్యదళంపై ఎర్రదొంగలు దాడికి పాల్పడ్డారు. అధికారుల వివరాల ప్రకారం.. శ్రీవారిమెట్టు సమీపంలో అడవిని జల్లెడపడుతున్న కార్యదళ సిబ్బందిపై సుమారు 60 మంది ఎర్రదొంగలు రాళ్లు, కత్తులతో మంగళవారం దాడి చేశారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ హరికృష్ణ గాయాలకు గురయ్యారు. సిబ్బంది గాల్లోకి కాల్పులు జరపడంతో ఎర్రదొంగలు పారిపోయారు. 32 ఎర్రచందనం దుంగలు టాస్క్‌ఫోర్సు సిబ్బంది స్వాధీనం చేసుకుంది.



గాయపడిన కానిస్టేబుల్ హరికృష్ణ



ఎర్రస్మగ్లర్ల దాడిలో ఉపయోగించిన కత్తిని చూపుతున్న ఆర్ఎస్సై భాస్కర్

## స్వచ్ఛపంచాయతీకి అందరూ సహకరించాలి

**పుదిపట్ల (తిరుపతి గ్రామీణ), న్యూస్‌టుడే:** స్వచ్ఛ పంచాయతీకి గ్రామస్థులందరూ సహకరించాలని స్వచ్ఛభారత్ జిల్లా సమన్వయకర్త షణ్ముగరాం పేర్కొన్నారు. స్వచ్ఛపంచాయతీలో భాగంగా తిరుపతి గ్రామీణ మండలం పుదిపట్ల పంచాయతీలో (జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్) చెత్తనుంచి సంపద సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదిపట్లను స్వచ్ఛపంచాయతీగా తీర్చిదిద్దడానికి అయిదు రోజుల పాటు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తామన్నారు. తడి, పొడి చెత్తను సేకరించి ఒక చోట పోగుచేసి దాని నుంచి సేంద్రియ ఎరువును తయారు చేసే క్రమంలో కేంద్రం ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. గ్రామస్థులందరూ స్వచ్ఛపంచాయతీకి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి రామకృష్ణయ్య, ఎంపీటీసీ సభ్యులు బడి సుధాయాదవ్, పంచాయతీ కార్యదర్శి డిల్లీబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.




**తిరుపతి**

ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్- ఆక్సిజన్
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- - ఎమ్‌సీఏ
శ్రీనివాస- ఒక్కక్షణం
కృష్ణతేజ- ప్రాజెక్టు జెడ్
సంధ్య - ఎమ్‌సీఏ
సీవీఎస్- సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
మినీప్రతాప్- టైగర్ జిందా హై
శ్రీనివాసతేజ- జ్యూమాంజి
పీజీఆర్- హలో
తేజ - సీత రామునికోసం
ఐ.ఎస్.మహల్- నెక్స్ట్ నువ్వే
పళని- వేళక్కారన్, సక్కా పోడు పోడు రాజా
సీఎస్ సినిమాస్(దేవేంద్ర)- జ్యూమాంజి



అమ్మవారి ఆలయం ఎదుట శ్రీవిద్యాధీశ శ్రీపాద స్వామిజీ

## అమ్మవారి సేవలో ఉడిపి పీఠాధిపతి

**తిరుచానూరు, న్యూస్‌టుడే:** తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారిని మంగళవారం ఉడిపి పీఠాధిపతి శ్రీవిద్యాధీశ శ్రీపాద స్వామిజీ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద సూపరింటెండెంట్ రవి, ఆలయ అర్చకులు శఠారీ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలో స్వామిజీ తన శిష్య బృందంతో కలిసి అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆయనకు ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాలు అందించారు.

## వైభవంగా చండీహోమం

**తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే:** తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా చండీహోమం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో హోమం ప్రారంభమైంది. ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఆర్‌సీ మునికృష్ణ, ఈవో సుబ్రహ్మణ్యం, పాలక మండలి సభ్యుల చేతుల మీదుగా పూర్ణాహుతి నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అర్చకులు అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న ఆలయ పాలక మండలి సభ్యులు, భక్తులు

## ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

**ఎర్రావారిపాళెం, న్యూస్‌టుడే:** మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో రాష్ట్ర ఎస్టీయూ సంఘం డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లేశ్వర, వెంకటరమణ, ఉపాధ్యాయులు రమణారెడ్డి, చెన్నకేశవులు, భూపాల్, శ్రీరాములు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ శాఖ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో బాలసుబ్రహ్మణ్యం

## దళిత, గిరిజనులను పూజారులుగా నియమించాలి

**తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే:** తితిదే దేవాలయాల్లో దళిత, గిరిజనులను పూజారులుగా నియమించాలని గిరిజన ప్రజా సమాఖ్య నాయకుడు వడిత్యా శంకర్ నాయక్ తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌ను కోరారు. మంగళవారం తితిదే పరిపాలనా భవనంలోని ఈవో కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ తితిదే దేవాలయాల్లో సంస్కృతి, వేదవిద్య అభ్యసిస్తున్న దళిత, గిరిజనులకు పూజారులుగా, అర్చకులుగా, ప్రచారకర్తలుగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేరళ ప్రభుత్వం అక్కడి హిందూ దేవాలయాల్లో దళిత, గిరిజనులను పూజారులుగా, అర్చకులుగా నియమించిందని గుర్తు చేశారు.

# చిత్తూరు



దైనందినిని ఆవిష్కరిస్తున్న డీఈవో పాండురంగస్వామి

## ఏపీటీఎఫ్ కాలమాన, దైనందిని ఆవిష్కరణ

**చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్ 1938) రూపొందించిన దైనందిని, కాలమానపట్టికలను డీఈవో పాండురంగస్వామి మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈ వేడుక జరిగింది. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ దైనందనిలో ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారం ఉందన్నారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెంగల్రాయ మందడి, కార్యదర్శి వినాయకం, నాయకులు శేఖర్, జార్జి, చిన్నికృష్ణ, అరుణ్‌కుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో పది పాయింట్లు సాధించాలి

**వెదురుకుప్పం, న్యూస్‌టుడే:** పదవ తరగతి పరీక్షల్లో అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం వెదురుకుప్పం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో పలువురు భాషోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి వీలయ్యే విధంగా సులభతర బోధనా పద్ధతులను అవలంభించి విద్యార్థుల్లో పరీక్షలంటే ఉన్న భయాన్ని దూరం చేయాలన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉపాధ్యాయుల కీర్తి ఇనుమడిస్తుందన్నారు. ఈ క్రమంలో పలువురు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నాయకులు ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు మురళి, కమలనాభన్, వేణుగోపాల్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పింఛన్లు పంపిణీ చేయాలి

**వేల్కూరు(గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే:** పింఛన్ల పంపిణీలో పారదర్శకంగా మెలగాలని ఎంపీడీవో షైలా, సూపర్నింటెండెంట్ రెడ్డిబాబు పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలు పంచాయతీల్లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులకు, వికలాంగులకు, వితంతవులకు పంపిణీ చేస్తున్న పింఛన్ల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, సంఘమిత్ర నళిని జయంతి పాల్గొన్నారు.

## వైభవంగా ఆరుద్రపూజ

**197.రామాపురం(గుడిపాల), న్యూస్‌టుడే:** మండలంలోని 197.రామాపురం గ్రామంలో వెలసిన శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత యజ్ఞేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆరుద్ర పూజ వైభవంగా జరిగింది. మల్లెల నాయిండి వంశస్తులైన ఉభయదారులు వేకువజామున అయిదు గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి దీపారాధన చేశారు. తదుపరి స్వామివారికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం జరిపి పట్టువస్త్రాలను సమర్పించారు. ఉత్సవ మూర్తులైన శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత యజ్ఞేశ్వరస్వామి వారికి విశేషాలంకరణ చేశారు. అనంతరం నంది వాహనంపై అభయహస్తములతో గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మురారి కన్నయ్యదాసు, సుధాకర్, బాలాజీ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవమూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

**మంచిమాట**

* ఆదర్శాన్ని అంటిపెట్టుకునే ఉండండి. ముందుకుసాగండి. చిన్నచిన్న పొరపాట్లను పట్టించుకోకండి. కార్యరణరంగంలో దోషాలనే దుమ్ము రేగవలసిందే. దాన్ని భరించలేని సున్నిత మనస్కులను అస్త్రసన్యాసం చేయనీయండి.

**- స్వామి వివేకానంద**



# రహదారి బాగుంది... ప్రమాదం దాగుంది!

❖ అతివేగంతో ప్రయాణిస్తున్న వాహనదారులు ❖ భయంతో రోడ్డుదాటుతున్న స్థానికులు

**చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే:** విస్తరణ పనులతో సంతపేటలో రహదారులు విస్తారమయ్యాయి. రహదారిపై ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ప్రస్తుతం ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేదు. అంతా బాగుంది అనుకుంటున్నారా...? ఇక్కడే ఒక సమస్య ఉంది. రహదారిపై వేగనిరోధకాలు లేకపోవడంతో అతివేగంగా ప్రయాణించే వాహనాలను తప్పించుకుని రోడ్డు దాటలేకపోతున్నామంటూ స్థానికులు ఆవేదన చెందుతున్నారు.





సంతపేటలోని ఇందిరానగర్‌లో వేగనిరోధకాలు, స్టాపర్లు లేని విస్తారమైన రోడ్డు

### నిత్యం వేలాది వాహనాల రాకపోకలు

స్థానిక ఇందిరానగర్ నుంచి పీఎన్‌సీ నగరపాలిక ఉన్నత పాఠశాల వరకు జరిగిన రహదారి పనులు పూర్తి చేశారు. అయితే ఈ మార్గంలో వేగనిరోధకాలు, రహదారి డివైడర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఇందిరానగర్‌లో రహదారి విస్తీర్ణం ఎక్కువగా ఉంది. ఇక్కడ రోడ్డు దాటేందుకు పెద్దలు సైతం భయపడుతున్నారు. ఇక పిల్లలు, వృద్ధుల సంగతి వర్ణనాతీతం. రహదారుల విస్తరణతో ప్రస్తుతం ఈ మార్గంలో రాకపోకలు అధికమయ్యాయి. చిత్తూరు నుంచి కాణిపాకం, అరగొండ అర్ధగిరితోపాటు వివిధ ప్రాంతాలకు ఈ మార్గం మీదుగా అనేక వాహనాలు వెళుతున్నాయి. పరిసర ప్రాంతాల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే బస్సులు ఇటుగానే ప్రయాణిస్తుంటాయి. ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిత్యప్రయాణం సాగిస్తుంటాయి. ఇంతటి రద్దీ ప్రాంతంలో వేగనిరోధకాలు లేకపోవడంతో ప్రజల అవస్థలు పడుతున్నారు.

### ప్రమాదకర ప్రాంతాలు

సంతపేట మార్గంలో ఇందిరానగర్ వద్దనున్న వంతెన తర్వాత వచ్చే మలుపు ప్రమాదకరంగా ఉంది. అతివేగంతో వచ్చే వాహనాలు ఈ మలుపు వద్ద అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం. అనేక మంది తీవ్రగాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడ రెండు ఆలయాలు కూడా ఉండడం గమనార్హం. అలాగే వృద్ధాశ్రమం, పాఠశాలలు ఉండడంతో విద్యార్థులు రోడ్డు ఇటు, అటు వైపులకు దాటడం ఇబ్బందిగా మారింది. రాగిమానుచెట్టు వద్దనున్న మలుపు కూడా ప్రమాదకరంగా ఉంది.

### వేగనిరోధకాలు లేవు

సంతపేట మార్గంలో వేగనిరోధకాలు లేని కారణంగా వాహనదారులు మితిమీరిన వేగంతో వెళుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి దారుణంగా మారింది. సంతపేటలోని ప్రధాన రోడ్డుకు ప్రక్కనే పలు పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రోడ్డు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారు. అలాగే రోడ్డు ప్రక్కనే ఆలయం, మసీదు, వృద్ధాశ్రమాలు ఉన్నాయి. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని, లేకుంటే రోడ్డుపై స్టాపర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులకు అనేకసార్లు విన్నవించారు.

## జిల్లా కలెక్టర్‌కు సన్మానం

**చిత్తూరు (సంతపేట), న్యూస్‌టుడే:** జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నను నగరానికి చెందిన సామాజిక సేవకులు, మాజీ కౌన్సిలర్ పార్థసారధి నాయుడు ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన దుశ్శాలువతో సత్కరించారు. జాతీయ స్థాయి ఉత్తమ కలెక్టర్‌గా పురస్కారాన్ని సాధించడం జిల్లాకు గర్వకారణమని మాజీ కౌన్సిలర్ ఈ సందర్భంగా కొనియాడారు.



కలెక్టర్ ప్రద్యుమ్నను సన్మానిస్తున్న పార్థసారధినాయుడు

## నేడు ఆరు ప్రాంతాల్లో జన్మభూమి సభలు

**చిత్తూరు నగరం, న్యూస్‌టుడే:** నగరంలోని ఆరు ప్రాంతాల్లో జన్మభూమి-మాఊరు సభలు బుధవారం నిర్వహించనున్నారు. ఉదయం 9గంటలకు కొంగారెడ్డిపల్లి భజనగుడి వీధి, సాయిబాబాగుడి, నాయి బ్రాహ్మణకాలనీ, 11గంటలకు శ్రీనివాసనగర్ ఓంశక్తి ఆలయం, 190-బండపల్లి, మధ్యాహ్నం 3గంటలకు శేషాద్రి కల్యాణమండపం, తోటపాళ్యంలో నిర్వహిస్తారు. ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నారు.

## శ్రీవరి సాగు లాభదాయకం

**పచ్చనపల్లె (చిత్తూరు గ్రామీణ), న్యూస్‌టుడే:** శ్రీవరి సాగు రైతులకు అన్ని విధాలుగా లాభదాయకమని ఏరువాక, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.రాజశేఖర్‌నాయుడు తెలిపారు. గ్రామీణ మండలం పచ్చనపల్లె, కమ్మపల్లె, తాళంబేడు, కృష్ణపురం గ్రామాల్లో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి పర్యటించారు. రైతులు సాగు చేసిన శ్రీవరి, డ్రమ్ సీడర్ సాగును పరిశీలించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నారు నాటే పద్ధతితో పోలిస్తే ఆధునిక పద్ధతులైన శ్రీవరి, డ్రమ్‌సీడర్‌తో రైతాంగానికి అధిక దిగుబడి, వ్యయభారం తగ్గదల, కూలీల కొరత ఉండదన్నారు. శ్రీ వరి సాగులో ఎకరాకు 2 కిలోల విత్తనం, డ్రమ్‌సీడరునకు 12-15 కిలోల విత్తనం సరిపోతుందన్నారు. పొలంలో దూరంగా కుదుళ్ళు పడటం వల్ల గాలి, వెలుతురు బాగా తగిలి మొక్కలపై తెగుళ్లు, పురుగుల వ్యాప్తి తగ్గుతుందన్నారు. సాళ్ల మధ్య కోనోవీడర్ నడపడం వల్ల వేరు వ్యవస్థ బలపడి, పిలకల సంఖ్య పెరిగి, ఎక్కువ వెన్నులు వచ్చి అధిక దిగుబడికి తోడ్పతుంది. అలాగే కలుపు నివారణ సాధ్యమవుతుందన్నారు. రైతులు సాధారణ పద్ధతులకు స్వస్తి చెప్పి, యాజమాన్య పద్ధతులపై మొగ్గుచూపాలని ఆయన కోరారు. పరిశీలనలో ఏరువాక శాస్త్రవేత్తలు కిషన్‌తేజ్‌లు, బాలహుస్సేన్‌రెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.



శ్రీవరి సాగును పరిశీలిస్తున్న ఏరువాక, కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త రాజశేఖర్‌నాయుడు



ప్రచార బోర్డులను వాహనంలో తీసుకెళ్తూ..



పాత బోర్డులకు కొత్త ఫ్లెక్సీల హంగు

## నూతన సంవత్సరం... కొంగొత్త ప్రచారం

ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు జిల్లా అధికారులు నూతన సంవత్సరంలో... కొంగొత్త ప్రచారానికి శ్రీ కారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాల ఉద్దేశాలు, ప్రయోజనాలు బోర్డులలో పొందుపరిచి గ్రామ, నగర సమీపంలో నెలకొల్పుతున్నారు. పాడైన పాతబోర్డులకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తున్నారు. దీంతో బోర్డుల ఏర్పాటు కోసం అదనంగా ఖర్చు చేయాల్సిన అవసరం లేకపోయింది. మంగళవారం చిత్తూరులోని పలు ప్రాంతాలలో పాత బోర్డులను పునరుద్ధరించి నూతనంగా ఏర్పాటు చేశారు




నగరంలోని వివిధ కూడళ్లలో బోర్డులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే:** చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో నేటి నుంచి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నట్లు జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి ఈనెల 10వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సూచించారు.

# చిత్తూరు



# ఆదర్శ నగరంగా చిత్తూరు

## ఎమ్మెల్యే, మేయర్ వెల్లడి

**చిత్తూరు నగరం, న్యూస్‌టుడే:** చిత్తూరు నగరపాలికను సమగ్రంగా అభివృద్ధి చేసి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, నగర మేయర్ హేమలత పేర్కొన్నారు. నగరపాలక పరిధిలోని ముత్తిరేవుల, మురుకంబట్టు, దొడ్డిపల్లి, కట్టమంచి, గజానన్ పోలీస్ కాలనీ, సంజయ్‌గాంధీనగర్ ప్రాంతాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నగరపాలక సంస్థగా రూపాంతరం చెందిన తరువాత ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు చెప్పారు. నగరంలోని 50 డివిజన్లను స్మార్ట్‌గా తీర్చిదిద్దడానికి అవసరమైన నిధుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. అమృత్ నిధులతో ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో ఉద్యానవనాలు, రోడ్లు, కాలువల నిర్మాణాలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రోడ్ల విస్తరణతో నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని.. ఇందుకోసం దశలవారీగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నగరపాలక కమిషనర్




మురుకంబట్టు సభలో ప్రసంగిస్తున్న మేయర్ హేమలత, చిత్రంలో ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు

బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. నగరంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ద్వారా వందశాతం పారిశుద్ధ్యాన్ని సాధించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికి పింఛన్ల మంజూరుతో ఆర్థికంగా ఆసరా కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ సుబ్రహ్మణ్యం, ఆర్డీవో కోదండరామిరెడ్డి, టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్ వైవీ రాజేశ్వరి, తెదేపా నాయకులు కఠారి ప్రవీణ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాపాక్షి మోహన్, నగరపాలక ఎంఈ సుబ్బరాయులు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### సమస్యలపై నిలదీత

స్థానిక గజానన్ పోలీస్‌కాలనీలో జరిగిన జన్మభూమి సభలో స్థానికులు అధికారులను నిలదీశారు. తమ కాలనీలో రోడ్లు, మురుగునీటి కాలువలు లేక ఏళ్లతరబడి ఇబ్బందులు పడుతున్నామని.. ఇప్పటివరకు దీని గురించి పట్టించుకోలేదని స్థానికులు సమావేశం నిర్వహించడానికి ముందు నగరపాలక అధికారులతో వాగ్వాదానికి దిగారు. గతేడాది నిర్వహించిన జన్మభూమిలోనూ ఇదే సమస్య వ్యక్తపరిచినా.. పరిష్కారానికి హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. అనంతరం అక్కడికి చేరుకున్న నగరపాలక కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం స్థానికులను సముదాయించారు. త్వరలో కాలనీలో రోడ్డు, కాలువల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.



గంగాధరనెల్లూరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులతో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

## జన్మభూమికి తరలిరండి

### జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

**చిత్తూరు (జిల్లాపరిషత్), న్యూస్‌టుడే:** 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం జడ్పీ కార్యాలయంలో జన్మభూమి గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమిని పండుగ వాతావరణంలో నిర్వహించాలని కోరారు. షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలను నిర్వహించాలి, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అయిదో విడత జన్మభూమిని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. గ్రామసభల్లో ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేయడం మన కర్తవ్యమని చెప్పారు. ఈ సమావేశంలో గంగాధనెల్లూరు నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే జన్మభూమి

**బండపల్లె(గుడిపాల), న్యూస్‌టుడే:** గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం 'జన్మభూమి మాఊరు' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ప్రత్యేక అధికారి సాయినాథ్ తెలిపారు. మంగళవారం మండలంలోని చిత్తపార, బండపల్లె, వెప్పాలమానుచేను గ్రామాల్లో అయిదోవిడత జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేస్తున్నారని.. ప్రజలు వారి సమస్యలను నిర్భయంగా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున, తహసీల్దార్ బెన్నిరాజ్, మండల తెదేపా అధ్యక్షుడు కమలేష్‌బాబు, ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బాలాజీ, మండల వ్యవసాయాధికారి హిమబిందు, ఏఈలు పవన్‌కుమార్, దుర్గాప్రసాద్, భవాని, డాక్టర్లు శివరాజన్, లావణ్య, సర్పంచులు షణ్ముగం, జయచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సునీత, ఉన్నతాధికారులు

## పేదరిక నిర్మూలనే సర్కారు లక్ష్యం

**కుర్చివేడు (చిత్తూరు గ్రామీణ), న్యూస్‌టుడే:** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. మంగళవారం ఉదయం బీఎన్ ఆర్‌పేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద, మధ్యాహ్నం కుర్చివేడు గ్రామ పంచాయతీలో అయిదో విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఉన్నతికి 15 సూత్రాలు అమలు చేస్తుందని తెలిపారు. పాలనల్లో పారదర్శకత, అర్హులకు సంక్షేమ పథకాలు అమలు తీరు పరిశీలన, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికే గ్రామసభలు జరుపుతున్నారని చెప్పారు. రైతులు ఆధునిక, యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని, విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట దిగుబడులు సాధించాలన్నారు. ఆ దిశగా వ్యవసాయ అధికారులు రైతులను ప్రోత్సహించి, అవగాహన కల్పించాలన్నారు. సమావేశానికి ముందు జన్మభూమి గ్రామసభ ప్రతిజ్ఞన చేసి, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, రేషన్‌కార్డుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసన్, తహసీల్దారు చంద్రశేఖర్, సర్పంచ్‌లు శోభ, నీలకంఠనాయుడు, తెదేపా నాయకులు జయచంద్రనాయుడు, శశికర్ బాబు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




### చిత్తూరు

**రాఘవా:** 2 కంట్రీస్
**విజయలక్ష్మీ:** జుమాంజీ-2 (ఇ)
**గురునాథ:** హలో
**ఎం.ఎస్.ఆర్:** ఎంసీఏ
**చాణక్య:** ప్రాజెక్టు 2 (ఇ)
**దేవి:** ఒక్క క్షణం
**ఆనందా:** వెలైకారన్ (త)
**వెంకటేశ్వర:** సక్కాపోడు పోడు రాజా(త)



కంకరతేలిన మట్టిరోడ్డు



ఇంటి ముంగిటే మురుగు గుంతలు

## బీడీకాలనీలో పారిశుద్ధ్యం జాడేది ?

**చిత్తూరు నగరం, న్యూస్‌టుడే:** 47వ డివిజన్ పరిధిలోని బీడీకాలనీలో మౌలిక సదుపాయాల లేమితో స్థానికులు అవస్థలు పడుతున్నారు. కాలనీలోకి ప్రవేశించగానే సమస్యలు స్వాగతం పలుకుతాయి. ఈ కాలనీలో రహదారి సదుపాయం లేకపోవడంతో ఎగుడుదిగుడుగా ఉన్న మట్టిరోడ్లు, రాతి బండలపై వాహనాల ప్రయాణం దుర్భరంగా మారుతోంది. వీధిదీపాలు ఉన్నా..సక్రమంగా వెలగని కారణంగా విషపురుగుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో నివాసాల ఎదుట చిన్నపాటి గుంతల్లో మురుగునీరు నిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసనతో పాటు దోమల బెడదతో విషజ్వరాలు, ప్రమాదకర వ్యాధులు ప్రబలుతున్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావడం లేదనే ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రివేళ మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయని మహిళలు నడవలేని పరిస్థితి నెలకొందని అంటున్నారు. నిరుపేదలు ఉండే బీడీకాలనీలో సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపించారు.



కాలనీలో రహదారి పరిస్థితి

### సమస్యలు పరిష్కరిస్తాం

నగరంలోని మురికివాడల్లో మౌలిక సదుపాయాల కొరతపై క్షేత్రస్థాయిలో పరిశీలించాం. మురుగునీటి కాలువల నిర్మాణానికి తక్షణం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారికి ఆదేశాలిచ్చాం.

**- బాలసుబ్రహ్మణ్యం, నగరపాలక కమిషనర్**

27,854 పశువులకు

## వైద్య చికిత్సలు

**చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే:** జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా 168 ప్రాంతాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించామని పశుసంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా 27,854 పశువులకు వైద్య చికిత్సలు చేపట్టామన్నారు. ఎదకు రాని, చూడి కట్టని పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, గర్భదారణ చేసిన పశువులకు చూడి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. అలాగే పశువులకు పిడుదులు, దూడలకు నట్టల నివారణ మందు, గొర్రెలు, మేకలకు డీవార్మింగ్‌ను అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రాసం కొరత నివారణకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఊరూర పశుగ్రాసం క్షేత్రాల సాగు విస్తరణ పథకం అమలు, ప్రయోజనాలపై రైతులకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు

## పేదలు పండుగలను సంతోషంగా చేసుకోవాలి

**ఎట్టేరి(గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే:** పేద ప్రజలు పండుగలను సంతోషంగా చేసుకోవాలని మదర్‌ఛారిటబుల్ గ్లోబల్ ట్రస్టు అధ్యక్షులు, తెదేపానేత సురేష్‌వర్మ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని ఎట్టేరి దళితవాడలో పేదలకు 25చీరలను పంపిణీ చేశారు. సమన్వయకర్త బాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమానికి కృషి

**కార్వేటినగరం, న్యూస్‌టుడే:** వృద్ధుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని దాత కృష్ణమందడి అన్నారు. కార్వేటి నగరం గాంధీభవన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పల్లిపట్టు తాలూకా కనికాపురం గ్రామానికి చెందిన మునెమ్మ జ్ఞాపకార్థం మంగళవారం అన్నదానం చేశారు. రవి, రాజేశ్వరి, గిరిబాబు, దీప, అశోక్, భారతి, ప్రకాష్ పాల్గొన్నారు.

# సాధికార మిత్ర...
# సమర్థ బాధ్యత



స్త్రీ శక్తి భవనం

**పాలసముద్రం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై అందరికీ అవగాహన కల్పించాలి. అర్హులైన వారంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలి. ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు వాటిని సమర్థంగా ఎదుర్కొని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించాలి. ఈ బాధ్యతలను నిర్వర్తించేందుకు ప్రభుత్వం మహిళా శక్తి సంఘాల నుంచి సాధికార మిత్రలను ఎంపిక చేసింది. వెలుగు ఆధ్వర్యంలో వారికి శిక్షణ ఇచ్చి కొన్ని కుటుంబాలను దత్తత తీసుకొని సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించడం ద్వారా అంతా ప్రయోజనాలు పొందేలా కార్యాచరణను రూపొందించింది. ప్రభుత్వం ఎన్నో పథకాలను పేదల కోసం ప్రవేశపెడుతోంది. అవగాహన లేక వాటిని చాలా మంది వినియోగించుకోలేక పోతున్నారు. వెలుగు పథకంలోని డ్వాక్రా మహిళల ద్వారా ఆ పథకాలను పేద ప్రజల దరి చేర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సాధికారమిత్రలను ఎంపిక చేసింది. పాల సముద్రం మండలంలో 445 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. ఇందులో 4495 మంది మహిళలు సభ్యులుగా చేరారు. ఇందులో 210మందిని మండలంలో సాధికార మిత్రలుగా చేర్చుకున్నారు.


శిక్షణ పొందుతున్న సాధికారమిత్ర (పాతచిత్రం)

26,800 కుటుంబాలు ఉన్నాయి. ఈ కుటుంబాలన్నీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందగలుగుతున్నాయా, పొందలేకపోతే కారణాలు, అసలు ఇలాంటి పథకాలు ఉన్నాయని తెలుసా, తదితర వివరాలన్నీ తెలుసుకుని ఆకుటుంబాల వారు అర్హులైతే ఈ సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాలు సక్రమంగా సాగాలంటే ఉత్సాహవంతులైన మహిళలు అవసరం. వయసు పైబడిన వారు పని చేయలేరు. జాగ్రత్తగా ఎంపిక చేయాల్సి ఉంది. సాధికారమిత్రగా చేసే పనికి స్మార్ట్‌ఫోన్ అవసరం. సొంతంగా లేక పోయినా వారి రక్త సంబంధీకులకు స్మార్ట్‌ఫోన్ ఉన్నా గుర్తించి ఎంపిక చేస్తున్నారు.

### ఇవీ బాధ్యతలు

- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల వివరాలు తనకు కేటాయించిన కుటుంబాలు వారికి ఎప్పటి కప్పుడు తెలియజేయాల్సి ఉంది.
- సంక్షేమ కార్యక్రమాల అమలుతో లోపాలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. వీటిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నం. 1100కు ఫోన్ చేసి తెలియజేయాలి.

### అన్ని అంశాలపై శిక్షణ



సాధికార మిత్రలకు ప్రభుత్వం సంకల్పించిన అన్ని అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. 35 కుటుంబాలు కేటాయించి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాల్సి ఉంది. దీన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని సేవ చేయాల్సి ఉంది. సంక్షేమ పథకాలను ఏవిధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలన్న విషయాలు పూర్తిగా తెలుసకోవాల్సి ఉంది.

### ప్రజలకు చేరువచేయాలి



ప్రభుత్వం 42 సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వీటన్నింటినీ మాకు కేటాయించిన కుటుంబాలకు చేరవేయాలి. తప్పనిసరిగా చేస్తాం. ఉత్సాహవంతులైన యువతుల్నే అధికారులు ఎంపిక చేశారు. అధికారులు సామాజిక బాధ్యత ఉన్నవాళ్లనే ఎంపిక చేశారు. స్మార్ట్‌ఫోన్‌లు గురించి పూర్తిగా తెలియజేశారు.

### మరుగుదొడ్ల వాడకంపై శిక్షణ



చాలా మంది ఇళ్లల్లో మరుగుదొడ్లు నిర్మించుకున్నా వినియోగించడం లేదు. ఆరుబయటే మల విసర్జన చేస్తున్నారు. వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేలా శిక్షణ ఇస్తున్నారు. తప్పని సరిగా కృషి చేయడంతో పాటు, ఓడీఎఫ్ గ్రామ పంచాయతీలకు అవగాహన కల్పిస్తాం. ప్రతి కుటుంబాలు మరుగు దొడ్డి నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పిస్తాం.

### ఉత్సాహంగా పని చేయాలి



ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చేందుకు, అర్హులైన వారంతా వాటి ద్వారా ప్రయోజనం పొందేందుకు సాధికార మిత్రలు తమ బాధ్యతలను అనునిత్యం పూర్తి స్థాయిలో నిర్వర్తించాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు కచ్చితంగా కనిపిస్తాయి. ప్రతి పనిపై పట్టుదల, సమదృష్టితో వీటిని నెరవేర్చాలి. ప్రతి ఒక్కరూ ఆశావాదంతో సమస్యను పరిష్కరిస్తే ఎంతో మందికి ఆ దిశగా మేలు చేకూరుతుంది. చక్కని విలువలతో పనిచేస్తే సాధికార మిత్రలు అందరి అభిమానాన్ని పొందుతారు.


ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘ కాలమానపట్టిక, దినచర్య పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో రాజేంద్రప్రసాద్

## పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే:** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన చేసి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఎంఈవో రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులను కోరారు. మంగళవారం ఆయన స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఎస్‌టీయూ ఉపాధ్యాయసంఘ కాలమానపట్టిక, దినచర్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటపాటల ద్వారా విద్యాబోధనతో పాటు ఆంగ్ల మాధ్యమంలో బోధనతో ప్రైవేటు పాఠశాలల నుంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల వైపుగా ఆకర్షించాలని సూచించారు. దీంతోపాటు ప్రతిబడిఈడు పిల్లవాడు పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుని బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ మెరుగైన విద్యాబోధన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఉపాధ్యాయసంఘ నేతలు కోటి, కమలాపతి, గిరిధర్‌నాయుడు, పరందామానాయుడు, నిర్మల, ఢిల్లీ ప్రకాష్, మోహన్, సతీష్, కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

## పదిలో పది పాయింట్లు సాధించాలి


ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న భాషోపాధ్యాయులు

**వెదురుకుప్పం, న్యూస్‌టుడే:** పదవ తరగతి పరీక్షల్లో అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం వెదురుకుప్పం ఉన్నత పాఠశాలలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో పలువురు భాషోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి వీలయ్యే విధంగా సులభతర బోధనా పద్ధతులను అవలంభించి విద్యార్థుల్లో పరీక్షలంటే ఉన్న భయాన్ని దూరం చేయాలన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉపాధ్యాయుల కీర్తి ఇనుమడిస్తుందన్నారు. ఈ క్రమంలో పలువురు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నాయకులు ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు మురళి, కమలనాభన్, వేణుగోపాల్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గత జన్మభూమి అర్జీలకు పరిష్కారం లేదు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తం

**వెదురుకుప్పం, న్యూస్‌టుడే:** తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ప్రజల నుంచి అందిన అర్జీలకు పరిష్కారం చూపకుండా మళ్లీ ఈ కార్యక్రమాలకు అధికారులు పరుగులు తీయడం విడ్డూరంగా ఉందని ఎంపీపీ పురుషోత్తం విమర్శించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ విడత జన్మభూమిలో వచ్చిన అర్జీలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీసి, మళ్లీ జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించడం అధికార పార్టీ చేస్తున్న దాష్టీకానికి నిదర్శనమన్నారు. మండల వైకాపా అధ్యక్షుడు ధనంజయరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ప్రజలు ఇచ్చే వినతులను అధికారులు ప్రభుత్వం నిర్ణయం మేరకు బుట్టదాఖలు చేస్తూ, అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకే న్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, అగ్గిచేనుపల్లె సర్పంచి ఈశ్వరరెడ్డి, శివాజి, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ జోనల్ పోటీలు వాయిదా

**వెదురుకుప్పం, న్యూస్‌టుడే:** వెదురుకుప్పం వేదికగా జనవరి 4వ తేదీ నుంచి జరగాల్సిన ఇంటర్ జోనల్ పోటీలను జన్మభూమి-మాఊరు కార్యక్రమాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా స్థాయి అధికారుల నుంచి సమాచారం అందినట్లు స్థానిక ఉన్నత పాఠశాల పీడీ దామోదరరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో అధికారులు పాల్గొనాల్సి ఉండడంతో జిల్లా విద్యాశాఖాధికారి నుంచి వాయిదా వేస్తున్నట్లు ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. తదుపరి పోటీల తేదీలను ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ విషయాన్ని క్రీడాకారులు గుర్తించి సహకరించాలని ఆయన కోరారు.

## పారదర్శకంగా పింఛన్లు పంపిణీ చేయాలి

**వేల్కూరు(గంగాధరనెల్లూరు), న్యూస్‌టుడే:** పింఛన్ల పంపిణీలో పారదర్శకంగా మెలగాలని ఎంపీడీవో శైలా, సూపర్నింటెండెంట్ రెడ్డిబాబు పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలు పంచాయతీల్లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులకు, వికలాంగులకు, వితంతవులకు పంపిణీ చేస్తున్న పింఛన్ల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, సంఘమిత్ర నళిని జయంతి పాల్గొన్నారు.


గంగాధరనెల్లూరు: వేల్కూరులో లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న అధికారులు

## గ్యాస్ సమాచారం

చిత్తూరు లీలాశ్రీ ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీవారు గతనెల 31వతేది వరకు ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వినియోగదారులకు బుధవారం గ్యాస్‌బండలను పంపిణీ చేయనున్నారు. రాణాక్రాస్, వేల్కూరు, జీడీ నెల్లూరు, ఎట్టేరి, నెల్లేపల్లె, వేపంజేరి, ముసలయ్యగారిపల్లె, తూగుండ్రం గ్రామాల వద్ద గ్యాస్‌బండలను తీసుకోవలసిందిగా వినియోగదారులను నిర్వాహకులు కోరారు.

# గంగాధర నెల్లూరు




# సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



పెనుమూరు: తాటిమాకులపల్లె గ్రామసభలో ప్రసంగిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి

**తాటిమాకులపల్లె(పెనుమూరు), న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలు ప్రజాసమస్యల పరిష్కార వేదికలుగా నిలుస్తాయని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఎస్.గీర్వాణి అన్నారు. మంగళవారం మండలంలోని తాటిమాకులపల్లె గ్రామంలో పంచాయతీ సర్పంచి శ్రీదేవి అధ్యక్షతన గ్రామసభను ఏర్పాటు చేశారు. ఇందులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామసభల ద్వారా అధికారులు గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఆ సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే విషయాలను జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అనంతరం మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. కామచిన్నయ్యపల్లె, తిరివిరెడ్డిపల్లె పంచాయతీల్లో సర్పంచులు ఆముద, ప్రకాష్ అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రుద్రయ్యనాయుడు, ఎంపీపీ హరిబాబునాయుడు, మార్కెట్ కమిటీ పర్సన్‌ఇన్‌ఛార్జి మోహన్‌నాయుడు, జిల్లా తెదేపా నాయకుడు చంద్రప్రకాష్, నియోజకవర్గం తెదేపా బాధ్యుడు హరికృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు యోగానందచౌదరి, సర్పంచులు కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి సరస్వతి, ఎంపీడీవో పార్వతమ్మ, తహసీల్దారు రవి, ఎంపీటీసీలు యస్త్ర, రెడ్డెప్ప, రాధమ్మ, అధికారులు కిరణ్మయి, విజయకుమార్, బాబురెడ్డి, గుణశేఖర్, నాయకులు అశోక్, కిషోర్, గురప్పనాయుడు, గంగాధరం పాల్గొన్నారు.

### పాలనలో పారదర్శకతకే జన్మభూమి

**గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే:** పరిపాలనలో పారదర్శకత ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ తెదేపా బాధ్యులు హరికృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని వింజం, బాలగంగనపల్లె, వీరకనెల్లూరులో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరుపేదలైన వారికి అందుతున్నాయో లేదోనన్న విషయం గ్రామసభల ద్వారా స్పష్టమవుతుందన్నారు. అనంతరం ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు తీసుకున్నారు. అర్హులైన వారికి పింఛన్లు, కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దేవరాజు, అనూరాధ, ఇందిరమ్మ, ప్రత్యేకాధికారి శ్రీకాంత్, తహసీల్దారు సుశీల, ఎంపీడీవో షైలా, మండల తెదేపా అధ్యక్షులు దేవసుందరం, జిల్లా తెదేపా నేతలు వెంకటేష్, కృష్ణమనాయుడు, మధుమతి, తెదేపా అధికార ప్రతినిధి బాబునాయుడు, వేపంజేరి మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్లు జీవా, ప్రకాష్, కోదండరెడ్డి, బాషా, ఏవో బిందుప్రియ, ఎస్సై రాజశేఖర్, వైద్యాధికారిణి చందన, వెలుగు ఏపీఎం ఫరీద్‌మస్తాన్ పాల్గొన్నారు.

### వెదురుకుప్పంలో..

**గంటావారిపల్లె(వెదురుకుప్పం), న్యూస్‌టుడే:** అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను చేరువ చేస్తూ, ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి శంకరయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గంటావారిపల్లె, పాతగుంట, నల్లవెంగనపల్లె పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాలను సంబంధిత సర్పంచులు కమలమ్మ, పచ్చమ్మ, గీత అధ్యక్షతన నిర్వహించారు. పాతగుంట పంచాయతీలో పలు గ్రామాలకు వీధి దీపాలు లేవని, ఎస్టీ కాలనీకి విద్యుత్తు సౌకర్యం, తాగునీటి సౌకర్యం లేదని పలువురు అధికారులను నిలదీశారు. దీంతో స్వల్ప వివాదానికి దారితీయడంతో పోలీసులు కలుగజేసుకుని సర్దిచెప్పారు. గంటావారిపల్లెలో పింఛన్లు, పక్కా గృహాలు, రేషన్‌కార్డుల మంజూరు విషయమై ప్రజలు అధికారులను నిలదీశారు.

### కార్వేటినగరంలో..

**సురేంద్రనగరం(కార్వేటినగరం), న్యూస్‌టుడే:** సంక్షేమ పథకాలన్నీ తెదేపా పాలనలోనే అమలవుతున్నాయని ఎంపీపీ జనార్దన్‌రాజు అన్నారు. మండలంలోని సురేంద్రనగరం, డీఎంపురం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి తెదేపా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ధనంజయులు, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, తహసీల్దారు షేక్‌జరీనా, తెదేపా జిల్లా నాయకులు శ్రీనివాసులు, నాగేశ్వరరాజు, జగన్నాథం, తెదేపా మండల మాజీ అధ్యక్షుడు చెంగల్రాయులుయాదవ్, సర్పంచులు చంద్రశేఖర్, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

### చరిత్రను తిరగరాయడమే తెదేపా ధ్యేయం

**బలిజకండ్రిగ(పాలసముద్రం), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో పేదరికాన్ని పారద్రోలి, రానున్న రోజుల్లో ఓ రైతును రాజు చేసి చరిత్రను తిరగరాయడమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చిందని జడ్పీటీసీ సభ్యులు భీమనేని చిట్టిబాబునాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వనదుర్గాపురం పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లప్పుడూ ప్రజలవైపే ఉంటారని, ఆయనుకున్న విజన్‌తో ప్రజల జీవనోపాధిని మెరుగు పరిచేందుకు పలు కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రుక్మిణమ్మ, తహసీల్దారు మోహనవల్లి, ఎంపీపీ మీనా, ఎంపీటీసీ సభ్యులు అంజేరిషణ్ముగం, ఏపీయం చిరంజీవి, వైద్యాధికారి వినాయకబాబు సర్పంచులు లక్ష్మీనరసింహరాజు, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



జీడీ నెల్లూరు: గ్రామసభలో మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ బాధ్యులు హరికృష్ణ

### శ్రీరంగరాజపురంలో..

**ముద్దికుప్పం(శ్రీరంగరాజపురం), న్యూస్‌టుడే:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు వెంకట్రావు అన్నారు. మంగళవారం మండల పరిధి ముద్దికుప్పం, క్షీరసముద్రం, గిడ్డమాకరాజపురం పంచాయతీల్లో సర్పంచులు సిద్దయ్య, గజేంద్రాచారి, శేకర్‌శర్మల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. గృహాలను అర్హులైన వారికి మంజూరు చేయలేదని, పింఛన్లు ఇవ్వలేదని ముద్దికుప్పం గ్రామసభలో గ్రామస్థులు అధికారులను నిలదీశారు. జీఎంఆర్‌పురంలో శ్మశానాన్ని ఆక్రమించుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు చొరవతీసుకుని మూడురోజుల్లో శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని తహసీల్దారు వెంకటలక్ష్మికి మౌకిక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమావాణి, జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, మండల తెదేపా అధ్యక్షుడు రుద్రప్పనాయుడు, జిల్లా కార్యదర్శి జయశంకర్‌నాయుడు, మునివరదనాయుడు, దీనబందుయాదవ్, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



వెదురుకుప్పం: జన్మభూమి- మాఊరు సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శంకరయ్య



కార్వేటినగరం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జనార్దన్‌రాజు



పాలసముద్రం: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు చిట్టిబాబునాయుడు



శ్రీరంగరాజపురం: లబ్ధిదారుడికి సమాధానం చెబుతున్న గృహనిర్మాణ డీఈ వెంకటేశ్వర్లు




**చిత్తూరు**

**రాఘవా:** టైగర్ జిందా హై (హి)
**విజయలక్ష్మీ:** జవాన్
**గురునాథ:** హలో
**ఎం.ఎస్.ఆర్:** ఎంసీఏ
**చాణక్య:** సప్తగిరి ఎల్ఎల్‌బీ
**దేవి:** జూలియట్ లవ్ ఆఫ్ ఇడియట్
**ఆనందా:** వెలైకారన్ (త)
**వెంకటేశ్వర:** సక్కాపోడు పోడు రాజా(త)

**పెనుమూరు**

**రాధాకృష్ణ:** ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయిలు)

# నవ దంపతుల ఆత్మహత్యాయత్నం

**పెనుమూరు, న్యూస్‌టుడే:** వివాహం జరిగి నెల రోజులు కాకుండానే నవ దంపతులు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన పెనుమూరులో చోటు చేసుకుంది. మండలంలోని అత్తిమాకులపల్లె గ్రామానికి చెందిన రామచంద్రయ్య, సంపంగి కుమారుడు భాస్కర్(30), అదే గ్రామానికి చెందిన సుబ్బరాయులు, శాంతమ్మ కుమార్తె పద్మ(23)కు నెలరోజుల కిందట పెనుమూరులోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో వివాహం జరిగింది. అయితే వీరిరువులు సాయంత్రం పెనుమూరు అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న నీటి ట్యాంకు వద్దకు చేరుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇద్దరూ అక్కడ పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వివరాలు తెలుసుకుని గ్రామస్థులకు సమాచారం అందించి వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి కొంచెం విషమంగా ఉండడంతో 108 వాహనంలో చిత్తూరుకు తరలించారు.

### కేసు భయంతోనే..?

నవ దంపతులు భాస్కర్, పద్మ ఇరువురికి రెండవ వివాహం. అయినప్పటికీ ఇరు కుటుంబాల అంగీకారంతోనే చేశారు. భాస్కర్‌కు నాలుగేళ్ల కిందట పెనుమూరు మండలంలోని పూనేపల్లె కాలనీకి చెందిన ఓ యువతితో వివాహం జరిగింది. అయితే ఆమె అతన్ని వదిలి వెళ్లిపోయింది. అలాగే పద్మకు వెదురుకుప్పం మండలం గంగుడుపల్లెకు చెందిన యువకునితో ఐదేళ్ల కిందట పెళ్లైంది. ఆమె భర్తను వదిలి పుట్టింటికి చేరింది. ఇరు కుటుంబాల అంగీకారంతో వివాహం చేశారు. అయితే మొదటి భార్య కేసు పెడతానని అంటోందని గ్రామస్థులు తెలిపారు. పోలీసులు కేసు పెడితే ఇబ్బందులు తప్పవనే భయంతో ఏమైనా ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉండవచ్చని అంటున్నారు. ఏది ఏమైనా పూర్తి వివరాలు దర్యాప్తులో తేలుతుందని భావిస్తున్నారు.



అపస్మారక స్థితిలో ఉన్న వరుడు భాస్కర్



ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన పద్మ

## నేడు ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

**గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే:** మండలంలోని జీడీ నెల్లూరు, ఆవలకొండలో బుధవారం చెన్నై ఎంఎన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఉచితనేత్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సమన్వయకర్త ఆంజనేయులు తెలిపారు. జీడీ నెల్లూరు ఆరోగ్యకేంద్రం, ఆవలకొండ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న ఈశిబిరంలో కంటిలో లోపాలు ఉన్నవారికి పరీక్షలు, చికిత్సలు చేసి మందులు అందజేసి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు అందజేస్తామన్నారు. పరిసరగ్రామాల ప్రజలు ఈశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కుప్పం

## పందెం జోరు.. 11 మంది అరెస్టు

**శాంతిపురం, న్యూస్‌టుడే:** సంతూరు గ్రామ సమీపంలోని యూకలిప్టస్ తోటలో మంగళవారం కోడిపందేల శిబిరంపై దాడులు నిర్వహించి 11 మందిని అరెస్టు చేసినట్లు రాళ్లబూదుగూరు ఎస్సై బీవీ శివకుమార్ తెలిపారు. నిర్వాహకుల వద్ద నుంచి రెండు కోళ్లు, రూ. 4,350 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధి గడ్డూరు వద్ద పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి రూ. 4,150 నగదును స్వాధీనం చేసుకొని ఏడుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## యూటీఎఫ్ డైరీల ఆవిష్కరణ

**శాంతిపురం, న్యూస్‌టుడే:** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో ముద్రించిన డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో వెంకటరమణ డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వెంకటరమణ, నాయకులు డి.కృష్ణయ్య, ధనుంజయ, నాగరాజు, డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి

**చందం (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే:** ప్రజాసమస్యలను గుర్తించి వాటిని సత్వరం పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మదనపల్లె ఉపపాలనాధికారి వెట్రిసెల్వి అన్నారు. కుప్పం మండల పరిధి కమతమూరు, చందం, నాలుకుంట పంచాయతీల్లో ఎంపీపీ సాంబశివం అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చందం గ్రామసభలో ఆమె మాట్లాడుతూ.. గ్రామసభల్లో వచ్చిన వినతులపై సత్వరం సంబంధిత అధికారులు నివేదికలను తయారుచేసి కడ కార్యాలయానికి సమర్పిస్తే, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు. కుప్పంలో ఒకప్పుడు పాతాళంలోకి చేరిన భూగర్భజల మట్టం ప్రస్తుతం నాలుగైదు మీటర్ల లోతులో ఉందని.. రైతులు వరికి స్వస్తి పలికి నీటిని ఆదా చేసుకొని అధిక ఆదాయాన్ని ఇచ్చే పంటల సాగు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాల పంపిణీలో ఎక్కడైనా లంచాలు డిమాండ్ చేస్తున్నారా..? అని ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. రెస్కో ఛైర్మన్ పి.ఎస్.మునిరత్నం మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని.. పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రతాప్, భవాని, సుబ్బక్క, నీటిసరఫరా విభాగం డీఈ రాంగోపాల్ రెడ్డి, సీఐ రాజశేఖర్, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ మునినారాయణ, జడ్పీటీసీ సభ్యులు రాజ్‌కుమార్, సింగిల్ విండో ఛైర్మన్ రవితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

**శాంతిపురం, న్యూస్‌టుడే:** అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని శాసన మండలి సభ్యుడు గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధి సొన్నేగానిపల్లె, ఎంకేపురం,



సొన్నేగానిపల్లెలో సంక్రాంతి కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సబ్‌కలెక్టర్ వెట్రిశెల్వి, తదితరులు



చందం గ్రామసభలో ప్రసంగిస్తున్న మదనపల్లె ఉపపాలనాధికారి వెట్రిసెల్వి

మఠం పంచాయతీల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఆయన ప్రసంగించారు. ప్రతి కుటుంబానికీ నెలకు రూ. 10 వేలు ఆదాయాన్ని చేకూర్చాలన్న ధ్యేయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాలు, స్వయం ఉపాధి రాయితీ రుణాల మంజూరులో అర్హులకు లబ్ధి చేకూరుతోందని వివరించారు. మదనపల్లె సబ్‌కలెక్టర్ వెట్రిశెల్వి మాట్లాడుతూ గ్రామసభల్లో పాల్గొనే ప్రజలు సమస్యలను సావధానంగా తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. సొన్నేగానిపల్లె పంచాయతీలో అర్హులందరికీ రేషన్‌కార్డులు, పక్కా గృహాల మంజూరు చేయాల్సిందిగా వినతులు అందాయి. గ్రామసభలో ఎంపీపీ పుష్ప, జడ్పీటీసీ సభ్యురాలు శకుంతల, మండల వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, రెస్కో, ఏఎంసీ డైరెక్టర్లు ఆర్.జయరామిరెడ్డి, విశ్వనాథనాయుడు, కోళ్ల వెంకటేశు, జేసీ గోవిందరాజులు, నాగభూషణం, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎన్.వెంకటాద్రినాయుడు, ఉయ్యాల జయరామిరెడ్డి, మండల తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇ.జనార్దన్‌రెడ్డి, ఆర్.ఎస్.మణి, ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచులు కళావతి, జయమ్మ, వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, గంట్లప్ప, నాయకులు నాగరాజు, శివశంకర్‌నాయుడు, నర్సరీ శేఖర్, కేశవులు, విజయ్‌కుమార్, మునిరామయ్య, మునిరెడ్డి, నారాయణప్ప, రామకృష్ణప్ప, మునేగౌడు, సురేష్, కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

**రామకుప్పం, న్యూస్‌టుడే:** అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రజలు రుణపడి ఉంటారని మండల తెదేపా అధ్యక్షుడు సి.ఆంజనేయరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు మునస్వామి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధి గొరివిమాకులపల్లె, పంద్యాల మడుగు గ్రామాల్లో జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు. తెదేపా పాలనలోనే ప్రజాసమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. రెస్కో ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ తదితరులు ప్రసంగించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. మండల నాయకులు సీతాపతి, చలపతి, చిన్నికృష్ణ, గంట్లగౌడు, పట్రనారాయణ, మహ్మద్‌రఫీ, టి.వి.రవి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**శెట్టిపల్లె (గుడుపల్లె), న్యూస్‌టుడే:** గుడుపల్లె మండల పరిధిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలకు విశేషస్పందన లభించింది. సంక్షేమ పథకాల మంజూరు చేయాలంటూ పేద ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దూరదర్శన్ ద్వారా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రసంగం ప్రజలను ఆకట్టుకొంది. బెగ్గిలిపల్లె పంచాయతీ కేంద్రంలో సర్పంచి సుబ్రమణ్యం, శెట్టిపల్లెలో సర్పంచి వెంకటమ్మ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. బెగ్గిలిపల్లె గ్రామసభలో రెస్కో ఛైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ సమాజాభివృద్ధితోపాటు ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్న ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఎంసీ ఛైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ప్రభుత్వం కల్పించే రాయితీలను వందశాతం వినియోగించుకొని నాణ్యమైన దిగుబడులు సాధించిన రైతులకు మార్కెట్ తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. శెట్టిపల్లె గ్రామసభలో ఎంపీపీ మునిరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు సంక్షేమ పథకాలు మంజూరు కృషి చేసినట్లు వివరించారు. మండల వైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. గ్రామసభల్లో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బేటప్పనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు హేమాంబరగౌడు, నోడల్ అధికారి మల్లిఖార్జున, ఎంపీడీవో బాబూరావు, తహసీల్దారు ఆనందకుమార్, వ్యవసాయాధికారి మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గుడుపల్లె: రేషన్‌కార్డు అందచేస్తున్న సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, ప్రజాప్రతినిధులు



గుడుపల్లె: జాతీయ రహదారిలో ఆటో తనిఖీ చేస్తున్న ఎస్సై నల్లి భాస్కర్

## నిబంధనలు ఉల్లంఘిస్తే అపరాధం తప్పదు

**శెట్టిపల్లె, (గుడుపల్లె), న్యూస్‌టుడే:** రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి ఈ చలాన్ రూపంలో అపరాధం చెల్లించాల్సి ఉంటుందని గుడుపల్లె ఎస్సై నల్లి భాస్కర్ చోదకులను హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం ఆయన సిబ్బందితో కలసి పలమనేరు- కుప్పం జాతీయ రహదారిలోని చిన్నశెట్టిపల్లె వద్ద తనిఖీలు నిర్వహించారు. వాహనచోదకులకు అవగాహన కల్పిస్తూ.. ఏవాహనం ఏదైనా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని వివరించారు. వాహనం రోడ్డుపైకి తీసుకొచ్చే ముందు రికార్డులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ తనిఖీల్లో 16 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ-చలాన్ ద్వారా రూ. 9960 అపరాధం చోదకులకు విధించినట్లు చెప్పారు. వారు ఈ మొత్తాన్ని పోలీసు స్టేషన్‌లో చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మణి, సుధాకర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ముఖ్యమంత్రికి ముస్లిం మైనారిటీల కృతజ్ఞతలు

**కుప్పం, న్యూస్‌టుడే:** కుప్పానికి కేజీహెచ్‌వీ బాలికల ఉర్దూ గురుకుల పాఠశాలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ముస్లిం మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఇతర భాషలతో పాటు ఉర్దూ మాధ్యమాన్ని కూడా సమానంగా అభివృద్ధి చేసి పేద ముస్లిం మైనారిటీల పిల్లలు మధ్యలో చదువులను నిలిపి వేయకుండా కొనసాగించేందుకు ఈ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేయడం నిసిపించిన్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించాల్సిందిగా రెవెన్యూ అధికారులను ఆదేశించడంపై పాదీశానా ఛైర్మన్ అస్గర్‌బాషా, మండల కో-ఆప్షన్ సభ్యులు సర్దార్‌బాషాలు హర్షం వ్యక్తం చేశారు.

## తమిళనాడు పరిధిలో రోడ్డు ప్రమాదం

**రామకుప్పం, న్యూస్‌టుడే:** మండల పరిధి ఆరిమానిపెంట గ్రామానికి సమీపంలోని తమిళనాడు పరిధిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగసముద్రం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. రామకుప్పం మండలం సింగసముద్రం గ్రామానికి చెందిన ఓ కుటుంబీకులు తమిళనాడు పరిధి దేవాలయానికి ఆటోలో వెళ్తుండగా ఎల్లిమానిపెంట సమీపంలో..తమిళనాడు పరిధిలో వంతెన వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో తీవ్ర గాయపడిన అంజప్ప(42) అనే వ్యక్తిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు. మిగిలిన వారు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. సంఘటన స్థలం తమిళనాడు పరిధిలోనిది కావడంతో ఆరాప్ల పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**కుప్పం, న్యూస్‌టుడే:** ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కుప్పం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరుతూ, తమ నాయకుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు తాము ఈ దీక్షలో చేపట్టినట్లు చెప్పారు. నాలుగు రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పత్తికొండ పళనిమాదిగ, కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జి శంకర్‌మాదిగ, సీనియర్ నాయకులు నారాయణ, పాపన్న, ప్రవీణ్, లక్ష్మి, మంజుభార్గవి, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం ఎదుట రిలే నిరహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## రూ.17.50 కోట్లతో నాక్ భవనానికి భూమిపూజ

**కంగుంది (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే:** మండల పరిధి కంగుంది పంచాయతీ గణేష్‌పురం వద్ద నూతనంగా నిర్మించనున్న నాక్ భవనానికి మంగళవారం భూమిపూజ చేశారు. నిరుద్యోగ యువతకు వృత్తినైపుణ్య శిక్షణ ఇచ్చేందుకోసం ఈ భవన నిర్మాణాన్ని రూ.17.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. భూమి పూజలో రెస్కో ఛైర్మన్ పి.ఎస్.మునిరత్నం, జడ్పీటీసీ సభ్యులు రాజ్‌కుమార్, తెదేపా మండల అధ్యక్షులు చౌడప్ప, ప్రధాన కార్యదర్శి తోటషణ్ముగం, నాయకులు సత్యేంద్రశేఖర్, వెంకటేశు పాల్గొన్నారు.

## డీఎడ్ పరీక్షలను పరిశీలించిన డీవైఈవో

**కుప్పం పట్టణం, న్యూస్‌టుడే:** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న డీఎడ్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను మంగళవారం డీవైఈవో విజేంద్రవర్మ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థుల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులతో సమీక్షించారు. ప్రతి విద్యార్థి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి, 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

## కొత్త సంవత్సరం.. ఆ ఇంట విషాదం

**ఉర్లఓబనపల్లె (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే:** కొత్త సంవత్సరాదిన ఓ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. యువతతో కలిసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలికిన యువకుడు కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన రోజే మృత్యు ఒడికి చేరుకున్నాడు. తమ వ్యవసాయ పొలం పక్కనే ఉన్న చెరువులో గొర్రెపిల్ల పడిపోవడంతో గుర్తించిన ఆ యువకుడు దాన్ని కాపాడేందుకు నీటిలో దిగి గల్లంతై.. ఆఖరికి మంగళవారం శవమై తేలాడు. ఈ సంఘటన కుప్పం మండలం ఉర్లఓబనపల్లె పంచాయతీ కూర్మానిపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కుప్పం మండలం ఉర్లఓబనపల్లె పంచాయతీ కూర్మానిపల్లె గ్రామానికి చెందిన సుబ్రమణ్యం కుమారుడు గోవిందరాజు (26) అనే యువకుడు సోమవారం సాయంత్రం తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. పక్కనే ఉన్న చెరువులో ఓ గొర్రెపిల్ల నీటిలో పడిపోయిందని పశుకాపరులు కేకలు వేయడంతో.. ఆ యువకుడు పరుగులతీసి నీటిలో పడ్డ గొర్రెపిల్లను రక్షించేందుకు దిగి ప్రమాదవశాత్తు మునిగిపోయినట్లు చెప్పారు. చీకటిపడటంతో యువకుడి మృతదేహాన్ని బయటకు తీయలేకపోయారు. సమాచారం అందుకున్న కుప్పం అగ్నిమాపకశాఖ అధికారి రాజుతోపాటు సిబ్బంది మంగళవారం ఉదయం చెరువు వద్దకు చేరుకుని బోటుసాయంతో గాలింపుచేపట్టి యువకుడి మృతదేహాన్ని వెలికితీశారు. కొత్త సంవత్సరం రోజున అందరితో కలిసి తిరిగిన యువకుడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో బంధువులు, గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



కూర్మానిపల్లె చెరువులో మునిగి యువకుడి మృతదేహాన్ని బయటకుతీస్తున్న దృశ్యం

# మదనపల్లె



మదనపల్లె సమస్యలు వివరిస్తున్న తెదేపా నాయకుడు డీఆర్ తులసీప్రసాద్, సుధాకర్‌నాయుడు, ←

## సమస్యలు పరిష్కరించండి

**మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే :** మదనపల్లె సమస్యలు పరిష్కరించాలని మదనపల్లెకు చెందిన పలువురు తెదేపా నాయకులు మంగళవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని కలసి వినతి పత్రం అందజేశారు. మదనపల్లె పట్టణంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దుమ్ము పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పంచాయతీ కేంద్రాల్లో సర్పంచులు సీసీ రోడ్లు, కాలువలు నిర్మించి బిల్లులు రాక అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



జగన్మోహన్‌రెడ్డితో పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పారెడి, వైకాపా రైతు విభాగాం జిల్లా అధ్యక్షుడు ఆదికేశవులురెడ్డి

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వీడ్కోలు

**పూలవాండ్లపల్లె (మదనపలెల గ్రామీణ), న్యూస్‌టుడే :** సంకల్పయాత్రలో భాగంగా వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సోమవారం మదనపల్లె గ్రామీణ మండలం సీటీఎం గ్రామంలో పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. మంగళవారం సీటీయం మీదుగా పూలవాండ్లపల్లె, కాశీరావుపేట మీదుగా వాల్మీకిపురానికి వెళ్లారు. ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డితో పాటు స్థానిక నాయకులు ఆయనకు వీడ్కోలు పలికారు. వైకాపా రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఆదికేశవులురెడ్డి జిల్లాలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పాదయాత్రలో జగన్మోహన్‌రెడ్డితో చర్చించారు.

### *జగన్ దృష్టికి మండల సమస్యలు*

**రామసముద్రం,న్యూస్‌టుడే:** రామసముద్రం మండల సమస్యలను రాష్ట్రప్రతిపక్ష నాయకుడు, వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి ద్వారా తీసుకెళ్లినట్లు ఎంపీపీ జరీనాబేగం తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ..మండలంలో ఉన్న తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి హంద్రీనీవా జలాలను రామసముద్రం మండలానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని జగన్‌కు విజ్ఞప్తి చేసినట్లు వివరించారు.

## విద్యార్థులకు వితరణ

**మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే :** గ్రామీణ మండలం మాలేపాడు పాఠశాల విద్యార్థులకు విశ్రాంత సూపరింటెండెంట్ రెడ్డెప్పరెడ్డి, గుప్త మెడికల్ యజమాని చంద్ర కలిసి మంగళవారం మధ్యాహ్న భోజనానికి కావాల్సిన ప్లేట్, గ్లాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







జన్మభూమిలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాజసింహులు, మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ తదితరులు.. తిరుమలరెడ్డిపల్లె గ్రామసభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు.. వడ్డీలేని డ్వాక్రా రుణాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దొరబాబు, ప్రజాపతినిధులు, అధికారులు

# ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

**మదనపల్లె (విద్యావిభాగం), న్యూస్‌టుడే :** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి -మా ఊరు కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్సీ రాజసింహులు అన్నారు. మంగళవారం మదనపల్లె పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన 5వ విడత జన్మభూమి -మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మదనపల్లె పట్టణంలో పేదలు ఎక్కువగా ఉన్న వార్డు ఒకటో వార్డు అభ్యున్నతికే తెదేపా ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మహిళలకు రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. ఎన్టీఆర్‌గృహ కల్ప కింద ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్లను అపార్ట్‌మెంట్ల రూపంలో ఇస్తుందని ఎమ్మెల్సీ చెప్పడంతో అక్కడే ఉన్న చేనేత కార్మికుడు సురేంద్ర ఆయనతో వాగ్వాదానికి దిగాడు. మగ్గాలు నేసుకునేవారికి అపార్ట్‌మెంట్లు ఇస్తే ఏవిధంగా పనులు చేసుకోవాలని నిలదీశాడు. దీనికి ఎమ్మెల్సీ స్పందిస్తూ దీనిపై.. పునర్ పరిశీలించి చేనేతకు ఉపయోగకరమైన ఇళ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారని చెప్పారు. జన్మభూమిలో ఇచ్చిన వినతులపై ప్రత్యేక దృష్టిపెట్టి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. పట్టణంలో చౌడేశ్వరి కళ్యాణ మండపంతో పాటు చీకలగుట్ట, రామారావుకాలనీ, ఎస్‌బీఐ కాలనీల్లో జన్మభూమి -మా ఊరు కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ కొడవలి శివప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మదనపల్లె మున్సిపల్ వైస్ ఛైర్మన్ భవానీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### *ప్రజల వద్దకు పాలనే..*

**నారిగానిపల్లె(రామసముద్రం):** ప్రజల వద్దకు పరిపాలన తీసుకురావడమే జన్మభూమి మాఊరు కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మదనపల్లె నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేక అధికారి దేవకుమార్ అన్నారు. మండలంలోని నారిగానిపల్లె గ్రామపంచాయతీలో గ్రామసర్పంచి లక్ష్మీదేవమ్మ, పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీలోని తిరుమలరెడ్డిపల్లెలో సర్పంచి రెడ్డిశేఖర్ అధ్యక్షతన మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. నారిగానిపల్లె గ్రామసభలో ఆయన మాట్లాడుతూ నారిగానిపల్లె గ్రామపంచాయతీలో 27 డ్వాక్రా సంఘాలకు పావలావడ్డీ కింద రూ.25.5లక్షలు మంజూరు అయ్యాయన్నారు. నియోజకవర్గ తెదేపా సమన్వయసభ్యులు రామ్‌దాస్‌చౌదరి మాట్లాడుతూ.. రాష్ట్ర విభజనలో సర్వం కోల్పోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర తెదేపా మీడియా కార్యదర్శి బొమ్మనచెరువు శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేల ఆదాయం సమకూరేలా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. నియోజకవర్గ తెదేపా సమన్వయసభ్యులు బోడేపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా తయారు చేసేందుకు సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం నూతన పింఛన్లు, రుణమాఫీ పత్రాలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, పావలావడ్డీ బాండ్లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

### *పెంచుపాడులో..*

**పెంచుపాడు (మదనపల్లె గ్రామీణ):** గ్రామీణ సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నియోజకవర్గ జన్మభూమి కార్యక్రమ పర్యవేక్షకులు, ఎమ్మెల్సీ దొరబాబు అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ మండలం పెంచుపాడులో సర్పంచి దండు శాంతమ్మ అధ్యక్షతన సభను నిర్వహించారు. ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పంచాయతీలో మంజూరైన ఉపకారవేతనాలు, డ్వాక్రా వడ్డీలేని రుణాలు, పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి దేవకుమార్, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుర్రప్పనాయుడు, తెదేపా సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.





తులసి



గంగులమ్మ, చంద్రశేఖర్

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే :** ద్విచక్రవాహనం అదుపుతప్పి ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన గుర్రంకొండ మండలంలో మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పుంగనూరు మండలం చంద్రమాకులపల్లెకు చెందిన తులసి (35), అతడి భార్య గంగులమ్మ (28), కుమారుడు చంద్రశేఖర్ (12) సొంత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై రాయచోటికి వెళ్లారు. సాయంత్రం తిరిగి స్వగ్రామానికి వస్తుండగా గుర్రంకొండ మండలం మొటుకు క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడ్డారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గుర్ని స్థానికులు మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు

## రోగాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే :** రోగాల పట్ల గ్రామీణులు అప్రమత్తంగా వ్యవహరించి వైద్యం చేయించుకోవాలని చెంబుకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ప్రవీణ్ అన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామీణ మండలం మాలేపాడు ప్రాథమికోన్నత పాఠశాల, పెంచుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు, గ్రామీణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## గొలుసు దుకాణం నిర్వాహకుడి అరెస్టు

**మదనపల్లె (నేరవార్తలు) న్యూస్‌టుడే :** గొలుసు దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజు సీఐ తిరుపతయ్య తెలిపారు. సీఐ కథనం మేరకు.. పట్టణంలోని చంద్రాకాలనీ సమీపంలో ఉన్న లక్ష్మీనగర్‌కు చెందిన రెడ్డెప్పరెడ్డి (55) గొలుసు దుకాణం నిర్వహిస్తుండగా అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి 18 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

## ద్విచక్రవాహనం ఢీ.. ముగ్గురికి గాయాలు

**మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే:** ద్విచక్రవానం ఢీకొని ముగ్గురు గాయపడిన సంఘటన మదనపల్లె పట్టణ శివార్లలో సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు..మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన కృష్ణమ్మ (70) పూలవ్యాపారం చేస్తోంది. కొత్త సంవత్సరంలో కుమార్తెను కలిసేందుకు నడుచుకుని వెళ్తుండగా..చంద్రాకాలనీ సమీపంలో ద్విచక్రవాహనం ఢీకొంది. ప్రమాదంలో కృష్ణమ్మతో పాటు ద్విచక్రవాహనంపై ఉన్న పలమనేరుకు చెందిన వెంకటేష్ (24), అతని భార్య రాజేశ్వరి (22) గాయపడ్డారు. వీరిలో కృష్ణమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు.



కృష్ణమ్మ

# మదనపల్లె



## తహసీల్దారు బదిలీ

**నిమ్మనపల్లె,న్యూస్‌టుడే:** నిమ్మనపల్లె మండల తహసీల్దారు లోకేశ్వరి బదిలీపై రామచంద్రాపురం వెళ్లారు. సోమవారం తహసీల్దారు బదిలీపై ఆదేశాలు అందాయని, మంగళవారం నిమ్మనపల్లె నుంచి రిలీవ్ అయి రామచంద్రాపురంలో చేరినట్లు ఉపతహసీల్దారు లలితమ్మ చెప్పారు.



తవళం జన్మభూమి కార్యక్రమంలో బియ్యంకార్డులు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**తవళం(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మదనపల్లె నియోజకవర్గ తెదేపా సమన్వయకర్తలు గంగారపు రాందాస్‌చౌదరి, బోడిపాటి శ్రీనివాస్, రాష్ట్ర తెదేపా మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు అన్నారు. మంగళవారం మండలంలోని సామకోటవారిపల్లె, తవళం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు సర్పంచులు రమణ, రెడ్డెప్ప అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వారు తవళం గ్రామసభలో మాట్లాడారు. బియ్యం కార్డులు, మహిళా సంఘాలకు మంజూరైన రుణాల చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మదనపల్లె తెదేపా నాయకులు గౌతంరెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు రాజన్న, ఎంపీపీ పారిజాత, జడ్పీకో-ఆప్షన్ సభ్యుడు సుధాకర్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ప్రతిభావంతుడికి గాయాలు

**రాయల్పాడు (మదనపల్లె నేరవార్తలు) న్యూస్‌టుడే :** ముందు వెళ్తున్న బస్సు సడన్‌బ్రేక్ వేయడంతో బస్సు వెనుక వస్తున్న వ్యక్తి అదుపుతప్పి పడ్డాడు. ఈ సంఘటన కర్ణాటక రాష్ట్రంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. కడప పట్టణంలోని రవీంద్రనగర్‌కు చెందిన ఖాజామోహిద్దీన్ (46) ప్రత్యేక ప్రతిభావంతుడు. ఆయన బెంగళూరులోని బన్నెరుగడ్డ ప్రాంతంలో పాన్ దుకాణం నిర్వహిస్తాడు. మంగళవారం ఉదయం తన పుట్టిన ఊరు కడపకు వచ్చేందుకు తన మూడు చక్రాల వాహనంపై బయలుదేరాడు. రాయల్పాడు సమీపంలోని తూపల్లె మలుపు వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు ముందు వెళ్తు ఒక్కసారిగా సడన్‌బ్రేక్ వేశాడు. దీంతో బస్సు వెనుకనే వస్తున్న ఖాజామోహిద్దీన్ తన వాహనాన్ని పక్కకు తిప్పాడు. వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనకు రాయల్పాడు 108 సిబ్బంది మురళి, హరినాథ్ ప్రథమచికిత్సలు చేసి మదనపల్లె ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



స్టాల్‌ను పరిశీలిస్తున్న మార్కెట్‌కమిటీ చైర్మన్ గుర్రప్పనాయుడు, తదితరులు

**మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే :** పౌష్టికాహారంపై గ్రామీణుల్లో చైతన్యం తీసుకురావాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు అన్నారు. మంగళవారం గ్రామీణ మండలం పెంచుపాడు, మాలేపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాళ్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అసిస్టెంట్ సీడీపీవో శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.





### మదనపల్లె

**ఎంఎస్ఆర్:** ఎంసీఏ
**సిద్ధార్థ:** హలో
**శ్రీకృష్ణా:** 2 కంట్రీస్
**సాయిచిత్ర:** ఒక్క క్షణం
**సునీల్:** జుమాంజి
**మినీసిద్ధార్థ :** టైగర్ జిందగి హై
**ఎంఎస్ఆర్:** ప్రాజెక్ట్ 2
**రవి:** ఎంసీఏ

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

**మాలేపాడు (మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే :** సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి అధికారులపై మండిపడ్డారు. మాలేపాడు గ్రామంలో సర్పంచి మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సంబంధించి భూముల 1బీ ఖాతాల సమస్య ఉందన్నారు. రెవెన్యూ అధికారులు వీటిని ఇవ్వడం లేదని, దీంతో బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ రాటకొండ గుర్రప్పనాయుడు, తెదేపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి బొమ్మనచెరువు శ్రీరాములు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. 186 మంది టమోటా రైతులకు రూ. 8. 76 లక్షల పంటనష్ట పరిహారం మంజూరైనట్లు చెప్పారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు రాందాస్‌చౌదరి, సమన్వయకర్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెదేపా పనిచేస్తుందన్నారు.

**BEFORE SRI B.J.VEERENDRA KUMAR, THE NOMINEE OF THE DEPUTY REGISTRAR OF CHITS - 1st ZONE BANGALORE URBAN DISTRICT, AT BANGALORE**

**DISPUTE No. DRB-1/CHITS/106/2017-18**

**DISPUTANT:** M/s. MARGADARSI CHITS (KARNATAKA) PVT. LTD., No.717, Poorna Shashi Complex, 1st Floor, Modi Hospital Road, 2nd Stage, Basaveshvvaranagar, Bangalore-560 086.

**OPPONENTS:** RAJENDRA PRASAD.R AND OTHERS

**OPPONENT No. 6:** SHAIK KARIMULLA, S/o. Sri Shaik Abdul Saheb, No.3-249-15, Shivajinagar, B.K.Palli, Madanapalle, Chittoor, -517 370 (AP).

**NOTICE TO THE OPPONENT'S No.6**

Whereas, the Disputant has filed the above Dispute under Section 64 of the Chit Funds Act 1982, before the Deputy Registrar of Chits- 1st Zone, Bangalore Urban District, Bangalore, for recovery of a sum of Rs. 9,41,835/- along with interest at 24% per annum and the court costs from the opponents.

Whereas, the Deputy Registrar of Chits- 1st Zone, Bangalore has appointed me as his Nominee and referred the above Dispute to me for adjudication and disposal.

The Opponent's No.6 named above, are therefore hereby directed to appear before this Authority in the Office of the Disputant's "Basaveshvvaranagar Branch Office" which is situated at No.717, "Poorna Shashi Complex", Modi Hospital Road, 2nd Stage, Basaveshwaranagar, Bangalore-560 086, **on 18-01-2018 at 03:00 P.M.** with all relevant documents, failing which the above disputes will be decided as per law, in their absence.

Given under my hand and seal on 20-12-2017 at Bangalore.

**Sd/- B.J. VEERENDRA KUMAR**
NOMINEE OF DRCS - 1st ZONE. BANGALORE.

## తెదేపా హయాంలో ప్రతిపల్లెకు తారురోడ్డు

**రామసముద్రం,న్యూస్‌టుడే:** తెదేపా హయాంలో ప్రతిపల్లెకు తారురోడ్డు నిర్మాణం జరుగుతుందని మదనపల్లె నియోజకవర్గ తెదేపా సమన్వయ సభ్యులు బోడేపాటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నారిగానిపల్లెలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..300 జనాభా గల ప్రతి గ్రామానికి తారురోడ్డును నిర్మించే లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుందన్నారు. ఇందు కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ద్వారా రూ.6500 కోట్ల రుణం రాష్ట్ర ప్రభుత్వం పొందుతోందని వివరించారు. మదనపల్లె నియోజకవర్గంలో 534 కిలోమీటర్ల మేరకు గ్రామీణ రోడ్లు ఉంటే అందులో ఇప్పటికి 48 కిలోమీటర్ల మేరకు తారురోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. రామసముద్రం మండలంలో ప్రస్తుతం రూ.27కోట్లతో గ్రామీణరోడ్లను తారురోడ్లుగా మారేందుకు నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా మీడియా కార్యదర్శి బొమ్మనచెరువు శ్రీరాములు, నియోజకవర్గ తెదేపా సమన్వయసభ్యులు రామ్‌దాస్‌చౌదరి, గౌతమ్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు కృష్ణమరాజుయాదవ్, నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, మంచూరి చంద్రశేఖర్, మహేష్‌రెడ్డి, అమరప్ప పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ దొరబాబు

## తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి

**మదనపల్లె (గ్రామీణ), న్యూస్‌టుడే :** తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ దొరబాబు అన్నారు. గ్రామీణ మండలం పెంచుపాడు పంచాయతీ కేంద్రంలో మంగళవారం తెదేపా నాయకులు రాజశేఖర్‌స్వామి ఆధ్వర్యంలో తెదేపా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర విభజనతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ పథకాలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాటకోండ గుర్రప్పనాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు దొరస్వామినాయుడు, మాలేపాడు సర్పంచి శీలం మల్లన్న, గ్రామ అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో 6 నుంచి గ్రామసభలు

**బి.కొత్తకోట,న్యూస్‌టుడే:** బి.కొత్తకోట మండలంలో ఈనెల 6 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంగయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న కోటావూరు, బండారువారిపల్లె, 7న తుమ్మనంగుట్ట, గోళ్లపల్లె, 8న బయ్యప్పగగారిపల్లె, శీలంవారిపల్లె, 9న గుమ్మసముద్రం, గట్టు, 10న బడికాయలపల్లె, బీరంగి,11న బి.కొత్తకోటలో గ్రామసభలు జరుగుతాయని వివరించారు.

## పాత్రికేయుడి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** బి.కొత్తకోటకు చెందిన పాత్రికేయుడు షేక్ ఖాదర్‌బాషా(55) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. తన నివాస గృహంలో ఉండగా గుండెపోటు రావడంతో ఆయన కుప్పకూలిపోయారు. బి.కొత్తకోటలో పాత్రికేయుడిగా 30 ఏళ్ల పాటు సేవలను అందించిన ఆయన ప్రత్యేక గుర్తింపును పొందారు. గత ఆరు నెలలుగా బెంగళూరులో ఓ తెలుగు పత్రిక విలేకరిగా విధులను నిర్వర్తిస్తున్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్ మంగళవారం షేక్ ఖాదర్ బాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బి.కొత్తకోట ఎంఈఓ రెడ్డిశేఖర్ పిలుపునిచ్చారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంక్షేమం-సంతృప్తి అన్న అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు అంజాద్ అలీఖాన్, భాగ్యమ్మ, గంగరాజు,జయచంద్ర, దిలీప్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బి.కొత్తకోటలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈఓరెడ్డిశేఖర్‌తో పాటు ఉపాధ్యాయులు



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న తెదేపా బీసీ విభాగ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు

## చంద్రన్న కానుకలతో కుటుంబాల్లో సంతోషం

**సీటీఎం (మదనపల్లె గ్రామీణ), న్యూస్‌టుడే :** చంద్రన్న కానుకలతో నిరుపేదల ఇళ్లలో సంతోషాలు వెలుగు చూస్తున్నాయని తెదేపా బీసీ విభాగం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు అన్నారు. గ్రామీణ మండలం సీటీఎం గ్రామంలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. అన్నివర్గాలు సమానంగా ఉండాలనే క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫాలను ఉచితంగా చౌకదుకాణాల నుంచి పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, చిన్నాయచెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు వేమన్న, తెలుగు యువత నాయకులు శ్రీనివాసులు, నాయకులు సుధాకర్, భాజపా యువ నాయకులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా శ్రీదేవి



**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** బి.కొత్తకోట మండలం గట్టు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి సావిత్రీబాయి పూలే పురస్కారాన్ని పొందారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశాఖపట్టణంలో బుధవారం రాష్ట్ర విద్యాశాఖ నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే పేరిట అవార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విద్యారంగానికి విశేష సేవలను అందిస్తున్న ఉపాధ్యాయురాళ్లకు ఈ విధంగా ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయునిలతో పాటు హెచ్‌ఎం శ్రీదేవికి పురస్కారాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఉత్తమ హెచ్‌ఎంగా పురస్కారాన్ని పొందిన శ్రీదేవిని బి.కొత్తకోట ఎంఈఓ రెడ్డిశేఖర్ అభినందించారు.




లయన్స్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

## కంటివ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

**తవళం(నిమ్మనపల్లె),న్యూస్‌టుడే:** ప్రతి మనిషి జీవించడానికి కళ్లు ప్రధానమని, కంటిచూపు బాగుంటే ఏ పనైనా చేసుకుని జీవించ వచ్చని మదనపల్లె లయన్స్ కంటి ఆస్పత్రి కంటి వైద్యులు సునీల్‌కుమార్ అన్నారు. మంగళవారం జన్మభూమి-మాఊరు సందర్భంగా తవళం గ్రామంలో లయన్స్ కంటి ఆస్పత్రి ఛైర్మన్ భాస్కర్‌నాయుడు ఉచిత కంటివైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు మాట్లాడుతూ.. ఉచిత వైద్యశిబిరాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు ఇచ్చారు. కంటివైద్య సేవలను మదనపల్లె నియోజకవర్గ తెదేపా నాయకులు రాందాస్‌చౌదరి, బోడిపాటి శ్రీనివాస్, బొమ్మనచెరువు శ్రీరాములు, సర్పంచి రెడ్డెప్ప, మండల తెదేపా అద్యక్షుడు రాజన్న పరిశీలించారు.

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

**మధ్యాహ్నం**

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

**రాత్రి**

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

## ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

| | |
|---|---|
| 12:00 | జబర్దస్త్ రిమిక్స్ |
| 01:00 | మహాతల్లి రిపీట్ |
| 01:15 | ఫ్రూట్స్ రిపీట్ |
| 01:30 | పటాస్ రిపీట్ |
| 02:00 | అల్లరే అల్లరి రిపీట్ |
| 02:30 | సరదాగా కాసేపు రిపీట్ |
| 03:00 | తారక్ మామా అయ్యోరామ రిపీట్ |
| 03:30 | క్రిరాక్ కిడ్స్ రిపీట్ |

సాయంత్రం

| | |
|---|---|
| 04:30 | నా షో నా ఇష్టం రిపీట్ |
| 05:00 | జిల్ జిల్ జిగా |
| 06:00 | అమృతం రిపీట్ |
| 06:30 | ఎక్స్‌ప్రెస్ రాజా |

| | |
|---|---|
| రాత్రి 07:30 | తారక్ మామా అయ్యోరామ |
| 08:00 | అల్లరే అల్లరి |
| 08:30 | సరదాగా కాసేపు |
| 09:00 | పటాస్ |
| 10:00 | అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు |
| 10:15 | పిట్టగోడ |
| 10:30 | సినిమా చూపిస్త మావ రిపీట్ |
| 11:30 | ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్ |

## ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ.10:00)
- ★ సుఖజీవనం (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి: మధుమేహం (ఉ.11:00)
- ★ డా. ఈటీవి: ENT (ఉ.11:15)
- ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (మ.3:45, రా.7:45)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాటీన్: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో బెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ం, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ం, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ం, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ం, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ ( రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ం, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 ం, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

**SVBC:** **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

**భక్తి TV:** **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారాస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

**ZEE తెలుగు:** **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

**మా:** **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: **అతడు, సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

**GEMINI:** **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

**HBO:** **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్.కె.రోజా

# నగరి

## జన్మభూమిని బహిష్కరిస్తున్నాం: రోజా

**నగరి, న్యూస్‌టుడే:** అధికారపార్టీ ప్రచారానికే అన్నట్లు నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆర్.కె.రోజా పేర్కొన్నారు. నగరిలో వైకాపా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత నాలుగు విడతల్లో నేను ప్రజాప్రతినిధిగా హాజరయ్యానని, ఆ సభల వలన కేవలం అధికారపార్టీ వర్గాలకు ప్రయోజనం కలిగించే ప్రచారం తప్ప, అర్హులైన నిరుపేదలకు ఏలాంటి ప్రయోజనం జరగటం లేదని ఆరోపించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఈ విడత బహిష్కరించి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు వద్దు అని చెప్పిన ముఖ్యమంత్రి తన ఇంటికి వేదపండితులను రప్పించి ఆశీర్వాదాలు తీసుకోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. నూతన సంవత్సరంలో బార్లు తెరిపించి కోట్ల రూపాయల మద్యం మాత్రం విక్రయించారన్నారు. రాష్ట్ర విభజనలో ఆర్టికల్ 19 ప్రకారం రావాల్సినవి ఏవీ రాలేదని, వాటిని సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి నూతన సంవత్సరం సందర్భంగా కేకు కోసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిస్తూ జగన్ పాదయాత్రను నగరి నియోజకవర్గంలో జయప్రదం చేయాలని కోరారు. నగరి నియోజకర్గంలో జగన్ పర్యటన తేదీ ఖరారు కాలేదని, త్వరలో తేదీ ప్రకటిస్తామని, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ మాజీఛైర్మన్ కేజే కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నీలమేఘం, మండల పార్టీ అధ్యక్షుడు బుజ్జిరెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, చంద్రారెడ్డి, కేజే సురేష్, జయలావుద్దీన్, భూపాలన్, హరిహరన్, రెహమాన్, యువరాజ్, గజేంద్ర, కుమార్, కృష్ణమూర్తి, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

## జన్మభూమి-మాఊరు కమిటీ సభ్యుల ఎంపిక

**నగరి, న్యూస్‌టుడే:** నగరి మున్సిపాలిటీలో జన్మభూమి-మా ఊరు కమిటీ సభ్యులుగా తెదేపా కార్యదర్శి గుణశేఖర్, అధ్యక్షుడు బీడీ భాస్కర్, జి.లత, మునికృష్ణారెడ్డిలను నియమించినట్లు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. నగరి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నియమించినట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో జరిగే ఈ సభలకు సభ్యులు హాజరు కావాలన్నారు.

# పల్లె వెలుగు లేదు

- ❖ పట్టించుకోని నాయకులు, అధికారులు
- ❖ ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

**నింద్ర, న్యూస్‌టుడే:** 'ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని' ఆర్టీసీ అధికారులు తరచూ చెప్పే మాటలివి. ఇలాంటి సూక్తులను నమ్మి ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిద్దామంటే బస్సులు తిరగవు. దీంతో విధి లేని పరిస్థితుల్లో ప్రజలు ఆటోల్లో తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. లేదంటే ప్రయాణం మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. నగరి నియోజవర్గంలోని చాలా గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు లేవు. ఈ విషయమై సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు ప్రజలు తీసుకెళుతున్నా స్పందన శూన్యం. ప్రజలు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో ఇలాంటి రహదారుల్లో ఆర్టీసీ బస్సులు తిరిగే సమయంలో ప్రజలు, విద్యార్థులు మండల కేంద్రానికి, పట్టణ ప్రాంతాలకు సులువుగా చేరుకునే వారు. గత పది సంవత్సరాలుగా బస్సుల సంఖ్య గ్రామాలకు తగ్గుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదు. దీంతో ఆటోలు, ప్రైవేటు వాహనాలను ప్రయాణికులు, విద్యార్థులు ఆశ్రయించాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. ప్రధానంగా పాఠశాలల విద్యార్థుల ఇబ్బందులు చెప్పలేనివి. ప్రమాదమని తెలిసినా ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో ఆటో డ్రైవర్లు సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించు కోవడంతో ఎప్పుడు ప్రమాదాలు జరుతాయోనని భయంగా కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి అవసరమైన గ్రామాలకు బస్సు సర్వీసులను నడపాలని ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు. పల్లెలకు వచ్చే డొక్కు బస్సుల స్థానంలో మంచి బస్సులను తిప్పితే సమస్యలు కొంత వరకు పరిష్కారమవుతాయంటున్నారు.



అత్తూరు గ్రామం వద్ద..



ప్రమాదకరంగా పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు

### ఇబ్బందులు పడుతున్న గ్రామాలు

- ◆ నింద్ర మండల పరిధిలోని అత్తూరు, ఒరూరుపేట, అగరం, డీకేబేడు, గుర్రప్పనాయుడు కండ్రిగ, ఇరుగువాయి, ఇరుగువాయి దళితవాడ, కైపాకం, పాదిరి, శ్రీరామాపురం, గ్రామాల్లో బస్సులు లేక సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు.
- ◆ విజయపురం మండలంలోని కళియంబాకం, మిట్టకండ్రిగ, జీఎమ్‌పురం, మంగళం, మహారాజపురం, ఇళ్లత్తూరు ఎస్టీకాలని, మిట్టూరు, కేవీపురం, తదితర గ్రామాల్లో బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- ◆ నగరి మండలంలో అడవి కొత్తూరు, గుండ్రాజకుప్పం, తెరణి, మూలనత్తం, ముడిపల్లి, మేళపట్టు గ్రామాల్లోనూ సమస్యలు ఉన్నాయి.
- ◆ పుత్తూరు రూరల్ మండలంలో అప్పలాయిగుంట, బీఎమ్‌పురం, కైలాసకోన, పాపానాయుడుపేట తదితర గ్రామాలకు వసతులు లేవు.
- ◆ వడమాలపేట మండలంలో వేమాపురం, ఎస్‌బీఆర్ పురం గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

### అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి



మారుమూల గ్రామాలకు బస్సులు తిప్పకపోతే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, ప్రయాణికులకు సమస్యలు తప్పడంలేదు. ప్రధాన రోడ్లకే పల్లె వెలుగు పరిమితం కావడంవల్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం శూన్యం. ఇప్పటికైనా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు తిప్పేలా అధికారులు చొరవ తీసుకోవాలి.

**- ఇళయరాజ, ఇరుగువాయి దళితవాడ**

### కష్టాలు తప్పడం లేదు



ఆర్టీసీ సర్వీసులకన్నా ఆటోల్లో ప్రయాణిస్తేనే అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. అయినా కష్టాలు మాత్రం తీరడం లేదు. సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కే వరకు ఆటోలు స్టాండుల నుంచి తీయడం లేదు. ఇలాంటి గ్రామాలను గుర్తించి ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

**- అబ్రహం, అగరం దళితవాడ**

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం

మారుమూల గ్రామాల్లో ఆర్టీసీ ఇప్పటికీ రాకపోవడంవల్ల ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళతాం. ఒకటి రెండు సమస్యలను పరిష్కరించి మిగిలిన గ్రామాల విషయానికొస్తే సరిపడా కలెక్షన్ లేదని తిప్పడం లేదు. అలాంటి గ్రామాల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ తీసుకుంటాం.

**- మోహన్‌వర్మ, ఎంపీడీవో, నింద్ర**



నింద్ర: జన్మభూమి గ్రామ సభలో చంద్రన్న కానుకల పంపిణీని ప్రారంభిస్తున్న ఎంపీపీ వసంతమ్మ

## సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

**కావనూరు(నింద్ర), న్యూస్‌టుడే:** ప్రజల సమస్యలను గ్రామాల్లో గుర్తించి పరిష్కరించాలనే ఉద్దేశంతోనే జన్మభూమి-మాఊరు గ్రామ సభలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని ఎంపీపీ వసంతమ్మ అన్నారు. ఆమె అధ్యక్షతన కావనూరులో మంగళవారం గ్రామ సభను ఏర్పాటు చేశారు. వ్యవసాయరుణమాఫీ పథకంలో రుణమాఫీ పత్రాలను రైతులకు అందజేశారు. చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం శ్రీరామాపురం పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, డీసీసీబీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లునాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీవల్లి, సర్పంచులు రామచంద్రయ్య, మునస్వామినాయుడు, ఎంపీడీవో మోహన్‌వర్మ, తహసీల్దారు బాబు, వ్యవసాయశాఖ ఏడీఏ రమేష్, మండల జన్మభూమి కమిటీ సభ్యులు రవినాయుడు, ధనంజేయులునాయుడు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు వాసు, మండల స్థాయి అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు



**పుత్తూరు, న్యూస్‌టుడే:** పుత్తూరు తహసీల్దార్‌గా జీసీ వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతుల స్వీకరించారు. పుత్తూరులో పని చేస్తున్న తహసీల్దార్ రంగస్వామి మదనపల్లె పట్టణ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో చిత్తూరు కలెక్టరేట్‌లో 'బి' సెక్షన్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్లును సోమవారం రాత్రి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఇన్‌ఛార్జి తహసీల్దార్ లావణ్య నుంచి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

## మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి



చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు

**నేషనూరు(పుత్తూరు), న్యూస్‌టుడే:** మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు మండలం నేషనూరు గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.10వేల చొప్పున రుణమాఫీ చేస్తామన్నారు. మహిళలకు రూ.9వేల కోట్లు రుణమాఫీ చేశారన్నారు. పేదలు పండుగలు బాగా జరుపుకోవాలనే ఉద్దేశంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు, క్రిస్మస్ కానుకలు, రంజాన్ తోఫా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్ కార్డులు అందజేశారు. ఉదయం గోపాలకృష్ణాపురం గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ, వ్యవసాయశాఖ, సూక్ష్మసేద్యం అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. పశువైద్యాధికారులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవయ్య, సర్పంచులు జ్యోతి, హేమలత, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నిర్మలాదేవి, వ్యవసాయాధికారిణి లక్ష్మీదేవి, సూక్ష్మసేద్యం క్షేత్రసహాయకురాలు సుప్రియ, ఎస్ఐ హనుమంతప్ప, ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్, తెదేపా నాయకులు సదాశివరెడ్డి, పాండురంగయ్య, గట్టు శివ, మురళి, మండల తెదేపా అధ్యక్షుడు కరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీనటరాజస్వామి ఊరేగింపు



**నింద్ర, న్యూస్‌టుడే:** మండల కేంద్రంలో శ్రీనటరాజస్వామి ఉత్సవ మూర్తిని మంగళవారం ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తికి పాలాభిషేకం, గంధాభిషేకం కార్యక్రమాలు నిర్వహించి పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి ప్రతి ఇంటా భక్తులు కర్పూరహారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

← వీధుల్లో ఊరేగుతున్న శ్రీనటరాజస్వామి ఉత్సవమూర్తి



పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఐజీ ప్రభాకర్‌రావు, ఎస్పీ రాజశేకర్‌బాబు

## పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డీఐజీ

**నింద్ర, న్యూస్‌టుడే:** స్థానిక పోలీస్ స్టేషన్‌ను డీఐజీ ప్రభాకర్‌రావు, చిత్తూరు జిల్లా ఎస్పీ రాజశేకర్‌బాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకర్‌రావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వార్షిక పరిశీలనలో భాగంగా నగరి సర్కిల్ పరిధిలోని నింద్ర పోలీస్ స్టేషన్‌ను పరిశీలించినట్లు తెలిపారు. మండలానికి సమీపంలోని నారాయణవనం మండలానికి చెందిన కైలాసనాథకోనకు వెళ్లే పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తకుండా చొరవ తీసుకుంటామన్నారు. నింద్రకు వచ్చే ముందు అక్కడ పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు వీలైనంత వరకు తగ్గేలా తమశాఖ చొరవ తీసుకోవడంతో వారిని అభినందించారు. అలాగే ప్రజలకు, ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పోలీసు శాఖ ద్వారా చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డీఎస్పీ భవానీహర్ష, సీఐ మల్లిఖార్జునగుప్తా, ఎస్సై నరేంద్ర, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నగరి

## సబ్‌స్టేషన్లలో ఉద్యోగులను నియమించాలి

**నగరి, న్యూస్‌టుడే:** నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఆపరేటర్లు, ఉద్యోగులను నియమించాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో మంగళవారం సీపీఐ నాయకులు వినతిపత్రాన్ని విద్యుత్ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నగరి నియోజకవర్గంలో నిరుద్యోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నారన్నారు. వినతి పత్రం అందించిన వారిలో విజయకుమార్, సుబ్రహ్మణ్యం, హనుమంతుడు, తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతిని ఆనందంగా చేసుకోవాలి



నగరి: చంద్రన్న సంక్రాతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మీర, జడ్పీటీసీ సభ్యుడు వెంకటరత్నం



విజయపురం: రుణ అర్హత పత్రాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు వసంతమ్మ, ఎంపీపీ రాజేశ్వరి



గ్రామస్థులకు చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న మునికృష్ణ

**అయినంబాకం(నగరి), న్యూస్‌టుడే:** అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి- మాఊరు ప్రధాన లక్ష్యమని ఎంపీపీ మీర పేర్కొన్నారు. నగరి గ్రామీణ మండలం అయినంబాకం, దామరపాకం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటరత్నం మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించే యంత్ర పరికరాలను రాయితీతో తీసుకుని ఆధునిక సాగుతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాతి కానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ బాలసురేష్, కోఆప్షన్ సభ్యుడు బాలాజీ, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, నారాయణస్వామినాయుడు, దామోదరనాయుడు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**జగన్నాథపురం(నింద్ర), న్యూస్‌టుడే:** తెదేపా అధికారంలోకి వచ్చాకే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని విజయపురం జడ్పీటీసీ సభ్యురాలు వసంతమ్మ అన్నారు. మండల పరిధిలోని జగన్నాథపురం, పన్నూరు పంచాయతీల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకుని బ్యాంకు ద్వారా రుణాలు మంజూరైన లబ్ధిదారులకు జడ్పీటీసీ సభ్యురాలు వసంతమ్మ, ఎంపీపీ రాజేశ్వరమ్మ చేతుల మీదగా హామీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మండల అధ్యక్షుడు నారపరాజు, మండల ఉపాధ్యాక్షులు హంసగోవిందరాజులు, మండల ప్రత్యేకాధికారి దామోదరనాయుడు, ఎంపీడీవో బాలగణేష్, తహసీల్దారు వెంకటరమణ, తెదేపా మండల అధ్యక్షుడు ధశరదరాజు, నాయకులు మునికృష్ణయ్య, చెంచయ్య, వేణుగోపాల్‌నాయుడు, శివలింగం, పలువురు పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**వడమాలపేట, న్యూస్‌టుడే:** పేదలు పండుగ చేసుకోకుండా ఎవ్వరూ ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రంజాన్‌తోఫా, క్రిస్మస్‌కానుక, సంక్రాంతి కానుకలను మంజూరు చేస్తున్నట్లు సదాశివకోన బోర్డు సభ్యులు మునికృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని తట్నేరి గ్రామంలో సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

**వడమాలపేట, న్యూస్‌టుడే:** ప్రజల సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని కల్లూరు, టీసీ అగ్రహారం పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చంద్రన్న ఉపకారవేతనాలు, వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీలక్ష్మి, తహసీల్దార్ గుర్రప్ప, సర్పంచులు హరికృష్ణ, శశికళ, నాయకులు ధనంజేయులునాయుడు, కరుణాకర్‌చౌదరి, రవిరెడ్డి, దామూయాదవ్, నాగభూషణంరాజు, మునికృష్ణ పాల్గొన్నారు.

పుత్తూరు మున్సిపాలిటీలోని 2వ వార్డులో జన్మభూమి-మాఊరు గ్రామసభను కేఎం అగ్రహారంలో నిర్వహించారు. గ్రామసభలో తనకు మైక్ ఇవ్వలేదని కౌన్సిలర్ భర్త శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తన వార్డుకు సంబంధించి ఎలాంటి సమాచారం మున్సిపల్ కమిషనర్, అధికారులు ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ కల్పించుకుని 2వ వార్డుకు సంబంధించి అన్ని వివరాలు ఇచ్చామని తెలిపారు.

## పట్టణ పేదలకు పక్కాగృహాల నిర్మాణం

**పిళ్లారిపట్టు(పుత్తూరు), న్యూస్‌టుడే:** పట్టణ పేదలకు 2022లోపు రూ.19వేల కోట్లుతో 13లక్షల పక్కా గృహాలు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు మున్సిపాలిటీలోని 3వ వార్డులోని పిళ్లారిపట్టులో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ భాస్కర్, పట్టణ తెదేపా అధ్యక్షుడు గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షణ్ముగరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, డీఈ ఎండీ రఫీ, డాక్టర్ రవిరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్, తెదేపా నాయకులు ఏలుమలైరెడ్డి, ఎస్.ఏలుమలైరెడ్డి, శివలింగారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.



పుత్తూరు: మున్సిపాలిటీలోని 3వ వార్డులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమనాయుడు



నగరి: జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.శాంతి

## జన్మభూమిలో దరఖాస్తులను పరిష్కరించాలి

**నగరి, న్యూస్‌టుడే:** ప్రతి జన్మభూమి సభలకు ప్రజలు దరఖాస్తులు చేయడం మామూలుగా మారిందని, ఆ దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారంలో అధికారులు శ్రద్ధ చూపడంలేదని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కె.శాంతి అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరి పట్టణంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం 1వ వార్డు, 2వ వార్డులలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలో ఆమె మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తులతో మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, వారిని అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. 1వ వార్డులో జన్మభూమి కమిటీ సభ్యుడు రామానుజం చలపతి మాట్లాడుతూ పేరుకు 1వ వార్డు అభివృద్ధిలో మాత్రం జీరోగా మిగిలిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు విషయంలో ఎందుకు ప్రభుత్వం భూసేకరణ చట్టం ద్వారా అనువైన స్థలం సేకరించడంలేదని నిలదీశారు. మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆర్థిక పరమైన నిధులతో సంబంధంలేని సమస్యలు తక్షణం పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. కాకవేడులో గర్భవతులకు సమూహిక సీమంతాలు చేశారు. సమావేశాల్లో జన్మభూమి కమిటీ సభ్యులు దుర్వాసులునాయుడు, రమేష్, లత, కౌన్సిలర్ దేవరాజులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణతో కరకంఠేశ్వరస్వామిని ఊరేగిస్తున్న భక్తులు

## యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**పన్నూరు(నింద్ర), న్యూస్‌టుడే:** యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, ఉపాధ్యాయుల జీవోలకు చెందిన పుస్తకాలను ఎంఈవో ఆంజనేయులు ఆవిష్కరించారు. మంగళవారం పన్నూరు ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్సీ ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రాజు, యూటీఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు చంద్రయ్య, అధ్యక్షుడు సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, జిల్లా ఆడిట్ సభ్యులు మణిగండన్, నాయకులు హరీష్, మణి, విజయ్‌కుమార్, లలిత, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.




**పుత్తూరు**

శాంతి: ఎంసీఏ
శ్రీనివాస: టు కంట్రీస్
విష్ణుమహల్: హలో

**నగరి**

శ్రీనివాస: .టు కంట్రీస్
ఎన్.ఎం.సి: ఎంసిఏ
రాజేశ్వరి: వేలకారన్(త)

**నింద్ర**

ఎస్వీటాకీస్: అన్నాదురై(త)

## 'రుణాల మాఫీ ఎక్కడ జరిగింది'

**బజారువీధి(పుత్తూరు), న్యూస్‌టుడే:** 2014లో ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు రుణమాఫీ చేస్తామని, స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.10వేలు ఖాతాలకు జమ చేస్తామని చెప్పి గద్దెనెక్కారని, ఆ హామీ ఇప్పటి వరకు నెరవేరలేదని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమాధానం చెప్పాలని నగరి ఎమ్మెల్యే రోజా సూటిగా ప్రశ్నించారు. మంగళవారం పుత్తూరు పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతుల రుణమాఫీ కాలేదని, రైతులు బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. పుత్తూరు మున్సిపాలిటీలోని 2వ వార్డులో కౌన్సిలర్ మునిబాయ్ భర్త శ్రీనివాసులు జన్మభూమి గ్రామసభలో ప్రజా సమస్యలపై నిలదీస్తే పోలీసులు వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడాన్ని ఆక్షేపించారు. మహిళా కౌన్సిలర్‌ను ఏ హక్కుతో పోలీసులు స్టేషన్‌కు తరలిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైకాపా బీసీసెల్ ప్రధాన కార్యదర్శి ఏలుమలై, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చక్రపాణిరెడ్డి, మాజీ సర్పంచి రవిశేఖర్‌రాజు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోజా

## ఘనంగా ఆరుద్ర పూజలు

**నగరి, న్యూస్‌టుడే:** స్థానిక శ్రీకామాక్షిసమేత కరకంఠేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆరుద్ర పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పుష్పాలంకరణతో పట్టణంలోని మాడవీధుల్లో ఊరేగించారు. పట్టణ ప్రజలు స్వామివారికి హారతులతో పూజలు చేశారు. సాయంత్రం ఆలయంలో ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు.

### పుత్తూరులో...



పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వర ఆలయంలో ఆరుద్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని విశేష పూలతో అలంకరించి పట్టణ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమాలు చిట్టమూరి రమేష్‌బాబు, చిట్టమూరి రాజా ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామి వారి ఊరేగింపు సందర్భంగా భక్తులు పురవీధుల్లో కర్పూర నీరాజనాలు పలికారు.

# పలమనేరు

## వేగం పెంచితే వేటు తప్పదు

**గంగవరం, న్యూస్‌టుడే:** ఆటోవాలాలు పరిమితికి మించి వేగంతో వాహనాలను నడిపితే వేటు తప్పదని పలమనేరు డీఎస్పీ కె.చౌడేశ్వరి హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం లారీ-ఆటో ఢీకొన్న సంఘటనపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కల్లుపల్లె వద్ద జాతీయ రహదారి 42పై నాకాబందీ నిర్వహించారు. అతివేగంగా ఆటోలు నడుపుతున్న, పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కించిన వాహన చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్రవాహనాల తరువాత ఆటోలే ఎక్కువని తెలిపారు. బ్రతుకుదెరువు అంటూ ఆటోవాలాలు ఇష్టానుసారంగా వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం మంచిది కాదన్నారు. జాతీయ రహదారిలో వాహనాల రద్దీని గుర్తించుకుని నిదానంగా ప్రయాణించాలని సూచించారు. ఆటోలు ఇతర వాహనాలను అధిగమించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట సీఐ మధుసూదన్‌రావు, ఎస్సై రాజశేఖర్, ఏఎస్సైలు ఉన్నారు.

## దారి చూపండి..

**పలమనేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** మండలంలోని కొలమాసనపల్లె పంచాయతీకి సంబంధించి పలు మూడు గ్రామాల ప్రజలు తమకు వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి దారి సమస్యను పరిష్కరించాలని మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. కొలమాసనపల్లె పంచాయతీ దుగ్గినవారిపల్లె, కూర్మాయి, మారుమూరు గ్రామస్థులకు చెరువు కట్ట కింద ఉన్న తమ పొలాల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే ఆ భూములకు వెళ్లేందుకు ఉన్న దారిని మారుమూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకొని ఇతరులకు అడ్డుకోవడంతో దారి సమస్య ఏర్పడింది. అధికారులు పరిశీలించి తమకు పొలాలకు వెళ్లేందుకు దారి చూపాలని అర్జీలో కోరారు. స్పందించిన తహసీల్దార్ సంబంధిత వీఆర్వోను సమస్య వివరాలను పరిశీలించి పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఫిర్యాదులో పేర్కొన్నట్లు తేలితే ఆక్రమణదారుడిపై చట్టపరంగా చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



ఆటో డ్రైవర్ భౌతికకాయాన్ని సందర్శించి సానుభూతిని వ్యక్తం చేస్తున్న మంత్రి అమరనాథరెడ్డి, తదితరులు

## మృతుల కుటుంబాల్ని పరామర్శించిన మంత్రి

**గంగవరం, న్యూస్‌టుడే:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి మంగళవారం రాత్రి పరామర్శించారు. మండల పరిధిలోని చినమనాయనిపల్లె గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, సామరాజుపల్లె గ్రామానికి చెందిన మున్నాబీ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చంద్రన్న బీమా పథకం ద్వారా మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఆయన వెంట తెదేపా జిల్లా అధ్యక్షులు పులివర్తినాని, స్థానిక తెదేపా నాయకులు ఉన్నారు.

## పరిసరాలను శుభ్రం చేసిన విద్యార్థులు

**పలమనేరు, న్యూస్‌టుడే:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాల్లోని పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

## ప్రమాదాల మలుపుకు మోక్షం

**పలమనేరు, న్యూస్‌టుడే:** ప్రతియేడాది స్థానిక పోలీసు సర్కిల్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో 50 శాతం పత్తికొండ మలుపు దగ్గరే చోటు చేసుకుంటాయి. ఇప్పటి వరకూ ఈ మలుపు ఎంతోమంది ప్రాణాలను పొట్టన పెట్టుకుంది. పలమనేరు నుంచి బెంగుళూరు వెళ్ళే నాలుగోనంబరు జాతీయ రహదారిలో ఈ ప్రమాదకర మలుపు ఉంది. రోడ్డుకు ఇరువైపులా అడవి ఉండటం మలుపు పూర్తిస్థాయి వంపుతో ఉండటంతో అటు నుంచి వచ్చే వాహనాలు తెలియక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాడుతున్నాయి. ప్రమాదాల మలుపునకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రస్తుతం రూ. 800 కోట్లతో జరిగే నాలుగులైన్ల విస్తరణ పనుల్లో భాగంగా అధికారులు చాలా వరకు మలుపులు రాకుండా నేరుగా ఉండేట్టు రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు.



ప్రమాదస్థితిలో ఉన్న వంతెన

### మొత్తం 6 ప్రమాదకర మలుపులు

కర్ణాటక సరిహద్దు నుంచి పలమనేరు వరకు మొత్తం ఆరు ప్రమాదకర మలుపులు ఉన్నాయి. పత్తికొండ తరువాత పొన్నమాకులపల్లె, నాలుగురోడ్ల కూడలి, గంగ్రాజుపల్లె, మొగిలి దగ్గర ఉన్న మలుపులు ప్రమాదాలకు నెలవులే. నాలుగోనంబరు జాతీయ రహదారుల అధికారులు ఈ ప్రమాదకర మలుపులను సరిచేస్తున్నారు. రోడ్డు పని కోసం ప్రస్తుతం చెట్లను ముళ్ళపొదలను తొలగించడంతో ప్రమాదకర మలుపుల వద్ద దూరం నుంచి రోడ్డు కనిపించడంతో ప్రమాదాలు తగ్గాయని స్థానికులు అంటున్నారు.

### ప్రమాదకర వంతెన

పట్టణానికి 4 కి.మీ దూరంలో కౌండిన్య నది మీద ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వాహనాలు ప్రయాణం చేస్తుంటే కింద పెచ్చులు ఊడుతున్నాయి. వంతెన అంచున ఉన్న రక్షణ గోడ కూడా తెలిపోయి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. ఈ వంతెన కూడా ఎప్పుడు కూలుతుందోననే పరిస్థితిలో ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా ఇక్కడ కొత్త వంతెన నిర్మాణం చేపట్టనున్నారు.



పత్తికొండ మలుపు దగ్గర జరుగుతున్న రోడ్డు పనులు

### వీలయినంత త్వరగా పనులు

రోడ్డు విస్తరణ పనులను వీలయినంత త్వరగా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే పనులు మొదలయ్యాయి. ఒక్క మలుపు లేకుండా చేయడానికే ప్రతిపాదనలు తయారు చేశాం. వంతెన దుస్థితిలో ఉన్న సంగతి తెలిసిందే. అందుకే పనులు కూడా త్వరగా చేపట్టుతున్నాం.

**- శివరాం, డీఈ, జాతీయరహదారులశాఖ, చిత్తూరు.**

## ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

**పలమనేరు (గ్రామీణ), న్యూస్‌టుడే:** జన్మభూమి కార్యక్రమం అనంతరం జేసీ2 చంద్రమౌళి మంగళవారం జగమర్ల గ్రామాన్ని సందర్శించి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి లబ్ధిదారుని ఇంటివద్దకు వెళ్లి మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లను నిర్మించుకోని వారు ప్రభుత్వ రాయితీ ఇస్తుంటే నిర్మించుకోవడానికి సమస్య ఏమిటని ప్రశ్నించారు. ప్రతిఒక్కరూ త్వరితగతిన మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఇది తప్పనిసరి అని లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలోని చదువుకున్న యువతను సమావేశపరిచి గ్రామంలో అందరూ మరుగుదొడ్లు నిర్మించుకునేలా చైతన్యపరచాలని కోరారు. గ్రామంలోని ప్రాథమికపాఠశాల విద్యార్థులకు పలు క్రీడాపోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అధికారులు, ప్రజలు, యువత, పాఠశాల విద్యార్థులతో ప్రతి ఇంటికీ మరుగుదొడ్లను నిర్మించుకుంటామని, ఇతరులు కూడా నిర్మించుకునేలా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో సాధికారమిత్రలుగా ఎంపికైన వారికి, సంఘమిత్రలకు వారి విధులకు సంబంధించిన అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో హుర్మత్, సర్పంచి రాధ, వెలుగు ఏపీఎం చెంగారెడ్డి పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జేసీ2 చంద్రమౌళి



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బోస్

## ప్రమాద బాధితులను పరామర్శించిన బోస్

**పలమనేరు, న్యూస్‌టుడే:** గంగవరం మండలం కల్లుపల్లె దగ్గర మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులు తెదేపా రాష్ట్ర కోశాధికారి సుభాష్‌చంద్రబోస్, నాయకులు పరామర్శించారు. ఆయన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. వారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## జగన్ దృష్టికి పలమనేరు సమస్యలు

**పలమనేరు, న్యూస్‌టుడే:** పాదయాత్రలో జగన్ దృష్టికి పలమనేరు సమస్యలను తీసుకెళ్తామని స్థానిక వైకాపా కన్వీనర్ సీవీ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీ పీలేరు, పుంగనూరు మధ్యలో తాము జగన్‌ను కలవనున్నట్లు తెలిపారు. నియోజవకర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఆయన తన మేనిఫోస్టోలో ఉంచుతారని చెప్పారు. తాము ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. సమన్వయ కర్తలు రాకేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ మండీసుధ, నాయకులు బాలాజీనాయుడు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

**బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు రాధమ్మ చెప్పారు. మండలంలోని బేలుపల్లె, కమ్మనపల్లె పంచాయతీల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు లబ్ధి చేకూర్చేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టమని తెలిపారు. బేలుపల్లె పంచాయతీలో చెత్త సేకరణ కోసం ప్రభుత్వం ఎంపీ నిధుల నుంచి ట్రాక్టరును మంజూరు చేసినట్లు చెప్పారు. ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనం పూర్తి చేయడానికి రూ. 6.6 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. బేలుపల్లె క్రాస్ నుంచి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బీసీ సంక్షేమ వసతి గృహం నిర్మించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులకు విన్నవించారు. మండలంలో పశువైద్యాధికారి మోహన్‌బాబు ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు వైద్యచికిత్సలు అందించారు. వివిధశాఖల అధికారులు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నథానియల్, ఎంపీడీవో రాజగోపాలరావు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు విజయలక్ష్మి, సుమిత్రమ్మ, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్, తెదేపా మండల అధ్యక్షుడు కిషోర్‌గౌడు, నాయకులు సుబ్రమణ్యం, అమరనాథరెడ్డి, చంద్రారెడ్డి, నాగరాజు, రాజన్న, ఫళణి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలగోడు పట్టేదెవరికీ..

**పలమనేరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని నాలుగో నంబరు జాతీయ రహదారిపై ఒక వాహనం ఆగితే కి.మీ దూరం రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఆందోళనకారులు ఎవరయినా రోడ్డుమీద బైటాయిస్తే.. ఆగిన రాకపోకలను పునరుద్ధరించడానికి దాదాపు గంట సమయం కావాలి. ఈ పరిస్థితిలో కొందరు వ్యాపారస్థులు తమ దుకాణాల్లో సరకులు దించుకోడానికి వాహనాలను రోడ్డుమీదే ఆపేస్తున్నారు. మంగళవారం సిమెంటు రేకులు దుకాణానికి పరికరాలు తీసుకువచ్చిన లారీ రోడ్డుకు అడ్డుగా నిలిచింది. దాంతో అంబేడ్కర్ సర్కిల్ నుంచి రంగబాబు సర్కిల్ వరకు వాహనాలు రోడ్డుపై ఆగిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకుని క్రమబద్ధీకరించారు. ఇలా భారీ పరికరాలను, సిమెంటు రేకులను దించాలనుకునే వ్యాపారులు రాత్రి సమయాల్లో మాత్రమే వాహనాలను తెప్పించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుకు అడ్డుగా నిలిచిన లారీ

## దళితులపై దాడులు చేసేవారిని శిక్షించాలి

**పెద్దపంజాణి, న్యూస్‌టుడే:** దళితులపై దాడులు చేయడం, గ్రామబహిష్కరణ విధించడం, అత్యాచారం, హత్యలు వంటి సంఘటనల్లో నిందితులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మండలంలోని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దళితులపై దాడుల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపతహశీల్దార్ భాస్కర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కర్నూలు జిల్లా నక్కలదిన్నె గ్రామంలో అగ్రకులాలవారు దళితులు వెట్టిపనులు చేయడంలేదని గ్రామం నుంచి బహిష్కరించడం దారుణమన్నారు. కులం, మతం అంటూ దళితులపై అనేక రకాలుగా దాడులు, అత్యాచారాలు చేస్తున్నారని, వీటిని నిరోధించేందుకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన హక్కులపోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి నారాయణ, మాలమహానాడు జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, మాలమహానాడు మండలఅధ్యక్షుడు మంజునాథ్, కులవివక్ష వ్యతిరేకపోరాట సమితి మండల అధ్యక్షుడు తిప్పయ్య, నాయకులు అమరనారాయణ, శివయ్య, జయప్ప పాల్గొన్నారు.



ఉపతహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

# పలమనేరు

## సంక్రాంతి కానుక పంపిణీ

**పెద్దారికుంట (పెద్దపంజాణి), న్యూస్‌టుడే:** మండలంలోని పెద్దారికుంట గ్రామంలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను స్థానిక జన్మభూమికమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ప్రభుత్వం తెల్లకార్డు ఉన్న కుటుంబానికి చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తోందని, అందరూ కానుకలు తీసుకోవాలని కోరారు. పెద్దారికుంట సర్పంచి మునివెంకటమ్మ, చౌకదుకాణం డీలరు శిరీష, జన్మభూమి కమిటీ సభ్యులు నాగరాజ, రాణెమ్మ, అమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేయాలి

**బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో సాయిలీల అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీ, అనుబంధ పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు సంఘ కార్యక్రమాలతో పాటు విద్యాభివృద్ధికి ప్రాధ్యానం ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రతి పాఠశాలకు అందజేస్తామని యూటీఎఫ్ నాయకులు శశికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు షణ్ముగం, ధర్మేంద్ర, మోహన్, నాగరాజు, రాజేష్, రెడ్డెప్ప, అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.


యూటీఎఫ్ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో సాయిలీల, తదితరులు



## అన్ని హామీలను నెరవేర్చుతారు

**పలమనేరు, న్యూస్‌టుడే:** అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెదేపా రాష్ట్ర కోశాధికారి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని గొబ్బిళ్ళకోటూరు గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారన్నారు. రైతుల కోసం ఇచ్చిన హామీలో భాగంగా హంద్రీనీవా కాలువను కుప్పం వరకు తీసుకొస్తున్నారని చెప్పారు. ఇంటింటికి తెదేపాలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. చాలా సమస్యలను ఇప్పటికే పరిష్కరించినట్లు వెల్లడించారు. పింఛన్లు రాని వారు, ఇంటి పట్టాలు లేని వారు అర్జీలను ఇస్తున్నారని అధికారులు వాటిని పరిశీలించి అర్హులైన వారికి తప్పకుండా మంజూరు చేస్తారని ఆయన చెప్పారు. తమకు సిమెంటు రోడ్లు వేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

**వి.కోట, న్యూస్‌టుడే:** మండలంలో మంగళవారం ప్రారంభమైన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో తీవ్ర గందరగోళం నెలకొంది. గత జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకూ పరిష్కరించలేదరని మళ్లీ వినతులు ఏమిటని ప్రజలు నిలదీశారు. మండల పరిధిలోని గోనుమాకులపల్లె, కృష్ణాపురం పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్రనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతోపాటు, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అధికారులు విధిగా జన్మభూమి కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

**జన్మభూమి ఇలా :** గోనుమాకులపల్లె గ్రామసభ 12గంటలు కావస్తున్న ప్రారంభం కాకపోవడంతో సమావేశానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కృష్ణాపురంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జీవో25ను సవరణ చేయాలని, గ్రామంలో నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని ఒక్కసారిగా ప్రజలు వేదిక వద్దకు చేరుకోవడంతో గందరగోళం నెలకొంది. పరిస్థితిని గుర్తించిన పోలీసులు చక్కదిద్దారు. కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, జడ్పీటీసీ సభ్యురాలు నాగవేణి, తెదేపా మండల అధ్యక్షుడు రంగనాథ్, తహసీల్దార్ సుబ్రమణ్యం, ఏపీఎం చంద్రకళ, సర్పంచులు సురేష్, సరస్వతి, ఎంపీటీసీ సభ్యులు అశ్వత్థమ్మ, శంకరమ్మ ఉన్నారు.


వికోట: కృష్ణాపురంలో నెలకొన్న గందరగోళం

**గంగవరం, న్యూస్‌టుడే:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఎంపీడీవో విద్యారమ పిలుపునిచ్చారు. మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మొదట కీలపట్ల పంచాయతీ కేంద్రంలో నిర్వహించారు. శ్రీ కోనేటి రాయ స్వామిని దర్శించుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ప్రజలకు రాసిన లేఖను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అధికారులు పనిచేయాలన్నారు. గత జన్మభూమిలో వచ్చిన అర్జీలు, వాటి పరిష్కారాలపై చర్చించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు కార్యక్రమానికి హాజరు కావటం గమనార్హం. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జయచంద్ర, ఎంపీపీ కృష్ణమ్మ, జెడ్పీటీసీ సభ్యులు సోమశేఖరన్, ఎస్సై రాజశేఖర్, సర్పంచి సుబ్రమణ్యం, ఎంపీటీసీ సభ్యులు రహీమ్‌బాషా, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.


గంగవరం: జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**శంకరరాయలపేట (పెద్దపంజాణి), న్యూస్‌టుడే:** గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి జడ్పీటీసీ సభ్యురాలు సులోచన అన్నారు. 5వవిడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం శంకరరాయలపేట, శివాడి, నిడిగుంట, ముదరంపల్లె గ్రామపంచాయతీ కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఈ గ్రామసభల్లో ఎంపీపీ మురళీకృష్ణ, ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దార్ సురేంద్ర, మండల తెదేపా అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధానకార్యదర్శి మురహరిరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చెంగారెడ్డి, తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి భానుప్రతాప్‌రెడ్డి, సర్పంచులు హరినాథ్, ధనంజయరెడ్డి, మంజుల, నాయకులు సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు: సమావేశంలో మాట్లాడుతున్న బోస్

**జగమర్ల (పలమనేరు గ్రామీణ), న్యూస్‌టుడే:** మండలంలోని జగమర్లలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమపథకాలను గూర్చి వివరించారు. సంక్షేమపథకాల ద్వారా లబ్ధిపొందిన గ్రామస్థులతో తాము ఏవిధంగా పథకాలను పొందింది తదితర అంశాలను వారితో చెప్పించారు. గ్రామసభపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడం, చాలామంది తమతమ పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో జన్మభూమి సమావేశానికి స్పందన అంతంతమాత్రంగానే లభించింది. కేవలం అధికారులు, గ్రామంలోని మహిళాసంఘాల సభ్యులు పింఛన్ కోసం వచ్చిన పలువురు వృద్ధులు మాత్రమే సభలో కనిపించారు. జడ్పీటీసీ సభ్యులు శమంతకమణి, ఎంపీపీ గీతా, ఎంపీడీవో హుర్మత్, ఎమ్మార్వో శ్రీనివాసులు, గ్రామీణ ఎస్సై రాంభూపాల్, ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, గ్రామసర్పంచి రాధ, పలమనేరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బాలాజీ నాయుడు, వైస్ ఎంపీపీ చెంగల్రాయప్ప, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తదితరులు కార్యక్రమానికి హాజరైయ్యారు.


పెద్దపంజాణి : నిడిగుంట గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సులోచన, తదితరులు

## ఆకస్మిక తనిఖీలు చేపట్టిన డీఎస్పీ

**పలమనేరు, న్యూస్‌టుడే:** నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడుపుతున్న వారిపై పోలీసులు కొరడా ఝులిపించారు. కల్లుపల్లె దగ్గర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందిన సంఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పలమనేరు, గంగవరం మండలాల పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎక్కువ మంది ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ చౌడేశ్వరి ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.




**పలమనేరు**

| | |
|---|---|
| **మంజునాథ:** | 2 కంట్రీస్ |
| **రంగమహల్:** | హలో |
| **పద్మశ్రీ:** | ఎంసీఏ |
| **వి.వి.మహల్:** | ఒక్క క్షణం |

# పీలేరు

## వాటర్‌షెడ్ సిబ్బందిపై ఫిర్యాదు

**యంవీపల్లె (కంభంవారిపల్లె), న్యూస్‌టుడే :** మండలంలోని యంవీపల్లెలో మంగళవారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో వాటర్‌షెడ్ సిబ్బందిపై వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు వెంకట్రమణారెడ్డి, కాటమరెడ్డి, చంద్రయ్య ఫిర్యాదు చేశారు. తమకు తెలియకుండానే పనులు మంజూరు చేసి చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలో జరిగిన పనులపై తమకు సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు. ఉన్నతస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జూదరుల అరెస్టు

**గుర్రంకొండ, న్యూస్‌టుడే :** మండలంలోని టి.పసలవాండ్లపల్లె పంచాయతీ నగిరి సమీపంలో కోడిపందెం ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు రక్షకభట నిలయాధికారి బి.ప్రసాద్ చెప్పారు. పదిమందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.29,500 నగదు, 15 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



భవ్యశ్రీని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు రామచంద్ర, ఇతర ఉపాధ్యాయులు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే :** మదనపల్లెలో గత నెల 27, 28 తేదీల్లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో పీలేరు ప్రధాన ఉన్నత పాఠశాల విద్యార్థి భవ్యశ్రీ తయారుచేసిన నమూనా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర మంగళవారం తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ అండ్ కమ్యూనికేషన్స్ అంశంపై జీవశాస్త్ర ఉపాధ్యాయులు దేవేంద్రరెడ్డి మార్గదర్శకంలో భవ్యశ్రీ తయారు చేసిన ఫాగ్‌కంట్రోల్ (పొగ నియంత్రణ) నమూనా రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు భవ్యశ్రీని ఆదర్శంగా తీసుకుని నూతన పరిశోధనలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు రెడ్డిశేఖరరాజు, ప్యారూఖాన్, రమేష్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, ఓబయ్య, రేణుక, కల్యాణి అభినందించారు.



సర్పంచి హుమయూన్‌కు మహిళా శిశుదర్శిని వివరాల పత్రాలను అందచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## అంగన్‌వాడీ కార్యకర్తలు సమాజ సేవకులు


**పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే :** అంగన్‌వాడీ కార్యకర్తలు సమాజ సేవకులని పీలేరు సర్పంచి హుమయూన్ అన్నారు. మంగళవారం పీలేరు పట్టణంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తాము సేకరించిన నెలవారీ మహిళా శిశుదర్శిని పత్రాలను సర్పంచికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వపరంగా కేంద్రాలకు వస్తున్న గర్భిణుల పోషకాహార పదార్థాలు పంపిణీ అందచేయడం వల్ల ప్రతి కార్యకర్తకు గుర్తింపు వచ్చిందని అన్నారు. జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న ఆలోచనలతో అమలు చేస్తున్న 'యశోద' కార్యక్రమంలో ప్రతిఒక్కరూ చేరి బోధనపై ప్రావీణ్యం పొందాలని సూచించారు. కార్యక్రమంలో పీలేరు కార్యదర్శి వరప్రసాద్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు పురం రామ్మూర్తి, వార్డు సభ్యులు పోలిశెట్టి సురేంద్ర, పారిశుద్ధ విభాగం అధికారి రవికుమార్, అంగన్‌వాడీ కార్యకర్తల జిల్లా నాయకురాలు చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం ఇలాకా .. పథకాలు ఇలాగ..!

### పట్టించుకోని ప్రభుత్వం.. ప్రజాప్రతినిధులు

**కలికిరి, న్యూస్‌టుడే :** మాజీ సీఎం ఇలాకా కలికిరిలో మంజూరైన వివిధ ప్రగతి పథకాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. ఈ పథకాలను 2013లో అప్పటి ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా వ్యవహరించిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి నిధులు మంజూరు చేస్తూ శంకుస్థాపనలు చేశారు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధికారం మారడంతో ఆయన మంజూరు చేసిన ప్రగతి పథకాలు కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికార తెదేపాలో కొనసాగుతున్న నియోజకవర్గ పార్టీ నేతలు పట్టించుకోలేదు. మాజీ సీఎం సోదరుడు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఇటీవల అధికార తెదేపాలో చేరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తుండటంతో నియోజకవర్గానికి మంజూరై శంకుస్థాపనలకే పరిమితమైన అభివృద్ధి పనులు పూర్తిచేసే అవకాశంపై ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

కలికిరిలో ఉన్న వంద పడకల ఆసుపత్రి శిలాఫలకానికే పరిమితమైంది. స్థానికంగా ఉన్న కమ్యూనిటీ వైద్యశాలను వంద పడకల ఆసుపత్రి స్థాయికి పెంచి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రిగా వ్యవహరించిన నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి సంకల్పించారు. ఈ క్రమంలో వంద పడకల ఆసుపత్రిని 2013 మే నెల 27వ తేదీన రూ.21.40 కోట్ల అంచనాలతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తరువాత ఇప్పటివరకు వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఊసే లేకుండాపోయింది. దీంతో మెరుగైన వైద్యసేవలు అందుతాయన్న ఆశలు పెట్టుకున్న కలికిరి మండల, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి శిలాఫలకానికే పరిమితమైన వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది.




గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువకులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కలికిరిలో 2013 మే నెల 27వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రూ.782 లక్షల అంచనాలతో నాక్ శిక్షణ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏడాదిలోపు భవన సముదాయం కల్పించి మెరుగైన వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వాలనే ఆశయంతో ప్రారంభించిన భవన సముదాయ పనులు ప్రారంభ దశలోనే ఆగిపోయాయి. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో ప్రారంభమైన నాక్ శిక్షణ కేంద్రానికి కలికిరి జేఎన్‌టీయూ కళాశాల సమీపంలో 2 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వం భవన నిర్మాణం కోసం మంజూరు చేసిన నిధుల విడుదలలో జాప్యం కారణంగా గుత్తేదారు పనులను అర్ధాంతరంగా ఆపేశాడు. ఈ క్రమంలో ప్రభుత్వం మారి తెలుగుదేశం అధికారంలోకి రావడంతో నాక్ కేంద్రం ఇతర ప్రాంతాలకు తరలించారు. దీంతో ఈ కేంద్రానికి కేటాయించిన స్థలంలో చేపట్టిన పనులు పిల్లర్లకే పరిమితమై వృథా ప్రయాసకు సాక్ష్యంగా మిగిలాయి.




కలికిరి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శాఖ ఆధ్వర్యంలో హరిత హోటల్ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో 2013 మే నెల 27న అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మంజూరు చేయించారు. రూ.400 లక్షల అంచనాలతో పర్యాటక అభివృద్ధికి పాటుపడాలన్న ఆశయంతో శంకుస్థాపన చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో నిధులు విడుదల కాలేదు. దీంతో కలికిరి ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి సాధించే అవకాశం లేకుండాపోయింది.




పీలేరు నియోజకవర్గంలో పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఆశయంతో కలికిరికి సమీపంలోని తాటిగుంటపాలెం వద్ద పశువిజ్ఞాన రైతుశిక్షణ కేంద్రం అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేయించారు. ఈ మేరకు 2013 మే నెల 27న రూ.700 లక్షల నిధులతో శిక్షణ కేంద్రం ఏర్పాటుకు శిలాఫలకం వేశారు. పశువిజ్ఞాన రైతుశిక్షణ కేంద్రం పనులు ప్రారంభంలో జాప్యం జరుగుతూ వచ్చింది. ప్రభుత్వం మారడంతో నిధులు విడుదలలో ఆలస్యం చోటుచేసుకుని ఆ కేంద్రం శిలాఫలకానికే పరిమితమైంది. దీంతో రైతులకు పశువిజ్ఞానం అందించాలన్న సదాశయం నీరుగారింది.



## శైలజకు సావిత్రిబాయి పూలే అవార్డు



**పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే :** సావిత్రిబాయి పూలే అవార్డుకు పీలేరు భవిత పాఠశాల (దివ్యాంగుల పాఠశాల) ఉపాధ్యాయురాలు శైలజ ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా రాజీవ్ విద్యామిషన్ నుంచి మంగళవారం శైలజకు సమాచారం అందింది. సావిత్రిబాయి పూలే జయంతి రోజున ఈ పురస్కారం అందచేయనున్నారు. పీలేరు భవిత కేంద్రం నిర్వహణ, పిల్లలను చేర్పించడం, సామాజిక కార్యక్రమాల అమలు, దాతల నుంచి వితరణ సేకరణలో శైలజ చూపిన చొరవకు గుర్తింపుగా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. జిల్లాలోని సహితవిద్యలో పనిచేస్తున్న 162 మంది ఉపాధ్యాయుల్లో శైలజ ఒక్కరే ఈ అవార్డుకు ఎంపికైనట్లు రాజీవ్ విద్యామిషన్ సహితవిద్య జిల్లా సమన్వయకర్త శ్రీనివాసులు తెలిపారు.



కలికిరి మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినులతో ఉపాధ్యాయ బృందం

## క్రీడావిజేతలకు అభినందనలు

**కలికిరి, న్యూస్‌టుడే :** విశాఖపట్నం జిల్లా సింహాచలం పాఠశాల కేంద్రంగా గతనెల 27న జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలు, స్పోర్ట్స్‌లో విజయం సాధించిన కలికిరి మహాత్మాజ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడాకారిణులకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, సీనియర్ అధ్యాపకుడు సోముశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు విమల మంగళవారం అభినందించారు. బాలికల విభాగంలో జరిగిన 1500 మీటర్ల, 800 మీటర్ల పరుగుపందెంలో రాష్ట్రస్థాయిలో 9వ తరగతికి చెందిన శిరీష ప్రథమస్థానం సాధించింది. 16 ఎల్బీ షాట్‌పుట్ విభాగంలో 9వ తరగతికి చెందిన శ్రీప్రియ రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. డిస్క్‌త్రో, జావెలిన్‌త్రో విభాగంలో 9వ తరగతికి చెందిన శ్రావణి రాష్ట్రస్థాయిలో రెండోస్థానం సాధించింది. కబడ్డీ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. వీటితోపాటు రాష్ట్రస్థాయిలో మహిళా విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కూడా కలికిరి బాలికల గురుకుల పాఠశాల కైవసం చేసుకుందని పేర్కొన్నారు.




**పీలేరు**

| | |
|---|---|
| షుకూర్: | ఎంసీఏ |
| అజంతా: | ఒక్క క్షణం |
| ఎస్వీమహల్: | హలో |
| ఎస్వీడీలక్స్: | టూ కంట్రీస్ |

**కలికిరి**

| | |
|---|---|
| విష్ణు: | టూ కంట్రీస్ |
| ప్రసాద్: | ఎంసీఏ |

**మదనపల్లె**

| | |
|---|---|
| ఎఎస్ఆర్: | ఎంసీఏ |
| సిద్ధార్థ: | హలో |
| శ్రీకృష్ణా: | 2 కంట్రీస్ |
| సాయిచిత్ర: | ఒక్క క్షణం |
| సునీల్: | జుమాంజి |
| మినీసిద్ధార్థ: | టైగర్ జిందగి హై |
| ఎంఎస్ఆర్: | ప్రాజెక్ట్ 2 |
| రవి: | ఎంసీఏ |

## అభిమానం చాటుకున్నారు..

**వాల్మీకిపురం, న్యూస్‌టుడే :** మండలంలో మంగళవారం జరిగిన వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం అయింది. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చుతూ డప్పులు, మంగళ వాయిద్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఆయనకు స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు రకరకాల పుష్పాలతో.. మంగళ హారతులతో సాదరంగా ఆహ్వానించారు. ప్రజల సమస్యలను వింటూ, వినతిపత్రాలు స్వీకరిస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే చింతల అభిమానులు చింతల, పెద్దరెడ్డి పేర్లతో ముద్రించిన టీషర్టు ధరించి జగన్ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దాదాపు 350 స్వాగత బ్యానర్లు రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసి స్వాగతం పలికారు. కిలోమీటరు మేర జాతీయ రహదారిపై పూలను పరిచి ఆహ్వానించారు. పాదయాత్రను డ్రోన్‌ల సహాయంతో చిత్రీకరించారు.



చిన్న పిల్లాడిని ఎత్తుకున్న జగన్

### నేడు కలికిరికి జగన్ రాక

**కలికిరి గ్రామీణ :** వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర బుధవారం కలికిరికి చేరుకుంటుందని ఆ పార్టీ మండల కన్వీనరు చింతల రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వాల్మీకిపురం మండలం చింతపర్తి నుంచి గండబోయనపల్లె, టేకలకోన మీదుగా కలికిరికి చేరుకుంటుందని తెలిపారు. మధ్యాహ్నం కలికిరి నాలుగురోడ్ల కూడలిలో జరగనున్న బహిరంగ సభలో జగన్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని అన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.



పూలతో స్వాగతం పలుకుతూ జగన్ కోసం వేచిఉన్న మహిళలు

## ఆంజనేయస్వామికి ఘనంగా పూజలు

**యర్రమరెడ్డిగుట్ట (పీలేరు ఆర్‌ఎస్‌మెయిన్), న్యూస్‌టుడే :** పీలేరు పట్టణం యర్రంరెడ్డిగుట్టలో వెలసిన శ్రీఆంజనేయస్వామికి మంగళవారం పౌర్ణమి పూజలు ఆలయ అర్చకులు అశోక్‌స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం నుంచి స్వామికి అర్చనలు, అభిషేకాలు జరిపి పల్లకిలో పురవీధుల్లో ఊరేగింపు చేశారు. భక్తులకు ఆలయంలో ఉదయం అల్పాహారం ఏర్పాటుచేశారు. ఊరేగింపుగా వచ్చిన ఆంజనేయస్వామికి భక్తులు కొబ్బరికాయలు సమర్పించుకుని ఇంటిల్లిపాది సుభిక్షంగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త రత్నశేఖరరెడ్డి, పీలేరు మాజీ సర్పంచి సుజాత, సభ్యులు హరినాథ్, మార్కొండేయరెడ్డి, రమణ, రామకృష్ణ పర్యవేక్షించారు.

# పీలేరు





ఎర్రయ్యగారిపల్లె సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కలకడలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న కిశోర్‌కుమార్‌రెడ్డి, తిరుపతినాయుడు



వాల్మీకిపురం సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రమీల



తరిగొండ జన్మభూమి సభలో మాట్లాడుతున్న కిశోర్‌కుమార్‌రెడ్డి

## సంక్షేమ పథకాలకు పెద్దపీట : నల్లారి కిశోర్

**కలకడ, న్యూస్‌టుడే :** అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని తెదేపా నియోజక వర్గ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ పరిధిలోని ఎర్రయ్యగారిపల్లెలో సర్పంచి రామయ్య అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన వారందరికి పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి మరుగుదొడ్లు మంజూరు చేశారన్నారు. వైకాపా నాయకులు పాదయాత్ర పేరుతో ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అనంతరం జన్మభూమి ప్రొటోకాల్ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, ఎంపీడీవో ధనలక్ష్మి, ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు మాట్లాడారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, 59 డ్వాక్రాసంఘాలకు రూ.27.09 లక్షల వడ్డీలేని రుణాలు, ఆరుగురికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీనాథరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు, మండల ప్రత్యేకాధికారి సుభాషిణి, డీటీ నిర్మలాదేవి, ఈవోఆర్‌డీ నారాయణ, ఆర్ఐ ఖాదర్, ఏఈలు సుబ్రమణ్యం నాయుడు, ఇరగన్న, ఎంపీటీసీ ఈశ్వర, ఏవో రాజేంద్రప్రసాద్, ఏపీఎం ఖిజర్, తెదేపా నాయకులు వెంకట్రమణనాయుడు, సూర్యప్రకాశ్, వెంకటేశ్వరరావు, కాంతారావు, కృపాకర్‌రెడ్డి, రైస్‌మిల్ రమణ, కేవీరెడ్డి, ఈశ్వర, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

### సర్పంచికి సన్మానం

మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ ఎర్రయ్యగారిపల్లెలో జన్మభూమి గ్రామసభలో సర్పంచి రామయ్యను మంగళవారం సన్మానించారు. సర్పంచిగా ఆయన పంచాయతీని వోడీఎఫ్‌గా ఎంపిక చేయడానికి 224 మరుగుదొడ్లు నిర్మించారు. పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయడం, ఉపాధి హామీ పథకం నిధులతో పాటు సొంత నిధులు ఖర్చుచేసి పూడిక తీయించి అభివృద్ధి చేయడంతో ఆయన్ను శాలువా, పూలమాలలతో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనాథరెడ్డి, ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతినాయుడు, ఎంపీడీవో ధనలక్ష్మి సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు.

**తరిగొండ (గుర్రంకొండ) :** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచి లక్ష్మిదేవి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు మన ఊరికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారంటే అది జన్మభూమి ఘనత అని చెప్పవచ్చునన్నారు. రామాపురంలో ఆ గ్రామ సర్పంచి ప్రదీప్‌చంద్ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రెడ్డిరాజ, సహకారబ్యాంకు అధ్యక్షుడు మహాత్మారెడ్డి, న్యాయవాది నాగేంద్ర, తెదేపా నేతలు రెడ్డినరసింహారెడ్డి, నారాయణ, నౌషాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రత్యేకాధికారి శివప్రసాద్, తహసీల్దారు రవిచంద్రన్, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ దివాకర్‌రెడ్డి, ఏఈ సత్యం, ఏపీఓ మురళి, ఏపీఎం ప్రసాదరెడ్డి, రక్షకభట నిలయాధికారి ప్రసాద్, ఐసీడీఎస్, వెలుగు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**మేళ్లచెరువు (పీలేరు గ్రామీణ) :** పీలేరు మండలం మేళ్లచెరువులో సర్పంచి సునందన ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో తెదేపా జిల్లా కార్యదర్శి, పార్టీ అధ్యక్షుడు కేశవర్ధన్ మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, డ్వాక్రా సంఘాల మహిళల రుణాల వడ్డీ రాయితీలు, పిల్లలకు మంజూరైన ఉపకారవేతనాల మంజూరు పత్రాలను అర్హులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రెడ్డిబాషా, ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డెమ్మ, రాజగోపాల్‌నాయుడు, సుభద్రమ్మ, బాలచంద్ర, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

**నూతనకాలవ (కంభంవారిపల్లె), న్యూస్‌టుడే :** సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభ వేదికని పీలేరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోపీచంద్ అన్నారు. మండలంలోని నూతనకాలవ, యంవీపల్లె గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తోందని అన్నారు. మండలంలో ఎస్సీ, ఎస్టీ రుణాలు 153 మంజూరయ్యాయని, వాటిలో 135 మందికి రుణాలు ఇచ్చామని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ.50వేలు ప్రోత్సాహకంగా ఇస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ రాము, వ్యవసాయాధికారిణి శ్రావణి, ఉపాధి ఏపీవో అశోక్‌రెడ్డి, పశువైద్యాధికారి ప్రతాప్, సర్పంచులు రమణారెడ్డి, నీలావతమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, తెదేపా నాయకులు రమణారెడ్డి, శివారెడ్డి, సిద్ధయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**టి.సండ్రవారిపల్లె (కలికిరి గ్రామీణ) :** టి.సండ్రవారిపల్లె, మునోళ్లపల్లెలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని ఎంపీడీవో ఇందిర ప్రజలకు చదివి వినిపించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను కార్డుదారులకు అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగభూషణం రెడ్డి, జడ్పీటీసీ మాలతి, తహసీల్దారు అమరేంద్రబాబు, పార్టీ మండల కన్వీనరు నిజాముద్దీన్, జన్మభూమి కమిటీ సభ్యులు డాక్టర్ మహ్మద్‌రఫి, సర్పంచులు రసూల్‌సాబ్, పద్మావతి పాల్గొన్నారు.

**విఠలం (వాల్మీకిపురం) :** మండలంలోని విఠలం, మూగలమర్రి పంచాయతీలలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రమీల సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. తదుపరి పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర తెదేపా మాజీ మైనార్టీ కార్యదర్శి అబ్దుల్‌ఖదీం మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే తెదేపా లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ ఆజాద్, సర్పంచి ఇందు, జన్మభూమి కమిటీ సభ్యులు శేషాద్రినాయుడు, భాస్కర్‌నాయుడు, ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పీలేరులో డ్వాక్రా సంఘాలకు వడ్డీ మంజూరు పత్రాలు అందజేస్తున్న బాబురెడ్డి తదితరులు



యంవీపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోపీచంద్



టి.సండ్రవారిపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఇందిర

## తెదేపా నాయకుల సంతాపం

**గర్నిమిట్ట (కంభంవారిపల్లె), న్యూస్‌టుడే :** మండల తెదేపా నాయకుడు, ఎంపీపీ కుసుమకుమారి భర్త వెంకట్రమణనాయుడు తల్లి రెడ్డెమ్మ (80) మృతికి పలువురు తెదేపా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మండలంలోని మోటుపల్లోళ్లపల్లె పంచాయతీ గోడావారిపల్లె స్వగ్రామంలో మంగళవారం ఉదయం మృతిచెందారు. ఆమె మృతికి నియోజకవర్గ తెదేపా బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, మాజీ బాధ్యులు ఇక్బాల్‌అహ్మద్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్, నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త మల్లారపు రవిప్రకాష్, మండల తెదేపా అధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీలు నాగేశ్వరరెడ్డి, రఘురామిరెడ్డి పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు రెడ్డెమ్మ తదితరులు నివాళులు అర్పించి, సంతాపం వ్యక్తం చేశారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ

**కలకడ, న్యూస్‌టుడే :** స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్టీయూ క్యాలెండర్, డైరీలను ఎంఈవో మునీంద్రనాయక్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.వి.రమణ మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ వైవీ రమణ, మండల ఎస్టీయూ నాయకులు శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, ఖాజాపీర్, శ్రీనివాసులురెడ్డి, ఆంజనేయులు, రమణయ్య, శంకరయ్య, జీవీ రమణ, సురేష్, రాఘవులు, నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు వెంకట్రమణ

## తల్లిదండ్రులు సహకరిస్తే మంచి ఫలితాలు

**సోమల,న్యూస్‌టుడే:** విద్యార్థుల తల్లిండ్రులు సహకరిస్తే మంచి ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తామని ప్రధానోపాధ్యాయుడు వెంకట్రమణ పేర్కొన్నారు. సోమల ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు బోధిస్తున్నామని, ఇందుకు తల్లిదండ్రులు సకాలంలో పిల్లలను పంపాలని కోరారు. ఇళ్లలో టీవీ ప్రసారాలు ఆపేయడంతోపాటు, పర్యవేక్షణ పెంచాలని సూచించారు.



బ్రేకులు సక్రమంగా పడక పోవడంతో ముళ్లపొదల్లోకెళ్లిన ప్రైవేటు బస్సు

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**పుంగనూరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం వద్ద గల కౌండిన్య వంతెనపై వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సుకు బ్రేకులు సరిగ్గా పడకపోవడంతో వెనక్కి వచ్చి చెట్లలోకి దూసుకెళ్లింది. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పుంగనూరు నుంచి సుమారు 50మంది ప్రయాణికులతో కుమ్మరగుంటకు బయలుదేరిన ప్రైవేటు బస్సుకు బ్రేకు ఫెయిల్ అయ్యింది. దీంతో ఒక్కసారిగా వెనక్కి వచ్చేసిందని ప్రయాణికులు తెలిపారు. ప్రయాణికులను వేరే వాహనాల్లో గమ్యస్థానాలకు పంపించారు.

## దళితులపై దాడులను అరికట్టాలి

**సదుం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కులవివక్ష పోరాట సమితి మండల అధ్యక్షుడు శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ కర్నూలు జిల్లా రుద్రవరం మండలంలో నక్కలదిన్నె గ్రామంలో శవాన్ని ఖననం చేసే గుంత తవ్వడానికి దళితులు వెళ్లలేదనే నెపంతో అగ్రకులాలు గ్రామం నుంచి దళితులను బహిష్కరించారని గుర్తు చేశారు. ఇటీవల విశాఖపట్నం జిల్లాలో ఓ దళిత మహిళను వివస్త్రను చేసిన సంగతిని ఉదాహరించారు. దళితులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై ఆయన మండిపడ్డారు. వెంకటనారాయణ, గిరిబాబు, రమణయ్య, వెంకట్రామయ్య, రామాంజలు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం ఉత్తీర్ణత సాధిస్తాం

☛ ప్రత్యేక తరగతులతో పురోగతి ☛ 'న్యూస్‌టుడే'తో డిప్యూటీ డీఈవో ప్రేమలత

ముఖాముఖి



**పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే :** పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతకు చర్యలు తీసుకుంటున్నాం. గత ఏడాది 73శాతం ఉత్తీర్ణత నమోదుకాగా ఈ ఏడాది నూరుశాతానికి చేరుకోవడానికి కృషి చేస్తున్నాం. ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడతాం. మదనపల్లె డివిజన్‌లో మొత్తం 127 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అందులో ఈ ఏడాది 9,065 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. వారిలో 632 మంది విద్యార్థులు 10-10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేసి ఆ మేరకు అమలు చేస్తున్నాం. ఆమె 'న్యూస్‌టుడే'తో పలు అంశాలపై మాట్లాడారు.

**ప్రశ్న :** ఈ ఏడాది జరగబోయే పదోతరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం.. 10-10 జీపీఏ పెంచుతామని అంటున్నారు. నూతన వ్యూహం ఏమిటి..?

**జవాబు :** విద్యార్థులను మూడు గ్రూపులుగా విభజించి చదివిస్తున్నాం. 427మంది విద్యార్థులు డి.గ్రేడ్‌లో ఉన్నట్లు గుర్తించాం. వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ తీసుకుని మరింత ఉన్నత గ్రేడ్‌కు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. అదే తరహాలోనే కిందిస్థాయి గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులను ఆ పైస్థాయికి తీసుకువచ్చే చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా ఆంగ్లం, భౌతికశాస్త్రం, గణితం, సబ్జెక్టుల్లో విద్యార్థులు వెనుకంజలో ఉన్నారు. అందువల్ల ఆ సబ్జెక్టులపైనే దృష్టి సారించాం.

**ప్రశ్న :** గత ఏడాది తక్కువ శాతం ఫలితాలు వచ్చిన పాఠశాలలు గుర్తించారా..?

**జవాబు :**డివిజన్‌లో దాదాపు అన్ని పాఠశాలల్లోను సిలబస్ పూర్తి చేశారు. వనమలదిన్నె, అడవినాథునికుంట, గూడూరుపల్లె, ఈడిగపల్లె ఉన్నత పాఠశాలల్లో గత ఏడాది ఫలితాలు అట్టడుగున ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులపై మరింత దృష్టిపెట్టి చదివిస్తున్నారు. ఉపాధ్యాయులకు సైతం శిక్షణ తరగతులు నిర్వహించి వారిలో బోధన నైపుణ్యం పెంపునకు కృషిచేశాం. ఈ నెల నుంచే పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా పౌష్టికాహారం అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

**ప్రశ్న :** పలు పాఠశాలల్లో మౌలిక వసతులు లేనందున విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి..

**జవాబు :**డివిజన్‌లో పలు ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. జాప్యం చేయకుండా పనులు చేసేలా ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడతాం. డీఈవో కొత్త సూత్రాల కార్యక్రమం ప్రవేశపెట్టారు. దీనికింద అన్ని పాఠశాలలను సందర్శించి అక్కడ విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల వసతి ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. క్రీడలకు అనువుగా ఆటస్థలాలు అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాం.

**ప్రశ్న :** డ్రాపవుట్స్‌ను తిరిగి బడిలో చేర్పించారు కదా.. ఫలితాలెలా ఉన్నాయి..?

**జవాబు :** డివిజన్లో ఆరు నుంచి పదోతరగతి వరకు డ్రాపవుట్స్‌ను గుర్తించాం. వీరందరికి తిరిగి పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నాం. విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపునకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి.



మీర్జేపల్లె గ్రామంలో అధ్వానంగా ఉన్న వీధి



మద్దనపల్లెలో కంపుకొడుతున్న మురుగు

## పడకేసిన పారిశుద్ధ్యం

● రోగాల బారిన జనం
● పట్టించుకోని అధికారులు

**వనమలదిన్నె (పుంగనూరు గ్రామీణ), న్యూస్‌టుడే :** మండలంలోని పలు పంచాయతీల్లో పారిశుద్ధ్యం పడకేసింది. రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తోంది. అటు అధికారులు గాని, ఇటు పంచాయతీ ప్రతినిధులు కాని పటించుకోవడం లేదు. మండలంలోని వనమలదిన్నె పంచాయతీ మీర్జేపల్లె ఎస్సీ కాలనీలో మురుగుకాలువలు, రోడ్లుఅధ్వానంగా ఉన్నాయి. అలాగే మాగాండ్లపల్లె పంచాయతీ మద్దనపల్లెలో మురుగు కాలువలు పూడిపోయి వ్యర్థాలు రోడ్డుపైనే ప్రవహిస్తున్నాయి. పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించాల్సిన అవసరం ఉంది.

## నేడు హుండీ కానుకల లెక్కింపు

**పుంగనూరు, న్యూస్‌టుడే:** స్థానిక కాశీవిశ్వేశ్వరస్వామి, కళ్యాణ వెంకటరమణస్వామి ఆలయాల హుండీ కానుకల లెక్కింపు బుధవారం ఆయా ఆలయాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఏకాంబరం ఓ ప్రకటనలో తెలపారు. ఉదయం 10గంటలకు నిర్వహించే ఈ హుండీ కానుకల లెక్కింపులో ధర్మకర్తలు, అర్చకులు, దేవాదాయశాఖ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.



రొంపిచెర్ల ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణలో ఎస్టీయూ సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు.

## ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

**రొంపిచెర్ల, న్యూస్‌టుడే :** మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో రాష్ట్ర ఎస్టీయూ సంఘం డైరీని ఎంఈవో చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు అమరానాయక్, వెంకట్రామయ్య, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీరెడ్డి, జిల్లా సభ్యులు లోకనాథరెడ్డి, రమేష్, రమాపతి, మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 4 నుంచి సదుంలో ప్రజాసంకల్పయాత్ర

**సదుం, న్యూస్‌టుడే:** మండలంలో ఈనెల 4నుంచి వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ప్రారంభమవుతుందని జడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని 79-ఏ చింతమాకుల పల్లెలో పాదయాత్ర ప్రారంభమై పాలమంద, పెద్దూరు, చెరువు ముందరపల్లె, కంభంవారిపల్లె గ్రామంలో కొనసాగుతుందని తెలిపారు. రెడ్డివారిపల్లె సమీపంలో రాత్రి బసచేసి 5న ఉదయం తిరిగి రెడ్డివారిపల్లె మీదుగా సదుంకు చేరుకుంటారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జగన్ భారీ బహిరంగసభలో ప్రసంగిస్తారని ఆయన వివరించారు. అక్కడ్నుంచి భట్టువారిపల్లె, గొడ్లవారిపల్లె, బూరగమంద క్రాస్ రోడ్డు మీదుగా కల్లూరుకు వెళ్లనున్నట్లు చెప్పారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**పీలేరు ఆర్ఎస్ మెయిన్, న్యూస్‌టుడే :** మదనపల్లెలో గత నెల 27, 28 తేదీల్లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో పీలేరు ప్రధాన ఉన్నత పాఠశాల విద్యార్థి భవ్యశ్రీ తయారుచేసిన నమూనా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర మంగళవారం తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ అండ్ కమ్యూనికేషన్స్ అంశంపై జీవశాస్త్ర ఉపాధ్యాయులు దేవేంద్రరెడ్డి మార్గదర్శకంలో భవ్యశ్రీ తయారు చేసిన ఫాగ్‌కంట్రోల్ (పొగ నియంత్రణ) నమూనా రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు భవ్యశ్రీని ఆదర్శంగా తీసుకుని నూతన పరిశోధనలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు రెడ్డిశేఖరరాజు, ప్యారూఖాన్, రమేష్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, ఓబయ్య, రేణుక, కల్యాణి అభినందించారు.

## కనువిందుగా విరిసిన రంగోళీలు

### పోటీలకు వంద మంది మహిళలు హాజరు

**పులిచెర్ల (కల్లూరు), న్యూస్‌టుడే :** పులిచెర్ల నాలుగు రోడ్ల కూడలి సమీపంలోని రైల్వే స్టేషన్ ప్రధానమార్గంలో మంగళవారం ముగ్గుల పోటీలను కనులవిందుగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంతూర్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగ్గా.. వంద మంది మహిళలు హాజరయ్యారు. మొదటి విజేతగా పులిచెర్లకు చెందిన పద్మావతి, రెండో బహుమతి శాంతి, మూడో బహుమతి గౌరి గెల్చుకున్నారు. విజేతలకు రూ.20 వేల నగదును ఎంపీపీ మురళీధర్, మండల వైకాపా అధ్యక్షుడు మురళీమోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సంతూర్ ఏఎస్ఎం లక్ష్మీనరసయ్య, ఎస్వోలు గోవిందు, వంశీ, డీలరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.




విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎంపీపీ మురళీధర్, మండల వైకాపా అధ్యక్షుడు మురళీమోహన్‌రెడ్డి

## భక్తి శ్రద్ధలతో పౌర్ణమి పూజలు

**పుంగనూరు, న్యూస్‌టుడే:** పౌర్ణమి సందర్భంగా మంగళవారం పట్టణంలో, గ్రామీణ మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కల్యాణ వెంకటరమణస్వామి ఆలయ ఆవరణలోని సత్యనారాయణస్వామి ఉపాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కొత్తఇండ్లులో గల షిర్డీసాయిబాబా ఆలయంలో సాయిబాబా, వినాయకుడు, సుబ్రమణ్యస్వామిలకు ప్రత్యేక అలంకరణలు, పూజలు చేపట్టారు. భోగనంజుండేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని, కట్టమీద, 50 రాళ్ల మొరవ వద్ద గల ఆలయాల్లో, చదళ్ల, గొల్లపల్లె, భగత్ సింగ్ కాలనీ, అరవపల్లె, పూజగానిపల్లె, సుగాలిమిట్ట తదితర ప్రాంతాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో పౌర్ణమి పూజలు చేపట్టారు.



ప్రత్యేక అలంకారంలో సత్యనారాయణస్వామి

## కరాటేలో పుంగనూరు విద్యార్థుల ప్రతిభ

**పుంగనూరు, న్యూస్‌టుడే:** పట్టణానికి చెందిన విద్యార్థులు ముంబాయిలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పుంగనూరు విద్యార్థులు ప్రతిభ చాటారని కరాటే మాస్టరు సదాశివ తెలిపారు. గత నెల 30, 31 తేదీల్లో అఖిల భారత కరాటే సంఘం ఆధ్వర్యంలో 29వ జాతీయ క్రీడలను నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన వారు పాల్గొనగా పుంగనూరుకు చెందిన విద్యార్థులు కటా, కుమితే విభాగాల్లో ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో పాల్గొన్న అనిత్ స్వర్ణ, కాంస్యం; తేజస్ కుమార్ వెండి, వేద అభిషేక్ స్వర్ణ, కాంస్యం, రెడ్డిదీక్షిత్ కాంస్య పతకాలు గెల్చుకున్నారు. విద్యార్థులను కరాటే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.రామచంద్ర, పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.



కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులతో కరాటే సంఘం నేతలు, మాస్టర్లు

# పుంగనూరు



తిమ్మానాయనపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు

**తిమ్మానాయనపల్లె (సదుం) :** ప్రభుత్వపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు పేర్కొన్నారు. మండలంలోని తిమ్మానాయనపల్లె, అమ్మగారిపల్లె పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను అర్జీదారులకు అందించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమలో ఎంపీడీవో దేవేంద్రబాబు, తహసీల్దార్ హనుమాన్‌నాయక్, ఏవో మాధవి, ఎంఈవో శ్రీరాములు, డీఈ ఓబన్న, వెలుగు ఏపీఎం సురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సంక్షేమపథకాలు అందించడమే
# తెదేపా ధ్యేయం : మంత్రి



ఉప్పరపల్లె గ్రామసభలో ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి అమరనాథ రెడ్డి

**ఉప్పరపల్లె (సోమల), న్యూస్‌టుడే :** అర్హులైనవారందరికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన కొనసాగిస్తున్నారని పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 81. ఉప్పరపల్లె పంచాయతీలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ హారతి పట్టారు. తొలుత మంత్రి విద్యార్థులు ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను, వైద్యశాఖ, అంగన్‌వాడీ, ఏపీఎంఐపీ వారు ఏర్పాటుచేసిన ప్రదర్శనలను తిలకించారు. తర్వాత వెలుగుమండల సమాఖ్యకు ప్రభుత్వం మంజూరుచేసిన ట్రాక్టర్‌ను నడిపి ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనివాసులు జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. దివ్యాంగులు, ఇతర బాధితులు తమ సమస్యలను మంత్రికి విన్నవించుకోగా ఆయన సానుకూలంగా స్పందించి వీరి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పుంగనూరు నియోజవర్గ బాధ్యుడు వెంకట్రమణరాజు మాట్లాడారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు రమేష్‌నాయుడు స్థానిక సమస్యలపై మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు పులిపర్తి నాని, నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనాథరెడ్డి, ఎంపీపీ కళావతమ్మ, జడ్పీటీసీ విమల, పార్టీ నాయకులు మధుసూదన్‌నాయుడు, యదుశేఖర్ నాయుడు, ఉమాపతినాయుడు, సుబ్రమణ్యంనాయుడు, సురేష్, సాంబయ్య, శ్రీనివాసులునాయుడు, హరిప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా నంజంపేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉదయం, పొదలకుంటపల్లెలో మధ్యాహ్నం జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

**మేలుపట్ల (పుంగనూరు) :** పుంగనూరు పురపాలకలోని మేలుపట్లలో నిర్వహించిన జన్మభూమి మాఊరు అయిదోవిడత సభలో నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వెంకట్రమణరాజు మాట్లాడారు. ప్రజలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. సమావేశంలో కమిషనరు లోకేశ్వరవర్మ, నేతలు అధికారులు రామకృష్ణంరాజు, ఖలీల్‌అహ్మద్, దేశాది ప్రకాష్, శ్రీకాంత్, నందీశ్వర్, రమణ, కేశవమూర్తి, కృష్ణారావు, పాల్గొన్నారు. నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ఎన్. శ్రీనాథరెడ్డి మండలంలోని చంద్రమాకులపల్లెలో గ్రామసభలు ప్రారంభించారు. విద్యార్థులకు డీఆర్‌డీఏ ద్వారా మంజూరైన ఉపకారవేతనాలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ద్వారా గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు మాధవరాజు, ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

**బోడ్రెడ్డిగారిపల్లె (కల్లూరు) :** మండలంలోని చల్లావారిపల్లె, మతుకువారిపల్లె, ఆవులపెద్దిరెడ్డిగారిపల్లెలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో తెదేపా నాయకులు రామనాథంనాయుడు, ధనుంజయనాయుడు, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు. ఆవులపెద్దిరెడ్డిగారిపల్లె తారురోడ్డు నిర్మాణానికి రూ. కోటి మంజూరు అయ్యేందుకు కృషిచేసిన రామనాథంనాయుడుకు బోడ్రెడ్డిగారిపల్లె సర్పంచి వెంకటాద్రినాయుడు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో డీపీవో ప్రభాకర్‌రావు, మండల ప్రత్యేకాధికారి రాజశేఖర్, తహసీల్దారు లక్ష్మీనరసయ్య, ఎంపీడీవో సౌభాగ్యం, తెదేపా నాయకులు కృష్ణమూర్తినాయుడు, ములంగి వెంకటరమణ, ఆనందనాయుడు, శ్రీనివాసులురెడ్డి, గోవిందయ్య, సుదర్శన్‌నాయుడు, రామకృష్ణమనాయుడు పాల్గొన్నారు.

**రొంపిచెర్ల :** మండలంలోని బండక్రిందపల్లె గ్రామసభలో ఎంపీపీ చల్లా ప్రేమలత పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి రవీంద్రబాబు, తహసీల్దారు వెంకటకృష్ణుడు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాలక్ష్మీ, వైద్యాధికారి డా. రాజా, వ్యవసాయాధికారి సూర్యప్రకాష్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం స్వర్ణలత, జన్మభూమి కమిటీ సభ్యులు మదనారెడ్డి, వెంకట్రమణారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ రమణ పాల్గొన్నారు.

**ఎ.కొత్తకోట (చౌడేపల్లె) :** మండలంలోని ఎ. కొత్తకోటలో మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. గ్రామసభకు అధికారులందరూ చేరుకోవడానికి ఒకే వాహనం ఏర్పాటు చేయడంతో రెండు మూడు పర్యాయాలుగా ఆ వాహనం అధికారులను చేరవేసింది. ఫలితంగా 10గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రామసభ 11గంటలకు ప్రారంభమైంది. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, యువ నేత ప్రదీప్‌రాజు గ్రామసభ ప్రారంభించారు. ఆయా శాఖల అధికారులు సాధించిన ప్రగతిని వివరించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంకుతోటపల్లె అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో కూరగాయల మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచి మయూరి, తహసీల్దారు భాగ్యలత, ఎంపీడీవో శంకరయ్య, ఏవో మోహన్‌కుమార్, వైద్యాధికారి నిరంజన్, ఏపీవో శివశంకర్, ఏఈ విశ్వనాథరెడ్డి, ఎంఈవో కేశవరెడ్డి, పాల్గొన్నారు.



పురపాలకలోని మేలుపట్ల గ్రామసభలో మాట్లాడుతున్న వెంకట్రమణరాజు



చంద్రమాకులపల్లెలో ఉపకారవేతనాల మంజూరుపత్రాలను అందిస్తున్న ఎన్.శ్రీనాథరెడ్డి




### పుంగనూరు

| | |
|---|---|
| **గోకుల్:** | హలో |
| **ఎంఎస్ఆర్:** | ఒక్క క్షణం |
| **తాజ్‌మహల్:** | ఎంసీఏ |
| **వెంకటేశ్వర:** | 2 కంట్రీస్ |

### మదనపల్లె

| | |
|---|---|
| **ఎఎస్ఆర్:** | ఎంసీఏ |
| **సిద్ధార్థ:** | హలో |
| **శ్రీకృష్ణా:** | 2 కంట్రీస్ |
| **సాయిచిత్ర:** | ఒక్క క్షణం |
| **సునీల్:** | జుమాంజి |
| **మినీసిద్ధార్థ :** | టైగర్ జిందగి హై |
| **ఎంఎస్ఆర్:** | ప్రాజెక్ట్ 2 |
| **రవి:** | ఎంసీఏ |

## అయ్యప్ప స్వామిసేవలో రాయచోటి ఎమ్మెల్యే

**యర్రాతివారిపల్లె (సదుం), న్యూస్‌టుడే:** మండలంలోని అయ్యప్పస్వామి ఆలయాన్ని మంగళవారం రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి శేషవస్త్రాన్ని అర్చకులు బహూకరించారు. అనంతరం వైకాపా తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డిలతో జగన్‌మోహన్‌రెడ్డి మండల పర్యటనపై చర్చించారు.



ద్వారకనాథరెడ్డి, జడ్పీమాజీఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డిలతో చర్చిస్తున్న రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



## పురవీధుల్లో అయ్యప్ప ఊరేగింపు

**పుంగనూరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని కోనేరు దగ్గర గల అయ్యప్పస్వామి ఆలయం నుంచి మంగళవారం మధ్యాహ్నం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. సాధారణంగా అంబలం, ఇతరత్రా పూజలు ఆలయంలోనే నిర్వహించే వారు. ఈ దఫా అయ్యప్ప విగ్రహాన్ని రథంపై అధిరోహింపజేసి, కేరళ వాయిద్యాల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. పట్టణంలోని అయ్యప్ప భక్తులే గాకుండా పరిసర గ్రామాలకు చెందిన వారు అధిక సంఖ్యలో తరలిరావడంతో ప్రధాన వీధులు కళకళలాడాయి. అయ్యప్పస్వాములు భజన పాటలతో అలరించారు.



కేరళ వాయిద్యాలతో చేపట్టిన అయ్యప్ప స్వామి ఊరేగింపు

**అర్ధగిరిలో ఈనాడు:** తవణంపల్లి;**ఉదయం:** 5.00-5.30 - సుప్రభాతసేవ, అలంకారం;5.30-7.00 - దర్శనం;7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం;9.00-10.00 - అభిషేకం; 10.00-11.30 - దర్శనం;11.30-12.00 - ఆకుపూజ;**మధ్యాహ్నం:**12.00-12.30 - వడమాలసేవ, నైవేద్యం;12.30-1.15 - దర్శనం;1.15-1.45 - విరామం;1.45-3.30 - దర్శనం;3.30-4.00 - సహస్రనామార్చన;**సాయంత్రం:**4.00-5.00 - దర్శనం;5.00-5.30 - ఆకుపూజ;5.30-7.00 - దర్శనం;రాత్రి:7.00-7.30 - నైవేద్యం;7.30-9.00 - దర్శనం. **-న్యూస్‌టుడే, తవణంపల్లె**

# పూతలపట్టు

## నేడు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**యాదమరి, న్యూస్‌టుడే:** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని యాదమరిలో బుధవారం సాయంత్రం మహిళా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కనకాచారి, హరికృష్ణారెడ్డి తెలిపారు. యాదమరి ఉన్నత పాఠశాలలో సాయంత్రం 3 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు చెప్పారు.

# సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు




**పూతలపట్టు: జన్మభూమి-మాఊరులో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

**పాటూరు(పూతలపట్టు), న్యూస్‌టుడే:** ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా.. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లోకే వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపీ వీణ అన్నారు. మంగళవారం అయ్యప్పగారిపల్లి, పాటూరు, ఎరజెరువుపల్లెలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. పాటూరులో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలు నేడు సిమెంటు రోడ్లతో కళకళలాడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని వివరించారు. ముందుగా జన్మభూమిలో ప్రజలతో కలిసి ఎంపీపీతోపాటు జడ్పీటీసీ సభ్యురాలు వనజ, ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈవో కృష్ణారెడ్డి తదితరులు ప్రతిజ్ఞ చేశారు. ప్రజల నుంచి శాఖల వారీగా వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దొరబాబు, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, సహకార సంఘం అధ్యక్షుడు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

### యాదమరిలో...

**కొలనాంపల్లె (యాదమరి), న్యూస్‌టుడే:** ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ పోతుల సునీత చెప్పారు. మంగళవారం మండలంలో 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలు తెల్లరాళ్లపల్లె, 155కమ్మపల్లె, బోదగుట్టపల్లె పంచాయతీల పరిధిలో జరిగాయి. బోదగుట్టపల్లె గ్రామపంచాయతీ కొలనాంపల్లెలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్సీ పోతుల సునీత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర విభజనతో తీరని అన్యాయం జరిగినా.. మొక్కవోని దీక్షతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులకు పక్కా గృహాలకు ఇంటి పట్టాలు, కొత్త రేషన్‌కార్డులు, నూతన పింఛన్లను మంజూరు చేశారు. తెల్లరాళ్లపల్లెలో జరిగిన గ్రామసభలో పింఛన్ల కోసం పలువురు అధికారులను నిలదీశారు. కుప్పూరు గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని మహిళలు కోరారు. జడ్పీ సీఈవో, ప్రత్యేక అధికారి తుకారాం, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి లలితకుమారి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో పారిజాతం, తహసీల్దారు రెడ్డప్ప, వల్లేరు అమరనాధనాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు చాందిని, బోదగుట్టపల్లె సర్పంచి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు నాలుగు గ్రామాల్లో....

**తవణంపల్లె, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. గోవిందరెడ్డిపల్లె పంచాయతీలో గాజులపల్లిలోని పంచాయతీ భవనం వద్ద ఉదయం 9.00 గంటలకు, కట్టకిందపల్లె పంచాయతీలో పంచాయతీ భవనం వద్ద 10.45 గంటలకు, మాదవరం పంచాయతీలో పాల కేంద్రం వద్ద 2.30 గంటలకు, మల్లకుంట పంచాయతీలో కృష్ణాపురంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద 4.00 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు.

### ఐరాలలో...

**చినకాంపల్లె(ఐరాల), న్యూస్‌టుడే:** జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున కాణిపాకం, చినకాంపల్లె, వజ్రాంపల్లెల్లో గ్రామ సభలు నిర్వహించారు. కాణిపాకం గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో... జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పూతలపట్టు తెదేపా బాధ్యురాలు లలితకుమారి, మండల జడ్పీటీసీ సభ్యురాలు ముల్లుగూరి లత, ఎంపీపీ శాంతమ్మ, మండల తెదేపా అధ్యక్షుడు గిరిధర్‌బాబు, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వీడీటీ హరిబాబునాయుడు, వైస్ ఎంపీపీ ధనుంజయనాయుడు, మండల ప్రత్యేకాధికారి మురళీధరమూర్తి, తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఎంపీడీవో సతీష్‌కుమార్, కాణిపాకం సర్పంచి కేశీ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### కారకాంపల్లెలో...

**కారకాంపల్లె (తవణంపల్లె), న్యూస్‌టుడే:** గ్రామస్థులందరూ కలిసి పండుగ వాతావరణంలో జన్మభూమి-మా ఊరు జరుపుకొంటున్నారని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరిప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని కారకాంపల్లె, పల్లెచెరువు, ఈచనేరి, వెంగంపల్లె పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. ఈ సందర్భంగా కారకాంపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరిప్రసాద్ మాట్లాడుతూ... మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని వివరించారు. అనంతరం తెదేపా నియోజకవర్గ బాధ్యురాలు లలితకుమారి మాట్లాడుతూ... ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో 'జన్మభూమి-మా ఊరు' నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరళకుమారి, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వరచౌదరి, వైస్ ఎంపీపీ భాస్కర్‌నాయుడు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో రవికుమార్, సర్పంచి నిర్మల తదితరులు పాల్గొన్నారు.




**బోధగుట్టపల్లెలో మహిళలకు వడ్డీ లేని రుణాల పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత**

### జిల్లేడుపల్లెలో..

**జిల్లేడుపల్లె(బంగారుపాళ్యం), న్యూస్‌టుడే:** బడుగువర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ సుచిత్ర చెప్పారు. మండలంలోని జిల్లేడుపల్లె, తంబుగానిపల్లె, మంగళపల్లె, చీకూరుపల్లెలో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశానికి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామసభలో చదివి వినిపించారు. ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించి, రోగులకు మందులు అందించారు. సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. జడ్పీ సీఈవో అర్జున్ తుకారాం, మండల ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్, తహసీల్దార్ మురళి, ఎంపీడీవో దయానంద్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు థామస్ తదితరులు పాల్గొన్నారు.



**ఐరాల: సభకు హాజరైన మహిళలు**



**ఐరాల: అర్హులకు చెక్కులు అందిస్తున్న పూతలపట్టు తెదేపా బాధ్యురాలు లలితకుమారి**



**జిల్లేడుపల్లెలో జరిగిన కార్యక్రమంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుచిత్ర**




**కారకాంపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ సప్తగిరి ప్రసాద్**



**యాదమరి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న బాలికల వాలీబాల్ పోటీలు**

## ఉత్సాహంగా పోటీలు

**యాదమరి, న్యూస్‌టుడే:** జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం యాదమరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఉదయం విద్యార్థులకు వ్యక్తృత్వపు పోటీలు జరిపారు. ఇందులో జి.దివ్య (చిన్నంపల్లె), కె.దివ్య (సంతగేటు) మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. పంచాయతీల స్థాయిలో బాలికలకు నిర్వహించిన వాలీబాల్‌పోటీల్లో పెరియంబాడి మొదటి స్థానంలో, యాదమరి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పీడీ రవి తెలిపారు. హెచ్ఎం బుషేంద్రబాబు, పీఈటీ సురేష్ తదితరులు పర్యవేక్షించారు.

## అరకొరగా.. ఆలస్యంగా..

**యాదమరి, న్యూస్‌టుడే:** సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత చర్చ, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏం కావాలి? అనే అంశాలను తెలుసుకోవడానికి వీలుగా ప్రభుత్వం ఈ జన్మభూమిలో గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతిరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యక్షంగా ప్రసారం చేయడానికి టీవీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ మండలంలో మొదటి రోజు గ్రామసభలు అరకొరగా జరిగాయి. గ్రామసభ కమిటీలను ముందస్తుగా నియమించినా పలుచోట్ల సమయపాలన పాటించలేదు. మండలంలోని కాశిరాళ్లలో 11.40 గంటలకు కేవలం ఖాళీ కుర్చీలు మాత్రమే కన్పించాయి. మండలంలో చాలా పంచాయతీల్లో సీఎం సందేశం ప్రత్యక్ష ప్రసారం కోసం టీవీలు ఏర్పాటు చేయలేదు. బోదగుట్టపల్లెలో నిర్వహించిన మండల కమిటీ గ్రామసభలోనూ సీఎం సందేశం వినిపించలేక పోయారు. టీవీ ఏర్పాటుచేసినా.. గ్రామసభ ఆలస్యంగా ప్రారంభం కావడంతో అప్పటికే ముఖ్యమంత్రి సందేశం ముగిసిపోయింది.



**కాశిరాళ్ల గ్రామంలో ఉదయం 11.40 గంటలకు ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు**

## పండుటాకుల ఆరాటం...

**యాదమరి, న్యూస్‌టుడే:** 'వృద్ధులను గ్రామసభలకు పిలిపించి వారిని ఇబ్బంది పెట్టవద్దు. పాత పింఛన్లను యథాప్రకారం వారి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలి. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు మాత్రమే గ్రామసభల్లో పంపిణీ చేయాలి.' ఈ విషయాన్ని ఇటీవల నిర్వహించిన అధికారుల సమావేశంలో జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న స్పష్టంగా చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నంగా జరుగుతోంది. మంగళవారం మండలంలోని తెల్లరాళ్లపల్లెలో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభల్లో వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేయడంతో ఒక్కసారిగా లబ్ధిదారులంతా తరలి వచ్చారు. దీంతో పంపిణీ చేయడం కష్టంగా మారింది. పుస్తకాలను వరుసక్రమంలో పెట్టి వారికి పింఛన్లు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది.



**పింఛన్ల కోసం గుమిగూడిన వృద్ధులు**

# పూతలపట్టు

## శ్మశానవాటిక భూమి హద్దులు తొలగించారని ఫిర్యాదు

**వంకరవారిపల్లె(బంగారుపాళ్యం) న్యూస్‌టుడే:** మండలంలోని వంకరవారిపల్లె శ్మశానవాటిక భూమికి హద్దులు ఏర్పాటు చేసిన సరిహద్దు రాళ్లను ఆ గ్రామానికి చెందిన ఇద్దరు తొలగించారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. మంగళవారం తహసీల్దారు మురళి, ఎస్సై నెట్టి కంఠయ్యకు ఫిర్యాదు ఇచ్చారు. గ్రామానికి శ్మశానవాటిక లేదని ఇటీవల రెవెన్యూ అధికారులకు వినతులు అందించామని గ్రామస్థులు చెప్పారు. ఈ నేపథ్యంలో మూడున్నర సెంట్ల కాలువ పోరంబోకు భూమిని శ్మశాన భూమిగా గుర్తించి రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేశారని గ్రామస్థులు వివరించారు. కానీ గ్రామానికి చెందిన ఇద్దరు రాళ్లను తొలగించారని ఆరోపించారు. ఈ విషయమై క్షేత్రస్థాయి విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు వివరించారు.



అవార్డు అందుకుంటున్న అధ్యాపకుడు ఆనంద్

## వేమూ అధ్యాపకుడికి యువ శాస్త్రవేత్త అవార్డు

**పూతలపట్టు, న్యూస్‌టుడే:** పూతలపట్టు మండలంలోని వేమూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఆర్అండ్‌డీ విభాగపు డైరెక్టర్ ఆనంద్‌కు చెన్నైకి చెందిన ఐవోఎస్ఆర్‌డీ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ సైంటిఫిక్ రీసెర్చ్ డెవలమెంట్) సంస్థ యువ శాస్త్రవేత్త అవార్డును బహూకరించినట్లు కళాశాల ఛైర్మన్ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. 42 సంవత్సరాల్లో తమ కళాశాల అధ్యాపకుడు ఈ అవార్డు అందుకోవడం హర్షణీయమని చెప్పారు. నేటి ఆధునిక సమాజంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఆటోమాటిక్ బ్రేకింగ్ సిస్టమ్ లో లేట్, లాంగ్ డ్రైవ్ అనే అంశంపై పరిశోధనలు నిర్వహించి 42వ అంతర్జాతీయ సదస్సులో అడ్వాన్స్ ఇన్ సైన్సు మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్‌లో సమర్పించి ఈ అద్భుత విజయాన్ని సాధించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కేవీఎన్‌వీఎన్ రావు, ప్రాంగణ ఎంపికలాధికారి సురేంద్రబాబు, అధ్యాపక సిబ్బంది అవార్డు గ్రహీతను అభినందించారు.


పౌర్ణమి సందర్భంగా వరదరాజస్వామి వారి ఆలయంలో జరుగుతున్న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం


పౌర్ణమి సందర్భంగా గరుడవాహనంపై ఊరేగుతున్న వరదరాజస్వామి

## కనులపండువగా పున్నమి గరుడసేవ

**కాణిపాకం, న్యూస్‌టుడే:** స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి వారి ఆలయంలో మంగళవారం పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాత్రి స్వామివారికి కనుల పండువగా పున్నమి గరుడ సేవ జరిపారు. ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా స్వామివారికి సంప్రదాయబద్ధంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ఆలయ మండపంలో భక్తుల సౌకర్యార్థం సామూహిక సత్యనారాయణ వ్రతం చేపట్టారు. ఇందులో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఆ సందర్భంగా గరుడ వాహనసేవను నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను సర్వాంగసుందరంగా అలంకరించి ఆలయ మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు చేసి, ప్రత్యేక నివేదన సమర్పించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై అధిష్ఠింపచేసి కాణిపాకం పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి వారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్లు బాలాజీనాయుడు, రమేష్, భక్తులు పాల్గొన్నారు.





## 'బావి'రు మనాల్సిందే!




పూతలపట్టు-కర్నూలు జాతీయరహదారిలోని ఎరజెరువుపల్లె గ్రామం ప్రమాదానికి స్వాగతం పలుకుతోంది. రహదారి పక్కనే పెద్ద పాడుబడ్డ బావి ఉంది. వాహనాలు ఏమాత్రం అదుపుతప్పినా పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉంది. గతంలో సుమో అదుపు తప్పి ఈ బావిలో పడటంతో ముగ్గురు మృతి చెందగా నలుగురు గాయాలపాలయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

**-ఎరజెరువుపల్లె(పూతలపట్టు), న్యూస్‌టుడే**

## విద్యార్థులకు ఆటలపై ఆసక్తి ఉండాలి

**అరగొండ (తవణంపల్లె), న్యూస్‌టుడే:** విద్యార్థులకు ఆటలపై ఆసక్తి ఉండాలని సర్పంచి రాజేశ్వరి అన్నారు. నిరంతరం విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి ఏకాగ్రత కలగాలంటే ఆటలు ఆడటం అవసరమన్నారు. గత ఏడాది నవంబరు మాసంలో పూతలపట్టు నియోజకవర్గ స్థాయిలో అరగొండ బాలుర ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందించారు. అయిదు మండలాలకు చెందిన 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో తలపడ్డారు. జూనియర్, సీనియర్ విభాగంలో అరగొండ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాలికల సీనియర్ విభాగంలో బోడబండ్ల విద్యార్థులు, జూనియర్ విభాగంలో కాణిపాకం విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి సర్పంచి రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో పీడీ సిరాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న సర్పంచి రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి

## ప్రజాసంకల్పయాత్ర జయప్రదం చేయాలి

**యాదమరి, న్యూస్‌టుడే:** వైఎస్ జగన్ చేస్తున్న ప్రజాసంకల్ప పాదయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం యాదమరిలో ఏర్పాటు చేసిన మండల వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాదయాత్ర త్వరలో పూతలపట్టు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన మూడేళ్లుగా మండలంలో వైకాపా కార్యకర్తలు విజయవంతంగా పార్టీని నడిపిస్తున్నారని.. ఇదే స్ఫూర్తితో పాదయాత్రలోనూ తమదైన ముద్ర చూపించేలా మండల నాయకులు కృషి చేయాలన్నారు. వైకాపా మండల అధ్యక్షుడు బి.ధనంజయ రెడ్డి మాట్లాడుతూ.. జగన్ పాతయాత్రకు మండలం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలిరావాలన్నారు. సమావేశంలో మండల వైస్ ఎంపీపీ శంకరనాయుడు, సర్పంచులు నాగేశ్వరరెడ్డి, మనోహర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మనోహర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అశోక్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వైకాపా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్




**చిత్తూరు**

**రాఘవా:** 2 కంట్రీస్
**విజయలక్ష్మి:** జుమాంజీ-2 (ఇ)
**గురునాథ:** హలో
**ఎం.ఎస్.ఆర్:** ఎంసీఏ
**చాణక్య:** ప్రాజెక్టు 2 (ఇ)
**దేవి:** ఒక్క క్షణం
**ఆనందా:** వెలైకారన్ (త)
**వెంకటేశ్వర:** సక్కాపోడు పోడు రాజా(త)

**కాణిపాకం**

**వినాయక:** హలో

**బంగారుపాళ్యం**

**వినాయక మహల్:** 2కంట్రీస్



అర్ధగిరికి ఆలయ ఛైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులుకు కంచాలు వితరణగా అందిస్తున్న దాత మంజునాథ

## అర్ధగిరిలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

**అర్ధగిరి (తవణంపల్లె), న్యూస్‌టుడే:** అర్ధగిరి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని రంగు రంగుల పుష్పాలు, విద్యుద్దీపాలతో కనువిందుగా అలంకరించారు. ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉదయం అయిదు గంటలకు స్వామివారికి వెన్నతో అలంకరణ, తొమ్మిది గంటలకు పంచామృతాభిషేకం, చందన అలంకరణ నిర్వహించారు. పదకొండు గంటలకు ఆలయ ప్రాంగణంలో సుదర్శన హోమం, మధ్యాహ్నం ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అభిషేకం చేశారు. రాత్రి ఏడు గంటలకు ఉత్సవ విగ్రహాలతో సంజీవరాయ పుష్కరిణి చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులకు రాత్రి సమయంలో ఆలయసిబ్బంది అన్నదానం నిర్వహించి, ఉచితంగా తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తుల సౌకర్యార్థం రాత్రంతా ఆలయ నిర్వాహకులు పండరి భజనలు, హరికథలు, వీధినాటకాలు, పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులు, ఆలయ ఇన్‌ఛార్జి ఈవో రామకృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కంచాల వితరణ

అర్ధగిరి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన సత్రంలో భోజనం చేయడానికి 250 కంచాలను బెంగళూరుకు చెందిన మంజునాథ అనే భక్తుడు వితరణగా అందించారు. దాతకు ఆలయ ఛైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి అభినందించారు. దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**కరిడివారిపల్లె(బంగారుపాళ్యం),న్యూస్‌టుడే:** మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎంఈవో నాగేశ్వరరావు చెప్పారు. మండలంలోని కరిడివారిపల్లెలో ఆయన మంగళవారం మహిళలకు చేతి వృత్తులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ నుంచి గ్రామంలో కుట్టుశిక్షణ, ఎంబ్రాయిండింగ్‌పై మూడునెలలు పాటు ఉచిత శిక్షణ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి ఉన్న మహిళలు బంగారుపాళ్యంలోని గ్రేడ్స్ సంస్థ నిర్వాహకులు శేషాద్రిని సంప్రదించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుపతినాయుడు, ప్రభాకర్, బాబు, గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



పాలమంగలం: మాట్లాడుతున్న సర్పంచి బాలసుబ్రమణ్యం

# సత్యవేడు



సత్యవేడు: డప్పుకొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ మస్తాన్

# అభివృద్ధి చూడండి.. ఆశీర్వదించండి: ఎమ్మెల్యే

## ● 'జన్మభూమి-మా ఊరు'లో వినతుల వెల్లువ

**బత్తులవల్లం (వరదయ్యపాలెం) న్యూస్‌టుడే:** సమస్యలు పరిష్కరించని ఈ మొక్కుబడి జన్మభూమిలెందుకు.. అంటూ బత్తులవలేనికి చెందిన స్థానికులు అధికారులను నిలదీశారు. మండలంలోని కారిపాకం, పులివల్లం, బత్తులవల్లంలో మంగళవారం నుంచి జన్మభూమి-మా ఊరు ప్రారంభమైంది. కారిపాకం, పులివల్లంలలో సాఫీగా జరగగా, బత్తులవల్లంలో స్థానికులు జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి అడ్డుపడ్డారు. తమ సమస్య పరిష్కరించేవరకు కార్యక్రమం జరగడానికి వీలు లేదంటూ అధికారుల నిర్లక్ష్యవైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటిపట్టాలు ఇవ్వాలని, పక్కాఇళ్లు మంజూరు చేయాలని మూడేళ్లుగా జన్మభూమిలో అధికారులకు అర్జీల ద్వారా విన్నవిస్తూనే ఉన్నామని, హామీ ఇవ్వడం.. తర్వాత విస్మరించడం సాధారణంగా మారిందని దుయ్యబట్టారు. పోలీసులు జోక్యం చేసుకొని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించుకోవాలని, సభను అడ్డుకోవడం తగదని వారించారు. అనంతరం అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే తలారి ఆదిత్య రాజకీయకారణాలతో జన్మభూమిలో అనవసర రాద్ధాంతం చేయడం తగదన్నారు. సమస్యను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించని పక్షంలో నిరసన చేపట్టాలని సూచించారు. అనంతరం వారితో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీరామచంద్రమూర్తి, ఎంపీడీవో సుబ్రమణ్యం, తహసీల్దారు డీబీ.నాగయ్య, ఎంపీపీ పన్నెం జీవమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు చలపతినాయుడు, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్, స్థానిక నాయకులు మునిభూషణమ్మ, కరుణాకర్‌నాయుడు, సర్పంచులు రఘు, ప్రాదేశికసభ్యులు గోపి తదితరులు పాల్గొన్నారు.

### మరుగుదొడ్లు నిర్మిస్తేనే చౌకసరకులు

**హనుమంతాపురం (పిచ్చాటూరు), న్యూస్‌టుడే:** ప్రతిఒక్కరూ మరుగుదొడ్ల నిర్మాణం చేపడితేనే చౌకదుకాణం నుంచి సరకులు అందుతాయని.. అప్పుడే ప్రభుత్వ పథకాలకు అర్హులని మండల ప్రత్యేకాధికారి ధనంజయన్ అన్నారు. మండలంలోని హనుమంతాపురం, ఎస్ఎస్‌బీపేట గ్రామాల్లో మంగళవారం'జన్మభూమి-మాఊరు' గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై అర్జీలు రూపంలో అందిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. మండలాధ్యక్షురాలు మధుబాల, జడ్పీటీసీ సభ్యురాలు సుమాంజలి మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాలు, పౌష్టికాహార ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉషాసుందరి, వైద్యాధికారులు దీప్తివదన, మురళీబాబు, డీటీ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఏపీఎం రమాదేవి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.





హనుమంతాపురం: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ధనంజయన్.. బత్తులవల్లం: జన్మభూమిలో అధికారులను నిలదీస్తున్న స్థానికులు

### ప్రభుత్వ కృషిని ప్రజలు గుర్తించాలి

రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించాలని ఎమ్మెల్యే తలారి ఆదిత్య కోరారు. వేలాది మందికి ఉపాధి కల్పించే ఫాక్స్‌కాన్, హీరో వంటి ఎన్నో పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నా, పట్టుబట్టి, వాటిని మనరాష్ట్రంలోనే నెలకొల్పేలా చేయడంలో ముఖ్యమంత్రి చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. గత పదేళ్లలో ఉమ్మడి రాష్ట్రంలో 49వేల కి.మీ సిమెంటురహదారులను ఏర్పాటుచేస్తే, కేవలం నవ్యాంధ్రలో మూడున్నరేళ్లలో 55 వేల కి.మీ వరకు సిమెంటు రహదారులను ఏర్పాటుచేసిన ఘనత తెదేపా ప్రభుత్వానికే దక్కిం

### ఆలస్యంగా ప్రారంభం

**నాగలాపురం, న్యూస్‌టుడే:** జన్మభూమి- మా ఊరు గ్రామసభలకు నాగలాపురం మండలంలో ప్రజల అధికారుల వైపున శ్రద్ధ కొరవడింది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన గ్రామసభలకు జడ్పీటీసీ సభ్యురాలు సుజాత మినహా అధికారులెవరూ హాజరుకాలేదు. మధ్యాహ్నం 11.20 గంటలకు కార్యక్రమానికి వచ్చిన అధికారగణం తరపున ఎంపీడీవో ఖలీల్‌సా

## అధికారుల గైర్హాజరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

**బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే:** జన్మభూమి సభల్లో అన్ని శాఖల అధికారులు పాల్గొనాల్సిందేనని ఎమ్మెల్యే తలారి ఆదిత్య అన్నారు. మండలంలోని పుత్తేరి, పీవీకండ్రిగ, ఆలత్తూరు గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ఎంపీడీవో నరసింహమూర్తి నిర్వహించారు. నీటి పారుదలశాఖ, ఇతర పలువురు అధికారులు గైర్హాజరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రతి పంచాయతీలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున వారికి కేటాయించిన పంచాయతీల్లో అధికారులు పాల్గొంటున్నారని ఎంపీడీవో నరసింహమూర్తి తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను పాల్గొనే కార్యక్రమం ముగించిన తర్వాతే అధికారులు ఆయా పంచాయతీలకు వెళ్లాల్సిందిగా ఆదేశించారు. పుత్తేరి, పీవీకండ్రిగ, ఆలత్తూరు గ్రామాల్లో పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహనిర్మాణాల కోసం పలువురు వినతులు అందించారు. పుత్తేరి బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 1,000 మీటర్ల సిమెంటు రహదారి పనులు చేపట్టాలని స్థానికులు కోరారు. పీవీకండ్రిగ, పుత్తేరి, ఆలత్తూరు గ్రామాలకు కలిపి ఒక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. గ్రామాల్లో వీధిదీపాలు సరిగా పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఆలత్తూరులో పెండింగ్‌లో ఉన్న గృహనిర్మాణ బిల్లులను వెంటనే విడుదల చేయాలని లబ్ధిదారులు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందిర, జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ కన్నయ్యనాయుడు, రాష్ట్ర మేదర సంఘం ఛైర్మన్ సుందరయ్య, సహకార సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యంరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రామాంజులనాయుడు, ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు ఎం.సుధాకర్‌నాయుడు, తెదేపా నాయకులు సముద్రాల సుధాకర్‌నాయుడు, రమేష్‌యాదవ్, వీరరాఘవులు, మధునాయుడు, డిప్యూటీ తహసీల్దారు విజయసింహారెడ్డి, వైద్యాధికారిణి పల్లవి, వ్యవసాయాధికారి సుబ్బారావు, ఎస్సై రామమోహన్, సర్పంచులు ధర్మయ్య, చెంచురామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



పుత్తేరి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి ఆదిత్య

హెబ్ మాట్లాడుతూ జిల్లా నుంచి మండలానికి రావాల్సిన కొన్ని అత్యవసరమైన పత్రాలు ఆలస్యంగా వచ్చినందున జాప్యం నెలకొందన్నారు. రేషన్‌కార్డులు మినహా మరెటువంటి పత్రాలు ఈ కార్యక్రమంలో పంపిణీ కాకపోవడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము మూడు జన్మభూముల్లో రేషన్‌కార్డులు, గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకపోయిందని టీపీపాళ్యంవాసులు నిరసన వ్యక్తం చేశారు. డ్వాక్రా, రైతు రుణమాఫీలు అందలేదంటూ గొల్లవారికండ్రిగలో ప్రజలు ఆగ్రహించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దారు కిరణ్‌కుమార్ సమాధానమిచ్చారు. ఈ సమావేశాలకు గ్రామస్థుల నుంచి స్పందన కొరవడి హాజరు స్వల్పంగా ఉండటంతో పాఠశాల విద్యార్థులతో టీపీపాళ్యం, టీపీకోట గ్రామాల్లో సభలను నిర్వహించారు. ఆలస్యం దాటికి విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడటంతో ఉపాధ్యాయుల విన్నపంతో అధికారులు విద్యార్థులను పంపించాల్సి వచ్చింది. కార్యక్రమంలో ఎంపీపీ కల్పన, ప్రత్యేకాధికారి భాస్కర్ పాల్గొన్నారు. సమావేశానికి ఈవోఆర్డీ, ఎంఈవోలతో పాటు జన్మభూమి కమిటీ సభ్యులు, నేతలు హాజరుకాలేదు.

**నారాయణవనం, న్యూస్‌టుడే:** ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి-మా ఊరు లక్ష్యమని ఎంపీడీవో గంగాభవాని అన్నారు. మంగళవారం పాలమంగలం ఉత్తరం, పాలమంగలం దక్షిణంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాలమంగలం దక్షిణం సర్పంచి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ బీసీ కాలనీలో శ్మశాన వాటికకు స్థలం ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. పాలమంగలం ఉత్తరం ఎస్టీ కాలనీలో శ్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైందని, రెవెన్యూశాఖ అధికారులు సర్వేచేయించి ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచి రేఖా తెలిపారు. ఎంపీపీ భక్తవత్సలం, మాజీ ఎంపీపీ సుబ్బరాయలశెట్టి, జడ్పీటీసీ సభ్యుడు ధర్మయ్య, తెదేపా మండల అధ్యక్షుడు గిరిబాబు, తహసీల్దారు ఇంద్రసేనా, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



టీపీపాళ్యం: వేదికపై జడ్పీటీసీ సభ్యురాలు సుజాత, ఎదురుగా విద్యార్థులు

## తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

**పీవీకండ్రిగ(కేవీబీపురం), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టాలన్నా, చేయాలన్నా ఒక్క తెదేపాకే సాధ్యపడుతుందని మండల ఉపాధ్యక్షుడు కిరణ్‌యాదవ్ పేర్కొన్నారు. కేవీబీపురం మండలం పీవీకండ్రిగ, బ్రాహ్మణపల్లి, కోవనూరు పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి- మాఊరు గ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా కొత్తగా రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాల మంజూరుకు కొంత మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. పీవీకండ్రిగకు చెందిన బిల్లు బత్తెయ్యకు సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ. 30 వేల చెక్కును అందించారు. ఉపకార వేతనాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు. ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపడం లేదని, దీనివల్ల విద్యార్థులు కళాశాలలకు సకాలంలో వెళ్లలేకపోతున్నారని ప్రజలు ఫిర్యాదు చేశారు. బ్రాహ్మణపల్లి సమీపంలోని క్వారీని నిలిపివేయాలని, దీని వల్ల చెరువు పూర్తిగా పూడిపోవడమే కాకుండా కలుషితమైన సాగునీటితో పంటలు కాలుష్యకోరల్లో చిక్కుకుని నష్టమంగా పండటంలేదని స్థానికులు అధికారులకు విన్నవించారు. జడ్పీటీసీ సభ్యురాలు వాణి, ఏఎంసీ ఛైర్మన్ రామాంజులనాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు మునస్వామియాదవ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీహరియాదవ్, గోపినాథరెడ్డి, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఎంపీడీవో సీతారామయ్య, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కేవీబీపురం: ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితుడు బత్తెయ్యకు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

## సత్యవేడు మండలంలో..

**సత్యవేడు, న్యూస్‌టుడే:** మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఆరూరు, మల్లవారిపాళెం తూర్పు, చెరివి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరూరులో ఎంపీపీ మస్తాన్ డప్పుకొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు సుందరరామిరెడ్డి, ఎంపీపీ మస్తాన్ పాల్గొని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.

- ఆరూరులోని తమిళ ప్రాథమిక పాఠశాల ఏకోపాధ్యాయునితో నడుస్తున్నందున అదనపు ఉపాధ్యాయుడు నియామకం చేపట్టాలని గ్రామస్థులు కోరారు.
- రేషన్ కార్డులున్నా వేలిముద్రలు పడక ఆరు నెలలుగా బియ్యం అందడంలేదని వృద్ధురాలు కాటమ్మ మరికొందరు వినతులు ఇచ్చారు.
- తమకు 60 ఏళ్లకు పైగా వయసున్నా ఆధార్‌కార్డులో తక్కువగా ఉన్నందున పింఛను రావడంలేదని ఆరూరు, మల్లవారిపాళెం గ్రామస్థులు అధికారులకు విన్నవించారు.
- తమకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలని మల్లవారిపాళెం దళితవాడ వాసులు ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు.
- ఇంటి పట్టాలు లేక పోవడం వల్ల తమకు మంజూరైన పక్కా నివాస గృహాలను నిర్మించుకోలేకపోతున్నామని గొల్లవారిపాళెం దళితవాడ వాసులు వాపోయారు. ఈ భూమి పూర్తిగా శ్రీసిటీ పేరుమీద ఆన్‌లైన్‌లో వస్తున్నందున రెవెన్యూ అధికారులు ఇంటి పట్టాలు మంజూరు చేయడం లేదన్నారు.
- గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నా ఇసుక కొరత వల్ల పనులు చేయలేక ఇబ్బందులు పడుతున్నామని, స్థానిక అధికారులు, నాయకులు స్పందించకుంటే నిధులు వెనక్కి వెళ్లిపోతాయని చెరివి సర్పంచి రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో జ్ఞానేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాసులు, వెటర్నరి ఏడీ వెంకటయ్య, హెల్త్‌సూపర్‌వైజర్ కృష్ణంరాజు, నారాయణరాజు, వ్యవసాయశాఖ అధికారిని గౌరి, ఏపీఎం మమత తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

**బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే:** మండలంలోని ఆలత్తూరు, పుత్తేరి, పీవీకండ్రిగ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమిలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై రామమోహన్, తెదేపా నాయకులు సుధాకర్‌రెడ్డి, పురందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రదర్శన

**తొట్టంబేడు, న్యూస్‌టుడే:** ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాల, ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలోని ప్రజలకు జన్మభూమి సమావేశాలపై మంగళవారం అవగాహన కల్పించారు.

## మురుగు బాధ చూశారుగా!

మండలంలోని బ్రాహ్మణపల్లిలో మంగళవారం జరిగిన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు మురుగునీరు వీధులపై ప్రవహిస్తుండటంతో దానిని దాటేందుకు తీవ్ర ప్రయాస పడ్డారు. ఎంపీడీవో సీతారామయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్, మండల ఉపాధ్యక్షుడు కిరణ్‌యాదవ్ ఈ మురుగు నీటి ప్రవాహాన్ని దాటుకునేందుకు కొద్దిసేపు లాంగ్‌జప్ చేయాల్సి వచ్చింది. ఈ సంఘటనతోనైనా అధికారులు కళ్లుతెరచి మురుగునీటి ప్రవాహాన్ని అడ్డుకుంటారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**- న్యూస్‌టుడే, కేవీబీపురం**







## వరదయ్యపాళెం తహసీల్దార్‌గా నాగయ్య



నాగయ్య

**వరదయ్యపాళెం, న్యూస్‌టుడే:** వరదయ్యపాళెం తహసీల్దారుగా జీబీ నాగయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దారుగా పనిచేస్తున్న శ్రీనువాసులు బదిలీలలో భాగంగా నాగలాపురం మండలానికి బదిలీ అయ్యారు. గంగవరం తహసీల్దారుగా పనిచేస్తున్న జీబీ నాగయ్యను ఇక్కడకు బదిలీ చేశారు. మండలంలో భూసమస్యల పరిష్కారానికి, కార్యాలయానికి వచ్చే వివిధ ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## నాగలాపురం తహసీల్దారుగా శ్రీనివాసులు



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాసులు

**నాగలాపురం, న్యూస్‌టుడే:** నాగలాపురం తహసీల్దారుగా శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వరదయ్యపాళెం తహసీల్దారుగా పనిచేస్తున్న ఆయన బదిలీపై నాగలాపురంలో బాధ్యతలుచేపట్టారు. నాగలాపురం తహసీల్దారుగా పనిచేసిన రేణుక డిప్యూటీ కలెక్టరు పదోన్నతితో కడపలోని కోనేరు రంగారావు కమిటీకి బదిలీ కాగా.. ప్రస్తుతం పిచ్చాటూరు తహసీల్దారు కిరణ్‌కుమార్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.



వస్త్రాలు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

## కన్నావరంలో దుస్తుల పంపిణీ

**సత్యవేడు, న్యూస్‌టుడే:** మండలపరిధిలోని కన్నావరం గ్రామంలో మంగళవారం వింగ్స్‌ఇండియా స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో 120 మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు వస్త్రదానం చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో శంఖర్, బాబు,విక్టర్, జేమ్స్, పాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నవశకానికి నాంది పలుకుదాం

**పిచ్చాటూరు, న్యూస్‌టుడే:** ఉత్తమ ఫలితాలను సాధించడం ద్వారా ప్రభుత్వపాఠశాలల బలోపేతం చేసి, విద్యారంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి పాండురంగస్వామి పిలుపునిచ్చారు. పిచ్చాటూరులోని ఎమ్మార్సీభవనంలో మంగళవారం యూటీఎఫ్ ముద్రించిన నూతన ఆంగ్లసంవత్సర దైనందిని, కాలమాన పట్టికలను డీఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ రానున్న పదోతరగతి పరీక్షల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వపాఠశాలలు సత్తా చాటేలా మెరుగైన ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో కె. హేమమాలిని, యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి ఎస్ఈ నరేష్‌కుమార్, జిల్లాకౌన్సిలర్లు దాసరి మునెయ్య, ఎస్. మునిరత్నం, కార్యదర్శులు రవిప్రసాద్, గౌరవాధ్యక్షులు జే. మణి, అధ్యక్షకార్యదర్శులు కె. క్రిష్ణయ్య, ఎం. రాజేష్, నాయకులు బి. హరిత, డి. చంద్రశేఖర్, పరంధామయ్య, రవిప్రసాద్, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ దైనందిని, కాలమానపట్టికలను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి పాండురంగస్వామి



ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న ఉపాధ్యాయ జేఏసీ నాయకులు

## సీపీఎస్ రద్దుకు మద్దతివ్వండి

**వరదయ్యపాళెం, న్యూస్‌టుడే:** సీపీఎస్ విధానం రద్దునకు న్యాయబద్ధంగా పోరాడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయ జేఏసీ నాయకులు ఎమ్మెల్యే తలారి ఆదిత్యకు విన్నవించారు. మంగళవారం వరదయ్యపాళెం పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిత్యను ఉపాధ్యాయ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, తమ సమస్యలను విన్నవించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని శాసనసభలో ప్రస్తావించి, ప్రభుత్వం అంగీకరించేలా తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. సీపీఎస్ రద్దునకు గల అవకాశాలను పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ జేఏసీ నాయకులు రామకృష్ణారెడ్డి, శశికుమార్, పూడిశ్రీనువాసులు, చిన్నయ్య, జగన్నాథం, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



నాగలాపురంలో అనుచరులతో విశ్రాంత సీఐ జయచంద్రరాజు పాదయాత్ర

## బాసరకు.. జయచంద్రరాజు పాదయాత్ర

**నాగలాపురం, న్యూస్‌టుడే:** మండలంలోని రాజులకండ్రిగ శ్రీకృష్ణ మందిరం నుంచి నిర్మల్ జిల్లాలోని బాసర సరస్వతీ ఆలయం వరకు ధర్మపోరాట సమితి వ్యవస్థాపకులు, విశ్రాంత సీఐ జయచంద్రరాజు మంగళవారం పాదయాత్రను ప్రారంభించారు. ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించే భారతావనికి సరస్వతీ కటాక్షం సమృద్ధిగా ఉండాలన్న ఆశయంతో పాదయాత్రను తలపెట్టానన్నారు. నాగలాపురంలోని వేదనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను చేసి ఆయన అనుచరులతో నడక మొదలెట్టారు.

## పేదల ఇంట్లో పండగ

**బుచ్చినాయుడుకండ్రిగ, న్యూస్‌టుడే:** పేదల ఇంట్లో సంతోషకర వాతావరణంలో పండుగ జరుపుకునేలా చంద్రన్న కానుకల పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరకులను ఉచితంగా పంపిణీ చేస్తుందని జడ్పీటీసీ సభ్యురాలు సునీత పేర్కొన్నారు. స్థానిక చౌక దుకాణంలో మంగళవారం ఆమె చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రేణుక, తెదేపా నాయకులు సుధాకర్‌నాయుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంధకారంలో.. మాడవీధుల దర్శనం

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** అరికట్ల ఉత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీజ్ఞానప్రసూనాంబిక, సోమస్కంధమూర్తి ఉత్సవమూర్తులను పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అయితే ఆ సమయంలో.. అర్చకులు, ఉద్యోగుల పరస్పర వాగ్వాదంతో.. ఎలాంటి విద్యుద్దీపాలు లేకనే ఉత్సవమూర్తిని పట్టణ వీధుల్లో ఊరేగించాల్సి వచ్చింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ అధికారులు స్పష్టమైన విధి, విధానాలతో ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**ముడియూరు (పిచ్చాటూరు), న్యూస్‌టుడే:** ద్విచక్రవాహనం అదుపుతప్పి గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు. . వెంకటరెడ్డికండ్రిగ గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కుమారుడు చెంచయ్య(37) గత ఏడాది డిసెంబర్ 31వ తేదీన తన సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో పిచ్చాటూరుకు వెళుతుండగా మార్గమధ్యలో అదుపుతప్పి పడ్డారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని తిరుపతిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి చెన్నైకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం మృతిచెందాడు. ఎస్సై సుకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేడుకగా ఆరుద్ర ఉత్సవం



గ్రామోత్సవంలో నటరాజస్వామి

**నాగలాపురం, న్యూస్‌టుడే:** సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో ఆరుద్ర ఉత్సవం మంగళవారం వేడుకగా జరిగింది. ఆలయంలోని పల్లికొండేశ్వరునితో పాటు నటరాజస్వామికి ప్రధానార్చకులు కార్తికేశవన్ పంచతీర్థాలతో అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. అనంతరం నటరాజుస్వామిని ప్రభలతో అలంకరణ చేసి ట్రాక్టరుపై సురుటుపల్లితో పాటు సమీపంలోని తమిళనాడు రాష్ట్ర పరిధిలో గల ఊత్తుకోటలోనూ ఊరేగింపు చేశారు. ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ తిరునీలకంఠన్, సభ్యులు సెల్వంరెడ్డి, ఆటోబాలాజి, పార్థీబన్, ఈవో మునిశేఖరరెడ్డి పర్యవేక్షించారు.





**శ్రీకాళహస్తి**

| | |
|---|---|
| **సాయిరామ్:** | 2 కంట్రీస్ |
| **బలరాం:** | ఒక్క క్షణం |
| **విజయలక్ష్మి:** | గరుడ వేగ |
| **శ్రీనివాస:** | జ్యూమాంజి |
| **రామచంద్ర:** | హలో |
| **ఆర్ఆర్:** | ఎం. సి. ఎ. |

**వరదయ్యపాళెం**

**గౌరీశంకర్-** 2 కంట్రీస్

## నాగలాపురం మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఇళంగోవన్‌రెడ్డి

**పిచ్చాటూరు, న్యూస్‌టుడే:** నాగలాపురం మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఇళంగోవన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన మంగళవారం సాయంత్రం అమరావతిలోని వ్యవసాయశాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. వైస్‌ఛైర్మన్‌గా పవన్‌కుమార్, సభ్యులుగా శశిర, నవాబ్, సురేష్, నమశ్శివాయ, గుర్రప్ప, షణ్ముగం, వెంకటరత్నం, జయంత్‌బాబు, శేఖర్, జయచంద్ర, పద్మనాభం, పార్థశారధి, శ్రీనివాసులతోపాటు పీఏసీఎస్ అధ్యక్షులు, మార్కెటింగ్ డైరెక్టర్ (చిత్తూరు), ఏడీఏ(సత్యవేడు), సర్పంచి(నాగలాపురం) ఎంపికయ్యారు. వీరి ఎంపికపై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

వ్యవసాయశాఖ కమిషనర్ నుంచి పత్రాలను అందుకుంటున్న ఇళంగోవన్‌రెడ్డి



## భారత్ గ్యాస్ బుకింగ్‌కు కొత్త చరవాణి సంఖ్యలు

**నాగలాపురం, న్యూస్‌టుడే:** భారత్ గ్యాస్ వినియోగదారులు ఆన్‌లైన్‌లో గ్యాస్‌ను బుకింగ్ చేసుకోవడానికి కొత్త చరవాణి సంఖ్యలను వినియోగించాల్సిందిగా నాగలాపురంలోని వేదనారాయణస్వామి భారత్‌గ్యాస్ నిర్వాహకుడు ప్రణీత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకపై 7715012345, 7718012345కు ఫోన్ చేసి గ్యాస్‌ను బుకింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

# శ్రీకాళహస్తి

### ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రదర్శన

**ఆర్టీసీకూడలి(తొట్టంబేడు), న్యూస్‌టుడే:** పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రి కళాశాల, ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలోని ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. జన్మభూమి సమావేశాలకు ప్రజలు పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే విధానాలు, ప్రభుత్వ పథకాలు, వాటి ఉపయోగాలపై ప్రజలకు వివరించారు.

### కాలమాన పట్టికలు ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** పట్టణంలోని శ్రీసాయిరాం చిల్డ్రన్ స్కూలులో మంగళవారం నూతన కాలమాన పట్టికలను పురపాలక సంఘ మాజీ ఛైర్మన్ శాంతారాం జె.పవార్ ఆవిష్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల గౌరవాధ్యక్షులు కె.సి.కృష్ణ, ఇన్‌ఛార్జి రమాదేవి, అరుణ, జయంతి, కరస్పాండెంట్ మాలతి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న జన్మభూమి ప్రత్యేకాధికారి హర్షవర్ధన్

## జన్మభూమిని వినియోగించుకోండి

**కృష్ణాపురం, ఎస్‌యూపురం (రేణిగుంట), న్యూస్‌టుడే:** ప్రజల కోసం ప్రవేశపెట్టిన జన్మభూమి-మాఊరును వినియోగించుకోవాలని జన్మభూమి-మా ఊరు తిరుపతి డివిజన్ ప్రత్యేకాధికారి హర్షవర్ధన్ తెలిపారు. మంగళవారం రేణిగుంట మండలం కృష్ణాపురం, ఎస్‌యూపురం పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ముందుగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధి దిశలో తీసుకుని వెళుతున్నారని తెలిపారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు రాధమ్మ, చెంగల్రాయులు, ఎంపీపీ స్వాతి, జడ్పీటీసీ సభ్యురాలు లీలావతి, ఉప ఎంపీపీ సుజాత, తహసీల్దార్ నరసింహులునాయుడు, ఎంపీడీవో సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటమునియాదవ్, రామస్వామి, విశ్వనాధ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని తరిమికొట్టాలి



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న జానపద బృందాలు

### తొలి రోజు జన్మభూమి

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారంటూ పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి అన్నారు. పట్టణంలోని 1, 2, 3, 4 వార్డుల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు వార్డు సభలను ఏర్పాటు చేశారు. సభల్లో తొలి రోజున 'సంక్షేమం.. సంతృప్తి.. సంతోషం' తదితర అంశాలకు సంబంధించి సమావేశాలు జరిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్థసారథి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాజీవ్‌నగర్ వద్ద దాదాపు 6,200 పక్కా ఇళ్లు పునాదుల దశకు వచ్చాయన్నారు. నాణ్యమైన రీతిలో.. అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న ఈ గృహాలు పేదలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. దాదాపు రూ.70 లక్షలు వ్యయంతో ఒకటో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. శాప్ మాజీ ఛైర్మన్ పి.ఆర్.మోహన్ మాట్లాడుతూ ప్రజలందరూ వాళ్ల సమస్యలను ఇక్కడకు తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం.. ప్రత్యేకించి పక్కా ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించవద్దని కోరారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయాలని కోరారు. ఆయా వార్డుల్లో దరఖాస్తుదారులు ఇచ్చే ప్రతి దరఖాస్తును అక్కడికక్కడే.. అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు మహాలక్ష్మి, బాలకృష్ణయ్య, మౌనికలతోపాటు విజయకుమార్, సుప్రజ, ఉష, ప్రసాద్‌నాయుడు ప్రసంగించారు.

**స్వచ్ఛంద నిరసన..:** ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు దఫాలుగా నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల సందర్భంగా ఒరిగిందంటూ ఏమీ లేదని వైకాపా 4వ వార్డు సభ్యుడు మిద్దెలహరి అన్నారు. కన్నలి కాల్వ అభివృద్ధికి మంజూరైన రూ.2.70 కోట్ల నిధులను మళ్లీ ఇతర పనులకు మళ్లింపు చేయడం వల్ల అక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. అందుకోసం జన్మభూమి కమిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చే సమయానికంటే ముందుగా ఆయన ఒక్కడే సమావేశాన్ని నిర్వహించి ముగించేశారు.



శ్రీకాళహస్తి రెండో వార్డులో మాట్లాడుతున్న పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి

### విన్నపాలు వినవలే..

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ఒకటో వార్డుకు చెందిన వెంకటయ్య వయసు డెబ్బై ఏళ్లు. చేతులన్నీ సత్తువ లేకపోవడంతో వేలిముద్రలు పడటం లేదు. దీంతో పింఛను అందుకోలేకపోతున్నాడు. తనకు న్యాయం చేయాలంటూ.. ఈయన మంగళవారం జన్మభూమి అధికారులకు ఫిర్యాదు చేశారు.

- రెండో వార్డుకు చెందిన దివ్యాంగుడు వెంకటముని. రెండుకాళ్లు లేకపోవడంతో కర్రలపై ఆధారపడాల్సి వస్తోంది. తనకు వృద్ధాప్య పింఛను రూ.వెయ్యి మాత్రమే ఇస్తున్నారని, రెండు కాళ్లు లేవని, తనను వికలత్వాన్ని గుర్తించి వికలాంగుల పింఛను ఇప్పిస్తే నెలకు రూ.1500 వస్తుందని, ఆ దిశగా స్పందించి సహకరించాలంటూ అధికారులను అభ్యర్థించారు. వీలైనంత త్వరలో న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.
- రెండో వార్డులో 2005వ సంవత్సరం నుంచి ఒకే వార్డులో ఒకే ఇంట్లో ముగ్గురు వ్యక్తులు పింఛను తీసుకుంటున్నా అధికారులు చర్యలు తీసుకోలేదంటూ ఓ బాధితుడు జన్మభూమి కమిటీ సభ్యులకు విన్నవించాడు. దీన్ని విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

**శ్రీకాళహస్తి గ్రామీణం, న్యూస్‌టుడే:** ప్రజల నుంచి అర్జీల రూపంలో అందే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి ఎంపీడీవో మహ్మద్‌రఫీ, తహసీల్దారు సుబ్రమణ్యం అన్నారు. మండలంలో ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం అరవకొత్తూరు, కమ్మకొత్తూరు, రాచగున్నేరి, చల్లపాళెం, చెర్లోపల్లి, కాపుగున్నేరి పంచాయతీల్లో నిర్వహించారు. స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలపై ఒత్తిడి చేస్తున్న అధికారులు అటు తరవాత బిల్లులు మంజూరు చేయకుండా మొహం చాటేస్తుండటంతో పంచాయతీ పరిధిలో పలువురు బిల్లులు అందక ఏళ్లతరబడి ఎదురు చూస్తున్నట్లు రాచగున్నేరి సర్పంచి జగన్నాథనాయుడు అధికారులను ప్రశ్నించారు. మరుగుదొడ్లు నిర్మించుకోలేని పేదలకు సర్పంచిగా తాను సొంత నిధులు వెచ్చించి నిర్మించినా రెండేళ్లుగా బిల్లులు ఇవ్వవకపోగా మళ్లీ మరుగుదొడ్లు లేనివారు నిర్మించుకోవాలంటూ అధికారులు ఒత్తిడి చేస్తున్నా ప్రజలు అధికారులను నమ్మి ఎలా మరుగుదొడ్లు నిర్మించుకుంటారంటూ దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు చెంగయ్య, వైస్‌ఎంపీపీ దొరైరాజరెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు కామేష్‌యాదవ్, ఎంఈవో భువనేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కమ్మకొత్తూరు: మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపీడీవో మహ్మద్ రఫీ



తెలుగు తమ్ముళ్ల వాగ్వాదం

## తెలుగు తమ్ముళ్ల మధ్య వివాదం

**చింతలపాళెం(ఏర్పేడు), న్యూస్‌టుడే:** మండలంలోని పల్లం, చింతలపాళెం, అముడూరు, రాజులపాళెం పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చింతలపాళెం పంచాయతీలో సమావేశానికి తెదేపా మండల అధ్యక్షుడు పొన్నారావు హాజరుకావడంతో స్థానిక తెదేపా కార్యకర్తలు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ మండలాధ్యక్షుడిగా పనిచేస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పథకాలన్ని తమ వర్గీయులకే పరిమితం చేశారని వాపోయారు. తెదేపా అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్నప్పటికీ తమకు ఎలాంటి రాయితీ పరికరాలు, అభివృద్ధి పనులు కేటాయించకపోవడం దారుణమంటూ ఒకరినొకరు తోసుకోవడంతో పాటు పొన్నారావు తమ పంచాయతీలోకి అడుగుపెట్టరాదంటూ నినాదాలు చేయడంతో వివాదానికి దారితీసింది. ఎస్సై వెంకటరమణ, అధికారులు, నేతలు ఇరువర్గాలు వారిని శాంతింప చేశారు.

## గ్రామీణాభివృద్ధికే...

**పల్లం(ఏర్పేడు), న్యూస్‌టుడే:** 'జన్మభూమి- మా ఊరుతో గ్రామీణ ప్రాంతాల్లో నెలకున్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయని ఎంపీడీవో చిన్నరెడ్డప్ప, తహసీల్దార్ శేషగిరిరావు తెలిపారు. మండలంలోని పల్లం, చింతలపాళెం, రాజులపాళెం పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా స్థిరపడ్డవారు గ్రామాలను దత్తతకు తీసుకుని అభివృద్ధి పరచాలని తెలిపారు. పల్లం పరిసర ప్రాంతాల్లో పశువులు గాలికుంటు వ్యాధితో మృతి చెందుతున్నప్పటికి పశువైద్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని తెదేపా నేత నాగేశ్వరరావు అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని వైద్యాధికారులు హామీ ఇచ్చారు. ప్రజలు నుంచి వినతి పత్రాలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, ప్రాదేశిక సభ్యుడు రమణ, తెదేపా నేతలు గురవారెడ్డి, నాగేశ్వరరావు, పెంచలయ్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



పల్లం: ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీడీవో చిన్నరెడ్డప్ప, తహసీల్దార్ శేషగిరిరావు



కాసరం: సమస్యలను వివరిస్తున్న మహిళలు

## స్థానికులకే భూములు కేటాయించాలి

**కాసరం (తొట్టంబేడు), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో జరుగుతున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని మండలంలోని కాసరంలో సర్పంచి విమలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ అధ్యక్షుడు పోతుగుంట గురవయ్యానాయుడు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. స్థానికేతరులకు భూములను కేటాయించారని, స్థానికులకే ప్రాధాన్యం ఇవ్వాలని పలువురు డిమాండ్ చేశారు. చియ్యవరంలో గ్రామసభ నిర్వహించారు. చియ్యవరం, చేమూరు చెరువులకు తెలుగుగంగ నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు. పిల్లమేడుసభలో ఎస్టీలకు ఇళ్ల పట్టాలు మంజూరుచేయాల్సిందిగా కోరగా 15 మందికి సంక్రాంతి తరవాత మంజూరుచేయనున్నట్లు తహసీల్దార్ యుగంధర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పోలమ్మ, జడ్పీటీసీ సభ్యులు గాలిఅనసూయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సంపూర్ణమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు గాలిమురళినాయుడు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏవో మణి, సిఐ బాలయ్య, ఎస్సై సుధాకర్, ఏపీఎం దినేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి



## అంధకారంలో.. మాడవీధుల దర్శనం

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** అరికట్ల ఉత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీజ్ఞానప్రసూనాంబిక, సోమస్కంధమూర్తి ఉత్సవమూర్తులను పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. అయితే ఆ సమయంలో.. అర్చకులు, ఉద్యోగుల పరస్పర వాగ్వాదంతో.. ఎలాంటి విద్యుద్దీపాలు లేకనే ఉత్సవమూర్తిని పట్టణ వీధుల్లో ఊరేగించాల్సి వచ్చింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ అధికారులు స్పష్టమైన విధి, విధానాలతో ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.


కాజా జుమ్‌లేషా దర్గాను సందర్శించుకున్న సంగీత దర్శకుడు కోటి

## దర్గా దర్శనంతో ఆత్మానందం

**పానగల్ (శ్రీకాళహస్తి), న్యూస్‌టుడే:** పవిత్రమైన సువర్ణముఖీ నదీ తీరంలో వెలసిన కాజా జుమ్‌లేషా దర్గాను దర్శించుకోవడం వల్ల ఎంతో ఆత్మానందాన్ని పొందానని సంగీత దర్శకుడు కోటి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఆయన నెల్లూరుకు వెళ్లు మార్గమధ్యంలో ఉన్న ఈ దర్గా సందర్శనకు వచ్చారు. దర్గా నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా అందరికీ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. దర్గా నిర్వాహకులు ఆయనకు దర్గా రుండి వీడ్కోలు పలికారు.


వెన్నెల కాంతుల్లో.. ముక్కంటీశుని ఆలయ గోపురం



పున్నమి కాంతుల్లో నందీశ్వర వైభవం

## ‘చంద్ర’శేఖర అందం

### ముక్కంటి చెంత పున్నమి వైభవం

పూర్ణిమను పురస్కరించుకుని ముక్కంటి ఆలయంపై చంద్రశేఖర అందం అత్యంత రమణీయంగా భక్తులకు కనువిందు చేసింది. అరికట్ల ఉత్సవం సందర్భంగా చంద్రుని దివ్య కాంతులతో శివయ్య గోపురం ఎంతో సుందరంగా దర్శనమిచ్చింది. సర్వాంతర్యామికి జరిగే విశేషోత్సవాల సందర్భంగా నందీశ్వరుడు పున్నమి కాంతులతో చిద్విలాసాన్ని ప్రదర్శిస్తూ.. భక్తకోటికి దర్శనమిచ్చారు.

**- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**


ఈవో భ్రమరాంబకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నేతలు

## ‘ఉచితం’తో సంకటం

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ముక్కంటి ఆలయం తరపున రెండు ఉచిత బస్సులతో తమకు ఇబ్బందులు తప్పడం లేదంటూ పలువురు ఆటోయూనియన్ నేతలు ఈవో భ్రమరాంబకు విన్నవించారు. ముక్కంటి ఆలయ పరిపాలన భవనంలో మంగళవారం సీఐటీయూ నేతృత్వంలో ఆమెను కలిసి విన్నవించారు. రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులందరూ ఉచిత బస్సుల్లో వెళ్లిపోతున్నారని, దీంతో తమ ఆటోలు ఎవ్వరూ ఎక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వరకు ఉన్నట్లు ఒక బస్సును తిప్పేలా చూడాలని ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు.

## విద్యార్థి అదృశ్యం

**కాసరం (తొట్టంబేడు), న్యూస్‌టుడే:** విద్యార్థి అదృశ్యమైన ఘటన మండలంలోని కాసరంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గున్నయ్య కుమారుడు పవన్‌కుమార్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి సోమవారం నుంచి కనిపించడంలేదని కాసరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

## క్రీడలూ ప్రతిభకు చిహ్నాలే

**వెడల్లచెరువు (రేణిగుంట), న్యూస్‌టుడే:** క్రీడలూ ప్రతిభకు చిహ్నాలేనని ‘ఆషా’ సంస్థ అధ్యక్షుడు జూలియన్‌రాజు తెలిపారు. మండలంలోని వెడల్లచెరువు ఎస్టీ కాలనీలో మంగళవారం యువతకు ఆయన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళిరెడ్డి, అధ్యాపకులు హరి, ఆషా సంస్థ ఆర్గనైజర్ అనిల్ కుమార్, వెంకటమ్మ, వార్డు సభ్యుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



యువకులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

## పేదల సంక్షేమం లక్ష్యం

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** పేదల సంక్షేమాన్ని తెదేపా లక్ష్యంగా చేసుకుందని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు గురవయ్యనాయుడు అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఉదయ్‌కుమార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

- పట్టణంలోని 5వ వార్డులో పురపాలక సంఘ మాజీ ఛైర్మన్ పేటారాధారెడ్డి అన్నకుమారుడు బాలాజీరెడ్డి చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.
- మూడో వార్డులో మంగళవారం పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ మౌనికతో రామచంద్ర, షాకీరాలీ, మస్తాన్, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- బి.పి.అగ్రహారంలో ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు మల్లికార్జున్‌గౌడ్ చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు నాగరాజు, ఎం.ఎస్.రెడ్డి, ప్రతాప్, మురళి, మణి, సుందరం, గజేంద్ర, బాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

### రుణమాఫీలో సమస్యలుంటే అర్జీలివ్వండి

**పానగల్(శ్రీకాళహస్తి గ్రామీణం), న్యూస్‌టుడే:** శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు, కేవీబీపురం, బీఎన్‌కండ్రిగ రైతులు రుణమాఫీలో అర్హత, ఆర్థికేతర సమస్యలుంటే జన్మభూమి గ్రామసభలో పాల్గొనే వ్యవసాయాధికారులకు అర్జీ రూపంలో సమర్పించాలని ఏడీఏ జ్యోతిర్మయి ప్రకటనలో తెలిపారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జన్మభూమిలో రైతుల నుంచి అందే అర్జీలను ప్రత్యేక గ్రీవెన్స్ కింద పరిగణించి సమస్యలను రైతు సాధికార సంస్థ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకుల నుంచి పంట రుణాలు అందని రైతులు సైతం అర్జీలు సమర్పిస్తే బ్యాంకుల నుంచి రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. అర్జీదారులు విధిగా అర్జీతోపాటుగా ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ పాసుపుస్తకం, పట్టాదారు పాసుపుస్తకం నకలు కాపీలతోపాటుగా చరవాణి సంఖ్యను విధిగా అందించాలని ఆమె కోరారు.

## ఉద్యోగులకు జీతాలు కష్టమే

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఆయన ఇస్తున్నారని, వైకాపా అధికారంలోనికి వస్తే ఉద్యోగులకు జీతాలు కూడా ఉండవంటూ పురపాలక సంఘ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పార్థసారథి అన్నారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం నేతృత్వంలో పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం దినచర్య పుస్తకాలు, కాలమాన పట్టికలను ఆవిష్కరించారు. ప్రతిపక్ష నాయకుడు ఇస్తున్న హామీలతో ఉద్యోగుల్లో అభద్రతా భావం అలుముకుంటోందన్నారు. ఇకనైనా ఇలాంటి ఆర్భాటపు హామీలను మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి హేమకుమార్, సుబ్రహ్మణ్యం నాయుడు, సురేష్, వేణుగోపాల్, రాధాకృష్ణ, ఈశ్వరయ్య, ఉదయ్‌కుమార్, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### జగన్ పాదయాత్రను జయప్రదం చేయండి

**రేణిగుంట, న్యూస్‌టుడే:** వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజా సంకల్పయాత్రను విజయవంతం చేయాలని వైకాపా శ్రీకాళహస్తి నియోజకవర్గ బాధ్యుడు బియ్యపు మధుసూదన్‌రెడ్డి కోరారు. మండల నాయకులు, కార్యకర్తలతో ఆయన మంగళవారం స్థానిక పాదిమహల్‌లో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు తిరుమలరెడ్డి, మండల నాయకులు రవి, సుజాత, గిరిధర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మధుసుదన్‌రెడ్డి


స్వామి, అమ్మవార్ల ఆలయాల వద్ద నిరీక్షిస్తున్న భక్తులు

## భక్తులకు తప్పని కష్టం

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ముక్కంటి ఆలయంలో ఆరుద్రను పురస్కరించుకుని మంగళవారం దర్శనం నిలుపుదల చేశారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత వాయులింగేశ్వరస్వామి ధృవమూర్తులకు వేడినీళ్ల అభిషేకం సందర్భంగా దర్శనం నిలుపుదల చేయడంతో దర్శనార్థం వచ్చిన భక్తులు అవస్థలు పడాల్సి వచ్చింది. తీర్థయాత్ర కోసమని ఎంతో దూరం నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ దర్శనం నిలుపుదల చేయడంతో ఇక్కట్లు పడాల్సి వచ్చింది. చాలా మంది భక్తులు ఆలస్యమైనా.. దాదాపు మూడుగంటల పాటు ఆలయంలోనే నిరీక్షించి.. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తిరిగి ప్రయాణమయ్యారు.

## సంక్రాంతి కానుకలను పంపిణీ

**గుడిమల్లం(ఏర్పేడు), న్యూస్‌టుడే:** ప్రతిపేదకుటుంబం ఆనందోత్సవాలు మధ్య సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం కానుకలను అందజేస్తోందని శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయం ఛైర్మన్ గిరిబాబునాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని గుడిమల్లం పంచాయతీలో చంద్రన్న కానుకలను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన సమావేశంలో మాట్లాడుతూ ధనవంతులు కుటుంబాలతో సమానంగా పేదలు పండుగలు జరుపుకోవాలనే లక్ష్యంతో ఉచితంగా అవసరమైన సరకులు పంపిణీ చేస్తుందని వివరించారు.


సంక్రాంతి కానుకలను అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ గిరిబాబునాయుడు




**తిరుపతి**

ప్రతాప్ - ఒక్కక్షణం
జయశ్యామ్- 2 కంట్రీస్
విఖ్యాత్- ఆక్సిజన్
బిగ్‌సినిమా- ప్రాజెక్టు జెడ్
వేల్‌రామ్స్- హలో
జగత్- ఎమ్‌సీఏ
శ్రీనివాస-ఒక్కక్షణం
కృష్ణతేజ- ప్రాజెక్టు జెడ్
సంధ్య - సప్తగిరి ఎల్ఎల్‌బీ
సీపీఎస్- సప్తగిరి ఎల్ఎల్‌బీ
మినీప్రతాప్- టైగర్ జిందాహై
శ్రీనివాసతేజ- జ్యూమాంజి
పీజీఆర్- హలో
తేజ - సీత రాముని కోసం
ఐ.ఎస్.మహల్- నెక్ట్స్ నువ్వే
పళని- వేళైక్కారన్, సక్కాపోదు పోదు రాజా
సీఎస్ సినిమాస్-జ్యూమాంజి

**శ్రీకాళహస్తి**

సాయిరామ్: 2 కంట్రీస్
బలరాం: ఒక్క క్షణం
శ్రీనివాస: జ్యూమాంజి
రామచంద్ర: హలో
ఆర్ఆర్: ఎం.సి.ఏ

**రేణిగుంట**

పద్మ 2 కంట్రీస్

## వసతిగృహం విద్యార్థులకు వస్త్రాల పంపిణీ


విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న జయభారతి

**రేణిగుంట, న్యూస్‌టుడే:** స్థానిక బీసీ వసతిగృహం విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని మాజీ ఎంపీపీ జాన్‌పేటర్ సతీమణి జయభారతి తెలిపారు. మంగళవారం వసతిగృహంలో రూ.30 వేల తన సొంత నిధులతో ఆమె 107 మంది విద్యార్థులకు వస్త్రాదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంఘం కార్యదర్శి నాగరాజు, బీసీ వసతిగృహం వార్డెన్ సురేష్, సీపీఎం మండల కార్యదర్శి హరినాథ్, నాయకులు వెంకటరమణ, నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు నరసింహరెడ్డి, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్ళపల్లె



బాలికలతో కలిసి విందు భోజనం చేస్తున్న పోలీసులు

## విద్యార్థినులకు పోలీసుల విందు

**ములకలచెరువు, న్యూస్‌టుడే :** కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు మంగళవారం పోలీసులు విందుభోజనం ఏర్పాటుచేశారు. విద్యార్థినులతో కలిసి పోలీసులు భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు భాగ్యలక్ష్మి, రేష్మా, లలిత, సావిత్రి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న జీవీఐసీ ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణన్ మాదేషన్

## గోల్డెన్‌వ్యాలీ ప్రిన్సిపల్‌కు జాతీయ అవార్డు

**అంగళ్లు (కురబలకోట), న్యూస్‌టుడే:** గోల్డెన్‌వ్యాలీ ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణన్ మాదేషన్‌కు జాతీయస్థాయి అవార్డు లభించింది. 'సైంటిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ డెవలపర్స్ అండ్ ప్రాక్టిస్ట్స్' ఆధ్వర్యంలో కేంద్రం అవార్డులను అందజేసినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ ఎన్.వి. రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయస్థాయిలో 20 మందిని ఎంపికచేసి ఒక్కో రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డును ప్రకటించినట్లు స్పష్టం చేశారు. అందులో డాక్టర్ నారాయణన్ మాదేషన్ 'బెస్ట్ అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ద ఇయర్-2017'కు ఎంపికయ్యారని, ఇటీవల గోవాలో జరిగిన కార్యక్రమంలో అవార్డు బహూకరించారన్నారు.

## కిరోసిన్ పంపిణీకి అనుమతివ్వండి

**ములకలచెరువు, న్యూస్‌టుడే :** గత ఏడాది జూన్‌లో కార్డుదారులకు పంపిణీ చేసేందుకు 10974 లీటర్ల కిరోసిన్ సరఫరా చేశారు. అప్పటి నుంచి ఈ కిరోసిన్ చౌకదుకాణ డీలర్ల దగ్గర నిలిచిపోయింది. కార్డుదారులకు పంపిణీ చేసేందుకు ఈ-పోసులో అనుమతి ఇవ్వలేదు. మిగిలిపోయిన కిరోసిన్ కార్డుదారులకు పంపిణీ చేసేందుకు ఈ-పోసులో అనుమతి ఇవ్వాలని మదనపల్లె డివిజన్ చౌకదుకాణ డీలర్ల సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి కోరారు.

# వయో వృద్ధుల కష్టం.. రేషన్‌కు దూరం..!

**ములకలచెరువు, న్యూస్‌టుడే :** జీవిత చరమాంకంలో వయోవృద్ధులు, దివ్యాంగుల పరిస్థితి దయనీయంగా మారింది. అధికారుల ఉత్తర్వుల మార్పు కారణంగా రేషన్ తీసుకోలేకపోతున్నారు. బియ్యం తీసుకునేందుకు చౌక దుకాణాలకు రాలేని పరిస్థితి. వారి వేలిముద్రలు ఈ-పోసు యంత్రంలో పనిచేస్తాయి. వేలిముద్రలు రాకపోతే కంటిపాప (ఐరిస్) విధానంలో రేషన్ తీసుకోవచ్చు. అయినా రేషన్ తీసుకోలేకపోతున్నారు. కారణం నడవలేకపోవడం, మంచానికే పరిమితమైన వయోవృద్ధులు, దివ్యాంగులు కావడమే. చౌకదుకాణానికి రాలేని ఇలాంటి వారికి గతంలో బియ్యం, ఇతర సరుకులు వీఆర్వోల వేలిముద్రలతో పంపిణీ జరిగేది. ఈ విధానంలో కొన్ని ఆరోపణలు రావడంతో డిసెంబరు నుంచి ఈ పద్ధతి ఎత్తివేశారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో రేషన్ దుకాణానికి రాలేక ఇలాంటి వారు 1084 మంది రేషన్ తీసుకోలేకపోయారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి వారు వేల సంఖ్యలో ఉన్నారు.

### నడవలేని గంగులమ్మ



పాతములకలచెరువు ఎస్సీ కాలనీకి చెందిన గంగులమ్మకు (90) ఏళ్లు. ఏడాది క్రితం కాలు విరిగి పడకకే పరిమితమైంది. వీఆర్వో వేలిముద్రతో రేషన్ ఇంటికి పంపేవారు. అధికారుల వేలిముద్ర తీసివేయడంతో ఈ వయోవృద్ధురాలు రేషన్‌కు దూరమైంది.

### అధికారులు దయ చూపలేరా



సిద్దే వెంకటమ్మకు వందేళ్లు. ఎక్కడికీ వెళ్లలేదు. రేషన్‌బియ్యం, పింఛనుపై ఆధారపడి రోజులు వెళ్లదీస్తోంది. మనవళ్ల చౌకదుకాణానికి ఈమెను ఎత్తుకెళ్లాల్సిన పరిస్థితి. ఈమె దయనీయమైన పరిస్థితిని గుర్తించిన పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ ఇంటిదగ్గరకే వచ్చి పింఛను అందజేశారు. రెవెన్యూ అధికారులు ఇలాంటివారిపై దయచూపలేరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### 5 కిలోల బియ్యానికి రూ.50 ఖర్చు



ములకలచెరువు పంచాయతీ నల్లగుట్టకు చెందిన మహబూబ్‌జాన్ దివ్యాంగురాలు. మధుమేహంతో కాలికి గాయమై కాలు తీసివేశారు. భర్త లేడు. ఒంటరి స్త్రీ. పింఛను, రేషన్‌తో దయనీయంగా కాలం గడుపుతోంది. చౌకదుకాణానికి రావాలంటే 5 కిలోల బియ్యానికి ఆటోకు రూ.50 బాడుగ ఇవ్వాలి. ఒంటరిగా ఉంటూ ఇతరుల దయపై కాలం గడుపుతున్న ఇలాంటివారిని పరిశీలించి అధికారుల వేలిముద్రతో బియ్యం ఇచ్చే విధానం పునరుద్ధరించాలని కోరుతున్నారు.

### అధికారులకు తెలిపాం

చౌకదుకాణానికి రాలేని వయోవృద్ధులు, దివ్యాంగులకు పాత విధానం ద్వారా రేషన్ పంపిణీకి ఉత్తర్వులు ఇవ్వాలని జిల్లా అధికారులకు తెలియజేశాం.

**- అమరేంద్రబాబు, తహసీల్దారు, ములకలచెరువు**

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బి.కొత్తకోట ఎంఈఓ రెడ్డిశేఖర్ పిలుపునిచ్చారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీల్లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంక్షేమం-సంతృప్తి అన్న అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు అంజాద్ అలీఖాన్, భాగ్యమ్మ, గంగరాజు,జయచంద్ర, దిలీప్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బి.కొత్తకోటలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈఓ రెడ్డిశేఖర్‌తో పాటు ఉపాధ్యాయులు

## పాత్రికేయుడి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** బి.కొత్తకోటకు చెందిన పాత్రికేయుడు షేక్ ఖాదర్ బాషా(55) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. తన నివాస గృహంలో ఉండగా గుండెపోటు రావడంతో ఆయన కుప్పకూలిపోయారు. బి.కొత్తకోటలో పాత్రికేయుడిగా 30 ఏళ్ల పాటు సేవలను అందించిన ఆయన ప్రత్యేక గుర్తింపును పొందారు. గత ఆరు నెలలుగా బెంగళూరులో ఓ తెలుగు పత్రిక విలేకరిగా విధులను నిర్వర్తిస్తున్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్ మంగళవారం షేక్ ఖాదర్‌బాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



తంబళ్ళపల్లె: బాలిరెడ్డిగారిపల్లెలో నిర్వహించిన వైద్యశిబిరం

## వైద్యశిబిరాలు విజయవంతం

**తంబళ్ళపల్లె, న్యూస్‌టుడే:** మండలంలోని కోసువారిపల్లె, బాలిరెడ్డిగారిపల్లెలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో వైద్యశిబిరాలకు ఆదరణ లభించింది. తంబళ్ళపల్లె, పెద్దమండ్యం మండలాల పశువైద్యశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, వైద్యులు నవ్యశ్రీ, సిబ్బంది పశువులకు చికిత్సలు, నట్టలనివారణ మందులు వేశారు. కోసువారిపల్లె ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి చైతన్య సిబ్బంది నిర్వహించిన వైద్యశిబిరాలలో ప్రజలు వివిధరకాల చికిత్సలు, మందులు పొందారు. తంబళ్ళపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సుజాత ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కోసువారిపల్లె, బాలిరెడ్డిగారిపల్లెలో గర్భిణిలకు సీమంతాలు జరిపించారు.

## బి.కొత్తకోటలో 6 నుంచి గ్రామసభలు

**బి.కొత్తకోట,న్యూస్‌టుడే:** బి.కొత్తకోట మండలంలో ఈనెల 6 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంగయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న కోటావూరు, బండారువారిపల్లె, 7న తుమ్మనంగుట్ట, గోళ్లపల్లె, 8న బయ్యప్పగారిపల్లె, శీలంవారిపల్లె, 9న గుమ్మసముద్రం, గట్టు, 10న బడికాయలపల్లె, బీరంగి,11న బి.కొత్తకోటలో గ్రామసభలు జరుగుతాయని వివరించారు.

## ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా శ్రీదేవి



**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** బి.కొత్తకోట మండలం గట్టు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి సావిత్రిబాయి పూలే పురస్కారాన్ని పొందారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశాఖపట్టణంలో బుధవారం రాష్ట్ర విద్యాశాఖ నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే పేరిట అవార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విద్యారంగానికి విశేష సేవలను అందిస్తున్న ఉపాధ్యాయురాళ్లకు ఈ విధంగా ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయునిలతో పాటు హెచ్ఎం శ్రీదేవికి పురస్కారాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఉత్తమ హెచ్ఎంగా పురస్కారాన్ని పొందిన శ్రీదేవిని బి.కొత్తకోట ఎంఈఓ రెడ్డిశేఖర్ అభినందించారు.

# సుజల ఉద్యమం..సుఫలమై సాగే..!

☛ పెరిగిన భూగర్భ జలం..తీరిన నీటి కొరత ☛ బి.కొత్తకోట గురుకుల విద్యార్థులకు తప్పిన కష్టాలు



బి.కొత్తకోట గురుకుల విద్యాలయంలో నిర్మించిన బోరు రీఛార్జి గుంత

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** దుర్భిక్ష పీడిత ప్రాంతమైన తంబళ్లపల్లె నియోజకవర్గంలో జల సంరక్షణ కోసం చేపట్టిన పనులు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 'ఈనాడు' ఆధ్వర్యంలో చేపట్టిన 'సుజలాం సుఫలాం' కార్యక్రమంలో భాగంగా బి.కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో బోర్ల రీఛార్జి గుంతలను తవ్వారు. దీంతో నీటికొరత తీరింది. విద్యాలయంలో ఉన్న 600 మంది విద్యార్థులకు తాగునీటి కష్టాలు తీరాయి. బి.కొత్తకోట మండలం చంద్రమాకులపల్లె వద్ద ఉన్న 18 ఎకరాల విస్తీర్ణంలో గురుకుల విద్యాలయాన్ని నిర్మించారు. తాగునీటి సరఫరా కోసం బోర్లు వేసినా భూగర్భజలాలు అడుగంటిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. కొత్తగా బోర్లు వేసినా నీళ్లు పడకపోవడంతో రెండేళ్ల క్రితం ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేయాల్సి వచ్చింది. అరకొర నీళ్లతో విద్యార్థులు సర్దుబాటు చేసుకోవడం అనివార్యంగా మారింది. ఈ కష్టాలను గుర్తించిన 'ఈనాడు'చొరవ తీసుకుని జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రెండు రీఛార్జి గుంతలను తవ్వేలా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. 2016 మే నెలలో రూ.64,000 ఖర్చుతో ఈ గుంతల తవ్వకాన్ని తంబళ్లపల్లె ఎమ్మెల్యే ప్రారంభించారు. బోరు చుట్టూ మూడు మీటర్ల లోతులో గుంతను తవ్వి కంకర, బొగ్గు, ఇసుక, రాళ్లను వేశారు. ఈ కారణంగా వర్షపునీళ్లు ఇంకి బోరులో నీళ్లు పుష్కలంగా వస్తున్నాయి. మరోవైపు గురుకుల విద్యాలయ యాజమాన్యం చిన్న నీటికుంటలను నిర్మించింది. ఎగువన ఉన్న కొండల నుంచి వస్తున్న వర్షపునీరు భూగర్భంలోకి ఇంకేలా పనులు జరిగాయి.



గురుకుల పాఠశాలలో నిర్మించిన నీటికుంట

### పెరిగిన భూగర్భ జలం

గురుకులంలో జల సంరక్షణ పనుల వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. ఈ ఏడాది జూన్ నుంచి నవంబరు వరకు వర్షాలు ఆశాజనకంగా కురిశాయి. దీంతో బోరులో నీళ్లు ఉబుకుతున్నాయి. పైపుల నిండుగా వస్తున్న నీటితో గురుకులంలో నీటి సమస్య తీరింది. ఇప్పట్లో విద్యార్థులు నీటికోసం ఇబ్బందులు పడే పరిస్థితి కన్పించడం లేదు. మరోవైపు నీరు పుష్కలంగా ఉండటంతో మొక్కలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి.

### నీటి కొరత తీరింది



గురుకుల విద్యాలయంలో నీటి కొరత తీరింది. 'ఈనాడు' స్ఫూర్తితో కొండలపై నుంచి వస్తున్న ప్రతి నీటిచుక్కను భూగర్భజలంగా మార్చుకునేలా పనులను కొనసాగిస్తున్నాం. అలాగే మొక్కల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరించాం.

**- వాసుదేవరావు, ప్రిన్సిపల్, గురుకుల విద్యాలయం**

### భూగర్భ జలాలు పెరిగాయి



ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల ఆవరణల్లో నిర్మించిన బోరు రీఛార్జి గుంతల వల్ల భూగర్భజలాలు పెరుగుతున్నాయి. గురుకుల విద్యాలయంలో నిర్మించిన బోరు రీఛార్జి గుంతల వల్ల నీటి నిల్వలు పెంచుకోగలిగాం. కొత్తగా బోరు రీఛార్జి గుంతలు ఎవరైనా అడిగితే మంజూరు చేసి పనులు చేపడుతున్నాం. గురుకులంలో మరో చెక్‌డ్యాంను నిర్మించబోతున్నాం.

**-సుగుణ, ఏపీఓ, డ్వామా**

# తంబళ్ళపల్లె



తంబళ్ళపల్లె: కోసువారిపల్లె గ్రామసభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌యాదవ్

## ఐదో విడత ‘జన్మభూమి’ ప్రత్యేకమైంది

### ఎమ్మెల్యే శంకర్‌యాదవ్

**కోసువారిపల్లె(తంబళ్ళపల్లె)న్యూస్‌టుడే:** గత నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాలకంటే..నూతన సంవత్సరం 2018లో నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి ప్రత్యేకమైందని ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. పార్టీలతో పనిలేకుండా ప్రతి వ్యక్తికీ, ప్రతి కుటుంబానికీ న్యాయం జరిగేలా, అన్నిపథకాల్లో లబ్ధిపొందేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పదిరోజులు అధికారులు, సిబ్బంది గ్రామాల్లోనే మకాంవేసి ప్రజా సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సహకారంతో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గడచిన మూడన్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తెదేపా మండల కన్వీనర్ భాస్కర్‌నాయుడు, రామచంద్ర తదితరులు మాట్లాడారు. సర్పంచి వెంకటరమణారెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామప్రజలు వందలసంఖ్యలో వినతిపత్రాలు అందజేశారు. బాలిరెడ్డిగారిపల్లె గ్రామసభలో సర్పంచి పనితీరుపై ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, తెదేపా నాయకుడు మదనమోహన్‌రెడ్డి, అనుచరులు అధికారులను నిలదీశారు. నిధులొచ్చినా, సకాలంలో సీసీ రోడ్లు వేయకుండా కాలయాపనచేశారని, నిధులు నిరుపయోగమయ్యాయని ఆరోపించారు.



కురబలకోట: సమస్యలు విన్నవిస్తున్న మహిళలు

### వినతుల వెల్లువ

**తెట్టు (కురబలకోట), న్యూస్‌టుడే:** మంగళవారం తెట్టులో జరిగిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో వినతులు వెల్లువెత్తాయి. పలు సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. పూజారివారిపల్లె, మండ్యంవారిపల్లె గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాకుండా మురికినీటి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హరనాథ్, పంచాయతీ కార్యదర్శి గాయిత్రిని పిలిచి తక్షణం సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వీటితో పాటు పింఛన్లు, పక్కాగృహాలు, రేషన్‌కార్డులు తదితర సమస్యలపై ప్రజలు ఎక్కువగా వినతులు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని సమస్యలకూ పరిష్కారం ఉంటుందన్నారు.



దిగవపల్లె జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ ప్రసాద్

### అభివృద్ధే ధ్యేయం

**తెట్టు (కురబలకోట):** తెట్టు పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి కార్యక్రమాన్ని తంబళ్లపల్లె ఎమ్మెల్యే జి. శంకరయాదవ్ ప్రారంభించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు అర్థరహిత విమర్శలు చేస్తున్నారన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో 2150 మంది రైతులకు రూ. 38 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ. 79.50 కోట్లు ఇచ్చామని, నియోజకవర్గం రైతాంగానికి రుణమాఫీ, పెట్టుబడి రాయితీ, టమోటా రుణమాఫీ కలిపి రూ. 143 కోట్లు వచ్చాయన్నారు. 15 వందల కోట్లతో రహదారులు, భవనాలు, సీసీరోడ్లు, చెరువులు, కాలువల మరమ్మతులు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేసేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్నబీమా ఉపకార వేతనాలను, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు ధనలక్ష్మి, సింగిల్‌విండో అధ్యక్షుడు బి. వి. రెడ్డి, వైస్ ఎంపీపీ రజియాసుల్తానా, ప్రత్యేక ఆహ్వానితులు ప్రసాదరావు, సర్పంచి మల్లమ్మ, అధికారులు పాల్గొన్నారు.



ములకలచెరువు: లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల మంజూరుపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ ఆశాబీ

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**పెద్దమండ్యం:** మండలంలోని దిగవపల్లె, మందలవారిపల్లె పంచాయతీల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి లక్ష్మీపతి హాజరయ్యారు. స్థానిక సర్పంచుల విశ్వనాథ్‌రెడ్డి, దొడ్డెమ్మ అధ్యక్షతన ప్రారంభించారు. తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ.. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలని తెదేపా ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం అర్జీదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తీసుకున్న అర్జీలు చెత్తబుట్టలో పడేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మనోహర్, హౌసింగ్ ఏఈ ర మణయ్య, తహసీల్దారు మహేశ్వరీబాయి,ఏఓ సుమతి, వేణురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల కోసమే జన్మభూమి

**కాలువపల్లె(ములకలచెరువు):** గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఆశాబీ అన్నారు. మంగళవారం కాలువపల్లెలో, గూడుపల్లెలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ముఖ్యమంత్రి సందేశాన్ని విన్పించారు. పుట్టిన ఊరు రుణం తీర్చుకునేందుకు ప్రవాస భారతీయులు తరలిరావాలని సర్పంచి జయమ్మ పిలుపునిచ్చారు. వైద్య, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. కాలువపల్లెలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు అందించారు. ఎన్టీఆర్ గృహకల్ప, ఇతర ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలను ఎంపీపీ లబ్ధిదారులకు అందజేశారు. జన్మభూమి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ సలాం, జడ్పీటీసీ సభ్యులు శంకర్, ఎంపీటీసీ సభ్యుడు మస్తాన్‌సాబ్, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ కేవీ రమణ, మండల పార్టీ అధ్యక్షుడు త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### ఉచిత వైద్యశిబిరం

**తెట్టు (కురబలకోట), న్యూస్‌టుడే:** మండలంలోని తెట్టులో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ చందనప్రియ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేశారు. మెడాల్ సంస్థ ఆధ్వర్యంలో రక్త నమూనాలు సేకరించారు. వైద్యాధికారిణి మాట్లాడుతూ.. జబ్బులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

**BEFORE SRI B.J.VEERENDRA KUMAR, THE NOMINEE OF THE DEPUTY REGISTRAR OF CHITS - 1st ZONE BANGALORE URBAN DISTRICT, AT BANGALORE**

**DISPUTE No. DRB-1/CHITS/106/2017-18**

**DISPUTANT:** M/s. MARGADARSI CHITS (KARNATAKA) PVT. LTD., No.717, Poorna Shashi Complex, 1st Floor, Modi Hospital Road, 2nd Stage, Basaveshvvaranagar, Bangalore-560 086.

**OPPONENTS:** RAJENDRA PRASAD.R AND OTHERS

**OPPONENT No. 2:** REDDY VIKRAM.A, S/o. Sri A.Raja Gopal, Proprietor, Raja Medicals & Traders, No. 17/71, Main Road, B, Kothakota, Chittoor, -517 370 (AP).

**NOTICE TO THE OPPONENT'S No.2**

Whereas, the Disputant has filed the above Dispute under Section 64 of the Chit Funds Act 1982, before the Deputy Registrar of Chits- 1s Zone, Bangalore Urban District, Bangalore, for recovery of a sum of Rs. 9,41,835/- along with interest at 24% per annum and the court costs from the opponents.

Whereas, the Deputy Registrar of Chits- 1st Zone, Bangalore has appointed me as his Nominee and referred the above Dispute to me for adjudication and disposal.

The Opponent's No.2 named above, are therefore hereby directed to appear before this Authority in the Office of the Disputant's "Basaveshvvaranagar Branch Office" which is situated at No.717, "Poorna Shashi Complex", Modi Hospital Road, 2nd Stage, Basaveshwaranagar, Bangalore-560 086, **on 18-01-2018 at 03:00 P.M.** with all relevant documents, failing which the above disputes will be decided as per law, in their absence.

Given under my hand and seal on 20-12-2017 at Bangalore.

**Sd/- B.J. VEERENDRA KUMAR**
NOMINEE OF DRCS - 1st ZONE. BANGALORE.






**మదనపల్లె**

**ఎస్ఆర్:** ఎంసీఏ
**సిద్ధార్థ:** హలో
**శ్రీకృష్ణా:** 2 కంట్రీస్
**సాయిచిత్ర:** ఒక్క క్షణం
**సునీల్:** జుమాంజి
**మినీసిద్ధార్థ :** టైగర్ జిందగి హై
**ఎంఎస్ఆర్:** ప్రాజెక్ట్ 2
**రవి:** ఎంసీఏ

**తంబళ్ళపల్లె**

**విజయ:** 2 కంట్రీస్

**బి.కొత్తకోట**

**వెంకటేశ్వర:** 2 కంట్రీస్
**ద్వారకనాథ:** హలో..

**ములకలచెరువు**

**మాలిక్:** 2 కంట్రీస్

## నటరాజ కుటుంబానికి అండగా నిలుస్తాం

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** బి. కొత్తకోటకు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు గార్ల నటరాజ మృతి తీరనిలోటని తంబళ్లపల్లె ఎమ్మెల్యే జి. శంకర్ అన్నారు. మంగళవారం బి. కొత్తకోటలో గార్ల నటరాజ మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్టీ రామారావు అభిమానిగా, ఆయన సహాయకుడిగా పనిచేసిన నటరాజ ప్రత్యేక గుర్తింపును పొందారని తెలిపారు. తెదేపాకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. నటరాజ కుటుంబానికి తెదేపా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పర్వీన్ తాజ్, మండల పార్టీ అధ్యక్షుడు నారాయణస్వామి రెడ్డి,మాజీ సర్పంచు నాగరాజుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. నటరాజ కుటుంబాన్ని తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే ఏవీ లక్ష్మీదేవమ్మ పరామర్శించారు.



బి.కొత్తకోటలో తెదేపా సీనియర్ నాయకుడు నటరాజ మృతదేహానికి నివాళులర్పిస్తున్న తంబళ్లపల్లె ఎమ్మెల్యే శంకర్

# తిరుపతి

## స్వామివారి సేవలో మంత్రి

**నేంద్రగుంట(పాకాల), న్యూస్‌టుడే:** జన్మభూమి సభలకు హాజరవుతున్న సందర్భంగా రాష్ట్రమంత్రి అమరనాథరెడ్డి, జెడ్పీఛైర్‌పర్సన్ గీర్వాణి నేంద్రగుంటలోని శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం తరఫున పురోహితులు ఆశీర్వాదాలను, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నేతలను శేషవస్త్రాలతో సన్మానించారు.

# దక్షిణం వైపు అభివృద్ధి పరుగులు

**ఏడాదిలో అందుబాటులోకి ఆరో ప్లాట్‌ఫాం**



జరుగుతున్న కాలువ నిర్మాణ పనులు

**న్యూస్‌టుడే, తిరుపతి(రైల్వే):** తిరుపతి ప్రధాన రైల్వేస్టేషన్‌కు దక్షిణం వైపు జరుగుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. దక్షిణం వైపున రూ.72.99 కోట్లతో ఆరో ప్లాట్‌ఫాం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న విషయం విదితమే. 2019 జనవరి నాటికి అభివృద్ధి పనులు, ఆరో ప్లాట్‌ఫాం పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆరో ప్లాట్‌ఫాం నిర్మాణానికి దక్షిణం వైపున అడ్డంకిగా ఉన్న పెద్దడ్రైనేజీ కాలువ మళ్లింపు పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి. రాయలచెరువు రోడ్డు నుంచి క్లాక్‌రూమ్ మీదుగా దక్షిణం వైపు వెళుతున్న డ్రైనేజీ పెద్దకాలువను నివాసగృహాలకు ఆనుకుని సుమారు 100 మీటర్ల దూరానికి మళ్లించి మరో కొత్త కాలువ నిర్మాణాన్ని చేపట్టారు. కాలువ నిర్మాణం ఆర్పీ రోడ్డు సమీపంలోని క్లాక్‌రూమ్ నుంచి రెండో సత్రాల వరకు నిర్మాణం పూర్తి అయ్యింది. డీఆర్ మహల్ వంతెన వరకు కాలువ పనులు చేపట్టనున్నారు.

**నివాసగృహాలు ఖాళీ..**

తిరుపతి రైల్వేస్టేషన్‌కు దక్షిణం వైపున ఉన్న నివాసగృహాలను ఇప్పటికే ఖాళీ చేయించారు. ఖాళీ అయిన ఇప్పటికే తొలగించి అభివృద్ధి పనులకు సిద్ధం చేశారు. దక్షిణం వైపున ప్లాట్‌ఫాంతో పాటు రెండు లిఫ్ట్‌లు, రెండు ఎస్కలేటర్లు, క్లాక్‌రూమ్, రిజర్వేషన్ కార్యాలయం, అధికారులు గదులు ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. రైల్వే వంతెనను కూడా పొడిగించనున్నారు.

**కార్యాలయాల తరలింపునకు రంగం సిద్ధం..**

ఆర్పీరోడ్డు వద్ద నూతనంగా తాత్కాలిక షెడ్డును ఏర్పాటు చేసి అక్కడకు రేకులషెడ్‌ను మార్చనున్నారు. అలాగే ఇంజినీరింగ్ అధికారులు, యూనియన్ కార్యాలయాలను కూడా సత్రాలకు ముందు కల్యాణ మండపం నుంచి పూర్తిగా తరలించేందుకు చర్యలు చేపట్టారు. అన్ని కార్యాలయాలను పలు ప్రాంతాలకు తరలించి దక్షిణం వైపు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న రవినాయుడు

## ప్రభుత్వం దృష్టికి ఫార్మా-డి వైద్యుల సమస్యలు

**తిరుపతి(నగరం), న్యూస్‌టుడే:** ఫార్మా-డి విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త రవినాయుడు హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గత ఏడు రోజులుగా ఆందోళన చేస్తున్న ఫార్మా-డి వైద్యులతో మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తొందరపాటుగా కోర్సును ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ కోర్సు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3000 మంది శిక్షణ పూర్తి చేసుకుని ఉపాధి కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని మంత్రి కామినేని శ్రీనివాస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని, అంతవరకు ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, హేమంత్‌రాయల్, పత్తిపాటి వివేక్, పార్థుచౌదరి, చంద్రబాబునాయుడు, వెంకటేష్‌చౌదరి, శివ తదితరులు పాల్గొన్నారు.



అవార్డును అందుకుంటున్న ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి

## సుధాకర్‌రెడ్డికి అవార్డు

**తిరుపతి, న్యూస్‌టుడే:** తిరుపతి అర్బన్ మండలం మంగళం సమీపంలోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఇంజినీరింగ్ కళాశాలల ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్నారు. గతనెల 29న టెక్కలిలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 12వ వార్షిక సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు గోల్డ్‌మెడల్, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మంగళవారం ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఎ.గంగిరెడ్డి, కరస్పాండెంట్ ఎ.రామిరెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రకాష్ అంబవరం ఆధ్వర్యంలో సుధాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్వీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



బృందంతో రుయా సూపరింటెండెంట్ సిద్ధానాయక్, ఆర్ఎంవో శ్రీహరి తదితరులు

## రుయాలో ఎన్ఏబీహెచ్ బృందం పరిశీలన

**తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే:** నగరంలోని ప్రభుత్వ రుయా ఆసుపత్రిని నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్స్(ఎన్ఏబీహెచ్) బృందం సభ్యులు పరిశీలించింది. మంగళవారం ఆసుపత్రికి చేరుకున్న బృంద సభ్యులు డాక్టర్ ముక్తానాగ్‌పాల్, డాక్టర్ ఆంతోనాకు రుయా సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, ఆర్ఎంవో డాక్టర్ శ్రీహరి స్వాగతం పలికారు. అనంతరం సభ్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వసతులు ఎన్ఏబీహెచ్ ప్రమాణాలను అమలుచేసేందుకు ఉన్న లోపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. ఎన్ఏబీహెచ్ బృందం రుయా ఆసుపత్రిలో ఉన్న మౌలిక వసతులు, ప్రమాణాలను అందుకునేందుకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించి నివేదికను కేంద్రానికి అందించనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆసుపత్రిలోని లోపాలను పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకోనున్నట్లు వెల్లడించారు. ఈ పరిశీలనలో రుయా ఉద్యోగులు ఉమామహేశ్వర్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## వైభవంగా ఆరుద్రపూజ



నటరాజ స్వామివారికి పూజలు చేస్తున్న దృశ్యం



విద్యార్థుల నృత్య ప్రదర్శన

**తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే:** పుష్య మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున(మంగళవారం) తితిదే ఎస్వీ సంగీత, నృత్య కళాశాలలో ఆరుద్రపూజను వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నాటరాజస్వామి వారికి విశేషంగా పూజలు నిర్వహించి హోమం, పూర్ణాహుతి చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వై.వి.ఎస్ పద్మావతి మాట్లాడుతూ ఆరుద్రపూజ ద్వారా విద్యార్థులకు మంచి నడవడిక, చదువు, సంగీత, నృత్య సాధన, జ్ఞాన సముపార్జన అలవడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు భరతనాట్యం, కూచిపూడి విభాగాల ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన, నాదస్వరం, డోలు తదితర వాయిద్యాలతో నిర్వహించిన కచ్చేరి ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కాలమాన పట్టికను ఆవిష్కరిస్తున్న డిపో గౌరవ అధ్యక్షుడు, తెదేపా నాయకుడు అజయ్‌ప్రతాప్

## ఎన్ఎంయూ కాలమాన పట్టిక ఆవిష్కరణ

**మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే:** ఆర్టీసీ కార్మికులు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో, మంచి ఆరోగ్యంతో జీవించాలని మంగళం డిపో ఎన్ఎంయూ గౌరవ అధ్యక్షుడు, తెదేపా నాయకుడు అజయ్‌ప్రతాప్ అన్నారు. తిరుపతి అర్బన్ మండలం మంగళంలోని ఆర్టీసీ డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ నేతృత్వంలో రూపొందించిన కాలమాన పట్టికను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డిపో లాభాల బాటలో పయనించడంలో కార్మికులే కీలక పాత్ర పోషిస్తుంటారని తెలిపారు. ఆయన కార్మికులకు నూతన సంవత్సరంతోపాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ డిపో అధ్యక్షుడు జి.ఎస్.మణ్యం, కార్యదర్శి ఎమ్.ఎస్.నాయక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 'పక్కా' ప్రమాదం..!

నేటి 'చిత్రం'




చెన్నై నుంచి బెంగళూరు వెళ్లే దారిలో తనపల్లి క్రాస్ వద్ద రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు రక్షణ గోడ లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. పక్కగా ప్రయాణిస్తూ అదుపుతప్పితే లోయలో పడిపోతారు. - ఈనాడు, తిరుపతి

## శ్రీలతకు ఉత్తమ మహిళా ఉపాధ్యాయ పురస్కారం



శ్రీలతను అభినందిస్తున్న స్విమ్స్ సంచాలకులు రవికుమార్

**మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే:** స్విమ్స్ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం.శ్రీలతకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. విద్యా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇటీవల శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా సమితి నిర్వాహకులు ఆమెను అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు డాక్టర్ టి.ఎస్.రవికుమార్ అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపి సన్మానించారు.



## శ్రీనివాసుడికి రూ.20 లక్షల విరాళం

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి మంగళవారం నగదు రూపంలో విరాళాలు వచ్చాయి. నిత్య అన్నప్రసాదం కింద రూ.10.62 లక్షలు, స్విమ్స్‌కు రూ.10 లక్షలు వంతున దాతలు విరాళాలు అందచేశారు. తిరుమలలో తితిదే దాతల విభాగంలో అధికారులను కలిసి విరాళానికి సంబంధించిన డీడీలను యాత్రికులు సమర్పించారు.


**తితిదే టోల్ ఫ్రీ నెంబరు:** ఫిర్యాదులు, సూచనలు చేయడానికి, ఇతర సమాచారం కోసం సుంకంలేని దూరవాణి సంఖ్య **1800-425-4141** ద్వారా తెలియచేయవచ్చు.

## శ్రీవారి సేవలో నేడు




తెల్లవారుజామున: 3.00-3.30: తిరుప్పావై పఠనం, 4.00- 4.30: తోమాల(ఏకాంతం), 4.30- 5.00: అర్చన(ఏకాంతం), ఉదయం: 5.30: సహస్రకలశాభిషేకం, 7.30: మొదటి గంట, 7.45: వీఐపీ దర్శనం, 9.00- రాత్రి 7.30: సర్వదర్శనం, 10.00- సాయంత్రం 7.00: ప్రత్యేక ప్రవేశ దర్శనం, మధ్యాహ్నం 12.00-1.00: కల్యాణోత్సవం, 1.00-1.30: డోలోత్సవం, 1.30-2.00: వైభవోత్సవ మండపంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, 3.00-5.00: శ్రీవారి ప్రణయ కలహోత్సవం, సాయంత్రం 5.00-6.00: సహస్ర దీపాలంకరణ సేవ, 6.00: ఉత్సవమూర్తుల ఊరేగింపు, రాత్రి 7.00- 7.30: శుద్ధి, రాత్రి కైంకర్యాలు (ఏకాంతం), 7.30-7.45: నైవేద్యం గంట, 7.45:1.00: సర్వదర్శనం, 1.00: ఏకాంత సేవ ఏర్పాట్లు, 1.30: ఏకాంతసేవ.

## తిరుమల సమాచారం




బుధవారం మందిరంలోని స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేయనున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులను ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అనుమతించనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులను ఉదయం 10, మధ్యాహ్నం 3 గంటలకు ఆలయానికి ప్రత్యేకంగా అనుమతించనున్నారు. ఏడాది వయస్సున్న చంటిబిడ్డతో పాటు తల్లిదండ్రులను సుపథం నుంచి ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచితంగా అనుమతిస్తారు.

## తిరుమలలో నేడు



శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటలకు తిరుప్పావై పఠన నివేదన జరుగుతుంది. ఉదయం ఐదున్నర గంటలకు సహస్ర కలశాభిషేకం సేవ ప్రారంభమవుతుంది. వీఐపీ దర్శనం ఉదయం ఎనిమిది గంటల నుంచి మొదలవుతుంది. కేంద్రీయ విచారణ కార్యాలయ (సీఆర్వో) ప్రాంగణంలోని ఆర్జితం కౌంటరు ద్వారా ఉదయం 11 గంటల నుంచి ఆర్జిత సేవల టిక్కెట్ల నమోదు అవకాశం ఉంటుంది. తిరుప్పావడ, కల్యాణోత్సవం సేవా టిక్కెట్లు లాటరీ విధానం(లక్కీడిప్) ద్వారా భక్తులకు కేటాయించనున్నారు. పొర్లుదండాల టోకెన్లను మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఉచితంగా జారీ చేస్తారు. నాదనీరాజనం వేదికపై సాయంత్రం ఆరు గంటల నుంచి భరతనాట్య ప్రదర్శన కేరళకు చెందిన నీలమన సిస్టర్స్ ఆధ్వర్యంలో ఉంటుది.

## ఆలయ దర్శిని



### ముక్కంటి సమాచారం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం ఉదయం 5.00 గంటల మంగళవాయిద్యాలు, గోమాతపూజ పూర్తయ్యాక 6.00 గంటలకు సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ద్వితీయ కాల అభిషేకానంతరం నిత్యోత్సవం, నిత్యకల్యాణం, చండీ, రుద్రహోమాలు చేస్తారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు రాహు, కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 6.00, 7.00, 9.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లకు ఆర్జిత అభిషేకసేవలు జరగనున్నాయి. ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీవరసిద్ధి వినాయకస్వామికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకసేవలు ఘనంగా నిర్వహించనున్నారు. ధూప, దీప, నివేదనాది కైంకర్యాలు ఘనంగా సమర్పించనున్నారు. ఆలయ బసవసతి, ఆర్జిత సేవా టిక్కెట్ల విషయమై 08578-222240, 08578-221336 నంబర్లకు డయల్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

### ముక్కంటి ఆలయంలోని ఆర్జిత సేవలు.. వాటి ధరలు

సుప్రభాతసేవ రూ.50, గోమాత పూజ రూ.50, అర్చన రూ.25, సహస్రనామార్చన రూ.200, త్రిశతి అర్చన రూ.125, శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి నిర్వహించే రోజువారి ఆర్జిత అభిషేకసేవల్లో భాగంగా సాయంత్రం 4.30 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం రూ.1500, సాధారణ రుద్రాభిషేకం రూ.1000 (క్షీరాభిషేకం, పచ్చకర్పూరం, పంచామృత అభిషేకాలు), నిత్యదిట్ట అభిషేకం రూ.100, శనేశ్వర అభిషేకం రూ.150, అఖండ దీపారాధన రూ.200, ప్రత్యేక ప్రవేశం రూ.50, వీఐపీ బ్రేక్ దర్శనం రూ.200, నిత్యోత్సవం రూ.58, నిత్య కల్యాణోత్సవం రూ.501, రుద్రహోమం రూ.1116, చండీ హోమం రూ.1116, అష్టోత్తర శత స్వర్ణ కమలార్చన (శుక్రవారం మాత్రమే)రూ.1000, ప్రత్యేక ఆశీర్వచనం రూ.500, సాధారణ సర్పదోష పూజలురూ.300, ప్రత్యేక సర్పదోష నివారణ రూ.750, ఆశీర్వచన, సర్పదోష నివారణ రూ.1500 (అద్దాల మండపానికి పక్కన), ప్రత్యేక ఆశీర్వచన సర్పదోష నివారణ పూజలు రూ.2500 (చెంగల్వరాయ స్వామి ఆలయం ఎదురుగా), రూ.5 వేలు వీవీఐపీ పూజ (ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి వద్ద), ఏకాంతసేవ రూ.200 వాహనపూజలు (పెద్దవి) రూ.25, (చిన్నవి) రూ.20.

**- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

### కాణిపాకం ఆలయదర్శిని



కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో బుధవారం వేకువజామున 4.00 గంటలకు సుప్రభాత సేవ, గోపూజ. 4.30 బిందుతీర్థ అభిషేకం. 5.30 గంటలకు ప్రథమకాల పంచామృతాభిషేకం. అనంతరం సర్వదర్శనానికి అనుమతించనున్నారు. ఉదయం 7.30, సాయంత్రం 5.45 గంటలకు క్షీరాభిషేకం. 9.00, 11.00 గంటలకు ద్వితీయ, తృతీయకాల పంచామృతాభిషేకం. ప్రత్యేక మండపంలో 11.30 నిత్య కల్యాణం. 10.00, 12.00 గంటలకు గణపతి హోమం నిర్వహించనున్నారు. ఉదయం 7.00, 8.30, 10.30, సాయంత్రం 4.30 గంటలకు స్వామివారి నిజరూప దర్శనం. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు సర్వదర్శనం. ఆలయం వద్ద బస వసతి కోసం 08573-281560, 08573-281222 ఆర్జిత సేవా టిక్కెట్లు, ఇతర పూజల విషయమై 08573-281540, కార్యాలయ సమాచారం కోసం 08573-281747 నెంబర్లకు డయల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. **-న్యూస్‌టుడే, కాణిపాకం**

# తిరుమలలో మోస్తరుగా భక్తుల రద్దీ

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమల భక్తుల రద్దీ మంగళవారం మోస్తరుగా ఉంది. కొన్ని రోజులుగా రద్దీ అధికంగా ఉండి, భక్తులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. అయితే, కొత్త సంవత్సరం సందడి తగ్గిపోవడంతో ధర్మదర్శనానికి 5, దివ్యదర్శనం 3, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటల సమయం మాత్రమే తీసుకుంది. శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం బుధవారం సులభంగా లభించనుంది. ధర్మదర్శనమూ తక్కువ వ్యవధిలోనే పూర్తి కానుంది. దివ్యదర్శనం భక్తులు వైకుంఠం-1కు వచ్చిన వెంటనే నేరుగా ఆలయానికి చేరుకునే అవకాశం కలుగుతోంది. మంగళవారం అర్ధరాత్రి శ్రీవారి ఏకాంత సేవ సమయానికి వేచి ఉన్న భక్తులందరికీ స్వామి దర్శనం పూర్తయ్యింది. సోమవారం ఆంగ్ల సంవత్సరాది కావడంతో శ్రీవారిని 93 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం సాయంత్రం ఆరింటి వరకు 47 వేల మంది స్వామివారి సేవలో పాల్గొన్నారు. అర్ధరాత్రికి ఈ సంఖ్య 70 వేలకు చేరుకున్నట్లు అంచనా. అంతకు ముందు ఉదయం వైకుంఠం-2లో 15 కంపార్ట్‌మెంట్లలో



శ్రీవారి ఆలయం ఎదుట యాత్రికుల సందడి

భక్తులు వేచి ఉన్నారు. స్వామివారికి రాత్రి నైవేద్య విరామం తర్వాత దర్శనం వేగంగా సాగింది. అర్ధరాత్రి సమయానికి శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు పూర్తిగా తగ్గిపోయారు. అద్దె గదులు ఓ మోస్తరుగా లభించాయి. తిరుమలలో గదులు కేటాయించే అన్ని విచారణ కార్యాలయాల వద్ద యాత్రికుల సందడి అధికంగా ఉంది. తలనీలాల సమర్పణకు త్వరగా పూర్తయ్యింది.

- ◆ ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు బుధవారానికి అంతర్జాలంలో ఖాళీగా లేవు. తిరుపతి శ్రీనివాసం నుంచి కరెంటు బుకింగ్ కింద ఖాళీగా ఉన్నాయి.
- ◆ అలిపిరి, శ్రీవారిమెట్టు నుంచి కాలినడకన తిరుమలకు 20 వేల మంది యాత్రికులు దివ్యదర్శనం టోకెన్లతో వచ్చారు.
- ◆ పద్మావతి, ఎంబీసీ-34, కేంద్రీయ విచారణ కార్యాలయం(సీఆర్వో), కౌస్తుభం విచారణ కార్యాలయాల ఎదుట యాత్రికుల సందడి కనిపించింది.
- ◆ ఉదయం వీఐపీ ప్రారంభ దర్శనానికి ఎక్కువ సంఖ్యలో టిక్కెట్లను కేటాయించి గంటన్నర వ్యవధి కేటాయించారు. వీఐపీ దర్శన సమయంలో కులశేఖర పడి వరకు అనుమతించగా ధర్మదర్శన సమయంలో మహాలఘు దర్శనం ప్రవేశపెట్టారు. అదనపు లడ్డూ ప్రసాద టోకెన్లను 2 లక్షల వరకు విక్రయించారు.
- ◆ బుధవారం ఉదయం ప్రత్యేక ప్రవేశ దర్శనానికి తొమ్మిది గంటల నుంచి తితిదే అనుమతించనుంది. ఉదయం పూట మాత్రమే వీఐపీ దర్శనం ఉంటుంది.

## అప్రమత్తంగా ఉండండి

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమలలో దుకాణదారులు అప్రమత్తంగా ఉంటూ పోలీసు శాఖకు సహకరించాలని రెండో పట్టణ రక్షకభట నిలయ వలయాధికారి వెంకటరవి విజ్ఞప్తి చేశారు. పాపవినాశనం తీర్థం మార్గంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద దుకాణదారులతో వలయాధికారి మంగళవారం సమావేశమయ్యారు. దుకాణదారులందరూ సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి తాత్సారం వద్దని సూచించారు. తిరుమలలో భద్రతరీత్యా ఇలాంటి చర్యలు తప్పనిసరి అని గుర్తుచేశారు. తిరుమల క్షేత్ర ప్రాధాన్యత, నిఘా వర్గాల హెచ్చరికలను ఉదాహరించారు. సీఐ సూచనలను పాటిస్తామని దుకాణదారులు స్పష్టం చేశారు.



దుకాణదారుల నుద్దేశించి మాట్లాడుతున్న సీఐ వెంకటరవి

## ౯౩ వేల మందికి దర్శనం

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమల శ్రీవారిని కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారం వేకువ జామున మూడున్నర గంటల నుంచి అర్ధరాత్రి వరకు 93,346 మంది భక్తులు దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. మంగళవారం తెల్లవారుజామున మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 46,968 మంది భక్తులు దర్శించుకున్నారు. ముందస్తుగా ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులను ఉదయం 9 గంటల నుంచి ఆలయానికి అనుమతించారు. స్వామి సన్నిధిలో మహాలఘు దర్శనం అమలు చేశారు. అద్దె గదులు కొరతగా ఉన్నాయి.

## నేడు తిరుప్పావడ సేవా టిక్కెట్ల జారీ

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమల శ్రీవారి విశేషమైన ఆర్జిత సేవా టిక్కెట్లను తితిదే బుధవారం జారీ చేయనుంది. గురువారం సేవలకు సంబంధించి.. తిరుప్పావడ 25, కల్యాణోత్సవం 80 టిక్కెట్లు వంతున అందుబాటులో ఉన్నాయి. యాత్రికులు తిరుమలలోని కేంద్రీయ విచారణ కార్యాలయ(సీఆర్‌వో) ఆవరణలోని ఆర్జితం కౌంటరులో ఉదయం 11 నుంచి సాయంత్రం ఐదింటి లోపు పేర్లను నమోదు చేసుకోవాలి. అందుబాటులో ఉన్న టిక్కెట్లను బట్టి ఎలక్ట్రానిక్ లాటరీ విధానంలో భక్తులను ఎంపిక చేస్తుంది. ఎంపికైన వారు రాత్రి ఎనిమిదింటి లోపు టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. తిరుప్పావడ సేవ రూ.850, కల్యాణోత్సవం రూ.1000 తితిదే నిర్ణయించింది.

## నయనానందకరం... నాదస్వరం

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమల నాదనీరాజనం వేదికపై నాదస్వర కచేరి వీనులవిందుగా సాగింది. కంచికి చెందిన డీఎస్‌డీ సెల్వరత్నం బృందం మంగళవారం సాయంత్రం నిర్వహించిన కచేరీలో అన్నమయ్య, త్యాగరాజస్వామి, పురందరదాసు రచించిన సంకీర్తనలను నాదస్వరం ద్వారా ఆలపించారు. మృందంగం, వయోలిన్, సితార, తబల, ఘటం, మోర్సింగ్‌పై సహకళాకారులు వాయిద్య సహకారం అందించారు. తితిదే వీరిని సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేసింది. స్వామివారి దర్శనభాగ్యాన్ని కల్పించింది. కార్యక్రమాన్ని శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ నిర్వహించింది.

